సంపుటి-1, సంచిక-4
15వ శాసనసభ
11వ సమావేశము

వెల : రూ.17-00
సెప్టెంబరు 26, 2023
మంగళవారం
(శక సంవత్సరము-1945
భాద్రపద-12)

ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

OFFICIAL REPORT

విషయసూచిక

క్రమ సంఖ్య	విషయం		పేజీ నం.
1.	సభ ప్రారంభం (ఉ.గం.9.00లకు) (COMMENCEMENT OF THE HOUSE)	.....	1
2.	ప్రశ్నోత్తరాలు (QUESTION HOUR)	.....	1 - 61
3.	సభా సమక్షంలో ఉంచబడిన పత్రాలు (PAPERS LAID ON THE TABLE)	.....	61 - 62
4.	2023-24 సంవత్సరానికి వ్యయపు అనుబంధ అంచనాల(బ్యాచ్.1) సమర్పణ (PRESENTATION OF SUPPLEMENTARY ESTIMATES OF EXPENDITURE FOR 2023-2024 (BATCH-1)	.....	62
5.	కులగణన ఆవశ్యకత-ప్రభుత్వ సంకల్పం బీసీ సంక్షేమ శాఖ మంత్రి శ్రీ చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ స్టేట్‌మెంట్ (STATEMENT MADE BY THE MINISTER FOR BC WELFARE ON CASTE CENSUS GOVERNMENT WILL)	.....	62 - 65
6.	ప్రభుత్వ బిల్లులు ప్రవేశపెట్టుట (INTRODUCTION OF GOVERNMENT BILLS)	.....	65 - 67
7.	లఘు చర్చ (SHORT DISCUSSION) (రాష్ట్రంలో వ్యవసాయరంగ పురోగతి-ప్రభుత్వం తీసుకున్న చర్యలు) (PROGRESS OF AGRICULTURE SECTOR IN THE STATE – MEASURES TAKEN BY THE GOVERNMENT)	.....	67 - 86

8. లఘు చర్చ ..... 87 - 107
(రాష్ట్ర ఫైబర్‌నెట్ లిమిటెడ్‌లో అవినీతి)
(CORRUPTION IN STATE FIBERNET LIMITED)

9. గౌరవ సభాపతిచే ప్రకటన ..... 107 - 108
(ANNOUNCEMENT BY THE HON'BLE SPEAKER)

10. సభ వాయిదా (మ.గం.03.19ని.లకు) 108
(ADJOURNMENT OF THE HOUSE)

ఆంధ్రప్రదేశ్ శాసనసభ
ప్రిసైడింగ్ ఆఫీసర్స్

గౌరవ సభాపతి	:	శ్రీ తమ్మినేని సీతారాం
గౌరవ ఉప సభాపతి	:	శ్రీ కోలగట్ల వీరభద్ర స్వామి
ప్యానల్ చైర్మెన్	:	శ్రీ యన్.ప్రసన్న కుమార్‌రెడ్డి శ్రీ చింతల రామచంద్రారెడ్డి శ్రీమతి విశ్వాసరాయి కళావతి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి

శాసనమండలి అధికారులు

సెక్రటరీ జనరల్	:	డా.పి.పి.కె.రామాచార్యులు
సంయుక్త కార్యదర్శులు	:	శ్రీ ఎం.విజయరాజు శ్రీ పి.వి.సుబ్బారెడ్డి
ఉప కార్యదర్శులు	:	శ్రీ కె.రాజ కుమార్ శ్రీమతి ఆర్.వనితారాణి శ్రీ కె.వెంకటేశ్వరరావు శ్రీ డి.జగన్‌మోహన్‌రావు
సహాయ కార్యదర్శులు	:	శ్రీమతి కె.భారతి శ్రీమతి డి.విజయ కుమారి శ్రీమతి జి.భారతలక్ష్మి శ్రీ ఆర్.శ్రీనివాసరావు శ్రీమతి వై.వి.రజని శ్రీ వి.విశ్వనాథం శ్రీ ఎం.ఈశ్వరరావు శ్రీమతి ఎస్.ఇందిరా కుమారి శ్రీ డి.వి.రమణయ్య శ్రీ వి.బిక్షం
చీఫ్ రిపోర్టర్	:	శ్రీ బబ్బూరి వెంకటకృష్ణ

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

మంగళవారం, సెప్టెంబరు 26, 2023

(సభ ఉ.9.00 గం.లకు ప్రారంభమైనది. గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

****

ప్రశ్నోత్తరాలు (QUESTION HOUR):

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): ప్రశ్న నం.2034

వాహనమిత్ర పథకం

VAHANAMITRA SCHEME

ప్రశ్న నం.2034

సర్వశ్రీ అశోక్ బెందాళం, గోరంట్ల బుచ్చయ్య చౌదరి, అనగాని సత్యప్రసాద్, అచ్చెన్నాయుడు కింజరాపు, డా. డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి, ఎమ్మెల్యేలు.

SARVASRI ASHOK BENDALAM, GORANTLA BUTCHAIAH CHOWDARY, ANAGANI SATYA PRASAD, DR.DOLA SREE BALA VEERANJANEYA SWAMY, ATCHANNAIDU KINJARAPU, MLAs.

గౌరవనీయులైన రవాణా శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ?

అ) రాష్ట్రంలో ట్యాక్సీలు, క్యాబ్‌లు మరియు ఆటోల సంఖ్య జిల్లా వారీగా ఎంత;

ఆ) రాష్ట్రంలో జిల్లావారీగా వాహన మిత్ర పథకం లబ్ధిదారుల సంఖ్యకు సంబంధించిన వివరాలు ఏమిటి;

ఇ) పెట్రోలు, డీజిల్ ధరల పెరుగుదల కారణంగా 2019 తరవాత ఆయా వాహనాలపై పడిన భారం ఎంత?

గౌరవనీయులైన రవాణా శాఖ మంత్రి (శ్రీ పినిపె విశ్వరూపు) :

HON'BLE MINISTER FOR TRANSPORT (SRI PINIPE VISWARUPU):

అ) రాష్ట్రంలో జిల్లాలవారీగా ట్యాక్సీలు, క్యాబ్‌లు, ఆటోల సంఖ్య అనుబంధం–Iలో పేర్కొనడమయింది.

ఆ) రాష్ట్రంలో జిల్లాలవారీగా వాహనమిత్ర పథకం లబ్ధిదారుల సంఖ్యకు సంబంధించిన వివరాలు అనుబంధం – II & III లో పేర్కొనడమయింది.

ఇ) రవాణ శాఖ అటువంటి అధ్యయనం ఏమీ చేయలేదు.

Annexure-I to Clause (a) in LAQ No.2034 (Starred)			
The District-wise details of number of Taxis, Cabs and Autos in the State			
District	**Autos**	**Maxi Cab**	**Cabs (Taxi)**
ALLURI SITHARAMA RAJU	8592	460	935
ANAKAPALLI	23259	1072	2445
ANANTHAPURAM	27610	1013	2529
ANNAMAYYA	21062	582	1753
BAPATLA	14891	608	1440
CHITTOOR	24695	872	2297
EAST GODAVARI	33013	961	4382
ELURU	21557	775	2837
GUNTUR	42230	1579	7070
KAKINADA	26011	1225	2669
KONA SEEMA	12663	698	2228
KRISHNA	29796	962	7274
KURNOOL	37662	1467	2898
MANYAM	9385	427	765
NANDYAL	21106	877	2469
NTR	40022	1529	6227
PALNADU	20387	1392	2124
PRAKASAM	27416	1385	2516
SPS NELLORE	49593	1263	3038
SRI BALAJI	31534	3110	5181
SRI SATYASAI	15614	598	815
SRIKAKULAM	26318	1564	3036
VISAKHAPATNAM	56428	3130	11388
VIZIANAGARAM	27408	1408	2726
WEST GODAVARI	21499	868	4103
YSR KADAPA	32887	1524	3747
Total	702638	31349	88892

Annexure-II to clause (b) in LAQ No.2034 (Starred)				
The District - wise details of number of beneficiaries of Vahana Mitra Scheme in the State from 2019 to 2021				
Sl. No.	**District Name**	**No of beneficiaries in the year 2019-2020**	**No of beneficiaries in the year 2020-2021**	**No of beneficiaries in the year 2021-2022**
1	Srikakulam	13539	15450	14981
2	Vizianagaram	13313	15059	14892
3	Visakhapatnam	32779	38001	34032
4	East Godavari	25745	29628	26405
5	West Godavari	17101	19521	18019
6	Krishna	26701	29965	27165
7	Guntur	20954	25177	23127
8	Prakasam	12406	15382	13700
9	Nellore	18480	20253	19418
10	Chittoor	16318	18805	17082
11	Kadapa	12116	14436	14398
12	Anantapur	11346	13311	12738
13	Kurnool	15546	18488	18689
	Total	**236344**	**273476**	**254646**

Annexure-III to clause (b) in LAQ No.2034 (Starred)		
The District - wise details of number of beneficiaries of Vahana Mitra Scheme in the State for 2022-23		
1	Alluri sitharama raju	2977
2	Anakapalli	12470
3	Ananthapuramu	8093
4	Annamayya	7563
5	Bapatla	6471
6	Chittoor	6044
7	East Godavari	11233
8	Eluru	10303
9	Guntur	12108
10	Kakinada	12084
11	Konaseema	6869
12	Krishna	10292
13	Kurnool	11497
14	Nandyal	8225
15	NTR	13979
16	Palnadu	7836
17	Parvathipuram	4285
18	Prakasam	10103
19	SPSR Nellore	15952
20	Sri satyasai	4999
21	Srikakulam	13492
22	Tirupathi	11598
23	Visakapatnam	20711
24	Vizianagarm	13830
25	West Godavari	7882
26	YSR Kadapa	10620
Total		261516

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): సర్వశ్రీ అశోక్ బెందాళం, అనగాని సత్యప్రసాద్, డా.డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి, గోరంట్ల బుచ్చయ్య చౌదరి, అచ్చెన్నాయుడు కింజరాపు, ఎమ్మెల్యేలు.

(గౌరవ సభ్యులు సభలో లేరు)

ఉ.09.10

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): ప్రశ్న నం.2002

గ్రామ, వార్డు సచివాలయాలు అందించు సేవలు

SERVICES RENDERED BY GRAMA, WARD SECRETARIATS

ప్రశ్న నం.2002

సర్వశ్రీ పెట్ల ఉమాశంకర గణేష్, కంబాల జోగులు, గ్రంథి శ్రీనివాస్, కిలారి వెంకట రోశయ్య, ఎమ్మెల్యేలు.

SARVASRI PETLA UMASANKARA GANESH, KAMBALA JOGULU, GRANDHI SRINIVAS, KILARI VENKATA ROSAIAH, MLAs.

గౌరవనీయులైన పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఉప ముఖ్యమంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

(అ) రాష్ట్రంలో 'గ్రామ, వార్డు సచివాలయ' వ్యవస్థ ద్వారా ప్రజలకు అందిస్తున్న సేవల వివరాలేమిటి?

(ఆ) అవి పారదర్శకంగా, అవినీతిరహితంగా ఉన్నాయా?

(ఇ) అయితే, ఆ వివరాలేమిటి?

గౌరవనీయులైన ఉప ముఖ్యమంత్రి పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి (శ్రీ బూడి ముత్యాల నాయుడు):

HON'BLE DEPUTY CHIEF MINISTER (PANCHAYAT RAJ & RURAL DEVELOPMENT)

(అ) ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అన్ని సంక్షేమ పథకాలు, రాష్ట్రంలోని గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థ ద్వారా 543+ కంటే ఎక్కువ పౌర సేవలను అందించడమవుతున్నది. పథకాల జాబితా మరియు 10 అగ్రగామి సేవలను అనుబంధం–Iలో ఇవ్వడమయింది.

(ఆ) అవునండీ.

(ఇ) ఆ వివరాలను అనుబంధం–IIలో ఇవ్వడమయింది.

అనుబంధం–I

ఎ) గ్రామ & వార్డు సచివాలయాల ద్వారా అమలు చేయబడుతున్న పథకాల జాబితా:

డీబీటీ పథకాలు	
1	జగనన్న అమ్మఒడి
2	జగనన్న వసతిదీవెన
3	జగనన్న విద్యాదీవెన
4	జగనన్న విదేశీ విద్యాదీవెన
5	వైఎస్సార్ రైతు భరోసా
6	వైఎస్సార్ సున్నా వడ్డీ పంట రుణాలు(రైతులు)
7	డాక్టర్ వై.ఎస్.ఆర్ ఉచిత పంట బీమా
8	రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ
9	వైఎస్సార్ మత్స్యకార భరోసా
10	వైఎస్ఆర్ 'సున్నా' వడ్డీ (ఎస్ హెచ్ జీలు)
11	వైఎస్సార్ పింఛను కానుక
12	వైఎస్సార్ చేయూత
13	వైఎస్సార్ ఆసరా
14	వైఎస్సార్ బీమా
15	వైఎస్సార్ కాపు నేస్తం
16	వైఎస్సార్ నేతన్న నేస్తం
17	జగనన్న చేదోడు (రజకులు, దర్జీలు, నాయీ బ్రాహ్మణులు)
18	వైఎస్సార్ లా నేస్తం
19	వైఎస్సార్ వాహనమిత్ర
20	డా. వైఎస్సార్ ఆరోగ్య ఆసరా
21	ఎం.ఎస్.ఎం.ఈ రీస్టార్ట్
22	అగ్రిగోల్డ్
23	అర్చకులు/ఇమామ్‌లు/మౌజాన్‌లు/పాస్టర్లకు ఒకసారి ఆర్థిక సహాయం
24	తెల్ల కార్డుదారులకు ప్రత్యేక కొవిడ్ సహాయం
25	వైఎస్సార్ ఈబీసీ నేస్తం
26	డా. వైఎస్సార్ ఆరోగ్యశ్రీ
27	వైఎస్సార్ కళ్యాణమస్తు/షాదీకా తోఫా

28	గృహ నిర్మాణం (లబ్ధిదారులకు నేరుగా చెల్లింపులు)
29	జగనన్న తోడు (వడ్డీ)
నాన్– డీబీటీ	
30	జగనన్న తోడు (రుణాలు)
31	జగనన్న గోరుముద్ద
32	వైఎస్సార్ సంపూర్ణ పోషణ
33	జగనన్న విద్యా కానుక
34	ఇంటి స్థలాలు (భూసేకరణ, భూమి అభివృద్ధికి పరిహారం చెల్లించడమయింది)
35	వైఎస్సార్ కంటి వెలుగు
36	బైజూస్ అంశాలతో 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ
37	2023, జూన్ నాటికి వరి సేకరణ (3,10,72,660 మె.ట.)
38	ఇతర పంటల సేకరణ (జూన్–2023)
39	పీడీఎస్ బియ్యం (సుమారు 79.80 లక్షల మెట్రిక్ టన్నులు)
40	విద్యుత్ సబ్సిడీ (ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు & ఆక్వా రైతులకు 200 యూనిట్లు & 9 గంటల ఉచిత విద్యుత్)

బి) గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా అందిస్తున్న 10 అగ్రగామి సేవల జాబితా:

వరుస సంఖ్య	గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థ ద్వారా అందిస్తున్న 10 అగ్రగామి సేవలు
1	ఇంటిగ్రేటెడ్ సర్టిఫికెట్
2	ఆదాయ ధ్రువపత్రం
3	విద్యుత్ బిల్లు చెల్లింపులు
4	ఆర్ఓఆర్ 1బి ధ్రువపత్రం
5	కంప్యూటరైజ్డ్ అడంగల్
6	ధ్రువపత్రంను తిరిగి జారీ చేయడం
7	లామినేషన్ సేవ
8	రైస్ కార్డులో సభ్యుని చేర్చుకోవడం
9	జనాభా సంబంధ అప్డేట్ చేయడం
10	లావాదేవీల మార్పులు

అనుబంధం– II

గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేయడంతో ప్రధాన లక్ష్యం పౌరులకు వారి ఇంటి వద్దకే పారదర్శకమైన, అవినీతిరహిత సేవలను అందించడం.

సేవలు మరియు పథకాలు అందించడంలో అవినీతిరహిత, పారదర్శకత ఉండేలా ఈ క్రింది చర్యలను తీసుకోవడమయింది:

- సామాజిక ఆడిట్ కింద సచివాలయంలో వివిధ పథకాల లబ్ధిదారుల జాబితాలను ప్రచురించడం, అభ్యంతరాలు, సూచనలను కోరడం.
- అర్హత నిబంధనలు, ఫిర్యాదుల పరిష్కారాన్ని తగురీతిగా చూపుతూ పోస్టర్ల ప్రదర్శన.
- పథకాలను ప్రారంభించే ముందు ఈ–కేవైసీని తీసుకోవడం.
- గౌరవనీయ ముఖ్యమంత్రి ఈ పథకాన్ని ప్రారంభించిన తరవాత వెంటనే డిజిటల్ రసీదు, భౌతిక రసీదును తీసుకోవడం.
- ఆధార్ ఆధారిత డీబీటీ మోడ్ ద్వారా సంక్షేమ పథకం ప్రయోజనాలు బదిలీ చేయడం.
- సంక్షేమ పథకాల షెడ్యూలింగ్, సచివాలయాలలో సంక్షేమ క్యాలెండర్‌ను ప్రదర్శించడం.
- లబ్ధిదారుల ఎంపికలో లేదా పథకాల ప్రయోజనాలను అందించడంలో మధ్యవర్తులు లేకుండా చేయడం.
- ప్రయోజనాలను ప్రారంభించడం, బదిలీ చేయడం గురించి అన్ని పథకాల లబ్ధిదారులకు నాలుగు సార్లు ఎస్.ఎం.ఎస్. సూచనలను ఇవ్వడం.
- సేవలు అందించడం కోసం ఎస్.ఎల్.ఏలు నిర్ణయించడమయింది.

శ్రీ పెట్ల ఉమాశంకర గణేశ్ (SRI PETLA UMASANKARA GANESH)(నర్సీపట్నం):: అధ్యక్షా, ధన్యవాదాలు. గౌరవ ముఖ్యమంత్రిగారు ఆనాడు పాదయాత్రలో ముఖ్యంగా గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థ, గ్రామ, వార్డు వలంటీర్ల వ్యవస్థను తీసుకొస్తానని మాటిచ్చారు. ఆ మాట ప్రకారం అధికారంలోకి రాగానే దేశంలో ఇప్పటివరకు ఎక్కడా లేనివిధంగా గ్రామ, వార్డు సచివాలయాలను, వలంటీరు వ్యవస్థలను తీసుకొచ్చారు. 2019 అక్టోబరు 2వ తేదీన మహాత్మాగాంధీ జయంతి రోజున ఈ వ్యవస్థను గౌరవ ముఖ్యమంత్రిగారు తూర్పు గోదావరి జిల్లాలో ప్రారంభించారు. ప్రతి రెండువేల జనాభాకు ఒక సచివాలయాన్ని ఏర్పాటుచేసి అందులో 10 మంది ప్రభుత్వ ఉద్యోగులను నియమించారు. ముఖ్యంగా 26 జిల్లాలలో సుమారుగా 15వేలకు పైగా సచివాలయాలను ఏర్పాటుచేశారు. అందులో గ్రామ సచివాలయాలు 11,162, వార్డు సచివాలయాలు సుమారుగా 3,842. గౌరవ ముఖ్యమంత్రిగారు గ్రామ, వార్డు సచివాలయాలలో సుమారుగా 1,35,000 మందికి పైగా ఉద్యోగులను నియమించారు. అంతేకాకుండా ముఖ్యమంత్రిగారి హామీ మేరకు ప్రొబేషన్ కాలాన్ని విజయవంతంగా పూర్తి చేసుకున్న సచివాలయ ఉద్యోగులను రెగ్యులరైజ్ చెయ్యడమే కాకుండా వారికి

కూడా పీఆర్‌సీ అమలుచేసి ప్రమోషన్ చానల్‌ను నిర్ధారించిన ఘనత గౌరవ ముఖ్యమంత్రిగారికి చెందుతుందని ఈ సందర్భంగా తెలియపరుస్తున్నాను.

సుమారుగా 540 సేవలను అందిస్తున్న అద్భుతమైన వ్యవస్థగా సచివాలయ వ్యవస్థను రూపొందించిన ఘనత గౌరవ ముఖ్యమంత్రిగారిది. కొన్ని సచివాలయాలలో ఆధార్ సెంటర్లలను కూడా ఏర్పాటుచేశారు. పాఠశాలలు, కళాశాలలో ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేసి ఆధార్ సేవలను అందిస్తున్న సంగతి అందరికీ తెలుసు. ప్రతి సోమవారం ముఖ్యంగా జిల్లా, డివిజన్, మండల కార్యాలయాలలో స్పందన కార్యక్రమం జరుగుతుంది. గ్రామ, వార్డు సచివాలయాలలో ప్రతిరోజు మధ్యాహ్నం 3 నుంచి 5 గంటల వరకు స్పందన కార్యక్రమాన్ని గౌరవ ముఖ్యమంత్రిగారు చేపట్టారు. సంక్షేమమేదైనా సరే పక్కాగా ఇంటికి వచ్చి అందించే వ్యవస్థగా గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థలు బ్రహ్మాండంగా పనిచేస్తున్నాయని ఈ సందర్భంగా తెలియపరుస్తున్నాను. ముఖ్యంగా గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థ అద్భుతంగా సేవలందిస్తోందని కేంద్ర ప్రభుత్వ అధికారులు ప్రశంసించారు. ఈ వ్యవస్థ దేశంలోనే ఆదర్శంగా నిలిచింది. నేరుగా ప్రజలకు తెలిసేలా జగనన్నకు చెబుదామనే విశిష్ఠ కార్యక్రమం ద్వారా 1902 హెల్ప్‌లైన్ నంబరును ఏర్పాటు చేసి తాము ఇచ్చిన అర్జీ ఎక్కడ, ఏ స్థాయిలో ఉంది, ఎవరి దగ్గర ఎన్ని రోజుల నుండి పెండింగ్‌లో ఉంది అన్న విషయాన్ని ప్రజలకు తెలియజేయడం, ప్రజల సమస్యలకు తక్షణమే పరిష్కారం అందించడం ఈ వ్యవస్థ ద్వారా జరుగుతుంది. ఇప్పటికే గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా సుమారుగా 3కోట్ల 66లక్షల మందికి సేవలు అందించిన ఘనత గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రారంభించిన సచివాలయ వ్యవస్థ ద్వారా చేపట్టారు. అధికారం చేపట్టినప్పటి నుండి నేటివరకు ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలలో ఒక్క అవినీతి ఆరోపణ కూడా లేకుండా, దేశానికి ఆదర్శంగా గ్రామ స్వరాజ్యంతో సుపరిపాలన అందిస్తున్న ఏకైక జననేత గౌరవ ముఖ్యమంత్రిగారని తెలియపరుస్తున్నాను. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన రోజున, గాంధీజీ కలలు కన్న రోజైన ఆగస్టు 15వ తేదీన వలంటీర్ల వ్యవస్థను ప్రారంభించారు. గ్రామంలోని ప్రతి 50 ఇళ్ళకు, ప్రతి మున్సిపల్ వార్డులో 100 ఇళ్ళకు ఒక వలంటీరుని ఏర్పాటు చేశారు. రాష్ట్రంలో గ్రామ, వార్డు వలంటీర్లను సుమారుగా 2,64,000 మందికి పైగా నియమించి ప్రజలకు సేవలందిస్తూ, గౌరవ ముఖ్యమంత్రిగారు ఆ సేవలను ప్రతి ఇంటి గుమ్మం ముందుకు తీసుకొచ్చారు.

మిస్టర్ స్పీకర్ (MR. SPEAKER): ఉమా శంకర్‌గారూ, మీరు క్వశ్చన్ ఫార్మాట్‌లో రండి.

శ్రీ పెట్ల ఉమాశంకర గణేశ్ (SRI PETLA UMASANKARA GANESH): అధ్యక్షా, గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థలు బ్రహ్మాండంగా పని చేస్తున్నాయని మీ ద్వారా గౌరవ ముఖ్యమంత్రిగారికి తెలియపరుస్తు సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ కంబాల జోగులు (SRI KAMBALA JOGULU) (రాజాం): అధ్యక్షా, ఈరోజు గ్రామ, వార్డు సచివాలయాల సేవల గురించి మాట్లాడడానికి నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు.

ఇంతవరకు ఆంధ్రప్రదేశ్‌లో జరగని పరిపాలన ఇప్పుడు జరుగుతోంది. గ్రామ, వార్డు సచివాలయాలలో సుమారు లక్షా నలభై వేల మంది ఉద్యోగులను ఏర్పాటు చేశారు. సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, వెల్‌నెస్ సెంటర్లను గ్రామాలలో ఏర్పాటు చేసి, భారతదేశంలో గాంధీజీ కలలు కన్న స్వరాజ్యం తేవాలని గౌరవ ముఖ్యమంత్రిగారు వారి పాదయాత్రలో చెప్పిన విధంగా ఈ వ్యవస్థను ఏర్పాటు చేశారు. అవినీతి లేని పరిపాలన జరుగుతోంది. భారతదేశ ప్రధాని నరేంద్ర మోదీగారు కూడా ఈ పరిపాలనను మెచ్చుకున్నారు. డా.బాబాసాహెబ్ అంబేడ్కర్ రాజ్యాంగం ప్రకారం ఈరోజు జరుగుతున్న పరిపాలనకి గౌరవ ముఖ్యమంత్రిగారు ధైర్యంతో ఈ వ్యవస్థ ఏర్పాటుకు వేల కోట్లను ఖర్చుపెట్టారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం గ్రామాల్లోనే సుపరిపాలన జరగాలి. ఒకప్పుడు చాలా దూర ప్రాంతాలకు వెళ్ళి, ఆఫీసులకు తిరిగి, అధికారులు ఫీల్డ్‌కు వెళ్ళిన సమయంలో వారు అందుబాటులో లేని పరిస్థితులలో ఎంత డబ్బు ఖర్చు చేసినా వారికి పని జరిగేది కాదు. ఈరోజు అన్నివిధాలుగా సచివాలయంలోనే వలంటరీ వ్యవస్థ ద్వారా ఎవరికీ ఇబ్బంది లేకుండా సుమారు 50 సేవలను అందిస్తున్నారు. త్రేతాయుగంలో రామరాజ్యంలో శ్రీరాముడి పరిపాలన ఏవిధంగా ఉందో ఈరోజు మన రాష్ట్రంలో గౌరవ ముఖ్యమంత్రి పరిపాలన అలానే ఉంది. అవినీతి లేదు, శాంతిభద్రతలు సక్రమంగా ఉన్నాయి. ఒకప్పుడు ప్రజలు పని మీద నిత్యం తిరుగుతుండేవారు. కానీ ఇప్పుడు వలంటీరే ఇంటికి వచ్చి వారి అవసరాలను తెలుసుకుంటున్నారు. సచివాలయంలో అన్ని సేవలను చూసుకోవడానికి 11 మంది ఉద్యోగులున్నారు. సచివాలయ ఉద్యోగుల ద్వారా పనులు జరగడం చాలా బాగుంది.

ఉ.9.20

అధ్యక్షా, రైతు భరోసా కేంద్రాలు, పాల కేంద్రాలు, డిజిటల్ లైబ్రరీలకు భవనాలు చాలా గ్రామాలలో ఏర్పాటుచేశాం. ఇంకా పది, పదిహేను శాతం పూర్తి చేయవలసిన భవనాలు ఉన్నాయి. అవి కూడా పూర్తి చేసుకుంటే భవిష్యత్తులో ప్రజలకు ఎంత అవసరమవుతుందో తెలుస్తుంది. మండలస్థాయిలో సరిగా భవనాలు లేవు. సకల సౌకర్యాలతో గ్రామస్థాయిలో గ్రామ సర్పంచ్‌కు సీటు ఏర్పాటుచేసి, ఆఫీస్ ఎస్టాబ్లిష్‌మెంట్‌ను సమకూర్చి పెద్ద పెద్ద భవనాలను ఏర్పాటు చేశారు. గ్రామాలలో హెల్త్ సెంటర్లలలో నర్సులకు అక్కడే నివసించే పరిస్థితిని కల్పించారు. ఈ విధంగా చేయడం గొప్ప విషయమే. చరిత్రలో గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిగారి పరిపాలనను అందరూ తెలుసుకుని వారే మరలా ముఖ్యమంత్రిగా వచ్చి మంచి పరిపాలనను అందించాలని ప్రజలంతా కోరుకుంటున్నారు.

శ్రీ కిలారి వెంకటరోశయ్య (SRI KILARI VENKATA ROSAIAH)(పొన్నూరు): అధ్యక్షా, ధన్యవాదాలు. రాష్ట్రంలో గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిగారు ప్రమాణస్వీకారం చేసిన రోజు ఈ రాష్ట్ర ప్రజలందరికీ ఇచ్చిన హామీలను నెరవేర్చడానికి ఒక పటిష్టమైన వ్యవస్థను రాష్ట్రంలో ఏర్పాటుచేశారు. 50 నుండి 70 ఇళ్లకు సేవలు అందించడానికి వలంటీర్ల వ్యవస్థను తీసుకువచ్చారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను, ప్రభుత్వ సేవలను ప్రజలకు అందించడానికి ప్రభుత్వ కార్యాలయాలు వారికి దగ్గరలో ఉండాలని ప్రజలకు చేరువలో గ్రామ సచివాలయాలు, వార్డు సచివాలయాలు ఏర్పాటుచేశారు. గతంలో

మండల కేంద్రాలు, రెవెన్యూ డివిజన్లకు లేక జిల్లా కేంద్రాలకు వెళ్లవలసిన అవసరం ఉండేది. ఈరోజు ప్రతి 2,000గడపలకు ఒక సచివాలయం ఏర్పాటుచేయడం వలన ప్రజలు ప్రభుత్వ సేవలు పొందడానికి చాలా సులభంగా ఉంది. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు, సేవలు అన్నింటినీ దగ్గరలోని సచివాలయానికి వెళ్లి అక్కడే వారు సేవలు పొందే విధంగా బ్రహ్మాండమైన వ్యవస్థను ఈ రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చింది. అంటే ప్రభుత్వ సేవలను గడపగడపకు తీసుకురావడం జరిగింది. సచివాలయంలో 543 సేవలు పొందుతున్నారు. దీనితోపాటు ముఖ్యమంత్రిగారు ఇచ్చిన పథకాలన్నీ సక్రమంగా అమలవుతున్నాయి. ఎప్పుడు ఏ పథకం గురించి అడిగినా వారు తెలియజేయడానికి సిద్ధంగా ఉంటారు. అర్హత కలిగిన లబ్ధిదారులకు కావలసిన సేవలు గ్రామ సచివాలయంలో పొందవచ్చు. రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగులకు సెప్టెంబరు 1, 2019లో పరీక్ష నిర్వహించి అదే నెల 30వతేదీన రిజల్ట్ డిక్లేర్ చేసి ఎక్కువ మార్కులు వచ్చిన వారికి ఉద్యోగ నియామకాలు ఇవ్వడం జరిగింది. గ్రామ సచివాలయాలలో 1,37,000మంది ఉద్యోగులను నియమించారు. కులం, మతంతో సంబంధం లేకుండా ఉద్యోగ నియామకాలు చేపట్టారు. దేశంలోనే మొట్టమొదటిసారిగా ఈ నియామకాలు పారదర్శకంగా జరిగాయి. గ్రామ, వార్డు సచివాలయల నుండి ప్రజలకు అన్ని రకాల సేవలను అందిస్తున్నారు.

అధ్యక్షా, గ్రామ సచివాలయంలో పనిచేసే ఉద్యోగులలో ప్రొబేషన్ పీరియడ్ కంప్లీట్ అయిన వారిలో కొంత మంది ప్రభుత్వ సేవలను సరిగా ప్రజలకు తెలియజేయకపోవడం సచివాలయాలను సందర్శించినప్పుడు గమనించాం. ప్రభుత్వ సేవలన్నింటినీ వివరంగా తెలియజేస్తూ బోర్డులను ఏర్పాటుచేయాలని చెప్పాము. ఒక వ్యక్తి తనకు ఫలానా సర్టిఫికేట్ కావాలని అడిగినప్పుడు దానిని ఇంత టైమ్‌లో విడుదల చేస్తామని చెప్పాలి. సచివాలయం ముందు పెద్దగా కనపడేటట్లు ప్రభుత్వ సేవలు వినియోగించుకోవడానికి ఏ సేవకు ఎంత సమయం పడుతుంది అనేది వివరంగా బోర్డులపై రాసి పెడితే ఆలస్యం కాకుండా సేవలు వినియోగించుకుంటారు. మేము గడపగడపకు వెళ్లినప్పుడు గ్రామ సచివాలయాలు సరిగా పనిచేయడం లేదు, మేము ఫలానా సర్టిఫికేట్ కోసం అప్లై చేస్తే వారు ఇవ్వలేదని చిన్నచిన్న కంప్లైంట్లు వస్తున్నాయి. ఇలాంటివి రాకుండా బోర్డులపై డీటైల్‌గా రాసినట్లయితే అన్ని ప్రభుత్వ సేవలను పొందడానికి ప్రజలు సులభంగా అర్థం చేసుకుని వినియోగించుకుంటారని తెలియజేస్తున్నాను. కొన్ని గ్రామ సచివాలయాలలో ఉద్యోగులు సరిగా పనిచేయకపోవడం వలన కూడా ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అందువలన ప్రతి గ్రామ సచివాలయాలలో ప్రభుత్వ సేవలపై అవగాహన కల్పించేందుకు, వారికి కావలసిన సర్టిఫికేట్స్‌కు నిర్దేశించిన సమయాన్ని తెలుపుతూ బోర్డులు ఏర్పాటుచేయాలని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ చింతల రామచంద్రారెడ్డి (SRI CHINTALA RAMACHANDRAREDDY) (పీలేరు): అధ్యక్షా, భవిష్యత్తులో భూముల రిజిస్ట్రేషన్లు, డ్రైవింగ్ లైసెన్స్ కోసం ప్రజలు మండల, డివిజినల్, జిల్లా కేంద్రాలకు వెళ్లకుండా మరింత సౌలభ్యంగా ఉండడం కోసం గ్రామ సచివాలయాల ద్వారా మరికొన్ని సేవలు అదించడానికి ప్రభుత్వం ఆలోచిస్తుందా? మొదట్లో దాదాపు 600 నుండి 700 వరకూ సేవలను అందిస్తామన్నారు. ఇప్పడు చేస్తున్న దానికి అదనంగా భవిష్యత్తులో మరిన్ని సేవలు

అందిస్తుందా? రాష్ట్ర వ్యాప్తంగా సచివాలయాల్లో ఖాళీలు ఉన్నాయి. రకరకాల కారణాలతో, కొంత మంది వేరే ఉద్యోగాలు వచ్చి వెళ్లిపోవడంతో ఒకటి, రెండు ఖాళీలు ఏర్పడుతున్నాయి. వాటిని ఎప్పుడు భర్తీ చేస్తారని తమరి ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను. కొన్ని నియోజకవర్గాలలో సచివాలయ భవనాలు నిర్మించకుండా ప్రతిపక్ష పార్టీవారు స్టేలు తెచ్చి ఆపేశారు. దాదాపు నాలుగున్నరేళ్లు పూర్తవుతుంది. హైకోర్టులో గవర్నమెంటు లాయర్లు ప్రభుత్వం తరఫున ఏమి వాదిస్తున్నారో తెలియదు. వారిని పిలిపించి త్వరగా హైకోర్టులో స్టేలు వెకేట్ చేయించి సచివాలయ భవనాలను పూర్తి చేయించాలని కోరుతున్నాను. ఆరు నెలల సమయం ఉన్నందున ఆ సచివాలయ భవనాలను పూర్తి చేయిస్తే అందరికీ సౌకర్యంగా ఉంటుంది. దీనిపై మంత్రిగారు దృష్టి పెట్టాలని కోరుతున్నాను. సచివాలయ ఉద్యోగుల బదిలీలలో కొన్ని ప్రత్యేకమైన కేసులలో తప్ప జీవిత భాగస్వాములకు ట్రాన్స్‌ఫర్స్ ఇవ్వలేదు. భర్త ఒక జిల్లాలో పనిచేస్తే, భార్య మరొక జిల్లాలో పనిచేస్తున్నారు. కాబట్టి భార్యాభర్తల విషయాన్ని సానుభూతితో పరిశీలించి వారి బదిలీలకు సహాయం చేసే విధంగా ప్రభుత్వం కొన్ని మార్గదర్శకాలను జారీ చేయాలని తమరిద్వారా మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

ఉ.09.30

శ్రీ కరణం ధర్మశ్రీ (SRI KARANAM DHARMASRI): అధ్యక్షా, గ్రామ, వార్డు సచివాలయాలు సుమారు 543 రకాల పౌరసేవలు అందిస్తున్నాయి. గౌరవ ముఖ్యమంత్రిగారి అధ్యక్షతన మన ప్రభుత్వం అద్భుతమైన సంస్కరణను క్షేత్రస్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకు తీసుకువచ్చిన సచివాలయ వ్యవస్థ విధానాన్ని ఇతర రాష్ట్రాల నుండి వచ్చి అధ్యయనం చేస్తున్నారు. సచివాలయ వ్యవస్థ అంత కీర్తిని, స్ఫూర్తిని కలిగించింది. అయితే సచివాలయాల రూపకల్పనలో రెండు మూడు పంచాయతీలు కలిపి ఒక సచివాలయంగా ఏర్పాటు చేయడం జరిగింది. రెండువేల మంది జనాభా ఉంటే ఒక సచివాలయం ఏర్పాటు చేశారు. కానీ సుదూరంగా ఉండి 1100, 1200 జనాభా ఉన్న రెండు పంచాయతీలు కలిపి ఒకే సచివాలయాన్ని ఏర్పాటు చేశారు. దానివలన ఏదైనా సర్వీసు పొందాలంటే ఒక గ్రామం నుండి మరొక గ్రామానికి రావాలంటే ఇబ్బందిగా ఉంటున్నది. కాబట్టి కొత్త సచివాలయాల ఏర్పాటు విషయంలో ఏదైనా ఆలోచన ఉందా? గాంధీ జయంతి అయిన అక్టోబరు 2, 2020న గ్రామసచివాలయ వ్యవస్థ రూపకల్పన చేసినప్పుడు అంతగా ఆలోచించలేదు. ఉదాహరణకు ఏజెన్సీ ప్రాంతాలలో చిన్న చిన్న గ్రామాలలో 500మంది జనాభా ఉన్న చోట కూడా 140 సచివాలయాలు ఏర్పాటు చేశారు. ఫలితంగా సర్వీసులు అందించడంతోపాటు సచివాలయానికి నిధులు కేటాయించేటప్పుడు ₹20లక్షలు, ₹40లక్షలు ఇవ్వడం వలన ఆ గ్రామాభివృద్ధికి దోహదపడింది. చోడవరం పంచాయతీలలో 25వేలమంది ఓటర్లు, జనాభా 50వేలు ఉంటే ఇంచుమించు ఏడెనిమిది సచివాలయాలు రావాల్సిన స్థానంలో కేవలం ఐదు సచివాలయాలే వచ్చాయి. కాబట్టి ఇలాంటి పరిస్థితులలో సర్వీసులు అందించడం కష్టమవుతున్నది. ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉండి ఒకే సచివాలయం మీద భారం పెట్టి చేస్తున్నా, అక్కడ మ్యాన్‌పవర్ సరిపోవడం లేదు. కాబట్టి కొత్తగా

సచివాలయాలు ఏర్పాటుచేసే ఆలోచన ఏమైనా ఉందా? కొత్తగా సచివాలయాలలో ఉద్యోగాలు కల్పించే ఆలోచన ఉందా? ఉదాహరణకు చోడవరం మండలంలో బెన్నవోలు, అంకుపాలెం గ్రామాల మధ్య చాలా దూరం ఉంది. చుట్టూ తిరిగి వెళ్ళాల్సిన పరిస్థితి ఉంది. కాబట్టి కనీసం వెయ్యిమంది జనాభా ఉన్నచోట కొత్తగా గ్రామ సచివాలయం ఏర్పాటు చేస్తే బాగుంటుందని మీద్వారా మంత్రిగారికి సూచిస్తున్నాను.

శ్రీ బూడి ముత్యాలనాయుడు (SRI BUDI MUTYALANAIDU): అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన అంశాలు నోట్ చేసుకున్నాను. సాధ్యాసాధ్యాలను పరిశీలించి చేయగలిగిన అంశాలను ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కారం చేయడానికి ప్రయత్నం చేస్తాము. ప్రభుత్వం ఏర్పడిన తరవాత గౌరవ ముఖ్యమంత్రిగారి పరిపాలనా, ఆలోచనా విధానం ఎంత గొప్పదంటే గతంలో గ్రామీణ ప్రాంతాలలో ఉండేవారు, వార్డులలో ఉండేవారు వారికి కావాల్సిన సంక్షేమ కార్యక్రమాల గురించి, వ్యక్తిగత కుటుంబ సర్టిఫికేట్ల గురించి అనేక ఇబ్బందులు పడే పరిస్థితి గత ప్రభుత్వాల కాలంలో ఉండేది. జగన్మోహన్‌రెడ్డిగారు ముఖ్యమంత్రి అయిన తరవాత ప్రతి గ్రామంలో, వార్డులలో ప్రతి రెండువేల మంది జనాభాకు ఒక సచివాలయాన్ని ఏర్పాటు చేయాలని, ఆ సచివాలయంలో పనిచేయడానికి ఉద్యోగావకాశాలు కల్పించడమే కాకుండా ఆ సచివాలయం ద్వారా ప్రజలకు కావాల్సిన సౌకర్యాలు అందివ్వాలనే ఆలోచనతో రాష్ట్రవ్యాప్తంగా 15,004 సచివాలయాలలో ఎనిమిది శాఖలకు చెందిన సుమారు 1,60,000మంది ఉద్యోగులను నియమించడం జరిగింది.

అధ్యక్షా, గతంలో గ్రామాలలో, వార్డులలో ఉండే ప్రజలు వారికి అవసరమైన సర్టిఫికేట్లు, సంక్షేమ కార్యక్రమాలకు దరఖాస్తు చేసుకోవాలంటే మండల కార్యాలయాలకు, రెవెన్యూ డివిజన్ కార్యాలయాలకు, జిల్లా కార్యాలయాలకు వెళ్ళాల్సి ఉండేది. కానీ మన ప్రభుత్వం వచ్చిన తరవాత ముఖ్యమంత్రిగారు ఏర్పాటుచేసిన సచివాలయ వ్యవస్థ ద్వారా ఆ గ్రామాలలో, వార్డులలో ఎటువంటి సదుపాయం కావాలన్నా, ఎటువంటి పథకానికైనా దరఖాస్తు చేసుకోవాలన్నా, ఎటువంటి లబ్ధి పొందాలన్నా గత ప్రభుత్వాల మాదిరిగా మండల, రెవెన్యూ, జిల్లా కేంద్రాలకు వెళ్ళే అవసరం లేకుండా వారు కనీసం గ్రామ సచివాలయానికి వెళ్ళే అవసరం కూడా లేకుండా వలంటీర్ వ్యవస్థను తీసుకువచ్చి ప్రతి యాభై నుండి అరవై కుటుంబాలకు ఒక వలంటీరుని నియమించారు. వలంటీరు ప్రతి ఇంటికి వెళ్ళి ప్రభుత్వం అమలు చేయాలనుకుంటున్న సంక్షేమ కార్యక్రమాలకు అర్హులైన వారందరి వద్ద దరఖాస్తులు తీసుకుని సచివాలయానికి అందించి చిత్తశుద్ధితో ఆ కార్యక్రమం ద్వారా లబ్ధి చేకూరేటప్పుడు నేరుగా లబ్ధిదారుల ఇంటికి వెళ్ళి అందజేసే వలంటీర్ వ్యవస్థ తీసుకురావడం జరిగింది. గత ప్రభుత్వం అర్హత కలిగిన పథకం లబ్ధిదారుడికి చెందాలంటే జన్మభూమి కమిటీలను ఏర్పాటు చేసి తద్వారా దోపిడీకి తెరతీసింది. కానీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిగారి ఆలోచనా విధానం వలన వారు చేపట్టిన కార్యక్రమాల వలన ఎక్కడా ఒక్క రూపాయి లంచం లేకుండా, ఎక్కడా కులం, మతం, రాజకీయాలు వంటి వివక్ష లేకుండా కేవలం అర్హతను ప్రామాణికంగా తీసుకుని అర్హులైన వారికి సచివాలయ వ్యవస్థ ద్వారా అందిస్తున్నాము.

సభ్యులు రామచంద్రారెడ్డిగారు మాట్లాడుతూ ఈ సేవలే కాకుండా ఇతరత్రా సేవలు ఏవైనా అమలు చేస్తున్నారా అని అడిగారు. గత మాసంలోనే భూముల రిజిస్ట్రేషన్లు కూడా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి వెళ్ళి రిజిస్ట్రేషన్లు చేసుకునే అవసరం లేకుండా గౌరవ ముఖ్యమంత్రిగారు గ్రామ సచివాలయాలలోనే రిజిస్ట్రేషన్లు జరగాలని, ఆ గ్రామంలో ఉండే రైతులకు కావాల్సిన రిజిస్ట్రేషన్లు జరిపే విధంగా ఇప్పటికే 1502 సచివాలయాల్లో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. 2000మంది సచివాలయ సిబ్బందికి ప్రస్తుతం ట్రైనింగ్ ఇవ్వడం జరుగుతోంది. ఇవే కాకుండా భవిష్యత్తులో గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో ఉన్న ప్రజలకు ఇబ్బంది కలగకుండా మరిన్ని సేవలు పొందే విధంగా చర్యలు చేపట్టేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఆలోచనలు చేస్తున్నది.

అంతేకాకుండా ఈ సేవలే కాకుండా ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని ప్రతి సచివాలయ పరిధిలో సుమారుగా ₹1.10కోట్లతో సచివాలయ భవనం, రైతులకు సేవలు అందించేందుకు ఆర్‌బీకే సెంటర్లు, ప్రజలకు వైద్యం అందించేందుకు వెల్‌నెస్ హెల్త్ సెంటరు, ఆ గ్రామంలోని విద్యార్థుల కోసం డిజిటల్ లైబ్రరీని ఏర్పాటు చేయడం ప్రారంభించాము. ఇప్పటికే కొన్ని సచివాలయాల భవనాలు నిర్మాణం పూర్తయ్యాయి, మరికొన్ని పూర్తయ్యే దశలో ఉన్నాయి. ఇంచుమించుగా అన్ని సచివాలయాల భవనాలు వీలైనంత త్వరగా పూర్తి చేసేందుకు ప్రభుత్వం ఆలోచన చేస్తుందని తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, సచివాలయ వ్యవస్థ ద్వారా ఇప్పుడు అందిస్తున్న 563 సేవలు కాకుండా అదనంగా మరికొన్ని సేవలను అందిస్తున్నాము. గౌరవ ముఖ్యమంత్రిగారి ఆదేశాలతో ఈమధ్యనే జగనన్న సురక్ష అనే పథకాన్ని చేపట్టాము. ఇప్పటికే ఆ గ్రామాలలో ప్రజలకు కావాల్సిన అనేక కార్యక్రమాలను సచివాలయాల ద్వారా అందిస్తున్నప్పటికీ ఇంకా ఏవైనా, ఏ ఇంట్లోనైనా ప్రజలకు కావాల్సిన సర్టిఫికేట్స్‌గానీ, సంక్షేమ పథకాలు, ఇళ్ళ నిర్మాణం వంటి ఏ పథకానికైనా అర్హత కలిగినవారు ఎవరైనా ఉన్నట్లయితే జల్లెడ పట్టి ప్రతి ఇంటికి ఒక టీమ్‌ను ఏర్పాటు చేసి ఆ టీమ్ ద్వారా వలంటీర్లను తీసుకుని వెళ్లి ప్రతి ఇంట్లో ఏ అవసరం ఉందనే జాబితాను తయారు చేసుకుని టీమ్ అందరినీ కూడా ప్రతి సచివాలయానికి పంపించి మండల లెవల్ ఆఫీసర్లను అక్కడికే పంపించేందుకు రెండు టీమ్‌లుగా ఏర్పాటు చేయడం జరిగింది. ఒక టీమ్ ఒక సచివాలయంలో ఉంటే మరో టీమ్ రెండో సచివాలయంలో ఉండే విధంగా ఏర్పాటుచేసి ఆ గ్రామంలో వారికి కావాల్సిన సర్టిఫికేట్స్ కోసం ధరఖాస్తు చేసుకున్న వెంటనే వారందరికీ అందించేందుకు 'జగనన్న సురక్ష' అనే కార్యక్రమాన్ని ప్రారంభించి అన్ని సచివాలయాలలో ఈ కార్యక్రమాన్ని అమలుచేసి వారికి కావాల్సిన సర్టిఫికేట్స్ అందించే కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. సుమారుగా రాష్ట్రం మొత్తం చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమంలో 95లక్షల మందికి ఉచితంగా సర్టిఫికేట్స్ ఇచ్చే కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది.

ఉ.09.40

అధ్యక్షా, ప్రజలు చాలా సంతోషించారు. ఎందుకంటే ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరిగే కన్నా అధికారులను గ్రామాలకు పంపించి ప్రజల నుంచి దరఖాస్తులను తీసుకొని రూపాయి ఖర్చు లేకుండా వెంటనే అన్ని రకాల సర్టిఫికేట్స్‌ను అందించే కార్యక్రమాన్ని మన జగనన్న ప్రవేశపెట్టారు. నిజంగా సురక్ష అంటే వారందరికి రక్షణగా నిలబడి ఈ సురక్ష కార్యక్రమం ద్వారా వారికి కావలసిన అనేక సర్టిఫికేట్‌లను అందిస్తున్నారు. ప్రజలు నిజంగా రుసుమును చెల్లించే కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టినట్లయితే ₹46కోట్లు ఖర్చు అవుతుంది. ఈ ₹46కోట్లను ఉచితంగా కార్యక్రమాన్ని చిత్తశుద్ధితో చేసే విప్లవాత్మకమైన కార్యక్రమాన్ని మన రాష్ట్ర ముఖ్యమంత్రిగారు చేపట్టారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో లబ్ధి పొందిన లబ్ధిదారులందరూ కూడా జగన్మోహన్‌రెడ్డిగారి నాయకత్వాన్ని బలపరుస్తూ, ఇటువంటి ముఖ్యమంత్రి ఉంటేనే గ్రామ, వార్డు సచివాలయాల్లో న్యాయం జరుగుతుంది. మంచి కార్యక్రమాలు జరుగుతాయని మన ముఖ్యమంత్రిగారి పరిపాలన ఎప్పుడూ కూడా ఉండాలని భావిస్తూ మేము కూడా అండగా ఉంటామని చెప్పి తెలియజేస్తున్నాను. మేము కూడా అక్కడకు వెళ్లేటప్పుడు మాకు ఆనందాన్ని ఇచ్చిందని తెలియజేసుకుంటూ మరొకమారు గౌరవ కరణం ధర్మశ్రీగారు, రామచంద్రారెడ్డిగారు, గణేశ్‌గారు రోశయ్యగారు చెప్పిన సూచనలను అమలుచేసే విధంగా ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకుపోతాం. ప్రజలకు కష్టం లేకుండా వారి వద్దకు చేరువగా తీసుకువెళ్లేందుకు సచివాలయ వ్యవస్థను ప్రారంభించాము. కాబట్టి సచివాలయాల వ్యవస్థలో మరికొన్ని సేవలు అందించే చర్యలు చేపడతామని తెలియజేస్తున్నాము.

శ్రీ యు.వి.రమణమూర్తి రాజు (కన్నబాబు) (SRI U.V.RAMANAMURTHY RAJU) (ఎలమంచిలి): అధ్యక్షా, మంత్రిగారు అన్నీ చెప్పారు. నాకు ఒక చిన్న అనుమానం. సచివాలయాల్లో మిగిలిపోయిన పోస్టుల గురించి నాకు తెలియదు. కానీ కొన్ని సచివాలయాల్లో ముగ్గురు నుండి ఐదుగురు ఉన్నారు. సగానికి పైగా ఖాళీలు ఉన్నాయి. మహిళా పోలీసు వ్యవస్థ ఇంతకు ముందు ఎస్పీ గారి కంట్రోల్‌లో ఉండేది. ఇప్పుడు ఎవరి కంట్రోల్‌లో ఉందో తెలియదు. వాళ్లు డ్యూటీకి సరిగా రావడం లేదు, పని చేయడం లేదు. అందువలన గ్రామ సచివాలయ ఉద్యోగాలు భర్తీ చేసే అవకాశం ఉందా, లేదా? ఎప్పటిలోగా భర్తీ చేస్తారో తెలియజేయాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ మల్లాది విష్ణు (SRI MALLADI VISHNU) (విజయవాడ సెంట్రల్): అధ్యక్షా, ధన్యవాదాలు. మంత్రిగారు చాలా చక్కగా సమాధానం చెప్పారు. ఈ సచివాలయాల వ్యవస్థను తీసుకొచ్చిన తరువాత ప్రజలకు నేరుగా మేలు జరిగే కార్యక్రమం జరుగుతుంది. ఎందుకంటే ప్రజల మధ్య సచివాలయాలు ఉండటం ద్వారా చిన్న చిన్న ఇష్యూస్ ఉన్నాయి. కుల సర్టిఫికేట్స్‌కు వెళ్లినప్పుడు అక్కడ వీఆర్వోలు సరిగ్గా స్పందించడం లేదు. మొన్న మా నియోజకవర్గంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించాము. అందులో 32వేల సర్టిఫికేట్స్‌ను ఇచ్చాము. ఇంకా దరఖాస్తులు వస్తున్నాయి. మరొక్కసారి ఈ కార్యక్రమం ద్వారా అధికారులందరూ కూడా క్షేత్రస్థాయిలోఉన్న

సచివాలయాలకి ఇంకా ఏమైనా ఉంటే వాటన్నింటికీ సమయం కేటాయించి క్లియర్ చేయాలని ఆదేశాలు ఇస్తే బాగుంటుంది. ఎందుకంటే మనం ఎంత చేసినా కూడా పెండింగ్ ఉంటున్నాయి. కొంత మంది వీఆర్వోలు మార్గదర్శకాలు సరిగా లేకపోవడం మూలంగా తప్పించుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయి. కాబట్టి ఇటువంటి కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో నిర్వహించి వాళ్లందరికీ కూడా సర్టిఫికేట్స్‌ను ఇప్పించవలసిందిగా మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ బూడి ముత్యాలనాయుడు (SRI BUDI MUTYALANAIDU) : అధ్యక్షా, గౌరవ సభ్యులు కన్నబాబు గారు మాట్లాడుతూ సచివాలయాల్లో ఉండవలసిన సిబ్బంది ఖాళీల గురించి మాట్లాడడం జరిగింది. చాలా సచివాలయాల్లో కొన్ని ఖాళీలు ఉన్న మాట మా దృష్టికి వచ్చింది. త్వరలోనే ఈ అంశం మీద చర్యలు తీసుకొని ఖాళీలను భర్తీ చేయడానికి కృషి చేస్తాము. సర్టిఫికేట్స్‌ను జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజలకు అందజేయడం జరిగింది. ఇటువంటి కార్యక్రమాలను మళ్లీ అమలుచేస్తే బాగుంటుందని గౌరవ సభ్యులు మాట్లాడారు. ప్రజలకు మంచి చేసే ఆలోచనను గౌరవ ముఖ్యమంత్రిగారు చేశారు. జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా అన్ని గ్రామాల్లోకి సిబ్బందిని పంపించి సర్టిఫికేట్‌లు ఇచ్చే విధానానికి ప్రజలందరూ సంతోషాన్ని వ్యక్తం చేశారు. నేరుగా మా ఊరు వచ్చి సర్టిఫికేట్స్ ఇచ్చే విధానం గొప్ప విధానం అని చెబుతున్నారు. భవిష్యత్తులో కూడా ఇటువంటి కార్యక్రమాన్ని మరొకసారి అమలుచేయమని గౌరవ సభ్యులు అడిగిన మాటలను కూడా ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువెళతాము. మరొకసారి భవిష్యత్తులో ఇటువంటి కార్యక్రమాన్ని ఏర్పాటుచేస్తే బాగుంటుంది. ప్రజలకు మంచి చేసే ఆలోచన. సచివాలయాల్లో కావలసిన ఎటువంటి సర్టిఫికేట్స్ అయినా సురక్ష కార్యక్రమంలో గ్రామాల్లోకి రెండు బృందాలుగా పంపించడం జరిగింది. అన్ని సచివాలయాల్లో కూడా ప్రజలకు కావలసిన సేవలు ఇప్పటికీ అందిస్తున్నాము, సిబ్బంది బాధ్యతగా, చిత్తశుద్ధితో పని చేస్తున్నారు. గౌరవసభ్యులు చెప్పిన విధంగా ఆ గ్రామం ప్రజల దరఖాస్తుకు తగ్గట్లుగా సర్టిఫికేట్స్‌ను వీలైనంత త్వరగా ఇచ్చే కార్యక్రమాన్ని చేపట్టాలని రాష్ట్ర అధికారులకు గ్రామ స్థాయి అధికారులకు ఆదేశాలు జారీ చేస్తాము.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): ప్రశ్న నం.2031

ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్
ONLINE REGISTRATION

ప్రశ్న నం.2031

సర్వశ్రీ అనగాని సత్యప్రసాద్, డా.నిమ్మల రామానాయుడు, డా.డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి, కింజరాపు అచ్చెన్నాయుడు, డా.అశోక్ బెందాళం, ఎమ్మెల్యేలు.

SARVASRI ANAGANI SATYA PRASAD, DR.NIMMALA RAMANAIDU, DR.DOLA SREE BALA VEERANJANEYA SWAMY, ATCHANNAIDU KINJARAPU, DR.ASHOK BENDALAM, MLAs.

గౌరవనీయులైన రెవెన్యూ శాఖ మంత్రిగారు దయ చేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) రాష్ట్రంలోని రిజిస్ట్రేషన్ శాఖలో ఆస్తుల ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్‌ను ప్రవేశపెట్టడం వల్ల ప్రజలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్న విషయం ప్రభుత్వం దృష్టికి తీసుకురావడమయిందా;

ఆ) ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ తర్వాత ఆస్తి యజమానులకు అసలు దస్తావేజుకు బదులుగా నకలు ఆస్తి దస్తావేజులను జారీ చేస్తున్నారన్న విషయం వాస్తవమేనా;

ఇ) అయితే, అసలు దస్తావేజులను జారీ చేయడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేమిటి?

గౌరవనీయులైన రెవెన్యూ శాఖ మంత్రి (శ్రీ ధర్మాన ప్రసాదరావు):
HON'BLE MINISTER FOR REVENUE (SRI DHARMANA PRASADARAO):

అ) లేదండీ.

ఆ) లేదండీ,

ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

అధ్యక్షా, ఎవరు వేసినా ఇది చాలా మంచి ప్రశ్న. మీద్వారా ప్రజలకు కూడా పూర్తి వివరాలు తెలియజేయాలి. రెండు నిమిషాలు నాకు అవకాశం ఇస్తే క్లారిఫై చేస్తాను. ప్రభుత్వాలు డిపార్ట్‌మెంట్‌లో వస్తున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని అడాప్ట్ చేసుకొనే సందర్భంలో పౌరులు ఒక్కసారే అర్థం చేసుకొనే అవకాశం ఉండదు. ఇలాంటి ఫోరమ్‌లో మనం తెలియజేసిన తరవాత వాళ్లకు ఒక క్లారిటీ వస్తుంది. రిజిస్ట్రేషన్ శాఖలో ఒక కొత్త యాక్ట్ వచ్చింది. ఈ యాక్ట్ ప్రకారం మనం శాఖలో కూడా చాలా సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించాము, విప్లవాత్మకమైన మార్పులను తీసుకువచ్చాము. ఇది కూడా ఒక పెద్ద సంస్కరణే. ఆ శాఖ సేవలపట్ల విసుగు చెందుతున్న వినియోగదారులకు పరిష్కారం ఇప్పుడు లభించింది. కొన్ని సంఘాల నుంచి కొంతమంది నన్ను కలిశారు. వాళ్లు అనేది ఏమిటంటే భౌతికంగా డూప్లికేట్ డాక్యుమెంట్ ఇస్తున్నారు. కొత్త పద్ధతిలో ఒరిజనల్ డాక్యుమెంట్‌ను ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్‌లో ఇప్పుడు ఇవ్వడం లేదు. అది ఉపయోగపడదు కదా ఇంత డబ్బు పెట్టి కొన్నటువంటి ఆస్తికి ఆ పత్రం ఎందుకు అనే భావన ఉంది కొనుగోలుదారులు ఈ పద్ధతిని మార్చండి అని అడిగారు. అసలు విషయమేమిటంటే ఒరిజనల్, డూప్లికేట్ అనేది ఉండదు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్‌లో ఎంత అడ్వాంటేజ్ అంటే ఇంతకు ముందు డాక్యుమెంట్‌లలో భౌతికంగా చేసిన సంతకం ఒక్కసారిగా నాది కాదని దబాయించిన సందర్భాలు ఉన్నాయి. ఇప్పుడు లక్షలాది కేసులు దేశమంతటా కోర్టులలో ఉన్నాయి. చాలా మంది ఫోర్జరీ చేసిన సందర్భాలు కూడా ఉన్నాయి. ఇప్పుడు ఫోర్జరీ 100శాతం కూడా కంట్రోల్ అయింది. డిజిటల్‌గా ఒక రికార్డ్ ఎప్పటికీ పౌరులకు అందుబాటులో ఉంటుంది. ఇచ్చిన కాపీని డూప్లికేట్ అనవలసిన అవసరం లేదు. డూప్లికేట్, ఒరిజినల్ అని ఎవరు నిర్ణయించాలి? ఈ దేశంలోని చట్టాలు నిర్ణయించాలి. డూప్లికేట్ పత్రాలను బ్యాంక్‌లు, అన్ని ప్రభుత్వ కార్యాలయాలు అంగీకరిస్తాయి. చట్టం ఆవిధంగా సవరణ తీసుకువచ్చింది. అంతేకానీ అపోహ పెట్టుకోవద్దు. మీద్వారా సభ్యులకు, ఈ సభ ద్వారా

పౌరులకు కూడా చెబుతున్నాను. పూర్వం ఉండే సమస్యలు ఇప్పుడు ఉండవు. ఇందులో వచ్చిన ఒకటి రెండు సంస్కరణల గురించి చెబుతాను. గ్రామపంచాయతీ కార్యాలయం రిజిస్ట్రేషన్ కార్యాలయం అవుతుంది. ప్రస్తుతం 2000 గ్రామపంచాయతీ కార్యాలయాల్లో ప్రారంభించి ఇప్పటికే 1800 రిజిస్ట్రేషన్స్ అయినాయి. ట్రైనింగ్ కూడా కంప్లీట్ అయింది. రేపో మాపో స్పీడ్ అందుకుంటుంది. ఇకపోతే రాష్ట్రమంతటా ఈ విధంగా చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలి.

ఉ.9.50

దశలవారీగా అంతా పూర్తవుతుంది. ఆన్‌లైన్ విధానంలో రిజిస్ట్రేషన్ అయిన వెంటనే తహశీల్దారు ఆఫీసుకు వెళ్లి మరలా ముటేషన్ కోసం కాగితం పెట్టుకోవలసిన అవసరం లేదు. మ్యుటేషన్ ఆటోమేటిక్‌గా జరిగిపోతుంది. ఇది ప్రజలకు చాలా ఉపయోగకరమని నేను మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, రిజిస్ట్రేషన్ రుసుములు చెల్లించడంలో చాలా మందికి అపోహలుంటాయి. సబ్ రిజిస్ట్రార్ మాకు ఎక్కువ రుసుము వేశాడు, రికమెండ్ చేయడం వలన వాళ్లకు తక్కువకు చేశాడు అని అనుకుంటుంటారు. నిజానికి అధికారి నిజాయతీగా పనిచేసినా అతను కొన్నిసార్లు నిందలు పడే అవకాశం ఉంటుంది. కొన్నిసార్లు తెలియక తప్పుచేసినా శిక్ష అనుభవించే పరిస్థితి ఉంటుంది. వాటన్నింటికీ ఇప్పుడు ఫుల్‌స్టాప్ పడుతుంది. ప్రతి సర్వే నంబరు, దానికి చెల్లించాల్సిన రుసుములన్నీ ఆన్‌లైన్‌లో వచ్చేస్తాయి. ఒక వినియోగదారుడు అతనికి కావలసిన సర్వే నంబరు కొడితే అతనికి కావలసిన రుసుములన్నీ వచ్చేస్తాయి. చాలా పారదర్శకంగా ఉంటుంది. సబ్‌రిజిస్ట్రార్ దాచలేడు, పౌరుడికి అయోమయం ఉండదు. దీంట్లో ఎవరికీ అపోహలు వచ్చే అవకాశం లేదు. Motives attribute చేసే ప్రమాదం లేదు. ఇవన్నీ వీటిలో అడ్రస్ చేశారు. సబ్‌రిజిస్ట్రార్ ఇష్టమొచ్చినట్లుగా నిర్ణయాలు తీసుకునే అవకాశం లేదు. ఈమధ్య స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ ఉన్నతాధికారులు ఎస్‌ఎల్‌బీసీలో బ్యాంకర్లను కలిసి వారికి ఉన్న సందేహాలన్నీ క్లారిఫై చేశారు. బ్యాంకర్లు, అధికారులు ఈ విధానాన్ని అప్రూవ్ చేశారు. పౌరులు ఏ బ్యాంకుకి వెళ్లినా లభిస్తున్న పత్రాలను పూర్వంలాగానే ఆమోదిస్తారు. అందువలన దీనిపట్ల ఎటువంటి అపోహ అవసరం లేదు. ఒక విధానం మారినప్పుడు సాంకేతిక పరిజ్ఞానం కొత్తది వస్తున్నప్పుడు ప్రయోజనం ఉంటేనే ప్రభుత్వం అడాప్ట్ చేసుకుంటుంది. దీంట్లో అనేక రకాల ప్రయోజనాలు ఉన్నాయి కాబట్టే అడాప్ట్ చేశాం. ఎవరికీ అపోహలు అవసరం లేదు. ప్రశ్న ఎవరు వేసినా మంచి ప్రశ్నే. ఇది ప్రజలకు తెలియచేయడానికి ఈ సందర్భంగా అవకాశం వచ్చింది. ధన్యవాదాలు.

మిస్టర్ స్పీకర్ (MR. SPEAKER): ప్రశ్న నం.1984

ధూప దీప నైవేద్య పథకం
DHOOPA DEEPA NAIVEDYA SCHEME

ప్రశ్న నం.1984

సర్వశ్రీ మల్లాది విష్ణు, కిలారి వెంకట రోశయ్య, బొల్లా బ్రహ్మనాయుడు, ఎం.ఎల్.ఏలు.

SARVASRI MALLADI VISHNU, KILARI VENKATA ROSAIAH, BOLLA BRAHMA NAIDU, MLAs.

గౌరవనీయులైన ఉప-ముఖ్యమంత్రి (దేవదాయ శాఖ) గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

అ) ధూప దీప నైవేద్యం పథకం అమలులో ఉన్న దేవాలయాల వివరాలు, ఈ పథకం కోసం ఖర్చు చేసిన మొత్తం వివరాలు ;

ఆ) 2014, జూన్ నుండి 2019, మే వరకు గల కాలంలో ఈ పథకం అమలైన దేవాలయాల వివరాలు ఏమిటి?

గౌరవనీయులైన ఉప-ముఖ్యమంత్రి (దేవదాయ శాఖ) (శ్రీ కొట్టు సత్యనారాయణ):

HON'BLE DEPUTY CHIEF MINISTER (ENDOWMENTS) (SRI KOTTU SATYANARAYANA):

అ) ధూప దీప నైవేద్యం పథకం 4750 దేవాలయాల్లో అమలు చేయడమవుతుంది. సంవత్సరానికి ₹28.50 కోట్లను ఖర్చు చేయడమవుతున్నది.

ఆ) 2014 నుండి 2019 వరకు ఈ పథకం కింద 152 దేవాలయాలను మంజూరు చేయడమయింది.

శ్రీ మల్లాది విష్ణు (SRI MALLADI VISHNU): అధ్యక్షా, ధూప దీప నైవేద్యం అనే కార్యక్రమం గౌరవ దివంగత నేత డా.రాజశేఖర్‌రెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రారంభించారు. జీర్ణావస్థలో ఉన్న దేవాలయాల్లో పనిచేస్తున్న అర్చకుల కొరకు ధూప దీప నైవేద్యం పెట్టాలనే ఒక మంచి సదుద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎందుకంటే ఆంధ్రప్రదేశ్ దక్షిణాది రాష్ట్రాల్లోనే చాలా మంచి దేవాలయ వ్యవస్థ ఉన్న రాష్ట్రం. రాష్ట్రంలో పెద్ద గుళ్లు, చిన్న గుళ్లు ఉన్నాయి. రాజశేఖర్‌రెడ్డిగారు ధూప దీప నైవేద్యం కార్యక్రమం ప్రారంభించారు. జగన్మోహన్‌రెడ్డిగారు వచ్చిన తరవాత ఇంకా కొన్ని దేవాలయాలను కలపడం వలన మొత్తంగా 6వేల దేవాలయాలు దీని పరిధిలోకి వచ్చాయి. కానీ ఇంకా కొన్ని దేవాలయాలున్నాయి. వాటిని కూడా ఈ కార్యక్రమంలో చేరిస్తే బాగుంటుందని మీద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను. అర్చకులకు ₹5,000 ఇస్తున్నారు. కొన్నిచోట్ల వేరియేషన్ ఉంది. వేరియేషన్ లేకుండా ఒకే గొడుగు కిందకు తీసుకుని వచ్చి అర్చకులందరికీ, ఆ దేవాలయాలన్నింటికీ

మేలు చేసే కార్యక్రమం చేస్తే బాగుంటుంది. మరిన్ని దేవాలయాలు దీని కిందకు తీసుకురావాలని కోరుతున్నాను. ప్రభుత్వం వార్షిక ఆదాయం ₹5 లక్షలు ఉన్న దేవాలయాల్లో పనిచేస్తున్న అర్చకులకు రెమ్యునరేషన్ ₹5,000 ఇస్తోంది. అర్బన్, రూరల్ ఏరియాల్లో ఉన్న అర్చకులందరికీ ఒకే రెమ్యునరేషన్ ఇవ్వాలని మీద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

అధ్యక్షా, ప్రభుత్వం హిందూ ధర్మాన్ని కాపాడటం కోసం అనేకరకాలైన దైవిక కార్యక్రమాల్ని నిర్వహించింది. ఉదాహరణకు విజయవాడ కనకదుర్గమ్మ దేవస్థానానికి ₹80 కోట్లను దేవాలయ అభివృద్ధి కోసం ఇచ్చారు. విజయవాడలో మహాయాగం నిర్వహించారు. ఇంకా మరింతగా, సమర్థవంతంగా దేవాలయాలు ఉంటే వాటిని కూడా ధూప దీప నైవేద్యంలోకి తీసుకుని వస్తే బాగుంటుంది. అర్చక వెల్ఫేర్‌కి చేయవలసిన కార్యక్రమాలు సమర్థవంతంగా చేస్తే బాగుంటుందని, అర్చక వృత్తి, పౌరోహిత్య వృత్తి చేసేవాళ్లు దేవదాయ శాఖ నుంచి గుర్తింపు కోరుకుంటారు. దానిని కూడా మంత్రిగారు పరిశీలిస్తే బాగుంటుందని మీద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ బొల్లా బ్రహ్మనాయుడు (SRI BOLLA BRAHMA NAIDU) (వినుకొండ): అధ్యక్షా, అర్చకులకు ఈ విధంగా ధూప దీప నైవేద్యానికి సహాయం చేయడం చాలా మంచి పరిణామం. కానీ కొన్ని గ్రామాల్లో చాలా అధ్వాన్న పరిస్థితుల్లో ఉన్న దేవాలయాలకు ప్రభుత్వం సహకరించాలని, సహాయపడాలని మీద్వారా మంత్రి గారికి తెలియచేస్తున్నాను. ఈ మధ్య కాలంలో గౌరవ ముఖ్యమంత్రి గారి ఆదేశాలతో చాలా దేవాలయాలకు అటు తిరుపతి నుంచి, ఈవైపు దేవదాయ శాఖ తరఫు నుంచి దేవాలయాలకు ప్రోత్సాహం ఉంటోంది. గతానికి ఇప్పటికీ పోల్చుకుంటే చాలా బ్రహ్మాండంగా జరుగుతున్న పరిస్థితి. దానికి నిదర్శనం మా వినుకొండ ఘాట్‌రోడ్డు నిర్మాణానికి ప్రభుత్వం నుంచి గౌరవ ముఖ్యమంత్రి గారు ₹23కోట్లు ఇచ్చారు. అసలు చరిత్రలో చెప్పుకునే విధంగా ఉండే అలాంటి చరిత్రాత్మకమైన దేవాలయాన్ని ఆయన గుర్తించి ₹23 కోట్లు ఇచ్చి కొండపైకి ఘాట్‌రోడ్డు నిర్మాణానికి అవకాశం కల్పించినందుకు మన ముఖ్యమంత్రి గారికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. ముఖ్యమంత్రి గారు ఎక్కడకు వచ్చినా ఆ పరిసర ప్రాంతాల గురించి పూర్తి స్థాయిలో తెలుసుకుంటారు. అందులో భాగంగానే కొండపైన హెలికాప్టర్‌లో తిరుగుతూ రోడ్డు నిర్మాణం చూసి దేవాలయాన్ని కూడా నిర్మాణం చేయాలని చెప్పారు. మేము దేవాలయ నిర్మాణం చేస్తున్నాం. మేము స్పీకర్ గారి దృష్టిలో కూడా పెట్టాం. దేవాలయ నిర్మాణానికి దేవదాయశాఖ ద్వారా సహాయం చేస్తామని మంత్రి గారు చెప్పారు. తొమ్మిది ప్రాచీన శివాలయాల్లో మాది నాలుగో దేవాలయం. వినుకొండ, శ్రీశైలం, రామేశ్వరం ఇవన్నీ 90 డిగ్రీస్‌లో ఉండే దేవాలయాలు. మా దేవాలయానికి అవకాశం కల్పించినందుకు మాకు చాలా సంతోషంగా ఉంది. అదేకాకుండా 100 అడుగుల ఎత్తు ఉన్న కొండపైన 273అడుగుల గాలిగోపురాన్ని నిర్మాణం చేస్తున్నాం. ₹50 కోట్లు ఖర్చవుతుంది. కానీ ఆ ఖర్చు ప్రభుత్వం నుంచి ఎంతోకొంత అందించినా పూర్తి స్థాయిలో అనుమతి ఇచ్చి మాకు అవకాశం కల్పిస్తే మేము ఆ దేవాలయాన్ని అభివృద్ధి చేస్తాం.

ఉ.10.00

అధ్యక్షా, తెలంగాణాలో యాదగిరిగుట్ట దేవాలయం కంటే లేటెస్టు టెక్నాలజీతో, పూర్తి గ్రానైట్‌తో మేము కట్టబోతున్నాము. మా ప్రాంతంలో గ్రానైట్ బాగుంటుంది. ఆ గ్రానైట్‌తో చాలా చక్కగా కడతాము. గాలిగోపురం 273 అడుగుల ఎత్తు ఉంటుంది. దాదాపు వెయ్యి అడుగుల ఎత్తులో గుడి ఉంటుంది. మొత్తం మీద 1,273 అడుగుల ఎత్తులో గుడి ఉంటుంది. చంద్రబాబు నాయుడుగారు చెప్పినట్లు అక్కడ నుండి చూస్తే అమరావతి కూడా కనిపిస్తుంది. దుర్గగుడి కూడా కనిపించే అవకాశముంది. కాబట్టి దానికి మంత్రిగారు అనుమతులు ఇప్పిస్తారని కోరుతున్నాను. మంత్రిగారు కాస్త పెద్ద మనసు చేసుకుంటే, ఈ గుడి మంత్రిగారిని కూడా గుర్తుపెట్టుకుంటుంది. రాష్ట్రంలో మా ముఖ్యమంత్రిగారిని, స్పీకర్ గారిని గుర్తుపెట్టుకునే విధంగా నిర్మాణం చేస్తున్నాము. నేను చెప్పేది తక్కువగా ఉంటుందేమో గానీ, చేసేది ఎక్కువగా ఉంటుంది. తెలుగుదేశం పార్టీవారు గతంలో బాగా గాలి మూట కట్టేవారు, పనిచేసేవారు కాదు. ఇప్పుడు మేము కబుర్లు చెప్పకుండా పనిచేస్తున్నాము. గతంలో ముఖ్యమంత్రి 18 గంటలు మాట్లాడితే మన ముఖ్యమంత్రిగారు 18 గంటలు పనిచేస్తారు. ఇవన్నీ గొప్ప దేవాలయాలు. వీటికి ప్రాధాన్యతనివ్వాలని మరోసారి కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కిలారి వెంకట రోశయ్య (SRI KILARI VENKATA ROSAIAH): అధ్యక్షా, భారతదేశం సర్వమతాలకు నిలయం. హిందూ, ఇస్లాం, బౌద్ధ, జైన, సిక్కు వంటి ఎన్నో మతాలకు భారతదేశం నిలయం. అన్ని మతాలను సమానంగా చూస్తూ, ఆయా సంప్రదాయాలను పాటిస్తున్నాము. ప్రపంచవ్యాప్తంగా భారతదేశానికి మంచి గుర్తింపు ఉన్నది. రాజుల కాలం నాటి నుండి దేవాలయాలు, మసీదులు, చర్చిలు ఎన్నో నిర్మితమయ్యాయి. అర్చకులు, మౌజాన్లు, పాస్టర్లకు ప్రభుత్వ సహాయం అందుతోంది. వారందరూ ప్రభుత్వాన్ని దీవిస్తున్నారు. ఆంధ్రరాష్ట్రంలో గతం కంటే మెరుగ్గా దేవాలయాలున్నాయి. గతంలో సరైన పోషణ లేక, పాడుబడిన దేవాలయాలను ఈ ప్రభుత్వ హయాంలో నిత్యనూతనంగా తీర్చిదిద్ది భగవంతుని కృపకు పాత్రులమవుతున్నాము. 2014లో కేవలం 1600 దేవాలయాలు పునరుద్ధరింపబడితే, 2023నాటికి 4,750 దేవాలయాలను పునరుద్ధరించి, ధూప దీప నైవేద్యం కింద సహాయమందిస్తున్నాము. ఇదొక మంచి కార్యక్రమం. ఇంకా ఏవైనా సహాయమందించవలసిన దేవాలయాలు, అర్చకులు ఉంటే వారికి సహాయసహకారాలు అందించాలి. ముఖ్యమంత్రిగారు ఏ పని చేసినా దేవుని దయతో అనే మాట అంటారు. భగవంతుని కృప అందరిపై ఉండాలనే ముఖ్యమంత్రిగారి సంకల్పం. ఎవరు ఏ పని చేసినా భగవంతుని దయ కావాలి.

అధ్యక్షా, మా ప్రాంతంలో కూడా అనేక దేవాలయాలున్నాయి. పెదకాకాని మల్లేశ్వర స్వామి గుడి, చేబ్రోలులో బ్రహ్మ గుడి ఎంతో ప్రాముఖ్యమైనవి. భారతదేశంలో బ్రహ్మదేవుని దేవాలయాలు రెండే ఉన్నాయి. ఒకటి రాజస్థాన్‌లోని పుష్కర్‌లో, రెండోది చేబ్రోలులో. పొన్నూరులో ఆంజనేయస్వామి గుడి, శ్రీ భావనారాయణస్వామి దేవాలయాలు ఎంతో ప్రసిద్ధి చెందినవని అందరికీ తెలిసినదే. శ్రీ భావనారాయణస్వామి గుడి అత్యంత పురాతనమైనది. దీనిని క్రీ.శ.900లో నిర్మించారు. దేవాలయ

ఆస్తులు ఎక్కువే ఉన్నప్పటికీ సరైన వ్యవస్థ లేనందున ఐదు సంవత్సరాల క్రితం వరకూ రోజుకు పది మంది కూడా భక్తులు రాని పరిస్థితి ఉండేది. ఈరోజు ప్రభుత్వ సహాయ సహకారాలతో సీజీఎఫ్ గ్రాంట్ ₹45లక్షలు తీసుకున్నాము. దాతల ద్వారా ₹21లక్షలు తీసుకున్నాము. పూర్తిగా బాగుచేసి మళ్లీ పదిమందికి ఉపయోగపడేలా చేశాము. సనాతన ధర్మంలో ప్రతి గుడికి 12సంవత్సరాలకు ఒకసారి కుంభాభిషేకం చేస్తే ఆ దేవాలయ ప్రభావాన్ని మరల తీసుకువచ్చినట్లు అవుతుంది. ఆ ఉద్దేశంతో నవంబరులో కుంభాభిషేకం చేయాలని సంకల్పం చేశాము.

అధ్యక్షా, నేను తమద్వారా మంత్రిగారిని కోరేదేమంటే, అనాదిగా వస్తున్న ట్రస్టీలు ఆధిపత్యం చెలాయిస్తున్నారు తప్ప ఆ దేవాలయాలకి వారు చేసింది చాలా తక్కువ. ఎక్కడైనా ఫౌండర్ ట్రస్టీలు బాగా చేస్తున్నారేమోగానీ, భావనారాయణస్వామి దేవాలయానికి సంబంధించిన ట్రస్టీలు దేవాలయ అభ్యున్నతికి పాటుపడిన సందర్భం లేదు. గుళ్లో ఏదన్నా అభివృద్ధి చేద్దామంటే అడ్డుపడుతున్నారు. అదేదో వారి సొంత ఆస్తిలా భావిస్తున్నారు. భావనారాయణ స్వామి దేవాలయ భూమి 900 ఎకరాల నుండి ఇప్పుడు 270 ఎకరాలకు తగ్గిపోయింది. గత ప్రభుత్వ హయాంలో దాదాపు 300 ఎకరాలు అమ్ముకొని ఆ పార్టీ కుటుంబ సభ్యుల పేర్లు పెట్టుకున్నారు. దేవుని మాన్యం అమ్ముకొని కుటుంబ సభ్యుల పేర్లు పెట్టుకోవడం ఎంత అన్యాయం? ఈనాడు ముఖ్యమంత్రిగారు దేవుని మాన్యం, చర్చి, మసీదులకు సంబంధించిన భూములలో ఒక్క గజం కూడా అమ్మనని తీర్మానం చేశారు. ఆ మేరకు సుప్రీంకోర్టు కూడా తీర్పునిచ్చింది. ఇదొక మంచి పరిణామం. దేవుని ఆస్తి తరిగిపోకుండా నలుగురికి ఉపయోగపడేలా ఉంటుంది. స్థానిక ప్రజల ఇబ్బందులు చూసి ఆటోనగర్ నిర్మించాలని నేను ప్రపోజ్ చేస్తే ముఖ్యమంత్రిగారు దానిని ఆశీర్వదించారు. డిపార్ట్‌మెంట్ కూడా ఆ మేరకు ముందుకు కదులుతోంది. దీనికి కూడా ఫౌండర్ ట్రస్టీ, స్థానిక నాయకులు, టీడీపీ నాయకులు అడ్డం పడుతున్నారు. గతంలో దేవుని మాన్యం వారు అమ్ముకున్నారు. ఇప్పుడు నేను ఆటోనగర్ కోసం అడుగుతుంటే ఆ స్థలం నేను కొట్టేయడానికి చూస్తున్నానని తప్పుడు సమాచారం అందిస్తున్నారు. ఏ స్థాయికి వారు దిగజారిపోతున్నారో నేను సభాముఖంగా తెలియచేస్తున్నాను. టీడీపీ అంటే తెలుగు దుష్ప్రచారాల పార్టీ. ప్రజలకు మంచి చేసేందుకు తోడ్పాటుగా రారు. భావనారాయణ స్వామి గుడి విషయంలో మంత్రిగారు తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ఫౌండర్ ట్రస్టీల గురించి సభాముఖంగా ఆలోచన చేస్తే మంచిదని కోరుతున్నాను.

శ్రీ బియ్యపు మధుసూదనరెడ్డి (SRI BIYYAPU MADHUSUDHAN REDDY) (శ్రీకాళహస్తి): అధ్యక్షా, దేవాలయాల గురించి అందరూ మాట్లాడుతుంటే చాలా సంతోషంగా ఉంది. ఆనాడు చంద్రబాబునాయుడు ఆయనే భగవంతుడిగా ఫీల్ అయ్యేవారు. అదే జగన్మోహన్‌రెడ్డి గారు వచ్చిన తరవాత 4,750 దేవాలయాలకి దాదాపు ₹28,000కోట్లు ఇచ్చారు. గతంలో కొన్ని చోట్ల దీపాలు పెట్టే పరిస్థితి కూడా లేదు. చాలా గుళ్లు మూసేసే పరిస్థితికి వచ్చాయి. ఇది వాస్తవం. ప్రతి ఒక్కరం హిందువులమని చెప్పుకుంటాము. కానీ, ఇంటి దగ్గర ఉన్న గుళ్లను చూడము. ఎప్పుడో పండగలకు వెళ్లి

కొబ్బరికాయలు కొట్టేసి వస్తాము. కానీ, జగనన్న పూనుకుని ఇన్ని దేవాలయాలలో దీపాలు పెట్టించడం అదృష్టంగా భావిస్తున్నాను. తితిదే పరిధిలో చాలా దేవాలయాలున్నాయి. మా శ్రీకాళహస్తి దేవాలయం పరిధిలోకి 66 దేవాలయాలు వచ్చాయి. ఇదే చిత్తూరుకు చెందిన చంద్రబాబునాయుడు గారు ఏం చేశారు? సుమారు 3,000 దేవాలయాలు ₹10లక్షల చొప్పున కట్టాయి. అందరూ చెప్పుకుంటున్నారు. దేశంలో ఎక్కడా లేదు, ఆంధ్రప్రదేశ్‌లోనే ఇన్ని దేవాలయాలున్నాయి. పుష్కరాల్లో ఎంతమంది చనిపోయారో మనం చూశాము. నిజంగా ఆరోజు దేవుణ్ణి చూడడానికి వస్తే ఒక సెట్టింగ్ కోసం జనాలు చనిపోయారు. మొన్న మంత్రిగారు అన్ని దేవాలయాల ప్రసాదాలు తీసుకువచ్చి ఎంఎల్‌ఏలకు ఇచ్చి క్వాలిటీ ఎలా ఉందో చెప్పమన్నారు. అందులో లోటుపాట్లు ఉంటే చెప్పమని మంత్రిగారు అడగడం, మేము బాగుందని చెప్పడం ఇదంతా చూస్తే చాలా ఆనందమనిపించింది. ఇక్కడ అందరం ఉన్నాము కాబట్టి చెక్ చేస్తాము. ఇది మంచి పద్ధతి.

ఉ.10.10

దేవదాయ, ధర్మదాయ శాఖ తరఫున అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న దృష్ట్యా గత మూడు రోజులుగా రాష్ట్రంలోని ప్రముఖ దేవాలయాల నుంచి ప్రసాదం అసెంబ్లీ ప్రాంగణానికి వస్తోంది. ప్రసాదాలు స్వీకరించిన తరవాత అందులోని లోటుపాట్లను మనమంతా గమనించే అవకాశం ఉంది. ప్రముఖ దేవాలయాల నుంచి వచ్చే ప్రసాదాల నాణ్యత కూడా బాగున్నట్టుగా మనకు తెలుస్తోంది.

అధ్యక్షా, చంద్రబాబు నాయుడుగారు ముఖ్యమంత్రిగా ఉన్న కాలాన్ని కూడా మనం చూశాం. 40సంవత్సరాల ఇండస్ట్రీ అంటారు, 14సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పనిచేశానని పదే పదే చెప్పుకుంటారు. వారి కాలంలో తిరుమల తిరుపతి దేవస్థానం పరిస్థితి ఎట్లా ఉండేదో మనమంతా గమనించాం. ప్రపంచంలోని హిందువులకు తిరుమల తిరుపతి దేవస్థానం అంటే ప్రత్యేకత ఉంది. ప్రపంచంలోనే అతి పెద్ద దేవస్థానం తిరుమల తిరుపతి దేవస్థానం. చంద్రబాబు నాయుడుగారి హయాంలో తిరుపతిలో ఎటువంటి అభివృద్ధి జరగలేదు. కానీ జగన్మోహన్ రెడ్డిగారు అధికారం చేపట్టిన తరవాత ₹600కోట్లతో ఫ్లైఓవర్ల నిర్మాణం జరిగింది. చంద్రబాబు నాయుడుగారి హయాంలో ఫ్లైఓవర్ల నిర్మాణం ఎందుకు జరగలేదు? తాను విజనరీగా చెప్పుకుంటారు. కానీ సొంతూరులో విజనరీ లేదే? వారి ఊరు అదే కదా! తిరుపతిలో పుట్టి పెరిగారు కదా! అట్లాంటప్పుడు విజనరీ ఎక్కడకు పోయింది?

అధ్యక్షా, శ్రీకాళహస్తి దేవస్థానం పర్యటనకు దేవదాయ, ధర్మదాయ శాఖ గౌరవ ఉపముఖ్యమంత్రి వచ్చిన సందర్భంలో కొండ చుట్టూ రహదారి నిర్మాణం కొరకు నిధులు మంజూరు చేయమని కోరగా తక్షణమే ₹22కోట్లు మంజూరుచేశారు. నేను ఉదాహరణగా చెబుతున్నాను. శ్రీకాళహస్తి నియోజకవర్గానికి 30సంవత్సరాల పాటు ఎమ్మెల్యేగా, మంత్రిగా పనిచేసిన బొజ్జల గోపాలకృష్ణ రెడ్డిగారు ప్రాతినిధ్యం వహించేవారు. వారి స్వగ్రామంలో ఉన్న దేవాలయానికి మొన్నీమధ్య దేవదాయ, ధర్మదాయ శాఖ నుంచి కోటి రూపాయలు ఇప్పించాం. ఇందాక గౌరవ సభ్యులు కూడా చెప్పారు. వారి నియోజకవర్గ పరిధిలో కూడా ₹12కోట్లు మంజూరు అయినట్లుగా చెప్పారు.

హిందువులకు ఈరోజు పవిత్రమైన దినం. జగన్మోహన్ రెడ్డిగారు అధికారంలోకి వచ్చిన తరవాత హిందూ దేవాలయాలకు వెలుగు వస్తోందంటే చాలా సంతోషంగా ఉంది. వారు అధికారంలోకి వచ్చాక మాత్రమే దేవాలయాలకు సంబంధించిన పనులు జరుగుతున్నాయి. కానీ చంద్రబాబు నాయుడుగారి హయాంలో ఎటువంటి పురోగతి ఉండేది కాదు. కనీసం గుడి చుట్టూ ప్రహరీగోడ నిర్మాణం కూడా ఉండేది కాదు, ధూప దీప నైవేద్యానికి నోచుకోని దేవాలయాలు కోకొల్లలుగా ఉండేవి.

చంద్రబాబు నాయుడుగారి హయాంలో ప్రముఖ దేవాలయానికి సంబంధించిన రథం కాలిపోతే కూడా కొత్తగా రథాన్ని తయారుచేయించలేని దుస్థితిని మనం చూశాం. కానీ జగన్మోహన్ రెడ్డిగారి ప్రభుత్వంలో కూడా దేవాలయ రథం కాలిపోతే, తక్షణమే రథం తయారుచేయించాం. నాడు-నేడు కార్యక్రమం క్రింద జరిగిన పనులు అవే. కానీ చంద్రబాబు నాయుడుగారికి అటువంటి ఊసే ఉండేది కాదు. వారికి ఉండేది ఒక్కటే. అందరూ వినాలి. దేవుడి దగ్గర ప్రసాదాలు తీసుకునే సమయంలో కూడా వారు బూట్లు విప్పేవారు కాదు. అందరూ గమనించే ఉంటారు. శంకుస్థాపనకు వారు వెళ్లినప్పుడు కూడా బూట్లు విప్పరు. కానీ వారు 'సి'గాడ్ దగ్గరకు పోతారు. 'సి'గాడ్ అంటే చాలా మందికి తెలిసే ఉంటుంది. చంద్రబాబు నాయుడుగారు ఎక్కువగా రామోజీరావుగారి దగ్గరకు పోతుంటారు. ఆయనకు రామోజీరావు గారు దేవుడు. ఆయన దగ్గరకు పోయినప్పుడు మాత్రం బూట్లు విప్పి లోపలకు పోతారు. గుడిలో కనిపించే దేవుడి దగ్గరకు చంద్రబాబు నాయుడుగారు వెళ్లినప్పుడు బూట్లు విప్పరు. వారికి వెంకటేశ్వర స్వామి వారు, ఈశ్వరుడు కనిపించరు. కానీ చంద్రబాబు నాయుడుగారు దేవుడిలా భావించే రామోజీరావు గారి దగ్గరకుపోతే మాత్రం బూట్లు విప్పి లోపలకు వెళ్లి కలుస్తారు. రాష్ట్ర ప్రజలు అన్నీ గమనించాలి.

అధ్యక్షా, హిందువులకు నేడు నిజమైన ప్రభుత్వం కనిపిస్తోంది. హిందువులకు గుడులు, గోపురాలను ప్రభుత్వం నిర్మిస్తోంది. స్వాతంత్ర్యం వచ్చిన తరవాత ఇన్ని దేవాలయాల నిర్మాణం ఎప్పుడైనా జరిగిందా? సభాపతి గారూ, మీరు చెప్పండి. తమరు ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గానికి కూడా దేవదాయ, ధర్మాదాయ శాఖ నుంచి నిధులు వచ్చి ఉంటాయి. సభకు లెక్కలు తెలియజేయండి. అందరం సంతోషిస్తాం. తమరి నియోజకవర్గంలోని దేవాలయాలు కూడా పురోగతి సాధించి ఉంటాయని మేమంతా భావిస్తున్నాం.

అధ్యక్షా, గతంలో స్వర్గీయ నందమూరి తారకరామారావు గారి హయాంలో తిరుమలలో క్యూ కాంప్లెక్స్ నిర్మాణం జరిగింది. చేసిన పనులు చెప్పుకుంటే తప్పులేదు కానీ చంద్రబాబు నాయుడుగారి లాగా అవాస్తవాలను చెప్పకోకూడదు. జగన్మోహన్ రెడ్డి గారి నేతృత్వంలో రాష్ట్రంలో మూడు వేల దేవాలయాల్లో నిత్య కైంకర్యాలు జరుగుతున్నాయి. కొన్ని పత్రికలు నిత్యం చంద్రబాబు నాయుడుగారి భజన చేస్తుంటాయి. వాటిని చూడాలంటే కూడా చూడలేని పరిస్థితి మనది. జగన్మోహన్ రెడ్డిగారి హయాంలో దేవాలయాల్లో అభివృద్ధి జరుగుతోంది.

గౌరవ ఉప ముఖ్యమంత్రి కూడా సభలో ఉన్నారు. హిందూ దేవాలయాలకు అవసరమైన చోట్ల నిధులు ఇతోధికంగా మంజూరుచేయాలని కోరుతున్నాను. హిందూ దేవాలయాలకు చెందిన ఆస్తులు

అన్యాకాంత్రం కాకుండా చూడవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉంది. ముఖ్యంగా శ్రీకాళహస్తీశ్వర దేవస్థానానికి, తిరుమల తిరుపతి దేవస్థానానికి కూడా ప్రభుత్వం నుండి నిధులు అందుతున్నాయి. చిన్న చిన్న దేవాలయాలకు ఉన్న ఆస్తులను ప్రభుత్వం తీసుకోవాలని కోరుతున్నాను. శ్రీకాళహస్తి దేవస్థానం పరిధిలో కూడా రహదారి నిర్మాణానికి సంబంధించి ₹40కోట్ల అంచనాతో ప్రతిపాదనలు దేవదాయ, ధర్మాదాయ శాఖకు పంపించాం. దేవదాయ, ధర్మదాయ శాఖ ఉప ముఖ్యమంత్రి గారు కూడా అందుకు ఒప్పుకున్నారు. సదరు అంశాన్ని మొన్నీమధ్య తిరుమలకు ముఖ్యమంత్రిగారి రాక సందర్భంగా వారి దృష్టికి తీసుకువెళ్లగా వారు కూడా అంగీకరించారు. నిత్యం దాదాపు 40వేల మంది భక్తులు శ్రీకాళహస్తి దేవస్థానాన్ని సందర్శిస్తుంటారు. ఉపముఖ్యమంత్రిగారు పెద్ద మనస్సు చేసుకుని సదరు రహదారి నిర్మాణానికి సత్వరమే నిధులు మంజూరుచేసే విధంగా చర్యలు చేపట్టాలని కోరుతున్నాను.

కౌలు భూమికి సంబంధించి ఒక విషయం సభ దృష్టికి తీసుకువస్తున్నాను. దేవాలయ కౌలు భూములపై ఆదాయం విషయంలో గత ప్రభుత్వంలో చంద్రబాబు నాయుడుగారి బృందం జేబుల్లోకి వెళ్లే పరిస్థితి ఉండేది. కానీ జగన్మోహన్ రెడ్డిగారి ప్రభుత్వంలో దేవాలయాల పరిధిలోని భూములకు సంబంధించిన కౌలు సొమ్ము దేవాలయానికి అందుతోంది. గౌరవ సభ్యులు కిలారి వెంకట రోశయ్యగారు సదరు అంశాన్ని ప్రస్తావించారు. గతంలో ఒక దేవాలయానికి ఉండే వెయ్యి ఎకరాల భూమి, 600ఎకరాలకు వచ్చింది, అదే నేడు 50ఎకరాలకు చేరిందనే విషయాన్ని వారు చెప్పారు. కానీ మరికొంత కాలం వారి పాలన ఉంటే ఆ 50ఎకరాల భూమి కూడా మిగిలి ఉండేది కాదు. దేవాలయాల భూములు అన్యాకాంత్రం కాకుండా చూడవలసిన పరిస్థితి గత ప్రభుత్వంలో కనిపించలేదు. చివరకు గుడిని, గుడిలోని లింగాన్ని మింగేసే పరిస్థితి గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఉండేది. కానీ ఆ పరిస్థితి నేడు లేదు. పరిస్థితిలో మార్పు వచ్చింది. ఇంకా ఎక్కడైనా అన్యాకాంత్రమైన దేవాలయాల భూములను పరిరక్షించాలని మీద్వారా ఉపముఖ్యమంత్రివర్యులను కోరుతున్నాను. అవకాశం కల్పించిన మీకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): రామచంద్రారెడ్డిగారు, కరణం ధర్మశ్రీగారు ఇద్దరిలో ఒక్కరికే అవకాశం ఇస్తాను.

శ్రీ చింతల రామచంద్రారెడ్డి (SRI CHINTALA RAMACHANDRAREDDY): అధ్యక్షా, అవకాశం ఇస్తారో, లేదో అనుకుంటున్నాను. డోలాయమాన పరిస్థితిలో నేనున్నాను. చాలా సమయంపాటు తమరు మా వైపు చూడలేదు. అందుకే ఆ భావనలో నేనున్నాను.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): నామీద మీరు bad campaign చేస్తున్నారు కానీ, మీరంటే నాకు ప్రత్యేక అభిమానమయ్యా. నామీద అనవసరంగా మీరు దుష్ప్రచారం చేస్తున్నారు. మీరంటే నాకు అభిమానం.

శ్రీ చింతల రామచంద్రారెడ్డి (SRI CHINTALA RAMACHANDRAREDDY): అధ్యక్షా, అందుకు ధన్యవాదాలు. ఇప్పటికీ రాష్ట్రంలోని దేవదాయ, ధర్మాదాయ శాఖ పరిధిలో ఉన్న చాలా

దేవాలయాల్లో నిత్యం దేవుడికి, భగవంతుడుకి దీపం పెట్టే పరిస్థితి లేదు. నేను తమరి ద్వారా ఉప ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను. నిత్య ధూప దీప నైవేద్య కైంకర్యం క్రింద రాష్ట్రంలోని చాలా దేవాలయాలకు ప్రభుత్వం నిధులు ఇస్తున్నట్లు, అదే విధంగా దేవాలయాల్లో నిత్యం పూజ చేసే అర్చకులకు నెలకు వెయ్యి నుంచి రెండు వేలరూపాయల వరకు గౌరవ వేతనం క్రింద కైంకర్య పథకం ఉపకరిస్తోందని కూడా వారు సభకు తెలియజేశారు. అందు నిమిత్తం సంవత్సరానికి ప్రభుత్వం ఖర్చు చేస్తోన్న వివరాలను కూడా వారు సభకు తెలియజేశారు.

అధ్యక్షా, నేను శాసనసభ్యునిగా నా నియోజకవర్గ పరిధిలోని చాలా దేవాలయాలను సందర్శిస్తున్నాను. కానీ దేవాలయ భుములు చాలా వరకు అన్యాకాంత్రమైనాయి. ఎండోమెంట్స్ అధికారుల దృష్టికి, రెవెన్యూ అధికారుల దృష్టికి సదరు అంశాన్ని తీసుకువెళ్లినప్పటికీ పురోగతి మాత్రం కనిపించడంలేదు. దేవాలయ భూములు అన్యాకాంత్రమయ్యాయని, నిత్యం దేవుడికి ధూప దీపం పెట్టే పరిస్థితి లేదనే విషయాన్ని శాసనసభ్యులు ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చినప్పటికీ ఎటువంటి ఫలితం కనిపించడం లేదు. అన్యాకాంత్రమైన భూములను పరిరక్షించాలని, నిత్యం ధూప దీప నైవేద్యాలు దేవాలయాల్లో ఉండేట్టు చూడాలని అనేక పర్యాయాలు సంబంధిత అధికారులను కోరినప్పటికీ ఫలితం శూన్యం. ఎటువంటి కదలిక లేదనే విషయాన్ని ఉపముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. రెవెన్యూ, ఎండోమెంట్స్ రెండు శాఖలు సమన్వయంతో పనిచేసి రాష్ట్రంలోని దేవాలయ భూములను పరిరక్షించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అన్యాకాంత్రమైన దేవాలయ భూముల వివరాలను ఉప ముఖ్యమంత్రి గారికి అందించేందుకు మేమంతా సిద్ధంగా ఉన్నాం. అన్యాకాంత్రమైన భూములను తక్షణమే కాపాడాలని తమరి ద్వారా ఉప ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను.

ఈ సందర్భంలో ఒక విషయాన్ని సభ దృష్టికి తీసుకువస్తున్నాను. పూర్వకాలంలో పల్లవులు, చోళులు, రాజులు, జమీందార్లు నిర్మించిన దేవాలయాలు ప్రస్తుతం శిథిలావస్థ స్థితికి చేరుకున్నాయి. కామన్ గుడ్ ఫండ్ (సర్వ శ్రేయో నిధి) క్రింద ఆయా దేవాలయాలను పునర్నిర్మించడానికి, ముఖ్యంగా చారిత్రక నేపథ్యం కల్గిన దేవాలయాలను పునఃనిర్మించడానికి నిధులు కేటాయించే ఆలోచన ప్రభుత్వానికి ఉందా అని ఉపముఖ్యమంత్రి గారిని అడుగుతున్నాను.

అధ్యక్షా, గ్రామాల్లో చిన్న దేవాలయాలకు కమర్షియల్ కేటగిరీ క్రింద విద్యుత్తు కనెక్షన్ ఇస్తున్నారు. నిత్యం దేవాలయానికి వెళ్లి కానుకలు ఇచ్చే పరిస్థితి ఉండదు. నిత్యం పది, ఇరవై మంది భక్తులకు మించి దేవాలయాన్ని సందర్శించే అవకాశం గ్రామాల్లో ఉండదు. కానీ దేవాలయాన్ని సందర్శించే వాళ్లంతా కానుకలు హుండీలో వేసే పరిస్థితి ఉండదు. కమర్షియల్ కేటగిరీ క్రింద కరెంటు కనెక్షన్ ఇస్తే, గ్రామంలోని దేవాలయంలో అర్చకత్వం చేసే పూజారి కరెంటు చార్జీలు చెల్లించే పరిస్థితి ఏవిధంగా ఉంటుందో ఒకసారి ఆలోచన చేయవలసిన అవసరం ఉంది. కమర్షియల్ కనెక్షన్‌ను డొమెస్టిక్ కనెక్షన్ క్రిందకు మారిస్తే ప్రయోజనం ఉంటుందని నేను మనవి చేస్తున్నాను. డొమెస్టిక్ కనెక్షన్‌ను ఏవిధంగా ఇంటి అవసరాలకు ఇస్తున్నారో అదే విధంగా గ్రామంలో ఉండే దేవాలయాలకు ఇచ్చినట్లైతే ప్రయోజనం చేకూరుతుందని మీద్వారా మరొకసారి ఉప ముఖ్యమంత్రిగారికి మనవి చేస్తున్నాను.

అదే విధంగా రాష్ట్రంలో దేవదాయ, ధర్మదాయ శాఖ పరిధిలో ఏమేరకు భూములు ఉన్నాయి, ఏమేరకు అన్యాక్రాంతమయ్యాయనే వివరాలు సంబంధిత శాసనసభ్యులకు అందజేస్తే బాగుంటుదని మనవి చేస్తున్నాను. పీలేరు నియోజకవర్గంలోని వాయల్పాడు మండల కేంద్రం ప్రస్తుతం వాల్మీకిపురంగా పిలవబడుతోంది. అక్కడ పురాతనమైన శివాలయం ఒకటి ఉంది. ఇప్పటికే అక్కడున్న పట్టాభిరామస్వామి దేవాలయాన్ని తిరుమల తిరుపతి దేవస్థానం 1997లో స్వాధీనం చేసుకున్న కారణంగా నిత్యం అన్ని కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. పట్టాభిరామస్వామి దేవాలయానికి అనుబంధంగా ఉన్న పురాతన శివాలయాన్ని కూడా తిరుమల తిరుపతి దేవస్థానం స్వాధీనం చేసుకుని తద్వారా అక్కడ నిత్యం కైంకర్యాలు నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని మీద్వారా ఉప ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

ఎండోమెంట్స్ పరిధిలో నిత్యం ధూప దీప నైవేద్య కైంకర్యాలకు నోచుకోని దేవాలయాల సంఖ్య, వాటి వివరాలు ఇస్తూ, ఆయా దేవాలయాలకు కూడా కైంకర్య పథకాన్ని అమలుచేసే ఆలోచన ఉందా? నిధుల కేటాయింపుపై పూర్తి సమాచారాన్ని సవివరంగా సభద్వారా తెలియజేయాలని ఉప ముఖ్యమంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ కరణం ధర్మశ్రీ (SRI KARANAM DHARMASRI): ఒక్క నిమిషం అవకాశం ఇవ్వండి.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): ఇవాళ మధ్యాహ్నం 3.00గంటలకు ఎమ్మెల్యేలతో సమావేశం ఉంది. ఈలోపే బిజినెస్ కంప్లీట్ చేయవలసిన అవసరం ఉంది. Please cooperate.

శ్రీ కొట్టు సత్యనారాయణ (SRI KOTTU SATYANARAYANA): అధ్యక్షా, గ్రామీణ ప్రాంతంలో వార్షికాదాయం ₹30వేల కంటే తక్కువ ఆదాయం కల్గిన దేవాలయాలకు, అందులో అర్చకత్వం చేస్తోన్న అర్చకులకు ఆర్థిక సహాయం క్రింద నిత్య ధూప దీప నైవేద్యం సమకూర్చుకోవడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జి.ఓ.ఎం.ఎస్.నం.179, తేది:15.02.2006న దివంగత డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డిగారు పథకాన్ని ప్రారంభించారు. ఈ పథకం ద్వారా అర్చకునికి నెలకు ₹1,500 గౌరవ వేతనం క్రింద, మరో ₹1,000లు పడితరం క్రింద చెల్లించడం జరిగింది. ఆనాడు ఉమ్మడి రాష్ట్రంలోని 1,401దేవాలయాలకు ధూప దీప నైవేద్యం పథకం క్రింద ఆర్థిక సహాయాన్ని అందించారు. తరవాత ₹2,500లను ₹5,000లకు పెంచడం జరిగింది. అందులో ₹3వేలు అర్చకుడికి, ₹2వేలు పడితరానికి ఇవ్వడం జరిగింది.

ఉ. 10.20

2014 నుంచి 2019 వరకూ తెలుగుదేశం ప్రభుత్వం అదనంగా 152దేవాలయాలకు మాత్రమే ధూప దీప నైవేద్యం పథకాన్ని అమలుచేసింది. దేవాలయాలన్నా, దేవుడన్నా వారికి ఎంత శ్రద్ధ ఉందో దీనిని బట్టి మనం అర్థం చేసుకోవచ్చు. గతంలో దేవాలయం వార్షికాదాయం ₹30వేలుగా నిర్ణయించి ఈ పథకాన్ని అమలు చేసేవారు. తేదీ.02.11.2022 తర్వాత గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిగారు దేవాలయ ఆదాయం పరిమితిని ₹30,000 నుంచి ₹1,00,000ల వరకు పెంచారు. అంతేగాక,

జీవోఎంఎస్ నం.348 తేదీ.24.07.2023నాడు ధూప దీప నైవేద్యం పథకానికి అర్హత విషయంలో ఉన్న పరిమితిని రెండున్నర ఎకరాల మాగాణి నుంచి మూడు ఎకరాల మాగాణి వరకు, ఐదు ఎకరాల మెట్ట నుంచి పది ఎకరాల మెట్ట వరకు పెంచి ఈ పథకం క్రింద సుమారు 2,978 దేవాలయాలకు అదనంగా లబ్ధి చేకూర్చాము. 2017 నుంచి 2019 వరకు 1,621దేవాలయాలకు సంవత్సరానికి ₹6.60కోట్లు అందించడమైనది. ఆగస్టు, 2019నుంచి నేటి వరకు అదనంగా మరో 3,129దేవాలయాలకు ధూప దీప నైవేద్యం పథకం ద్వారా ఆర్థిక సహాయం అందిస్తున్నాము. ఇవన్నీ కలిపి రాష్ట్రంలో మొత్తం 4,750 దేవాలయాలకు ధూప దీప నైవేద్యం పథకాన్ని అమలుచేస్తున్నాము. గ్రామాల్లో ఉన్న దేవాలయాల్లో కూడా ధూప దీప నైవేద్యం పథకాన్ని అమలుచేయాలని గౌరవసభ్యులంతా కోరుతున్నారు. వాటన్నింటినీ పరిశీలించి ఆ దేవాలయాలకు కూడా ధూప దీప నేవేద్యం పథకాన్ని అమలుచేస్తున్నాము.

అధ్యక్షా, 2014-15లో 1469దేవాలయాలకు ₹4,47,70,000 2015-16లో ₹6,15,60,000 2016-17లో ₹8,07,60,000 2017-18లో ₹8,28,60,000 2018-19లో ₹9,72,60,000 కేటాయించారు. ఆ ఐదు సంవత్సరాల్లో గత ప్రభుత్వం ₹40,45,20,000 దేవాలయాలకు కేటాయిస్తే మా ప్రభుత్వం వచ్చిన తర్వాత 2019-20లో ₹9,72,60,000 2020-21లో ₹9,70,80,000 2021-22లో ₹9,91,20,000 2022-23లో సెప్టెంబరు నాటికి 4,750 దేవాలయాలకు తొమ్మిది నెలల్లోనే ₹14,25,00,000 ఇచ్చాము. 1987 చట్టం సెక్షన్ 30(1)(బి) ప్రకారం కామన్ గుడ్ ఫండ్‌ను వార్షికాదాయనికి 25శాతానికి తక్కువ కాకుండా ధూప దీప నైవేద్యం పథకానికి నిధులు ఖర్చుచేయాలి. పైన ఉదహరించిన 4,750 దేవాలయాలకు ₹28.50కోట్లు ఈ సంవత్సరం ఖర్చుచేస్తున్నాము. దేవాలయాల ఆదాయం, వ్యయ పరిమితిని కూడా పెంచాము. గౌరవ ముఖ్యమంత్రిగారు తనకు దక్కవలసిన క్రెడిట్ అంతా భగవంతునికే ఇస్తారని గౌరవసభ్యులు కిలారి వెంకట రోశయ్య గారు కూడా ఇంతకుముందే చెప్పారు. ఆయన చెప్పిన దానిలో వాస్తవం కూడా ఉంది. 2019 ఎన్నికలకు ముందు వై.ఎస్.జగన్మోహన్ రెడ్డిగారు మేనిఫెస్టోను ప్రకటిస్తే ఆ మేనిఫెస్టోలో ఉన్న పథకాలను అమలుచేయడానికి రాష్ట్ర బడ్జెట్ మాత్రమే కాదు, దేశ బడ్జెట్ కూడా సరిపోదని ఆనాడు అనేకమంది హేళన చేశారు. అటువంటి మేనిఫెస్టోని తు.చ తప్పకుండా 99శాతం హామీలను నెరవేరుస్తూ, ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా రాష్ట్రంలో సమర్థవంతమైన పరిపాలనను గౌరవ ముఖ్యమంత్రి గారు అందిస్తున్నారు. ఇంత ధైర్యంగా అన్ని సంక్షేమ పథకాలను ఏవిధంగా ప్రకటించారని ఆయనను ఒకసారి అడిగితే మన సంకల్పం గొప్పదైతే, మన ఆలోచన ప్రజల సంక్షేమం కోసమే అయితే భగవంతుడి దీవెనలు కూడా మనకు ఎప్పుడూ ఉంటాయని, ఈ పథకాలు, కార్యక్రమాలన్నీ ఆ దేవుడి దయతోనే చేయగలుగుతున్నామని ఎంతో వినయంతో ఆయన చెప్పారు. దీనిని బట్టి ఎంతో గొప్ప మనసున్న ముఖ్యమంత్రి మన రాష్ట్రాన్ని పరిపాలిస్తున్నారనే విషయం మనకు తెలుస్తోంది. ఇంతకంటే మరో ఉదాహరణ అవసరం లేదు.

అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి గారి చొరవతో రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మత్స్యకార కాలనీల్లో వారి ఇష్ట దైవానికి సంబంధించిన ఆలయాల్లో శ్రీవాణి ట్రస్ట్ ద్వారా నేటివరకూ 2,961 దేవాలయాల

అభివృద్ధికి నిధులు మంజూరుచేశాము. వాటిలో చాలా పనులు ప్రోగ్రెస్‌లో ఉన్నాయి. కొన్ని పనులను ప్రారంభించబోతున్నాము. మావద్ద ఇంజనీరింగ్ సిబ్బంది పరిమితంగా ఉండడంవల్ల 25 లేదా 30 దేవాలయాల అభివృద్ధి పనులను పర్యవేక్షించడం కోసం ఒక సివిల్ ఇంజనీరింగు డిగ్రీ లేదా డిప్లమో కలిగిన వారిని తాత్కాలికంగా నియమించి నెలకు ₹30వేలు జీతంతోపాటు, ₹3వేలు ట్రావెలింగ్ అలవెన్సును కూడా చెల్లిస్తున్నాము. ఈవిధంగా రాష్ట్రంలోని దేవాలయాల అభివృద్ధి పనులన్నీ సకాలంలో పూర్తి చేయడం కోసం మేము కృషి చేస్తున్నాము. మరో 700నుంచి 800 దేవాలయాలను అభివృద్ధి చేయాలని అనేకమంది ప్రజాప్రతినిధులు కోరుతున్నారు. గౌరవ ముఖ్యమంత్రి గారి అనుమతితో మరో వెయ్యి దేవాలయాల అభివృద్ధి పనులను శ్రీవాణి ట్రస్ట్ ద్వారా చేయడం కోసం ప్రయత్నిస్తున్నాము. అంతేగాక, శ్రీవాణి ట్రస్ట్ ద్వారా నిర్మించే ప్రతి దేవాలయానికి ధూప దీప నైవేద్యం పథకాన్ని అమలు చేయాలనే సంకల్పంతో ఉన్నాము. ఆ దేవాలయాలు ఉన్న ప్రాంతాన్ని బట్టి ఉదాహరణకు బీసీల కాలనీల్లో బీసీలకు, ఎస్సీ కాలనీల్లో ఎస్సీలకు, మత్స్యకారుల కాలనీల్లో మత్స్యకారులకు అర్చకత్వంలో శిక్షణనిచ్చి వారిని నియమించేందుకు ఏమాత్రం వెనుకాడము.

ఉ.10.30

కేవలం భగవంతునికి ప్రతినిత్యం ధూప దీప నైవేద్యం పెట్టి భగవంతుని అనుగ్రహం ఆ ప్రాంతం మీద ఉండాలని కోరుకుంటున్నాం. గౌరవ సభ్యులుగారు మాట్లాడుతూ అర్చకుల నియామకాలను మరిన్ని దేవాలయాలకు విస్తరించాలని కోరారు. ప్రస్తుతం గ్రామీణ ప్రాంతంలోని ఆలయాలకు మాత్రమే ధూపదీప నైవేద్యం పథకం అమలు చేస్తున్నాము. పట్టణ ప్రాంతాల్లోని దేవాలయాలకు కూడా అమలు చేయాలని కోరారు. దీనికి సంబంధించిన నియమ నిబంధనలను చట్టంలో పొందుపరచడం జరిగింది. అవసరమైతే గౌరవ ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువెళ్ళి తగుచర్యలు తీసుకుంటామని తెలియజేస్తున్నాను. గౌరవ సభ్యులు బ్రహ్మనాయుడుగారు రాజగోపుర నిర్మాణానికి అనుమతులు కోరారు, ఆయన శ్రద్ధగా దేవాలయ, ఘాట్ రోడ్డు నిర్మాణాలు పూర్తిచేయగలరు. రాజగోపుర నిర్మాణం నాన్ ప్రయారిటీ ఐటెం క్రింద ఉంది. రాజగోపుర నిర్మాణానికి ప్రస్తుతం ఉన్నటువంటి నిబంధనలు ఒప్పుకోవు. వారు కోరిన అంశం ప్రయారిటీలో లేదు, అనుమతులు రావు. రాజగోపురం నిర్మాణానికి అనుమతులిచ్చే విషయం అధికారులతో మాటాడాల్సి ఉంది, కానీ ఆర్థిక సహకారాన్ని మాత్రం చేయగలం.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): పర్మిషన్‌తోపాటు నిధులు కూడా ఇవ్వండి. గౌరవ సభ్యులు కోరుతున్న దేవాలయం అతి పురాతనమైనది.

శ్రీ కొట్టు సత్యనారాయణ (SRI KOTTU SATYANARAYANA): అధ్యక్షా, ఆలయాల అభివృద్ధికి ఇప్పటికే నిధులు ఇచ్చాము. రాజగోపురం నాన్ ప్రయారిటీ ఐటెం. ఆ ఆలయం వరకు అనుమతులు ఇవ్వగలం కానీ, మిగిలిన ఆలయాల అభివృద్ధికి కొంత మొత్తం ఇవ్వడం జరిగింది. గౌరవ

సభ్యులు కిలారి వెంకటరోశయ్య గారు నూరు సంవత్సరాల చరిత్ర కలిగిన భావనారాయణ స్వామి దేవాలయం గురించి మాట్లాడారు. నవంబరు నెలలో కుంభాభిషేకం జరుపుతామన్నారు, చాలా సంతోషం. ఫౌండర్ ట్రస్టీస్‌కు సంబంధించి కొద్దిగా శ్రద్ధ లోపించడం మేమూ గమనిస్తున్నాము. దానిమీద కూడా తగు ఆదేశాలిస్తామని తెలియజేస్తున్నాను. వారి ఆధిపత్యాన్ని నియంత్రించగలం. ఆలయ భూములు అన్యాక్రాంతం అవుతున్నాయనే విషయాన్ని నోట్ చేసుకున్నాము, దృష్టిసారించగలం. ఇప్పటికే అన్యాక్రాంతమైన భూములను స్వాధీనం చేసుకుని తిరిగి దేవుని ఆధీనంలోకి తీసుకురావడానికి సెక్షన్ 83ను ప్రవేశపెట్టాము. నిన్న ఈ సభలోనే ఆ బిల్లు పాస్ అయింది, ఆ బిల్లు ఆమోదం పొందిన వెంటనే అన్యాక్రాంతమైన భూములను తిరిగి ఆలయాల పరిధిలోకి తప్పనిసరిగా తీసుకువస్తాం. గౌరవ సభ్యులు ప్రసాదాల గురించి చెప్పారు. నిన్న ఇచ్చిన శ్రీకాళహస్తీశ్వర స్వామి జిలేబీ, వడ ప్రసాదం చాలా బాగుందని సభ్యులంతా చెప్పారు. అలాగే హిందూ దేవాలయాల్లో హిందూ ధర్మప్రచారం విషయంలో మన గౌరవ ముఖ్యమంత్రి చూపిస్తున్న శ్రద్ధ చాలా కనిపిస్తోంది. గౌరవ ముఖ్యమంత్రి గారు భక్తిశ్రద్ధలతో, దృఢసంకల్పంతో యజ్ఞం చేయాల్సిందిగా మమ్మల్ని ఆదేశించారు. ఆయన ఆదేశాలతో ఇటీవల యజ్ఞం చేశాము. ఆ యజ్ఞం పూర్తి అయిన తరవాత అప్పటివరకు ఉన్న ఆర్థిక ఇబ్బందులన్నీ తొలిగాయి. అందులో ముఖ్యమంత్రి గారి కృషి నూరు శాతం ఉంది. ఆయన చేసిన కృషి ఫలితానికి యజ్ఞఫలం తోడయ్యింది. మన రాష్ట్రానికి కేంద్రం నుండి నిధుల వరద పారింది. ఎప్పుడూ మన ప్రభుత్వం మీద ఏదో ఒక ఆరోపణ చేస్తుండే ఆ పత్రిక కూడా కేంద్రం నుండి రాష్ట్రానికి నిధుల వరద పారిందంటూ పాజిటివ్ వార్తను రాయవలసి వచ్చింది. గౌరవ ముఖ్యమంత్రి గారికి అంతటి దైవభక్తి ఉంది కాబట్టే భగవంతుని దయ కూడా అందుతుందని తమద్వారా తెలియజేస్తున్నాను.

గౌరవ సభ్యులు అర్చకులకు చెల్లిస్తున్న పారితోషికాన్ని కొంత పెంచాలని కోరారు. రాష్ట్రంలోని దేవాలయాలను పెంచుకుంటూ పోతున్నాము. రాష్ట్రంలో ఒకప్పుడు ధూప దీప నైవేద్యం అందుకుంటున్న దేవాలయాలు 1,621 ఉండగా ప్రస్తుతం ఆ సంఖ్య 10,000కి చేరింది. గౌరవ సభ్యులు కోరినట్లు మరికొన్ని దేవాలయాల నిర్మాణాలకు అనుమతులు ఇస్తున్నాము. ఈ విషయాన్ని గౌరవ ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువెళతానని తెలియజేస్తున్నాను. గౌరవ సభ్యులు చింతల రామచంద్రారెడ్డిగారు చిన్న దేవాలయాలకు ఇచ్చే విద్యుత్ బిల్లు వాణిజ్య టారిఫ్‌తో కాకుండా గృహవినియోగ టారిఫ్ విధించాలని కోరారు. పెద్దపెద్ద దేవాలయాలకు ఆదాయం ఉంటుంది కాబట్టి కమర్షియల్ టారిఫ్‌తో విద్యుత్ ఛార్జీలు వేస్తున్నప్పటికీ వారేమీ అడగడం లేదు. చిన్న దేవాలయాలకు విధించే విద్యుత్ ఛార్జీల టారిఫ్ గురించి అడుగుతున్నారు. ఈ విషయాన్ని గౌరవ ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువెళతాను. తిరుమల తిరుపతి దేవస్థానం పరిధిలోకి కొన్ని దేవాలయాలను తీసుకురావాలని కోరారు. తగు చర్యలు తీసుకుంటామని తమద్వారా గౌరవ సభ్యులకు తెలియజేసుకుంటున్నాను. నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): ప్రశ్న నం.2032, 1962 వేసిన సభ్యులు సభలో లేదందున ఈ ప్రశ్నలను పోస్ట్‌పోన్ చేయడమైంది.

ప్రశ్న నం.2006

ఆరోగ్యశ్రీ పథకం

AAROGYASRI SCHEME

ప్రశ్న నం.2006

సర్వశ్రీ/శ్రీమతి / డా.గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి, పుప్పాల శ్రీనివాస రావు, డా.మొండితోక జగన్ మోహన రావు, మోపురుగుండు తిప్పేస్వామి, తిప్పల నాగిరెడ్డి , దాసరి సుధ, ఎమ్మెల్యేలు.

SARVASRI/SMT./DR.GOPIREDDY SRINIVASA REDDY, PUPPALA SRINIVASA RAO, MONDITOKA JAGANMOHANA RAO, MOPURUGUNDU THIPPESWAMY, TIPPALA NAGIREDDY, DASARI SUDHA, MLAs.

గౌరవనీయులైన ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారాన్ని తెలియజేస్తారా?

అ) మెరుగైన రీతిలో అర్హులైన నిరుపేదలకు సహాయపడుటకు ఆరోగ్యశ్రీ పథకాన్ని పటిష్టపరచడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవడమయిందా;

ఆ) 2019, జూన్ నుండి ఇప్పటివరకు సదరు పథకంపై ఖర్చు చేసిన మొత్తం పరిమాణం ఎంత;

ఇ) ఈ పథకం క్రింద వర్తింపయ్యే వ్యాధుల వివరాలేమిటి;

ఈ) 2014నుండి 2019 వరకు వర్తింపయిన వ్యాధుల వివరాలు, వాటిపై ఖర్చు చేసిన మొత్తాల వివరాలేమిటి?

గౌరవనీయులైన ఆరోగ్య , కుటుంబ సంక్షేమ, వైద్య విద్య శాఖ మంత్రి (శ్రీమతి విడదల రజిని):
HON'BLE MINISTER FOR HEALTH, MEDICAL & FAMILY WELFARE (SMT. VIDADALA RAJINI):

అ) అవునండీ, పేదలకు నాణ్యమైన ఆరోగ్య సంరక్షణను సమకూర్చే ఉద్దేశ్యంతో అప్పటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి డా.వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి గారు 2007 సంవత్సరంలో డా.వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ ఆరోగ్య సంరక్షణ ట్రస్ట్‌ను ఏర్పాటు చేయడం జరిగింది.

2019 సంవత్సరంలో "నవరత్నాలు" కార్యక్రమంలో భాగంగా గౌరవ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి గారు డా.వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ పథకాన్ని పునరుద్ధరించడం జరిగింది.

కార్యక్రమాన్ని పటిష్ట పరచడానికి తీసుకున్న చర్యలు .

- గరిష్ట ఆదాయ పరిమితిని ₹5 లక్షలకు పెంచడం ద్వారా 1.42 కోట్ల కుటుంబాలకు వర్తింపు చేయడం.3
- నూతన ప్రోసీజర్‌లను చేర్చడం, తద్వారా వర్తింపయ్యే ప్రొసీజర్‌ల సంఖ్యను 1059 నుండి 3257కి పెంచడం.
- బైలాటరల్ కాక్లియర్ ఇంప్లాంట్ సర్జరీ, అల్లోజెరిక్ (ఫెరిఫెరల్ / బోన్‌మారో) స్టెమ్‌సెల్ ట్రాన్స్‌ప్లాంటేషన్ (>14 సంవత్సరాలు), హార్ట్ ట్రాన్స్‌ప్లాంటేషన్ సర్జరీ, అలోజనిక్ (ఫెరిఫెరల్/బోన్‌మారో) స్టెమ్‌సెల్ ట్రాన్స్‌ప్లాంటేషన్ (<14 సంవత్సరాలు), ఆటోట్రాన్స్‌ప్లాంట్ ఫర్ లింఫోమాస్, యూనిలేటరల్ కాక్లియర్ ఇంప్లాట్ సర్జరీ, మైలోమా ఆటోలోగస్ హెచ్ఎస్‌సిటీ, ట్రాన్స్‌ప్లాంట్ ఫర్ పీడియాట్రిక్ సాలిడ్ కేన్సర్ వంటి అత్యాధునిక ప్రొసీజర్‌లను ప్రవేశపెట్టడం.
- హైదరాబాద్, చెన్నై, బెంగళూరు వంటి ఇతర రాష్ట్రాలకు ఆరోగ్యశ్రీ పథకాన్ని విస్తరించడం.
- కోలుకునే కాలంలో శస్త్రచికిత్స అనంతరం జీవనోపాధి భత్యం చెల్లించడం కోసం డా.వైఎస్ఆర్ ఆరోగ్య ఆసరా పథకాన్ని ప్రారంభించడం.
- డిశ్చార్జ్ అయిన కేసులన్నింటిని సంబంధిత రోగుల సచివాలయానికి చెందిన ఏఎన్ఎంకి బదిలీ చేయడమవుతుంది. వారు భౌతికంగా రోగిని సందర్శించి, వారి నుండి ఫీడ్‌బ్యాక్‌ను సేకరించి, చికిత్స సమయంలో నాణ్యమైన సేవలు ఎన్‌డబ్ల్యుహెచ్‌లో డబ్బుల వసూళ్లపై, మిత్ర, ఇతర ఎన్‌డబ్ల్యుహెచ్‌ల సిబ్బంది ప్రవర్తన గురించిన ఫీడ్‌బ్యాక్‌ను సేకరించి రోగితో సెల్ఫీఫోటో మొబైల్ యాప్‌లో అప్‌లోడ్ చేయడమవుతుంది.
- నెట్‌వర్క్ ఆసుపత్రుల సంఖ్యను 919 నుండి 2,228కు పెంచడమయింది.

బి) 01-04-2019 నుండి 31-08-2023 వరకు సదరు పథకం కోసం ₹9,193.61 కోట్లు ఖర్చు చేయడమయింది.

డా.వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ			
01-04-2019 నుండి 31-08-2023 వరకు ఆర్థిక సంవత్సరం వారీగా ఖర్చు చేసిన మొత్తం			
వరుస సంఖ్య	ఆర్థిక సంవత్సరం	లబ్ధిపొందిన రోగుల సంఖ్య	ఖర్చు చేసిన మొత్తం (₹ కోట్లలో)
1	2019-2020	6,44,089	1501.95
2	2020-2021	8,32,914	1677.10
3	2021-2022	10,10,372	1923.33
4	2022-2023	11,34,251	2146.90
5	2023-2024 (31-08-2023 వరకు)	91,266	1944.33
	వెరసి మొత్తం	46,12,892	9193.61

సి) వర్తింపయిన ప్రొసీజర్లు -3257, వర్తింపైన స్పెషాలిటీలు-31

డి) 1,059 వ్యాధులు వర్తింపయ్యాయి, 02-06-2014 నుండి 31-03-2019 వరకు సదరు పథకం కోసం ₹5,177.40 కోట్ల మొత్తాన్ని ఖర్చు చేయడమయింది.

డా. వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ			
2-6-2014 నుండి 31-3-2019 వరకు ఆర్థిక సంవత్సరం వారీగా ఖర్చు చేసిన మొత్తం			
వరుస సంఖ్య	ఆర్థిక సంవత్సరం	లబ్ధిపొందిన రోగులు	ఖర్చు చేసిన మొత్తం (₹ కోట్లలో)
1	2014-2015	2,22,440	722.25
2	2015-2016	3,75,138	850.23
3	2016-2017	4,98,111	1087.86
4	2017-2018	5,63,142	1218.04
5	2018-2019	5,64,561	1299.01
	వెరసి మొత్తం	22,23,392	5177.40

మొదటి ప్రశ్నకు సమాధానం ఆరోగ్యశ్రీ పథకం ఈరోజు రాష్ట్రంలోని ప్రజలందరికి గొప్ప సంజీవనిగా పనిచేస్తోంది. దివంగత ముఖ్యమంత్రి డా.వైఎస్ రాజశేఖరరెడ్డిగారు ఈ దేశంలోనే తొలిసారిగా ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రవేశపెట్టి చరిత్ర సృష్టించారు. అదే పథకాన్ని ఈ రోజు నవరత్నాల్లో

భాగంగా గౌరవ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి గారు డా. వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ పథకాన్ని మరింత బలోపేతం చేస్తూ ఈ రాష్ట్రంలోనే రికార్డు సృష్టించారు. నేషనల్ ఫ్యామిలీ హెల్త్ సర్వే నివేదిక ప్రకారం దేశంలోనే ప్రజలకు ఉచితంగా వైద్యసేవలు అందించే రాష్ట్రంగా మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మొదటి స్థానంలో ఉందని వెల్లడించడం జరిగింది.

అలాగే మన దేశంలోని ప్రజలందరికీ ఉచితంగా చక్కటి వైద్యసేవల్ని అందించాలనే ఒక గొప్ప ఉద్దేశంతో, ఆశయంతో, దూరదృష్టితో వైఎస్ రాజశేఖరరెడ్డిగారు ఆరోగ్యశ్రీ పథకాన్ని తీసుకువస్తే దానిని పెద్దఎత్తున చక్కగా మన రాష్ట్రంలో అమలుచేస్తూ, మరింత బలోపేతం చేస్తూ మన దేశంలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని మొదటి స్థానంలో నిలబెట్టారు మన గౌరవ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి గారు.

ఆరోగ్యశ్రీ పథకంలో 1,059 ప్రొసీజర్స్ నుండి 3,257 ప్రొసీజర్స్‌కి పెంచాము. ఆరోగ్యశ్రీ పథకానికి అడిషనల్‌గా డైమెన్షన్‌ను ఆరోగ్య ఆసరా అని మన ముఖ్యమంత్రి గారు యాడ్ చేస్తూ ఎవరైతే పోస్ట్ రికవరీ పీరియడ్‌లో ఉంటారో వారికి రోజుకు ₹225 నుండి నెలకు ₹5,000 వరకు ఆరోగ్య ఆసరాను అందిస్తున్నాము.

ఉ.10.40

డా.గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి (DR.GOPIREDDY SRINIVASAREDDY) (నరసరావుపేట): అధ్యక్షా, ధన్యవాదాలు. గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రతి పేదవాడికి విద్య, వైద్యం రెండింటినీ అందించాలనే దృఢ నిశ్చయంతో ఉన్నారు. గత ప్రభుత్వం ఆరోగ్యశ్రీ పథకాన్ని నిర్లక్ష్యం చేస్తే, గత నాలుగున్నర సంవత్సరాల నుంచి దాన్ని మరింత బలోపేతంగా అమలుపరచే కార్యక్రమాన్ని చేపట్టారు. ఆరోగ్యశ్రీ పథకం కింద గతంలో తలసరి ఆదాయం కుటుంబానికి ₹3.5లక్షలుంటే ఈరోజు ₹5లక్షలకు పెంచి, దాదాపు కోటి నలభై రెండు లక్షల కుటుంబాలు ఆరోగ్యశ్రీ పథకం కిందకు వచ్చేట్లు ప్రభుత్వం తీసుకున్న చర్యలు ప్రతి పేదవాడికీ ఉపయోగపడేలా ఉన్నాయి. ప్రభుత్వం ప్రొసీజర్స్‌ను 1,059 నుంచి 3,252కి పెంచింది. నంబర్ ఆఫ్ నెట్‌వర్క్ హాస్పటల్స్‌ను 919 నుంచి 2,283 పెంచింది. గతంలో రోజుకు 1,500 మంది పేషెంట్లు ఆరోగ్యశ్రీలో సేవలు పొందుతుంటే ఈరోజు యావరేజ్‌న రోజుకు 5,500 మంది పేషెంట్స్ ఆరోగ్యశ్రీలో సేవలు పొందే కార్యక్రమం ప్రభుత్వం చేస్తోంది. ఆరోగ్యశ్రీ సేవలు పెద్ద ఎత్తున రీచ్ అవటం, ప్రతి పేద కుటుంబానికి వాటిని అందించడమే కాకుండా ప్రొసీజర్స్‌ని పెంచడం, నెట్‌వర్క్ హాస్పిటల్స్‌ని పెంచడం, గవర్నమెంట్ హాస్పిటల్స్‌లో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో, ఏరియా హాస్పిటల్స్‌లో, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో కూడా ఆరోగ్యశ్రీ అమలయ్యే విధంగా చర్యలు తీసుకుంటున్నాం. అంతేకాకుండా గవర్నమెంట్ డాక్టర్స్‌కు కూడా ఆరోగ్యశ్రీలో 25శాతం షేర్ ఇస్తూ, ట్రీట్ చేసే డాక్టర్లకు కూడా నేరుగా లబ్ధిచేకూర్చే కార్యక్రమము చేపట్టడంవల్ల ఆరోగ్యశ్రీ సేవల్ని మరింత విస్తృతంగా వ్యాపింప చేసే కార్యక్రమం చేయడం మరింత సంతోషకరమైన విషయం. గవర్నమెంట్ ఆసుపత్రులలో పని చేస్తున్న డాక్టర్లు కూడా చాలా సంతోషంగా ఉన్నారు. ఎందుకంటే వాళ్లకి కూడా

గ్యారంటీ, భరోసా ఉంది. వారు కూడా యాక్టివ్‌గా ఇన్‌వాల్వ్ అయి పేషెంట్స్‌ను ట్రీట్ చెయ్యడానికి గవర్నమెంట్ డాక్టర్స్‌కు కొంత షేర్ ఇవ్వటం వలన చాలా గొప్ప ఫలితాల్ని ఇస్తుందని కచ్చితంగా చెప్పొచ్చు.

2014–2019లో చంద్రబాబు నాయుడుగారు దిగిపోయేనాటికి ₹600కోట్ల బకాయిలు ఉంచి వెళ్లిపోయారు. ఐదు సంవత్సరాలలో వారు ఖర్చు పెట్టింది ₹5,177కోట్లయితే మన ప్రభుత్వం ఐదు సంవత్సరాలలో సుమారు ₹10వేల కోట్లను ఖర్చు పెట్టింది. అంటే దాదాపు డబుల్ అయింది. ఆరోగ్యశ్రీ సేవలు ఈవిధంగా విస్తృతంగా వ్యాపింపచేయడమే కాకుండా హైఎండ్ ప్రొసీజర్స్, ఆరోగ్యశ్రీలో గతంలో ఎన్నడూ లేనివి, బైలేటరల్ కాక్లియర్ ఇంప్లాంట్స్ ₹12లక్షల వ్యయంతో పుట్టుకతోనే రెండు చెవులు వినపడని మూగ చెవిటి పిల్లలకు ఆపరేషన్ చేయించడం, బోన్‌మారో ట్రాన్స్‌ప్లాంటేషన్, కేన్సర్ ట్రీట్‌మెంట్స్ క్రింద సుమారు ₹10లక్షల నుంచి ₹20లక్షల వరకు నేరుగా పేషెంట్స్ లబ్ధిపొందుతున్నారు. గతంలో ఇలా ఎప్పుడూ లేదు. ప్రభుత్వం నుంచి మెడికల్ రీయింబర్స్‌మెంట్ కావాలంటే ₹లక్ష, ₹2లక్షల పొందటం చాలా గొప్ప విషయం. అయితే జగన్మోహన్ రెడ్డిగారి పెద్ద మనసుతో కొంత మంది పేషెంట్స్ సుమారు ₹12లక్షల నుండి ₹20లక్షల వరకు కూడా ఆరోగ్యశ్రీ పథకం ద్వారా లబ్ధిపొందారనేది వాస్తవం. ఇలాంటి కార్యక్రమం చేయాలంటే కచ్చితంగా ముఖ్యమంత్రికి మనసు ఉండాలి, తెగింపు ఉండాలి, ధైర్యం ఉండాలి. ఈ మూడు కలిపి జగన్మోహన్ రెడ్డిగారి రూపంలో రాష్ట్ర ప్రజలకు, ముఖ్యంగా పేదవారికి వైద్యసేవల్లో బ్రహ్మాండమైన సపోర్ట్ చేయడం చాలా గొప్ప విషయం. ఆరోగ్యశ్రీ సేవల్లో పారదర్శకత కోసం, ఏ ఆసుపత్రిలోనూ పేషెంట్స్ నుండి ఒక్క రూపాయి కూడా కలెక్ట్ చెయ్యకుండా, వారు డిశ్చార్జ్ అవగానే వాళ్లింటికి ఫోన్ చేసి హాస్పిటల్ వారు మీ నుండి డబ్బులు అడిగారా, డబ్బులు తీసుకున్నారా అని ప్రతి పేషెంట్‌నూ రెట్రాస్పెక్టివ్‌గా ఎంక్వైరీ చేస్తున్నారు. దీనివల్ల రూపాయి కూడా చెల్లించకుండా పేషెంట్స్‌కు వైద్యం లభిస్తోంది. నెట్‌వర్క్ హాస్పిటల్స్‌ను పెంచాం, కాని కొన్ని హాస్పిటల్స్‌లో అత్యవసర సేవలు, కొన్ని పట్టణాలలో, నగరాల్లో ఇంకా కొన్ని నెట్‌వర్క్ హాస్పిటల్స్‌లోకి రావడం లేదని గౌరవ మంత్రివర్యులకు తెలియజేస్తున్నాను. ఉదాహరణకు ఒక పేషెంట్ కార్డియాక్ అరెస్ట్‌తో ఆసుపత్రికి వచ్చాడు, అక్కడ కార్డియాలజీ విభాగం ఉన్నా కూడా వారు ఆరోగ్యశ్రీలో ఆ సేవను పొందలేకపోతున్నారు. కాబట్టి అన్ని సేవలూ ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్‌లో లభించే విధంగా, ప్రతి పట్టణంలో, మునిసిపాలిటీలో, నగరాలలో చర్యలు తీసుకొని, వారిని ప్రోత్సహించి, వారు ఎందుకు జాయిన్ కావటంలేదో తెలుసుకుని, వారిని కూడా నెట్‌వర్క్ హాస్పిటల్స్‌లోకి తీసుకొని వస్తే పేషెంట్స్ లబ్ధిపొందగలుగుతారని భావిస్తున్నాను.

తిరుపతిలోని టీటీడీ ఆధ్వర్యంలోని పీడియాట్రిక్ కార్డియాలజీ హాస్పిటల్ అద్భుతంగా నడుస్తోంది. మొదలుపెట్టిన సంవత్సరంలో దాదాపు వెయ్యి సర్జరీలు చేశారు. ఇలాంటి హాస్పిటల్స్‌ను ఉత్తరాంధ్రలోనూ, కోస్తా రీజియన్‌లోనూ ఏర్పాటు చేస్తే గుండె జబ్బులతో బాధపడే చిన్న పిల్లలు లబ్ధిపొందుతారని గౌరవ మంత్రిగారికి మీ ద్వారా తెలియజేస్తున్నాను. టీటీడీ నిధులతోనే అది ఏర్పాటు

చేశారు కాబట్టి మిగిలిన రెండు చోట్ల కూడా వాటిని ఏర్పాటుచేస్తే రాష్ట్రవ్యాప్తంగా ఇంకా మెరుగైన సేవలను స్పెషాలిటీ హాస్పిటల్ ద్వారా చాలా మంది పిల్లలు విస్తృతంగా పొందుతారు. దీనిని తప్పకుండా పరిగణనలోకి తీసుకుని గౌరవ ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువెళ్ళవలసిందిగా కోరుతున్నాను. ఉత్తర, కోస్తా ప్రజలు తిరుపతి వెళ్ళాలంటే చాలా కష్టం. టీటీడీ నిధులున్నాయి. కాబట్టి ఆ నిధులతో ఉత్తర, కోస్తాలలో కూడా హాస్పిటల్స్ ఏర్పాటు చేసి, అక్కడ కూడా ఇలాంటి సేవలు అందచేస్తే ఎంతో మంది పేదపిల్లలకు బ్రహ్మాండమైన సేవలు లభిస్తాయని తెలియజేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ తిప్పల నాగిరెడ్డి (SRI TIPPALA NAGIREDDY)(గాజువాక): అధ్యక్షా, రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు జగన్మోహన్ రెడ్డిగారి దయవల్ల గాజువాక నియోజకవర్గం నుంచి నేను ఎమ్మెల్యేగా గెలిచాను. గాజువాక నియోజకవర్గం పూర్తిగా ఇండస్ట్రియల్ ఏరియా. దక్షిణ భారతదేశంలోనే అతి పెద్ద ఉక్కుకర్మాగారం ఉండటం వల్ల ఇతర జిల్లాలు, రాష్ట్రాల నుంచి గాజువాక నియోజకవర్గానికి వచ్చిన వలస కార్మికులు వేలాది మంది ఉన్నారు. ఇండస్ట్రియల్ ఏరియా అవటంతో కాలుష్యం వల్ల వారు అనేక వ్యాధులకి గురవుతున్న సందర్భంలో రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఆరోగ్యశ్రీ పథకంలో ఆదాయ పరిమితిని ఐదు లక్షల రూపాయల దాకా పెంచడంతో, పేదలందరూ ఆరోగ్యశ్రీ కార్డు ద్వారా చికిత్స పొందే అవకాశం కల్పించడం వల్ల వలస కూలీలు ఇబ్బందిపడకుండా, ఆరోగ్యవంతులుగా, ఏరకమైన ప్రాణహాని లేకుండా జీవిస్తున్నారు. తెలుగుదేశం ప్రభుత్వంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తాత్కాలికంగా ఏర్పాటుచేసి రన్ చెయ్యలేక మూసేసిన సందర్భాలు ఉన్నాయి. అప్పుడు ఎన్టీ రామారావుగారి అల్లుడు వెంకటేశ్వర రావుగారు ఆరోగ్యశాఖమంత్రిగా ఉండేవారు.

ఉ.10.50

అధ్యక్షా, మారుమూల ప్రాంతాలైన యారాడ, గంగవరం గ్రామాల నుండి పెదగంట్యాడ, గాజువాక ఆరోగ్య కేంద్రాలకు రావాలంటే పది, పదిహేను కిలోమీటర్ల దూరం రావాల్సిన పరిస్థితి ఉండేది. అలా కాకుండా ముఖ్యమంత్రివర్యులు ప్రతి వార్డులో యూపీహెచ్ కేంద్రాలను ఏర్పాటుచేసి డాక్టరు, పది మంది సిబ్బందిని నియమించి ఎక్కడికక్కడ ప్రజలకు ఆరోగ్యం అందించేందుకు శ్రద్ధ తీసుకునే విధంగా చేశారు. గాజువాక నియోజకవర్గంలో ఉన్న ప్రజలకు ఎక్కువ వ్యాధులు వస్తే విశాఖపట్నంలో ఉన్న కేజీహెచ్‌కుగానీ, అనకాపల్లిగానీ వెళ్లే పరిస్థితులు ఉండేవి. అలాంటి పరిస్థితులలో అగనంపూడిలో సీహెచ్‌సీని 50పడకలతో నెలకొల్పడమే కాకుండా దాన్ని ఈరోజు 100 పడకల ఆసుపత్రిగా తీర్చిదిద్దారు. అక్కడ సుమారు ₹16కోట్లతో వైద్య సౌకర్యాలను ఏర్పాటుచేసి తగిన సంఖ్యలో డాక్టర్లను నియమించి విశాఖపట్నం, అనకాపల్లి వెళ్లకుండా గాజువాకలోనే వైద్యం చేయించుకునే అవకాశం కల్పించి తొందరలోనే దానిని ప్రారంభించబోతున్నారు. గాజువాక నియోజకవర్గం ఇండస్ట్రియల్ ఏరియా కాబట్టి ఈఎస్ఐ ఆసుపత్రిని కూడా షీలానగర్‌లో నిర్మించేందుకు ముఖ్యమంత్రివర్యులు కేంద్ర ప్రభుత్వంతో సంప్రదించి అనుమతులు తీసుకొచ్చారు.

అధ్యక్షా, ఐదు అర్బన్ హెల్త్ సెంటర్లు మా నియోజకవర్గంలో ఉన్నాయి. పెదగంట్యాడ ఆరోగ్య హెల్త్ సెంటర్‌ను సీహెచ్‌సీగా మార్చమని ఆరోగ్యశాఖ మంత్రిగారిని, మా ఇన్‌ఛార్జ్ మంత్రివర్యులను కోరాను. గాజువాకలో 100ఫీట్ రోడ్‌లోని ఆసుపత్రి శిథిలావస్థలో ఉంటే దానిని కూల్చి ₹125 లక్షలతో మరలా నిర్మించారు. వేల కోట్లు ఖర్చు చేసి ఏ వ్యాధి వచ్చినా సకాలంలో వైద్యం అందే విధంగా సౌకర్యాలు కల్పించారు. 2,300 వ్యాధులకు వైద్యం అందిస్తుండగా దానిని 3,250వరకూ పెంచుతూ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఆరోగ్యశ్రీ విషయంలో ఎక్కడా రాజీ పడకుండా తగిన మౌలికసదుపాయాలు కల్పించి తగినంత మంది డాక్టర్లను నియమించి బ్రహ్మాండంగా ప్రజలకు వైద్యం అందిస్తున్నారు. కూలీపని చేసుకునే వారికి, బీదవారికి వైద్యం అందించిన తరవాత కూడా వైఎస్సార్ ఆసరా ద్వారా వారికి కొన్ని రోజుల వరకూ భృతిని కల్పిస్తున్నారు. ఇది చరిత్రలో ఏ ముఖ్యమంత్రీ చేయనటువంటిది. సంక్షేమ పథకాలలో ముఖ్యంగా ఆరోగ్యశ్రీ బ్రహ్మాండంగా ప్రజలందరికీ అందుబాటులో ఉండి కార్పొరేట్ సెక్టార్‌కు తలదన్నే విధంగా ప్రభుత్వ ఆసుపత్రులను తీర్చిదిద్ది ఆరోగ్యం విషయంలో వేల కోట్లు ఖర్చుచేస్తున్నారని తెలియజేస్తున్నాను. విద్య, వైద్యానికి వేల కోట్ల రూపాయలు వెచ్చించి ముందు చూపుతో మంచి మార్గాన్ని ఏర్పాటుచేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, మా నియోజకవర్గంలో గత 40, 50 సంవత్సరాలుగా పట్టి పీడిస్తున్న ఏపీఐఐసీ రైతులకు పంచవలసిన భూములను ఐదుగురు ఎమ్మెల్యేల కాలం ముగిసినా పంచలేదు, గాజువాక భూముల సమస్యలపై హౌస్ కమిటీ ఏర్పాటైనప్పటికీ 25సంవత్సరాల నుండి ఆ సమస్య పెండింగ్‌లోఉంది. వాటన్నింటికీ పరిష్కారం చూపారు. గాజువాక నియోజకవర్గంలో ఇంకా అనేక జటిల సమస్యలను పరిష్కరించారు. మా నియోజకవర్గంలో సుమారు 50వేల ఫిషర్‌మెన్ కుటుంబాలు ఉన్నాయి. 10వేల మంది ఓటర్లు ఉన్న గంగవరం ప్రాంతంలో ఫిషింగ్ సెంటర్‌ను, జెట్టీని నిర్మించాలని ముఖ్యమంత్రిగారిని కోరడం జరిగింది. కులవృత్తిపై ఆధారపడిన వారికి గంగవరం పోర్టులో సుమారు 500 ఉద్యోగాలు ఇచ్చారు. ఇంకా చాలా మందికి ఉద్యోగవకాశాలు కల్పించవలసి ఉంది. కుటుంబంలో 10 మంది ఉంటే ఒకరికే ఉద్యోగం లభించింది. కనుక ఫిషింగ్ హార్బర్‌ను యారాడలో ఏర్పాటుచేస్తే వారు కులవృత్తి చేసుకునే అవకాశం ఏర్పడుతుందని కోరడం జరిగింది. అప్పటి ముఖ్యమంత్రివర్యులు కీర్తిశేషులు రాజశేఖర్ రెడ్డిగారు దానిని నిర్మించాలని నిర్ణయం తీసుకున్నప్పుడు అక్కడ జెట్టీ కట్టడానికి నేవీ అభ్యంతరం వ్యక్తం చేసింది. దానికి ఇప్పుడు క్లియరెన్స్ వచ్చింది. అక్కడ జెట్టీని నిర్మించి ఫిషర్‌మెన్ కమ్యూనిటీని ఆదుకునే విధంగా కృషి చేయాలని కోరుతున్నాను. గంగవరంలో హెల్త్ సెంటర్‌ను, యారాడలో ప్రైమరీ హెల్త్ సెంటర్‌ను ఏర్పాటుచేశారు. ప్రజలందరి ఆరోగ్యం విషయంలో జాగ్రత్తలు తీసుకున్న ముఖ్యమంత్రివర్యులు జగన్మోహన్‌రెడ్డిగారు ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పదికాలాలు పాటు ఉంటే పేదలందరి కుటుంబాలను ఉన్నతమైన స్థితిలోకి తీసుకువస్తారు. పేదలు ఆరోగ్యవంతులుగా ఉండి నిండు నూరేళ్లు జీవించడానికి వైద్య, విద్య సౌకర్యాలు కల్పించారు. పేదలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందడానికి సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారు. ఈ రాష్ట్రానికి ఇలాంటి

ముఖ్యమంత్రి 10కాలాల పాటు ఉంటే ప్రజలంతా సుభిక్షంగా ఉంటారని కోరుకుంటూ తమరికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసుకుంటూ ముగిస్తున్నాను.

శ్రీ పుప్పాల శ్రీనివాసరావు (SRI PUPPALA SRINIVASARAO) (ఉంగుటూరు): అధ్యక్షా, విద్య, వైద్యం, ఆరోగ్యం గురించి మాట్లాడే అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా 2007లో దివంగత నేత డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డిగారు ఆరోగ్యశ్రీ పథకాన్ని తీసుకువచ్చారు. గత ప్రభుత్వంలో చాలా తక్కువ ప్రక్రియలతో ఆరోగ్యశ్రీని, అనారోగ్యశ్రీగా చేశారు. మన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిగారు వచ్చిన తరవాత సుమారు 1,000 ప్రొసీజర్స్ నుండి 3,750 ప్రొసీజర్స్‌కు తీసుకువచ్చారు. గతంలో తెల్లకార్డుదారులకు మాత్రమే ఆరోగ్యశ్రీ పథకం వర్తిస్తే ఈరోజు ₹5లక్షల లోపు ఆదాయం ఉన్న ప్రతి కుటుంబానికి కూడా ఆరోగ్యశ్రీ పథకం ద్వారా వైద్యం అందిస్తున్నారు. అనారోగ్యంతో శస్త్ర చికిత్సలు చేయించుకున్న వారికి రెండు మూడు నెలల వరకూ వైఎస్సార్ ఆసరా ద్వారా కొంత భృతి కల్పిస్తున్నారు. మనస్సున్న ముఖ్యమంత్రిగారు కాబట్టి ఈ పథకాన్ని ముందుకు తీసుకువెళ్లారు. గతంలో 108 పేరు చెబితే కుయ్, కుయ్ మని శబ్దం చేసుకుంటూ వైఎస్.రాజశేఖర్ రెడ్డిగారి హయాంలో సేవలు అందిస్తే గత పాలకులు దానిని ఏవిధంగా పక్కకు పెట్టారో మనమంతా గమనించాం. ఈరోజు ప్రతి మండలానికి 108, 104ను ఏర్పాటుచేయడం, ప్రతి గ్రామంలో ఆరోగ్యకేంద్రంతోబాటు Mid Level Health Providers కూడా ఏర్పాటుచేస్తున్నారు. అక్కడ 10 నుండి 15 రకాల పరీక్షలు నిర్వహించి 40 రకాల మందులు ఇచ్చే ఏర్పాటుచేశారు. మనస్సున్న ముఖ్యమంత్రి కాబట్టే పేదల ఆరోగ్యం గురించి ఆలోచించారు. గ్రామాలలో ఎన్నో రకాల వ్యాధులకు ఉచితంగా మందులు ఇచ్చే ఏర్పాటుచేశారు. గతంలో లక్ష రూపాయలు ఖర్చు చేసి వైద్యం అందించే వ్యాధులకు ఈరోజు ₹15లక్షల నుండి ₹20లక్షల వరకూ ఖర్చవుతుంది.

ఉ.11.00

అధ్యక్షా, గతంలో కిడ్నీ సంబంధ వ్యాధులకు, కేన్సర్ వ్యాధులకు ₹2లక్షలు ఖర్చయ్యేది. ప్రస్తుతం ₹15లక్షల వరకు ఖర్చవుతోంది. మేము గడప గడపకు కార్యక్రమంలో భాగంగా ఒక గ్రామానికి వెళితే అక్కడ ఒక కుటుంబానికి ఆరోగ్యశ్రీ ద్వారా ₹15లక్షలు మేలు చేకూరిందని చెప్పారు. కారణం ఏమంటే వారి కుటుంబంలో ఒకరికి కేన్సర్ వ్యాధి వచ్చిందని, ఆరోగ్యశ్రీ ద్వారా వారికి మేలు చేకూరిందని చెప్పినప్పుడు నిజంగా నాకు చాలా సంతోషంగా అనిపించింది. కారణం ఏమంటే వై.ఎస్.రాజశేఖరరెడ్డిగారు ప్రారంభించిన పథకాన్ని వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డిగారు కంటిన్యూ చేస్తున్నారు. కనీసం వైద్యం చేయించుకోలేని పరిస్థితిలో ఉన్న సామాన్యులకు ₹15లక్షలు ఖర్చుతో వారి ఆరోగ్యాన్ని బాగు చేయించుకున్న విధానాన్ని చూస్తే చాలా ముచ్చట వేసింది. గత ప్రభుత్వం ఐదు సంవత్సరాల కాలంలో ఆరోగ్యశ్రీ పథకం కోసం కేవలం ₹5వేల కోట్లు ఖర్చు పెడితే ప్రస్తుత ప్రభుత్వం ₹10వేల కోట్లు ఖర్చు పెట్టింది. నెట్‌వర్క్ హాస్పిటల్స్ సంఖ్య పెంచారు. ఆరోగ్యశ్రీ పథకాన్ని చాలా గొప్పగా ముందుకు

తీసుకువెళ్ళడం జరుగుతోంది. అలాగే మా నియోజకవర్గంలో గణపవరం పీహెచ్‌సీ ఉంది. ఆ మండలం చుట్టు ప్రక్కల గ్రామాల నుండి లక్షా 50వేల జనాభా ఆ పీహెచ్‌సీకి వస్తూ ఉంటారు. గతంలో ముఖ్యమంత్రిగారు మా ప్రాంతానికి వచ్చినప్పుడు పీహెచ్‌సీని సీహెచ్‌సీగా మార్చమని కోరడం జరిగింది. దానిని మంత్రిగారు దృష్టిలో పెట్టుకుని గణపవరం పీహెచ్‌సీని 50పడకల సీహెచ్‌సీ హాస్పిటల్‌గా అప్‌గ్రేడ్ చేయమని మీద్వారా కోరుతున్నాను.

అలాగే పెద్దనండ్రికొలను గ్రామంలోని పీహెచ్‌సీ శిథిలావస్థలో ఉంది. దానిని పునర్నిర్మించడానికి నిధులు కేటాయించాలి. అలాగే పూర్వం దాతలు సుమారు రెండు ఎకరాల స్థలం అన్యాక్రాంతం అవుతోంది, ఆ భూమికి ప్రహరీగోడ నిర్మించడానికి నిధులు మంజూరు చేయాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. అలాగే ప్రతి గ్రామంలో వలంటీర్ వ్యవస్థ ద్వారా ఆరోగ్య సురక్ష పథకం చక్కగా జరుగుతున్నందుకు ముఖ్యమంత్రిగారికి ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.

అలాగే చివరిగా నా నియోజకవర్గంలోని ఆగడాలలంక, కొల్లేరు చుట్టు ప్రక్కల గ్రామాలు దెందులూరు నియోజకవర్గానికి చెందిన 20గ్రామాలు ఒక సర్కిల్‌గా ఉన్నాయి. అక్కడి నుండి ఏలూరు జనరల్ హాస్పిటల్‌కు వెళ్ళాలంటే 30 కిలోమీటర్ల దూరం ఉంది. ఆగడాలలంక పదివేలమంది జనాభా కలిగిన చాలా పెద్ద గ్రామం. ఆ ప్రాంతంలో పీహెచ్‌సీ మంజూరు చేసి అక్కడి ప్రజలకు వైద్య సౌకర్యాలు కల్పించాలని కోరుతున్నాను. ఈ అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

డా.మొండితోక జగన్మోహనరావు (DR.MONDITOKA JAGANMOHANARAO) (నందిగామ): అధ్యక్షా, నాకు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. దివంగతనేత డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డిగారు మొదలు పెట్టిన ఆరోగ్యశ్రీ పథకానికి గత ప్రభుత్వం ₹5వేల కోట్లు కేటాయిస్తే ప్రస్తుతం ₹9వేల కోట్లు వెచ్చించాము. అదేవిధంగా గతంలో 1000 ప్రొసీజర్స్ ఉంటే 3000లకు అంటే దాదాపు 200శాతానికి పెంచాము. నెట్‌వర్క్ హాస్పిటల్స్ 25శాతం పెరిగాయి. ఈ సందర్భంగా జగన్మోహన్‌రెడ్డిగారికి ధన్యవాదాలు తెలియజేస్తూ మీద్వారా హెల్త్ మినిస్టర్‌గారికి, ప్రజలకు కొన్ని విషయాలు తెలియజేయాలని అనుకుంటున్నాను. ముందుగా మా జిల్లాకు సంబంధించి జిల్లా జెడ్‌పీ సమావేశంలో కలెక్టర్‌గారితో ఆరోగ్యశ్రీ గురించి చర్చించడం జరిగింది. ముఖ్యంగా విజయవాడ హాస్పిటల్‌లో cath lab ఉన్నప్పటికీ బైపాస్ సర్జరీలు జరగడం లేదు. ఎలా అయినా బైపాస్ సర్జరీలు చేయించాలని కోరడం జరిగింది. ప్రస్తుతం విజయవాడ జనరల్ హాస్పిటల్‌లో కరోనరీ ఆర్టరీ బైపాస్ గ్రాఫ్ట్ జరుగుతున్నాయి. అందుకు గౌరవ ముఖ్యమంత్రిగారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, అదే సమావేశంలో కూడా మేము ఆరోగ్యశ్రీ గురించి చర్చించడం జరిగింది. ప్రొసీజర్స్ పెంచాము, హాస్పిటల్స్ పెంచాము, బాగానే ఉంది కానీ హెల్త్ ఎమర్జెన్సీ సమయంలో ఏ హాస్పిటల్‌కు వెళ్లాలనే దాని మీద బడుగు బలహీన వర్గాల వారికి సరైన అవగాహన ఉండడం లేదు. ఆ సమయంలో ఎవరో చెబితే హాస్పిటల్‌కు వెళ్ళడం, సదరు హాస్పిటల్‌లో ఆరోగ్యశ్రీ ఉన్నప్పటికీ ఆ విభాగానికి

సంబంధించి ఆరోగ్యశ్రీ కవర్ కాకపోవడం, ఎమర్జెన్సీగా భావించి వారి సొంత డబ్బులతో వైద్యం చేయించుకోవడం, తరవాత వారు సీఎంఆర్ఎఫ్‌కు అప్లై చేసినా ఆరోగ్యశ్రీలో కవర్ అవుతుంది కాబట్టి సీఎంఆర్ఎఫ్ రావడం లేదు. ఈ అంశాలన్నీ చర్చించి విలేజ్ హెల్త్ క్లినిక్స్‌లో ఏ హాస్పిటల్స్‌లో ఏ విభాగానికి సంబంధించిన వైద్యం ఉంటుంది, అక్కడ ఆరోగ్యమిత్ర ఎవరనే సమాచారాన్ని విలేజ్ హెల్త్ క్లినిక్స్‌లో ఇవ్వమని చెప్పాము. హాస్పిటల్స్ సంఖ్య పెంచినా, ప్రొసీజర్స్ పెంచినా దానిని ఉపయోగించుకోవాల్సిన వారు ప్రజలు కాబట్టి వారికి సమాచారం తెలియకపోతే కొంత ఇబ్బంది ఉంటుంది కాబట్టి ఈ సమాచారాన్ని తెలియజేయాలని ఆరోజు అడిగాము. ఆ దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తుందని నేను నమ్ముతున్నాను.

అధ్యక్షా, అదేవిధంగా ప్రభుత్వ హాస్పిటల్స్‌లో ఉన్న సౌకర్యాల గురించి కూడా ప్రజలకు తెలియడం లేదు. ఉదాహరణకు మా నియోజకవర్గంలో ఒక వ్యక్తికి ఎలక్ట్రికల్ బర్న్స్ అయ్యాయి. ప్రైవేటు హాస్పిటల్‌లో అడ్మిట్ అయ్యాడు, ఆయన పరిస్థితి బాలేదని నాకు చెప్పినప్పుడు నేను వెళ్ళి చూసిన తరవాత ఆరోగ్యశ్రీ అధికారులతో మాట్లాడాను. ఎక్కడ బాగుంటుందని అక్కడి డాక్టర్‌గారితో మాట్లాడితే వారికి కొంత ప్లాస్టిక్ సర్జరీ అవసరం కాబట్టి నిమ్స్‌లో బాగుంటుందని చెప్పగా, అర్ధరాత్రి నిమ్స్‌కు వెళ్ళడం, అక్కడ isolated ward లేకపోవడం వలన వారు అడ్మిట్ చేసుకోకపోవడం వలన అక్కడి నుండి NRI హాస్పిటల్‌కు రావడం, అక్కడ కూడా isolated ward లేకపోవడం వలన అడ్మిట్ చేసుకోలేదు. చివరకు విజయవాడ గవర్నమెంట్ హాస్పిటల్‌లో ప్లాస్టిక్ సర్జరీ డిపార్టుమెంట్ ఉంది, isolated ward కూడా ఉంది. అక్కడ అడ్మిట్ చేయడం జరిగింది. కాబట్టి సమాచారం లేకపోవడం వలన ప్రభుత్వ హాస్పిటల్‌కు వెళ్లడానికి వెనుకాడుతున్నారు. ప్రభుత్వ హాస్పిటల్స్‌లో అన్ని సౌకర్యాలతో మంచి వైద్యం లభిస్తోంది. కాబట్టి ముందుగా సమాచారం తెలుసుకుని ప్రభుత్వ హాస్పిటల్స్‌కు వెళితే అక్కడ వైద్యం అందించేందుకు సిద్ధంగా ఉన్నారని మీద్వారా ప్రజలకు తెలియజేస్తున్నాను. ధన్యవాదాలు.

డా.మోపురుగుండు తిప్పేస్వామి (DR.MOPURAGUNDU THIPPESWAMY) (మడకశిర): అధ్యక్షా, ఆరోగ్యశ్రీ పథకాన్ని డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి గారు 2007లో ప్రారంభించారు. కానీ అంతకుముందు పెద్ద తతంగం జరిగింది. 2005 నుండే ఈ పథకాన్ని ప్రారంభించాలనే ఆలోచన వచ్చింది. కానీ చాలామంది ఈ పథకం సక్సెస్ కాదు, ఫెయిల్ అవుతుంది, వద్దని వారించారు. కానీ మాలాంటి వాళ్ళం కొంతమంది ఈ పథకం కచ్చితంగా పెట్టాలి, తప్పకుండా సక్సెస్ అవుతుంది అని చెప్తే రాజశేఖరరెడ్డిగారు రోశయ్యగారి అధ్యక్షతన ఒక కమిటీ ఏర్పాటు చేశారు. ఆ కమిటీలో నేను కూడా ఉన్నాను. రోశయ్య గారి గురించి మనందరికీ తెలిసిందే, మొదటి నుండి అంత డబ్బు ఖర్చవుతుంది, ఇంత డబ్బు ఖర్చవుతుంది, ఇదెక్కడ సాధ్యమవుతుంది అనే ఆలోచనలో ఉన్నారు. కానీ మేము లేదు సార్, ఇది చాలా మంచి పని, అమలుచేస్తే చాలా మందికి ఉపయోగపడుతుంది, పుణ్యం వస్తుంది ఆ పుణ్యంలో మీకు భాగం ఉంటుంది అంటే నాకు ఆ పుణ్యం వద్దు, నేను అంత డబ్బు ఇవ్వలేను, పుణ్యం

మొత్తం నువ్వే తీసుకో అన్నారు. రోశయ్యగారిని ఒప్పించి ఏ ప్రొసీజర్స్ ఆ పథకంలో చేర్చాలి, ఏ ఆపరేషన్స్ చేర్చాలి అనే విషయంలో కమిటీ సభ్యులుగా కీలక పాత్ర వహించి ఎన్నో ఆపరేషన్లను దానిలో యాడ్ చేయడం జరిగింది. తరవాత రానురాను 2007 నుండి క్రమంగా దేశంలోనే గొప్ప పథకంగా అవతరించి మన రాష్ట్రానికి రోల్ మోడల్‌గా ఉంది. ఈ పథకంలో 3,257ప్రొసీజర్లు ఆరోగ్యశ్రీలో కవర్ అయితే చంద్రబాబునాయుడుగారి సమయంలో కేవలం 1,059 ప్రొసీజర్లు మాత్రమే ఉన్నాయి. కేవలం రాజశేఖరరెడ్డిగారు మొదలు పెట్టారు, దీనిని ఫెయిల్ చేయాలి, ఈ పథకం సక్సెస్ కాకూడదు, చెడ్డపేరు రావాలనే ఆలోచన తప్ప దానిని పటిష్టం చేస్తే పేదవారికి ఉపయోగపడుతుందనే ఆలోచన ఆయనకు లేనే లేదు. ఏదిఏమైనా జగన్మోహన్‌రెడ్డిగారు ముఖ్యమంత్రిగా వచ్చిన తరవాత ఈ పథకంలో ప్రొసీజర్స్ పెంచడం, నెట్‌వర్క్ హాస్పిటల్స్ సంఖ్య గతంలో 1919 ఉంటే ప్రస్తుతం 2183కు పెంచారు. హాస్పిటల్స్ సంఖ్య పెంచి పేదవారికి ఉపయోగపడాలి, ఉచితంగా ఆపరేషన్లు చేయించాలనే మంచి ఉద్దేశంతో గౌరవ ముఖ్యమంత్రిగారు కృషి చేస్తున్నందుకు చాలా మంచి పేరు వచ్చింది.

ఉ.11.10

అన్నిటికన్నా ముఖ్యంగా ఆపరేషన్ చేయించుకొని ఇంటికి వెళ్లిన తరువాత కూడా వైఎస్సార్ ఆసరా పథకం ద్వారా ₹5,000 ఇవ్వడం జరుగుతుంది. అంతకన్నా మంచి పని ఇంకేముంటుందని ప్రజలంతా అనుకుంటున్నారు. సచివాలయంలో ఉన్న ఏఎన్ఎంల ద్వారా రోగుల అభిప్రాయాలు తీసుకోవడం జరిగింది. ఇది కూడా ఒక గొప్ప కార్యక్రమంగా చెప్పుకుంటున్నాము. వైద్యం ఖర్చు ₹1000 మించితే ప్రతి ఒక్కరిని ఆరోగ్యశ్రీ క్రింద కవర్ చేసి వైద్యం అందించడాన్ని గొప్ప కార్యక్రమంగా ప్రజలంతా మెచ్చుకున్నారు. చంద్రబాబునాయుడు గారు ఫెయిల్యూర్ చేయాలని ప్రయత్నాలు చేసినా అది సఫలం కాలేదు. మన గౌరవ ముఖ్యమంత్రిగారి దయ వల్ల ప్రొసీజర్స్ పెంచి నెట్‌వర్క్ హాస్పిటల్స్‌ను పెంచడం, దారి ఖర్చుల నిమిత్తం ₹1000 ఇవ్వడం ముఖ్యమంత్రిగారి గొప్ప నిర్ణయం. ఇప్పుడు కొన్ని నెట్‌వర్క్ హాస్పిటల్స్‌లో సౌకర్యాలు చాలా తక్కువగా ఉన్నాయి. ఆ నెట్‌వర్క్ హాస్పిటల్స్‌లో సరైన ఆపరేషన్‌లు జరగలేదు. గౌరవ మంత్రిగారిని నెట్‌వర్క్ హాస్పిటల్స్‌లో ఆపరేషన్‌లు జరిగే విధంగా సౌకర్యాలు కల్పించవలసిందిగా కోరుతున్నాను. నెట్‌వర్క్ హాస్పిటల్స్‌లో రోగుల నుంచి ఆరోగ్యశ్రీ పథకం ద్వారా రెండు విధాలుగా డబ్బులు తీసుకుంటున్నారు. కాబట్టి నెట్‌వర్క్ హాస్పిటల్స్‌కు సూచనలు ఇవ్వవలసిందిగా గౌరవ ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాము. నేను గవర్నమెంట్ హాస్పిటల్‌లో డాక్టర్‌గా పనిచేశాను. ఆరోగ్యశ్రీ పథకం క్రింద పనిచేసే గవర్నమెంట్ డాక్టర్లకు, నర్సులకు, ఆపరేషన్ గదిలో పనిచేసే స్టాఫ్‌కి కూడా గవర్నమెంట్ జీతాలు చెల్లిస్తుంది. కాకపోతే ఎవరైతే గవర్నమెంట్ హాస్పిటల్స్‌లో ఆపరేషన్‌లు చేస్తున్నారో ఆరోగ్యశ్రీని కవర్ చేస్తున్నారో వాళ్లకు డబ్బులను పెంచమని కోరుతున్నాను, ఇది చాలా మంచి స్కీం, దీనిని మరింత పటిష్టవంతంగా అమలు చేయవలసిందిగా మీద్వారా గౌరవ మంత్రిగారిని, ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కొరముట్ల శ్రీనివాసులు (KORAMUTLA SRINAVASULU): అధ్యక్షా, ధన్యవాదాలు, ఏ ప్రభుత్వమైనా ప్రజల ఆరోగ్యాన్ని కాపాడడానికి భవిష్యత్తులో వాళ్ల ఆదాయంలో 20శాతం ఉంచుకుంటారు. అదే విధంగా ఇతర దేశాలలో కూడా ప్రభుత్వమే ఆరోగ్యం, వైద్యం పైన ఎక్కువ శ్రద్ధ చూపుతుంది, దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి 2007లో ఆరోగ్యశ్రీ ట్రస్టును ఏర్పాటుచేసి దాదాపు కొన్ని వేల జబ్బులను నయంచేసి ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించిన నేపథ్యంలో తరవాత 2014-2019 కాలంలో అప్పటి ముఖ్యమంత్రి ఆరోగ్యశ్రీని నిర్వీర్యం చేయడాన్ని ఘనత మనం చూశాము. తరవాత మన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిగారు విశాలమైన హృదయం కలిగి మంచి మనసున్న వ్యక్తి కాబట్టి ప్రొసీజర్లు 1053 ఉంటే వాటిని 3,800కు పెంచారు. మనం ఎక్కడికి పోయినా పల్లెల్లో అనారోగ్యంతో బాధపడుతూ, దిక్కులేని పరిస్థితులలోఉన్న వారి కోసం గౌరవ ముఖ్యమంత్రిగారు ఎన్నో ప్రొసీజర్‌లను ఇన్‌క్లూడ్ చేసి హార్ట్ ట్రాన్స్‌ప్లాంట్ సర్జరీకి, పీడియాట్రిక్‌కి సంబంధించిన సమస్యకు, కేన్సర్‌కు సంబంధించి అద్భుతమైన, నాణ్యమైన వైద్యం అందిస్తూ ప్రజలకు సేవ చేస్తున్నారు. మరో సంతోషపడే విషయమేమిటంటే హాస్పిటల్స్ నుంచి డిశ్చార్జ్ అయిన రోగులకు ఇంటికి వెళ్లేటప్పుడు ₹500లు ఇచ్చి, గ్రామ సచివాలయాల్లో అటాచ్ చేసిన నర్సుల అభిప్రాయాలను కూడా తీసుకోవడం జరిగింది. నెట్‌వర్క్ హాస్పిటల్స్‌ను 2,288కి పెంచారు. కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లను, ఏరియా ఆసుపత్రులను, వైద్య విధాన పరిషత్తు ఆసుపత్రులను నిర్మించి చాలా అద్భుతంగా అవి పనిచేసే ఏర్పాట్లు చేశారు.

ప్రజలు ఆరోగ్యంగా ఉంటేనే రాష్ట్రం బాగుంటుంది. నేను గడచిన 15సంవత్సరాలుగా ఓపికతో నిరంతరం హాస్పిటల్స్‌ను విజిట్ చేస్తున్నాను. కొన్ని ప్రైమరీ హాస్పిటల్స్‌లో, ఏపీఓ హాస్పిటల్స్‌లో ఓపీలు చాలా తక్కువగా ఉన్నాయి. కానీ 2019 నుంచి 300 పైగా ఓపీలు వచ్చాయి. ప్రైవేట్ హాస్పిటల్స్‌కి ఏమాత్రం తీసిపోకుండా ప్రభుత్వ హాస్పిటల్స్‌లో నాణ్యమైన వైద్యం అందిస్తున్న ఘనత మన ప్రభుత్వానిదే. గౌరవ ముఖ్యమంత్రిగారు ఈ రోజు అందిస్తున్న అద్భుత వైద్యం ద్వారా ప్రజలను ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దుతారనడంలో ఎటువంటి సందేహం లేదు. అందుకే ఈ రోజున గడపగడపకు కార్యక్రమానికి వెళ్లినప్పుడు, మంచానపడ్డ పేషెంట్ జబ్బు నయం అయిన తరువాత ఇంటికి పోయి జగనన్న ఫొటో ఇంటిలో పెట్టుకొని చాలా ఆనందాన్ని వ్యక్తపరిచారు. దానికి కారణం గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిగారు. 2014 నుంచి 2019 వరకు 23లక్షల కుటుంబాలకు గత ప్రభుత్వం ఆరోగ్యం అందిస్తే మన ప్రభుత్వం గడచిన మూడున్నర సంవత్సరంలో దాదాపు 48లక్షల కుటుంబాలకు ఆరోగ్యం అందించింది. ఆరోగ్యశ్రీ వార్షికాదాయ పరిమితి మూడున్నర లక్షల రూపాయలు గత ప్రభుత్వంలో ఉంటే, దానిని ఐదు లక్షలరూపాయలకు పెంచి దాదాపు 1కోటి 47లక్షల కుటుంబాలకు ఆరోగ్యశ్రీ అర్హత కలిగిస్తున్నాము. అంటే ఈ ఘనత గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిగారిదే. ఆరోగ్యశ్రీ పథకం తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లోని ఆసుపత్రులకు కూడా వర్తింప చేశారు. కార్డియాక్ సమస్యలతో బాధపడుతున్న వారికి పార్టీలకతీతంగా వైద్యం అందాలని

జగన్మోహన్‌రెడ్డిగారు చెబుతూ ఉంటారు. సంక్షేమ ఫలాలు నవరత్నాలు అందించడానికి కులం లేదు, మతం లేదు, పార్టీ లేదు అన్నది దీనికి నిదర్శనం. నేను దాదాపుగా 70 LOCలు ఇప్పించాను. పేషెంట్ వచ్చి ఆరోగ్యం బాగలేదని చెబితే వెంటనే LOC ఇచ్చి ఆరోగ్యం మెరుగుపడేటట్లు చేస్తాము. అదే విధంగా సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా చాలా ఎక్కువ మంది ప్రయోజనం పొందే అవకాశం ఈ రోజు ఆరోగ్యశ్రీ ద్వారా ఉంది కాబట్టే విశాలమైన హృదయం గలవారు మన గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిగారు.

శ్రీ కాపు రామచంద్రారెడ్డి (KAPU RAMACHANDRAREDDY): అధ్యక్షా, ధన్యవాదాలు. వైద్యో నారాయణో హరి అన్నారు. బ్రహ్మ ప్రాణం పోస్తే డాక్టర్ ప్రాణం కాపాడుతున్నాడు. అలాంటి వృత్తిలో నుంచి వచ్చిన దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డిగారు ఆరోగ్యశ్రీని పెట్టడంవల్ల ఈరోజు ఆయన పేరు చెప్పుకొని ప్రాణాలు నిలబెట్టుకుంటున్నారు. మా నియోజకవర్గంలో జరిగిన ఒక సంఘటన చెబుతున్నాను. శ్రావణి అనే ఒక అమ్మాయికి చెవులు వినపడవు. ఆ విషయం నా దృష్టికి రాగా జగనన్నకు చెప్పాను. LOC ఇచ్చారు. ఆ అమ్మాయికి కాక్లియర్ ఇంప్లాంట్ ఆపరేషన్ చేసిన తరువాత అ అమ్మాయి ఒక పెళ్లి ఫంక్షన్‌లో కనపడి సార్ బాగున్నారా అని పలకరించింది. అసలు మాటలు రాని మూగ అమ్మాయి, ఆపరేషన్ తరువాత కనపడి మాట్లాడితే నాకు చాలా సంతోషం కలిగింది. ఈ విధంగా ఆరోగ్యశ్రీ పథకం ఉపయోగపడుతోంది. అగ్రరాజ్యమైన అమెరికాలో కూడా ఇలాంటి గొప్ప పథకం లేదు. మా నియోజకవర్గంలో ఆరోగ్యశ్రీ పథకం అమలులో కొన్ని సమస్యలు ఉన్నాయి. వాటిపై గౌరవ మంత్రిగారిని దృష్టి పెట్టవలసిందిగా కోరుతున్నాను. మా నియోజకవర్గంలో ఎటు వైపు నుంచి వెళ్లినా కర్ణాటక రాష్ట్రం 10కిలోమీటర్ల దూరంలో ఉన్నది. ప్రక్కన బళ్లారి, చిత్రదుర్గ కలదు. అనంతపురం 150 కిలోమీటర్ల దూరంలో ఉన్నది. మా ప్రక్కన ఉన్న బళ్లారిలో ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ హాస్పిటల్ ఉంటే మా నియోజకవర్గ ప్రజలందరూ అక్కడకు పోవడానికి అనుకూలంగా ఉంటుంది. మాకు 10కిలోమీటర్ల దూరంలో ఉన్న కర్ణాటకలోని బళ్లారిలో ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ హాస్పిటల్‌ను గుర్తించవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను. రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు కొన్ని హాస్పిటల్స్‌లో ఆరోగ్యశ్రీ క్రింద చేర్చుకోవడం లేదు. యాక్సిడెంటల్ కేసులను అడ్మిట్ చేసుకోనే వీలును కల్పించవలసిందిగా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాము. ఉన్నవాడి ప్రాణమైనా, లేనివాడి ప్రాణమైనా సమానం అనడానికి ఈ ఆరోగ్యశ్రీ మాత్రమే మనకు పనిచేస్తుంది. కర్ణాటక సరిహద్దులో నివసించే వారికి ఆరోగ్యశ్రీ ఉపయోగపడాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. కర్ణాటక ప్రాంతంలో యాక్సిడెంట్‌లు జరిగినప్పుడు 108కి ఫోన్ చేస్తే కర్ణాటకకు వెళ్లం అని మొండికేస్తున్నారు, స్పందించడం లేదు. 108 వాహనాన్ని కర్ణాటకకు పోయే విధంగా చర్యలు తీసుకోవాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

ఉ.11.20

డా. (శ్రీమతి) దాసరి సుధ (DR.(SMT.)DASARI SUDHA) (బద్వేల్)ః అధ్యక్షా, పేదలు వైద్యం అందక ప్రాణాలు పోగొట్టుకునే పరిస్థితి నుంచి ఆరోగ్యశ్రీ ద్వారా కార్పోరేట్ వైద్యం కూడా తీసుకోగలుగుతున్నారు. గత ప్రభుత్వం ఆరోగ్యశ్రీని ఎలా నిర్వీర్యం చేసింది, తండ్రి అడుగుజాడల్లో నడుస్తూ మన ముఖ్యమంత్రి గారు ఈ స్కీముని ఏ విధంగా ముందుకు తీసుకువెళుతున్నారో మనందరికీ తెలుసు. మొత్తం హెల్త్‌కేర్ సిస్టమ్‌లోనే మన ప్రభుత్వంలో వచ్చినంత మార్పు దేశంలో ఎక్కడా వచ్చి ఉండదు. పీహెచ్‌సీలు, సీహెచ్‌సీలు, ఆసుపత్రులన్నీ అప్‌గ్రేడ్ కావడం, విలేజ్ హెల్త్ క్లినిక్స్ ఏర్పాటు చేయడం అందరూ ప్రత్యక్షంగా చూస్తున్నారు. గొప్ప మార్పులను తీసుకువచ్చిన ముఖ్యమంత్రి గారికి మీద్వారా ధన్యవాదాలు తెలియచేస్తున్నాను.

అధ్యక్షా, మా బద్వేల్ నియోజకవర్గం ఎస్సీ రిజర్వుడు నియోజకవర్గం. ఆరోగ్యశ్రీ ఎక్కువ శాతం పేద, బడుగు వర్గాల ప్రజలకే ఉపయోగపడుతుంది. మాకున్న సీహెచ్‌సీల్లో ఎక్స్‌రే ప్లాంట్ లేదు. ఇంతకు ముందు కూడా నేను మంత్రి గారిని రిక్వెస్ట్ చేశాను. రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు కడప, ప్రొద్దుటూరు, నెల్లూరు వెళ్లాల్సి వస్తోంది. మాకు ఒక ఆర్థోపెడిక్ సర్జన్‌ని, ఎక్స్‌రే ప్లాంట్‌ని ఏర్పాటు చేయమని మీద్వారా మంత్రి గారిని కోరుతున్నాను. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద భెల్ ద్వారా మాకు డయాలసిస్ యూనిట్ కొరకు బిల్డింగ్ నిర్మాణం కూడా జరిగింది. ప్రభుత్వం తొందరగా హ్యాండోవర్ చేసుకుని డయాలసిస్ రోగులకు చికిత్స అందించాలని కోరుతున్నాను. అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు.

శ్రీమతి విడదల రజిని (SMT.VIDADALA RAJINI)ః అధ్యక్షా, ఎంఎల్ఏ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి గారు నెట్‌వర్క్ హాస్పిటల్స్ గురించి వాటి సేవల గురించి చెప్పారు. గతంలో టీడీపీ హయాంలో 919 నెట్‌వర్క్ ఆసుపత్రులు అందుబాటులో ఉండేవి. మన ప్రభుత్వం వచ్చాక అన్ని విధాలుగా నెట్‌వర్క్ ఆసుపత్రులను బలోపేతం చేస్తూ, తగిన సపోర్ట్ ఇవ్వడం వలన 2283 నెట్‌వర్క్ ఆసుపత్రులు అందుబాటులోకి వచ్చి చక్కగా పనిచేస్తున్నాయి. ఇందులో 204 నెట్‌వర్క్ ఆసుపత్రులు హైదరాబాద్, చెన్నై, బెంగళూరులో సేవలందిస్తున్నాయి. ఎంఎల్ఏ గారు ఒక విలువైన సలహా ఇచ్చారు. టీటీడీ పరిధిలోని పద్మావతి చిన్న పిల్లల ఆసుపత్రిలో చిన్న పిల్లలకు గుండె ఆపరేషన్లకు అందిస్తున్న వైద్య సేవలను రీజనల్‌వైజ్‌గా వర్తింపచేస్తే బాగుంటుందని చెప్పారు. ఆ విషయాన్ని గౌరవ ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకు వెళతాను. గాజువాక ఎంఎల్ఏ తిప్పల నాగిరెడ్డి గారి అభిప్రాయాలను, ప్రతిపాదనలను నోట్ చేసుకున్నాను. పుష్పాల శ్రీనివాసరావు గారు కేన్సర్ గురించి హైలైట్ చేశారు. కచ్చితంగా క్యేన్సర్ గురించి ఒక మాట చెప్పాలి. మన జగనన్న ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆరోగ్యశ్రీలో 638 ప్రొసీజర్స్‌ని కేన్సర్‌కి కవర్ చేస్తున్నాం. ఈ సంవత్సరం ₹600 కోట్లకు పైగా కేన్సర్ మీదనే ఆరోగ్యశ్రీలో ఖర్చు పెడుతున్నాం. అంటే కేన్సర్‌కి సంబంధించి అన్‌లిమిటెడ్‌గా ఆరోగ్యశ్రీలో ఖర్చు పెడుతున్నామని చెప్పడానికి గర్వపడుతున్నాం. అదనపు పీహెచ్‌సీలు, సీహెచ్‌సీల అప్‌గ్రెడేషన్ గురించి ఎంఎల్ఏ గారు

అడిగిన విషయం నోట్ చేసుకున్నాను. మొండితోక జగన్మోహన్‌రావుగారు ఆరోగ్యశ్రీ పథకానికి సంబంధించిన నెట్‌వర్క్ ఆసుపత్రుల జాబితాతోబాటు ఏ విధంగా ఈ స్కీముని ఉపయోగించుకోవాలని అడిగారు.

ఇటీవల మన గౌరవ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డిగారు దీనిని సక్రమంగా అమలు చేసేందుకు జగనన్న ఆరోగ్య సురక్ష అనే గొప్ప కాన్సెప్ట్ తీసుకుని వచ్చారు. ప్రతి వ్యక్తికి, ప్రతి గ్రామానికి చక్కటి వైద్యసేవలు అందించడమే జగనన్న ఆరోగ్య సురక్ష కాన్సెప్ట్‌గా ముందుకు తీసుకుని వెళుతున్నాం. గ్రామంలో వారి ఇంటి వద్దనే స్పెషలిస్టు వైద్యసేవలను మనం అందించే ఏర్పాటు చేస్తున్నాం. దాంట్లో ఐదు విడతలుగా ఈ కార్యక్రమాన్ని డిజైన్ చేశాం. మొదటి విడతలో డా.వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ పథకం కింద ఉచితంగా వైద్యం పొందడం ఎలా అనే దాంట్లో మొదటి, రెండవ ఫేజుల్లో ఎలా ఉపయోగించుకోవాలో ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పిస్తూ, బ్రోచర్లను 1.60 కోట్ల కుటుంబాలకు అందజేయబోతున్నాం. దీంట్లో భాగంగా ఏవిధంగా సేవలను ఉపయోగించుకోవాలి, 104 కాల్‌సెంటర్‌ని ఏవిధంగా ఉపయోగించుకోవాలో తెలియచేస్తున్నాం. అవసరమైతే 108కి కూడా కాల్ చేయవచ్చు, విలేజ్ హెల్త్ క్లినిక్స్‌లో కూడా ఈ సమాచారం ఉంటుంది. జిల్లాలో ఎక్కడెక్కడ ఆసుపత్రులున్నాయి, దగ్గరలో empanelled hospitals ఏమేమి ఉన్నాయి, దగ్గరలో అందుబాటులో ఉన్న ఫెసిలిటీ ఏమిటి, వీళ్లకు వచ్చిన సమస్య ఏమిటనే అంశాల మీద జగనన్న ఆరోగ్య సురక్షలో భాగంగా మనం అవేర్‌నెస్ కల్పిస్తున్నాం. Empanelled hospitalsకి వెళ్లినప్పుడు డబ్బులు కట్టించుకొన్నా, అక్కడెవరైనా లంచం అడిగినా, ఎటువంటి మాల్‌ప్రాక్టీసెస్ ఉన్నా కూడా వాళ్లు 104కి నేరుగా ఫిర్యాదు చేయవచ్చు. రోగి చికిత్స పొంది డిశ్చార్జ్ అయ్యి ఇంటికి వచ్చిన తర్వాత ఆ ఏరియా ఏఎన్ఎమ్ వాళ్ల ఇంటికి వెళతారు. అక్కడ ఫీడ్‌బ్యాక్ ఇచ్చేటప్పుడు కూడా ఏఎన్ఎమ్‌కి వాళ్లు చెప్పవచ్చు. 14400కి వాళ్లు ఫిర్యాదు చేయవచ్చు. District Disciplinary Committeeకి జిల్లా కలెక్టర్ హెడ్‌గా ఉంటారు. దానిద్వారా కూడా కచ్చితంగా ఆసుపత్రుల మీద యాక్షన్ తీసుకుంటాము.

అధ్యక్షా కాపు రామచంద్రారెడ్డి గారు బళ్లారికి వెళ్లడానికి ఇబ్బంది అవుతుందని, అనంతపురం నుంచి బెంగళూరుకి 108 అంబులెన్స్‌లు వెళ్లడానికి స్ట్రీమ్‌లైన్ చేయమని అడుగుతున్నారు. కచ్చితంగా మరింతగా స్ట్రీమ్‌లైన్ చేసి ఎక్కడా ఇబ్బంది లేకుండా చూసుకుంటాం. బద్వేల్ సీహెచ్‌సీలో ఎక్స్‌రే ప్లాంట్ గురించి, ఆర్థోపెడిక్ సర్జన్ గురించి దాసరి సుధగారు అడిగారు. కచ్చితంగా పరిశీలిస్తాం. రిక్రూట్‌మెంటు కూడా జరుగుతోంది. ఖాళీలు భర్తీ చేస్తాం. డయాలసిస్ యూనిట్ పరిశీలించి దానిని కూడా ప్రారంభించి అందుబాటులోకి తీసుకువస్తాం.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): ప్రశ్న నం.1946

నిషేధిత భూముల జాబితాలో పట్టాభూములు, గ్రామకంతాలు

PATTA LANDS, GRAMA KANTAMS IN LIST OF PROHIBITED AREA

ప్రశ్న నం.1946

శ్రీ మానుగుంట మహీధర్‌రెడ్డి, ఎం.ఎల్.ఏ.

SRI MANUGUNTA MAHEEDHAR REDDY, MLA.

గౌరవనీయులైన ఉప–ముఖ్యమంత్రి (దేవదాయ శాఖ) గారు దయచేసి క్రింది సమాచారం తెలియజేస్తారా ?

అ) పట్టా భూములు, గ్రామ కంఠములు కూడా నిషేధిత భూముల జాబితాలో పొరపాటున దేవదాయ భూములు చేరాయన్న విషయం వాస్తవమేనా ;

ఆ) అయితే, ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా కందుకూరు నియోజకవర్గంలోని గ్రామాలలో జరిగినటు వంటి పొరపాట్ల వివరములు ఏమిటి ; మరియు

ఇ) తీసుకున్న చర్యలు, ఎవరిని దోషులుగా కనుగొనడం జరిగింది?

గౌరవనీయులైన ఉప–ముఖ్యమంత్రి (దేవాదాయ శాఖ) (శ్రీ కొట్టు సత్యనారాయణ):

HON'BLE DEPUTY CHIEF MINISTER (ENDOWMENTS) (SRI KOTTU SATYANARAYANA):

అ) అవునండీ, కొన్ని సందర్భాలలో ఇలా జరిగింది.

ఆ) ఆ వివరములను సభా సమక్షంలోని అనుబంధం–I మరియు–II లో ఉంచడమయింది.

ఇ) సర్వే నంబర్లను తప్పుగా పేర్కొనడం కారణంగా 22 ఏ (1)(సి) జాబితాలలో ప్రైవేట్ వ్యక్తుల భూములు నమోదు చేయబడినట్టి అన్ని సందర్భాలలో సంబంధిత రెవెన్యూ, దేవాదాయ రికార్డులను పరిశీలించిన తరవాత అట్టి తప్పు నమోదులను తొలగించడానికి చర్యలు తీసుకోవడమయింది. సర్వే నంబర్ల సబ్ డివిజన్ అవసరమయినప్పుడు, అటువంటి సబ్ డివిజన్ల కోసం సంబంధిత రెవెన్యూ అధికారులకు అభ్యర్థనలను సమర్పించడమవుతున్నది.

ప్రైవేటు వ్యక్తుల భూములను నిషేధిత జాబితాలో తప్పుగా చేర్చడంవలన దోషులుగా చెప్పబడిన అధికారులు/సిబ్బందిని వివరణ కోరిన తర్వాత వారిపై చర్యను తీసుకోవడమవుతున్నది.

Answer to item No.(b) of L.A.Q.No.1946(Starred)

ANNEXURE-I
LANDS IN GRAMAKANTAMS AND OTHER PATTA LANDS COVERED UNDER SECTION 22(A)1(C) - FOR WANT OF SUB-DIVISION
in Kandukuru Constituency - S.P.S.R. Nellore District

Sl. No.	NAME OF THE VILLAGE,MANDAL	GRAMAKANTAM LAND /AGRICULTURE LAND /OTHERS LAND	SY. No.	TOTAL EXTENT	EXTENT SHOWN UNDER 22-A(1)(c)	ISSUE INVOLVED
1	KALAVALLA VOLETIVARIPALEM MD	GRAMAKANTAM	287	28.30	9774sft	For want of Sub-division
2	RAMACHANDRAPURAM V VOLETIVARIPALEM M	GRAMAKANTAM	59/1	5.74	4388 SFT	DO
3	KONDASAMUDRAM VOLETIVARIPALEM MD	GRAMAKANTAM	178/1	19.92	4592 & 696 Sq Ya	DO
4	PALUKURU KANDUKURU MD	OTHER LAND (PATTA LAND)	770/1	22.9	435.6 SFT	DO
5	PALUKURU KANDUKURU MD	GRAMAKANTAM	522/2	29.44	11939.2.5 SFT	DO
6	MOPADU KANDUKURU MD	GRAMAKANTAM	225/1	17.30	17.30	DO
7	VIKKIRALAPETA KANDUKURU MD	GRAMAKANTAM	186/1	15.31	15.31	DO
8	KONDAMUDISIPALEM KANDUKURU MD	GRAMAKANTAM	130	11.63	10800 SFT	DO
9	JILLALAMUDI KANDUKURU MD	GRAMAKANTAM	117	0.70	13.63	DO
10	KANDUKUR (V&MD)	OTHER LAND (PATTA LAND)	297/1	694.27	15	DO
11	MACHAVARAM (V) KANDUKUR (MD)	GRAMAKANTAM	72	31.22	0.17	DO
12	KAREDU (V) ULAVAPADU (MD)	GRAMAKANTAM	757	60.70	60.70	DO
13	KRISHNAPURAM (V) ULAVAPADU (MD)	GRAMAKANTAM	14	32.00	0.09	DO
14	CHAGOLU (V) ULAVAPADU (MD)	GRAMAKANTAM	273	1.40	0.33	DO

(P.T.O)

15	CHAKICHARLA (V) ULAVAPADU (MD)	GRAMAKANTAM	272	15.00	0.28	DO
16	RAMAYAPATNAM (V) ULAVAPADU (MD)	GRAMAKANTAM	94	24.00	0.31	DO
17		GRAMAKANTAM	193	0.09	0.09	DO
18	VEREPALLI (v) ULAVAPADU (MD)	GRAMAKANTAM	163	10.00	0.11	DO
19	MANNETIKOTA (v) ULAVAPADU (MD)	GRAMAKANTAM	238/1	1.53	0.53	DO
20			238/2	4.10	4.1	DO
21	CHINIGEVARIPALEM ULAVAPADU (MD)	GRAMAKANTAM	271	10.00	0.05	DO
22	ATMAKURU (V) ULAVAPADU (MD)	GRAMAKANTAM	299/A	12.50	4.61	DO
23		GRAMAKANTAM	302/1	0.32	0.02	DO
24	K. RAJUPALEM ULLAVAPADU (MD)	GRAMAKANTAM	90,91	29.68	0.80	DO
25		GRAMAKANTAM	95	0.80	0.87	DO
26	BHIMAVARAM ULLAVAPADU (MD)	GRAMAKANTAM	495	8541 SFT	8541 SFT	DO
27		GRAMAKANTAM	484/1	18921 SFT	18921 SFT	DO
28	BADDIPUDI V ULAVAPADU MD	GRAMAKANTAM	90/1	2.50	2.50	DO
29		GRAMAKANTAM	327	0.36	0.36	DO
30	MOGILICHERLA(v) LINGASAMUDRAM (MD)	GRAMAKANTAM	350	13.10	0.15	DO
31	PEDDAPAVANI LINGASAMUDRAM (MD)	GRAMAKANTAM	439/1	57.45	45464 SFT	DO
32	GUDLUR (V & MD)	GRAMAKANTAM	237	0.57	32000 SFT	DO

ANNEXURE -II
OTHER THAN TEMPLE LANDS PROHIBITED UNDER SECTION 22(A)1(C) – ERRONIOUSLY

in Kandukuru Constituency - S.P.S.R. Nellore District

Sl. No.	NAME OF THE VILLAGE,MANDAL	GRAMAKANTAM LAND/ PATTA LAND	SY. No.	TOTAL EXTENT	EXTENT SHOWN UNDER 22-A(1)(c)	ISSUE INVOLVED
1	NUKAVARAM, VOLETIVARIPALEM MD	Others land	124	1.72	1.72	ERRONEOUSLY INCLUDED
2	SINGAMANENIPALLI, VOLETIVARIPALEM MD	Agricultural land	96	10.31	4.73	DO
3	SAKHAVARAM VOLETIVARIPALEM MD	Others land	220/1	0.11	0.60	DO
4		Others land	325/1	8.35	17.30	DO
5		Others land	18/1	1.38	6.62	DO
6		Others land	206/3	0.32	0.78	DO
7		Others land	227/2	0.97	12.46	DO
8		Other Land	236/5	0.13	1.94	DO
9		Others land	308/1	-	1.32	DO
10		Others land	205	1.72	0.78	DO
11	KAKUTURU VOLETIVARIPALEM MD	Others land	583	1.84	1.84	DO
12	NALADALAPUR VOLETIVARIPALEM MD	Agricultural land	113	3.53	0.63	DO
13		Agricultural land	11/2	9.86	2.72	DO
14	KALAVALLA VOLETIVARIPALEM MD	Agricultural land	84	5.43	0.24	DO
15		Agricultural land	85	8.78	3.15	DO
16		Other Land	185	78.50	2.9	DO
17		Agricultural land	214	7.21	3.09	DO
18	CHUNDI VOLETIVARIPALEM MD	Agricultural land,	329/1	0.58	0.90	DO
19		Agricultural land.	308/2	0.83	0.82	DO
20		Other Land	157/1	0.29	0.78	DO
21	VOLETIVARIPALEM V&Md	Agricultural land	91/3	1.02	5.27	DO

(P.T.O)

22	POLINENIPALEM VOLETIVARIPALEM M D	Agricultural land	182/3	0.41	0.10	DO
23	DONDAPADU KANDUKURU MD	Agricultural land	164/F	-	0.78	DO
24	PALURU KANDUKURU MD	Agricultural land	45	3.35	0.78	DO
25	PALUKURU KANDUKURU MD	Agricultural land	309	1.45	12.38	DO
26	PANDALAPADU KANDUKURU MD	Agricultural land	81/2	4.83	1.84	DO
27	MOPADU KANDUKURU MD	Agricultural land	386	0.80	1.82	DO
28		Agricultural land	398	0.92	1.50	DO
29	JILLELLAMUDI V KANDUKURU M	Agricultural land	191	4.20	4.65	DO
30	OGURU KANDUKURU MD	Agricultural land	18	25.15	25.15	DO
31	VIKKIRALAPETA KANDUKURU MD	Agricultural land	131	18.65	3.15	DO
32		Agricultural land	132	9.06	2.26	DO
33	KOVURU KANDUKURU MD	Agricultural land	149	1.76	1.76	DO
34		Agricultural land	171	3.08	3.08	DO
35		Agricultural land	181/1A	1.29	1.29	DO
36		Agricultural land	181/1B	5.59	5.59	DO
37	MADANA GOPALAPURAM KANDUKURU MD	Other Land	57/2	0.35	0.35	DO
38	KONDAMUDUSUPALE MKANDUKURU MD	Agricultural land	92/A	4.56	6.56	DO
39		Agricultural land	578	0.20	3.37	DO
40		Other Land	1132	-	6.38	DO
41		Other Land	1154	-	4.03	DO
42		Agricultural land	388	1.11	1.62	DO
43		Agricultural land	365	4.26	20.4	DO

(Contd...p.3

44		Agricultural land	382	4.66	20.4	DO
45		Other Land	931/A	-	1.25	DO
46		Other Land	935/A	-	3.1	DO
47	KANDUKURU (V&MD)	Agricultural land	193/C	1.95	1.96	DO
48		Agricultural land	602	0.32	0.32	DO
49		Agricultural land	988	6.96	2.68	DO
50		Agricultural land	395	3.57	3.74	DO
51		Other Land	571	7.28	0.05	DO
52		Other Land	410	4.27	15768 SFT	DO
53		Other Land	628	1.65	15910 SFT	DO
54		Other Land	674	6.8	121338 SFT	DO
55		Other Land	553	1.17	48351 SFT	DO
56		Other Land	238	4.51	56800 SFT	DO
57	MACHAVARAM (V) KANDUKUR (MD)	Other Land	114/2	5.34	7405.2 SFT	DO
58	BHIMAVARAM ULLAVAPADU (MD)	Other Land	667	-	0.55	DO

శ్రీ మానుగుంట మహీధర్ రెడ్డి (MANUGUNTA MAHEEDAR REDDY)(కందుకూరు)ః అధ్యక్షా మంత్రి గారు చాలా సింపుల్‌గా సమాధానం చెప్పారు. కానీ పట్టా భూములను దేవదాయ భూములుగా చూపిస్తూ 22 ఏ (1)(సి)లో పెట్టినందువలన గత ఆరు సంవత్సరాల నుంచి ఈ భూముల్లో ఎవరైతే హక్కుదారులు, రైతులు, ప్రైవేటు వ్యక్తులనుంచి భూములు కొన్న వారికి రిజిస్ట్రేషన్లు జరగక ఆ భూములను బదలాయించుకోలేక ఇబ్బందిపడుతున్నారు. అనేకమార్లు అర్జీలు పెట్టాం. ఇప్పటివరకూ తొలగించిన భూములెన్ని? రెవెన్యూశాఖ నుంచి రెకమెండ్ అయి వచ్చిన తర్వాత మీరు ఎన్ని భూములను ఇప్పటివరకు తొలగించారు? తొలగించవలసిన భూములెన్ని?

ఉ.11.30

అధ్యక్షా, తమాషా ఎలా ఉందంటే ఎండోమెంట్ భూములను ఆక్రమించుకుంటే చర్యలు శూన్యం. వీళ్లేమీ చేయలేరు. అవి దశాబ్దాల తరబడి ఎండోమెంట్ ట్రైబ్యునల్‌లో పడి ఉంటాయి. దానిని ఎవరూ పట్టించుకోరు. ట్రైబ్యునల్‌లో పనిచేసే అడ్వొకేట్లు కూడా స్పందించరు. ఇతరుల భూములను తీసుకెళ్లి ఎండోమెంట్‌లో రాసే సంప్రదాయాన్ని ఇప్పుడు కొత్తగా చూస్తున్నాము. ఇంతవరకూ ఎండోమెంట్ భూములను ఇతరులు తీసుకునేవాళ్లు. ఇప్పుడు కందుకూరు నియోజకవర్గంలోనే సామాన్యులు, చిన్న సన్నకారు రైతాంగానికి చెందిన సుమారు 650 ఎకరాలను ఎండోమెంట్‌కు కలుపుకున్నారంటే ఏమనుకోవాలి? మంత్రిగారి సమాధానంలో ఇది తప్పని చెబుతున్నారు. పొరపాటున మేము మా భూములుగా నమోదు చేశామని అంటున్నారు. మరి తప్పుగా నమోదు చేశామని సమాధానం చెబుతూ ఆ భూములను తొలగించడానికి ఏడు సంవత్సరాల కాలం ఎందుకు పడుతోంది?

వీటిని ఎప్పటిలోగా తొలగిస్తారు? రెవెన్యూవారిని అడిగి ఈ భూములను నిషేధిత జాబితాలో పెట్టారా? పెట్టనప్పుడు రెవెన్యూ దగ్గర స్క్రూటినీ జరగాలట, తహశీల్దారు దగ్గర నుండి జిల్లా కలెక్టర్ వరకూ చూడాలట, మళ్లీ ఎండోమెంట్‌లో ఒక కమిటీ దీనిపై పనిచేస్తుందట. ఆ కమిటీ ఎప్పుడు సమావేశమవుతుందో తెలియదు. ఏడు సంవత్సరాల నుండి జనం కంటి మీద కునుకు లేకుండా తిరుగుతున్నా కొద్దిపాటి కనికరం ఆ దేవుడికైనా కలిగిందేమో గానీ అధికారులకు కలగడం లేదు. దయచేసి వీటిమీద మంత్రిగారి స్పందన ఏమిటి? నేను ఎక్కువ సమయం తీసుకోను. కందుకూరు నియోజకవర్గంలో సర్వే నం.297/1 కందుకూరు మున్సిపాలిటీ పరిధిలోనే ఉన్నది. మొత్తం 694.27 ఎకరాలలో ఎండోమెంట్ భూమి కేవలం 15 ఎకరాలు ఉంటే, 694 ఎకరాలను నిషేధిత జాబితాలో చేర్చారు. సామాన్యులు ఎక్కడని తిరుగుతారు? కందుకూరు నుండి అమరావతికి సిటీ సర్వీసు ఉందా? లేదు కదా! ఇంత తప్పులతో బాధ్యతారాహిత్యంగా ఎనిమిది సంవత్సరాల క్రితం జరిగిన ఈ పొరపాటుని ఇప్పటికీ సరిదిద్దుకోవాలనే ఆలోచన లేకపోతే ఎలా? అటువంటి ఆలోచన ఎప్పుడు వస్తుంది? ఎప్పటిలోగా నిషేధిత జాబితా నుండి తొలగిస్తారో తెలియపరచవలసిందిగా మంత్రిగారిని తమద్వారా కోరుతున్నాను.

శ్రీ కొట్టు సత్యనారాయణ(SRI KOTTU SATYANARAYANA): అధ్యక్షా, గౌరవ శాసనసభ్యులు వివరాలు చెప్పారు. సర్వే నం.297/1లో 694 ఎకరాలకు గాను 15 ఎకరాలు మాత్రమే ఎండోమెంట్ భూమి అని అన్నారు. దీనిప్రకారం రిజిస్ట్రేషన్ చట్టం 22 ఏ (1)(సి) ప్రకారం 52 ఎండోమెంట్‌కు సంబంధించిన స్థిరాస్తుల మీద అనధికార లావాదేవీలు నిరోధించడం కోసం దేవదాయ ధర్మదాయ సంస్థ ఆస్తుల జాబితా రిజిస్ట్రేషన్ శాఖ వారికి మా కమిషనర్ గారు అందచేయడమైంది. 2016లో అన్ని జిల్లాల దేవదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ నుండి ఆస్తుల జాబితాను తీసుకోవడమైంది. ఈవో, ఎండోమెంట్ ఇన్‌ఛార్జ్‌ల వద్దనుండి సమాచారం సేకరించి జిల్లా స్థాయిలో భూముల జాబితాను కమిషనర్‌కు పంపడమైంది. దానిని కన్సాలిడేట్ చేసి కమిషనర్ గారు స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ శాఖకు పంపించారు. ఆ జాబితాను తయారుచేసే క్రమంలో కొన్ని గ్రామ కంఠం భూములు, ఇతర సర్వే నంబర్లను దేవదాయ భూముల కింద విడివిడిగా చూపేందుకు వీలుగా సబ్ డివిజన్ జరగలేదు. ఆ సబ్ డివిజన్ జరగనందున ఏ సర్వే నంబరు ఎండోమెంట్ కింద రాసి ఉందో అక్కడ ఉన్న రెవెన్యూ లేదా ఎండోమెంట్ అధికారులు ఆ సర్వే నంబరు అంతా 22-ఏ(1)(సి) కింద పెట్టడం జరిగింది. అలా జరిగినప్పుడు కొన్ని సబ్ డివిజన్ చేస్తేనే గానీ ఆ పార్ట్ ఆఫ్ ద ల్యాండ్ డిలీట్ చేయడానికి వీలుండదు.

మిస్టర్ స్పీకర్(MR.SPEAKER): మీరు ఎప్పటిలోగా ప్రాసెస్ పూర్తి చేస్తారని సభ్యులు అడుగుతున్నారు.

శ్రీ కొట్టు సత్యనారాయణ (SRI KOTTU SATYANARAYANA): అధ్యక్షా, గౌరవ సభ్యులకు అన్నీ తెలుసు. ఎందుకో మా మీద కొద్దిగా కోపంగా ఉన్నారు. IFR, Inam B Register, RSR (Re-survey Settlement Register), Temple Property Register వీటన్నింటిని క్షుణ్ణంగా పరిశీలించవలసిన అవసరముంది. వీటిని పరిగణనలోకి తీసుకుని ఆ భూములను నిషేధిత జాబితానుండి తొలగించే ప్రయత్నం కచ్చితంగా చేస్తాము. పొరపాటుగా నమోదుచేసిన అధికారులపై చర్యలు కూడా తీసుకున్నాము. కందుకూరులో బి.కృష్ణవేణి, మండల ఎండోమెంట్ ఇన్‌ఛార్జ్ గారిని సంజాయిషీ ఇవ్వమని అడిగాము. ఎన్. నారాయణ రెడ్డి ఈవో గ్రేడ్-2, టి. సుబ్బారెడ్డి, ఈవో, గ్రేడ్-2 అధికారులను గుర్తించి వారికి నోటీసులిచ్చాము. ఎందుకు మీ మీద చర్యలు తీసుకోకూడదని సంజాయిషీని కోరాము. సబ్-డివిజన్ అవసరమైన చోట్ల పనులు పూర్తి చేసి సబ్-డివిజన్ పూర్తయిన వెంటనే ఉత్తర్వులు ఇచ్చి 22-ఏ(1)(సి) నుండి తీసేసి ఆ భూములను ఫ్రీ చేసి ఎన్ఓసీ ఇచ్చే ఏర్పాటు చేస్తాము. వాటిల్లో కూడా కొన్ని క్లరికల్, టైపోగ్రాఫికల్ ఎరర్స్ జరిగాయి. వాటిని సరిచెయ్యడానికే చట్టంలో మార్పు తీసుకువచ్చాము. 1987 చట్టంలో సెక్షన్స్ 93, 94, 96కు సంబంధించి మార్పులు తీసుకువస్తున్నాము. సెక్షన్స్ 94, 96 తీసేసి మొత్తం సెక్షన్ 93లోకి తీసుకువచ్చాము. ఎండోమెంట్ భూములను హ్యాండోవర్ చేసుకోవడం లేదు, గాలికి వదిలేస్తున్నామని సభ్యులు ఆగ్రహం వెలిబుచ్చారు. అవి మా దృష్టికి కూడా వచ్చాయి. చట్టంలో ఉన్న లొసుగుల ఆధారంగా కోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకుని కాలయాపన చేస్తున్నారు. దానిని దృష్టిలో పెట్టుకుని సెక్షన్ 83ని మార్చి అన్యాయంగా కొనసాగుతున్న లీజుదారున్ని కంట్రోల్ చేయడం జరుగుతోంది. ఆక్రమణదారుకి అక్కడ ఉన్న ఏ.సి. స్థాయి అధికారి నోటీసు ఇచ్చి ఒక వారం లోగా ఖాళీ చేయకపోతే పోలీసు సహాయం కూడా తీసుకుంటారు. ఆక్రమణదారుడు అడ్డగిస్తే 8 సంవత్సరాలు జైలు శిక్ష కూడా వేసే సెక్షన్ పెట్టించి నాన్-బెయిలబుల్ వారెంట్, లక్ష రూపాయల వరకు జరిమానా విధించడమవుతుంది. ఆక్రమణదారులు వారంలోగా సంజాయిషీ ఇస్తే ట్రైబ్యునల్‌కు వెళ్లి సూచనలు, సలహాలు పొందేందుకు అవకాశం కూడా కల్పించాము. దీనిపై కోర్టులో రివిజన్ చేసుకునేందుకు అవకాశం కల్పించాము. ఎండోమెంట్ భూములు అన్యాక్రాంతమైన విషయం మా నోటీసుకు రాగానే వాటిని నియంత్రించి తిరిగి ఎండోమెంట్ పరిధిలోకి తీసుకువచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నాము. క్లరికల్, టైపోగ్రాఫికల్ మిస్టేక్ జరిగినచోట సబ్-డివిజన్ జరగని చోట మేము కచ్చితంగా రెవెన్యూ శాఖతో కోఆర్డినేట్ చేసుకుని చర్యలు తీసుకుంటాము. వీలైనంత త్వరగా సభ్యులు తెలియచేసిన వివరాలపై చర్యలు తీసుకుని సభ్యులకు తెలియపరుస్తామని సభ ద్వారా మనవి చేస్తున్నాను.

శ్రీ మానుగుంట మహీధర్‌రెడ్డి (SRI MANUGUNTA MAHEEDHARREDDY): అధ్యక్షా, మంత్రిగారు త్వరగా చర్యలు తీసుకుంటామన్నారు సంతోషం. నా ప్రశ్న ఏమిటంటే మంత్రిగారు తమ హయాంలోనే, తమ కాలపరిమితి లోపల పూర్తి చేయగలుగుతారా? రెండోది, ఏ భూములను సబ్-డివిజన్ చేయలేదని రెవెన్యూ వారి మీదకు నెడుతున్నారో, ఆ భూములకు సంబంధించి రైతైనా,

మామూలు వ్యక్తైనా సర్వే చేయించుకోవాలంటే వారు రెవెన్యూ వారికి అప్లికేషన్ పెట్టుకోవాలి. అప్పుడు రెవెన్యూ సర్వేయర్ వచ్చి కొలతలు వేసి హద్దులు నిర్ణయించి సబ్-డివిజన్ చేసి డి.ఎస్.ఆర్ సంతకం చేసి ఇస్తారు. అది మంత్రిగారికి బాగా తెలుసు. తప్పు రెవెన్యూ మీదకి నెడితే ఎలా? ఎండోమెంట్ శాఖకు దేవుని భూముల పట్ల చిత్తశుద్ధి లేదు. ఉంటే చలివేంద్రం భూముల గురించి ఇంతవరకూ పట్టించుకోలేదు. ధర్మతోపుల గురించి రికార్డు 43లో గానీ, 28 రిజిస్టర్‌లో గానీ ఎందులోనూ ఈ భూముల వివరాలు ఎక్కించలేదు. మరి ఈ భూములు ఎవరివి? ఇప్పుడు గౌరవ ముఖ్యమంత్రిగారి ఆదేశాల మేరకు చురుగ్గా జరుగుతున్నాయి. వీటిని ఎవరు ఎక్కించాలో క్లారిటీ లేదు. ఎండోమెంట్ వారు దిగువ స్థాయికి పంపింది లేదు. ధర్మదాయ శాఖకు చెందిన భూములివి. వారి ఆధీనంలో ఉంచుకోవాలి. అటువంటి ప్రయత్నమే లేదు. సర్వే నంబరులో ఉన్న మొత్తం వంద ఎకరాల్లో పది సెంట్లు వీళ్లవి ఉంటే మొత్తం వంద ఎకరాలు ఎండోమెంట్‌దని రాస్తే ఎలా? తప్పు రెవెన్యూ వారిది అని అంటే సరిపోతుందా? నేను మంత్రిగారిని ఒకటే కోరుతున్నాను. అయ్యా, మంత్రిగారి హయాంలో పూర్తవుతాయా? పొరపాటు జరిగినవి మాత్రం త్వరితగతిన చేస్తామన్నారు. సరే. ఎప్పటిలోగా చేస్తారు? రెవెన్యూ వారితో కలిసి చేయాల్సి ఉంది. రెవెన్యూ రిపోర్టు వచ్చిన తరవాత మళ్లీ ఎండోమెంట్‌లో త్రీ-మెన్ కమిటీ ఎందుకు? ఇప్పటికే ఎనిమిది సంవత్సరాలైంది. ఈ పద్ధతి మార్చుకోవాలి. సామాన్యులు, బడుగువర్గాల వారు ఇబ్బందిపడుతున్నారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో జరిగిన ఒక తప్పును ఈ ప్రభుత్వం వచ్చి ఐదు సంవత్సరాల కాలంలో సరిచెయ్యలేకపోతే పేదవారికి చాలా అన్యాయం చేసినవారమవుతాము. దీనిపై మంత్రిగారు స్పష్టంగా చెప్పాలని కోరుతున్నాను.

ఉ.11.40

శ్రీ కొట్టు సత్యనారాయణ (SRI KOTTU SATYANARAYANA): అధ్యక్షా, ఇప్పుడు గౌరవ శాసనసభ్యులు కొంత అపోహ పడుతున్నారు. ఎండోమెంట్స్ శాఖ పరిధిలో జరిగిన తప్పులను రెవెన్యూ శాఖపై నెట్టుతున్నామనే అన్యాయమైన పదాలను వారు ఉపయోగించారు. వారు చెప్పినదాంట్లో వాస్తవమైతే ఇవాళ ఎండోమెంట్స్ డిపార్ట్‌మెంట్ పరిధిలో జరిగిన తప్పిదాలపై సంబంధిత అధికారులకు నోటీస్ ఇచ్చిన మాట వాస్తవం కాదా! జరిగిన తప్పిదాలపై వివరణ కోరుతూ నోటీసులు ఇచ్చాం. వివరణ తీసుకుని సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటాం. అధ్యక్షా, వారు కాలపరిమితి అడుగుతున్నారు. సీఎంగారితో చెప్పి కాలపరిమితి పెంచే అవకాశం ఏమైనా ఉంటే అందుకు అనుగుణంగా ప్రయత్నం చేయమని గౌరవ సభ్యులను కోరుతున్నాను.

(సభలో నవ్వులు)

తప్పనిసరిగా గౌరవ సభ్యులు అడిగిన అన్ని ప్రశ్నలకు సవివరంగా సమాధానాన్ని 15రోజుల వ్యవధిలో పంపిస్తాం. ఎండోమెంట్స్ శాఖ పరిధిలో జరిగిన టైపోగ్రాఫికల్ తప్పిదాలను రెక్టిఫై చేసి 15రోజుల్లో సమాచారాన్ని తెలియపరుస్తాం. అదే విధంగా రెవెన్యూ డిపార్ట్‌మెంట్‌తో ముడిపడిన అంశాలపై సంబంధిత మంత్రిగారితో సమావేశాన్ని ఏర్పాటుచేసుకుని తగిన ఆదేశాలు సంబంధిత జిల్లా కలెక్టర్లు

తదుపరి చర్యలు తీసుకునేలా ఆదేశాలిస్తాం. ల్యాండ్ ప్రొటెక్షన్‌కు సంబంధించి స్టేట్ లెవెల్ కమిటీ, డిస్ట్రిక్ట్ లెవెల్ కమిటీని ఏర్పాటుచేశాం. ప్రతి నెలా స్టేట్ లెవెల్ కమిటీ సీసీఎల్ఏ గారి అధ్యక్షతన సమావేశం జరుగుతోంది. అదే విధంగా జిల్లా కలెక్టర్ అధ్యక్షతన డిస్ట్రిక్ట్ లెవెల్ కమిటీ సమావేశం జరుగుతోంది. కచ్చితంగా సభ్యులు కోరినట్టుగా శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాకు సంబంధించిన సమాచారాన్ని జిల్లా కలెక్టర్‌కు పంపిస్తాం. సత్వరమే సమస్యను పరిష్కరించే దిశగా ప్రభుత్వం ముందుకు వెళ్తుంది.

శ్రీ మానుగుంట మహీధర్‌రెడ్డి (SRI MANUGUNTA MAHEEDHARREDDY): చలివేంద్రం భూములు, ధర్మతోపుల గురించి కూడా చెప్పండి.

శ్రీ కొట్టు సత్యనారాయణ (SRI KOTTU SATYANARAYANA): అన్ని అంశాలు రీసర్వేలో బయటకు వస్తాయి. అన్నింటినీ దేవదాయ, ధర్మాదాయ శాఖ స్వాధీనపర్చుకుంటుంది. అందులో ఎవ్వరికీ సందేహం అక్కర్లేదు, ఆందోళన చెందొద్దు. అన్నింటిపైన సవివరంగా సమాచారాన్ని గౌరవ సభ్యులకు తెలియజేస్తాను.

MR.SPEAKER: Question Nos. 2032, 1962, 1971 and 2024 are deemed to have been answered.

RE-START PACKAGE TO MSMEs

Q.No.2032

SARVASRI GORANTLA BUTCHAIAH CHOWDARY, DR. NIMMALA RAMANAIDU, ANAGANI SATYA PRASAD, ATCHANNAIDU KINJARAPU, MANTENA RAMARAJU, MLAs.

Will the Minister for Industries & Commerce be Pleased to State:

a) the details of the Re-start Package announced by the Government to revive the Micro, Small and Medium Enterprises (MSMEs) which were severely affected during the time of Covid Lock-down period in the State;
b) the number of Micro, Small and Medium Industries closed down by the time the re-start package was announced; and
c) the district-wise details of number of Industries benefitted after the announcement of this package?

HON'BLE MINISTER FOR INDUSTRIES AND COMMERCE (SRI GUDIVADA AMARNATH):

a) Government has extended the following incentives to the Industries especially to MSMEs during the COVID Pandemic:

A. ReSTART package announced vide G.O.Rt.No.103, Industries & Commerce (P&I) Department, dated 15.05.2020.

1) Wavier of minimum demand charges on Power bills for MSME during the lockdown period for 3 months i.e. for the bills raised during the months of April, May and June, 2020.

2) Preferential Marker Access Policy – All Government entities shall procure at least 25 per cent of their annual requirements of goods and services from the eligible Micro and Small Enterprises. The procuring shall include all Government Departments, Local Bodies, Statutory Bodies, Development Authorities, Bodies created through Executive Orders, Companies, Corporations, Special Purpose Vehicles, Societies, Trusts and any other Public Sector Undertakings. Out of the 25 per cent target, a sub-target of 4 per cent shall be earmarked for Scheduled Castes/Scheduled Tribes owned MSEs and a sub-target of 3 per cent shall be earmarked for Women owned MSEs.

B. AP Industrial Gasses and Medical Oxygen Manufacturing Policy 2021-22:

1) AP Industrial Gasses and Medical Oxygen Manufacturing Policy 2021-22 was launched with the aim to augment the Oxygen Manufacturing capacity from the existing – 360MT capacity to 700 MT in the next one year.
2) A good amount of incentives has been assured to make the units profitable. The incentives in the policy allow for subsidizing Capex (30 per cent up to 30 lakh/MT) as well as Opex (Power subsidy up to INR 2 per unit) of the unit allowing them to maintain profitability during these uncertain times.
3) Additionally, provisions in the policy allow for additional incentives to those who setup these units in a rapid manner.
4) Moreover, the policy also encourages distributed setup of the oxygen manufacturing facilities to reduce logistical complexities arising out of centralization of manufacturing sources.

b) NIL.

c) The Details of Accounts restructured by Banks up to 31.12.2021 as per SLBC(218) is annexed as ANNEXURE–I. The District wise benefited MSME units are annexed as ANNEXURE–II.

ANNEXURE–I

The Details of Accounts restructured by Banks up to 31.12.2021 is furnished here under as per SLBC (218)					
Loans up to ₹10 lakhs		Loans above ₹10 lakhs		Total	
A/c	Amount in Crores	A/c	Amount in Crores	A/c	Amount in Crores
172316	3257	12841	10240	185157	13497

ANNEXURE–II

District wise Waiver of fixed/demand charges against contracted maximum demand amount sanctioned under Re-START package				
Sl. No.	**District**	**No. of Units**	**No. of Claims**	**Amount (₹)**
1	Anantapuram	940	940	13,77,27,715
2	Chittoor	819	819	7,47,01,683
3	East Godavari	659	659	13,06,67,932
4	Guntur	935	935	11,18,81,926
5	Krishna	465	465	9,57,91,480
6	Kurnool	513	513	3,47,66,741
7	Prakasam	1,130	1,130	11,18,78,258
8	S.P.S.R. Nellore	489	489	7,49,18,769
9	Srikakulam	631	631	4,39,72,137
10	Visakhapatnam	391	391	6,34,68,728
11	Vizianagaram	235	235	2,55,82,183
12	West Godavari	685	685	12,94,04,680
13	YSR Kadapa	332	332	3,48,40,581
	Total	**8,224**	**8,224**	**106,96,02,813**

EXPORT OF RICE TO OTHER COUNTRIES

Q.No.1962

SARVASRI/DR.NIMMALA RAMANAIDU, ANAGANI SATYAPRASAD, GORANTLA BUTCHAIAH CHOWDARY, ATCHANNAIDU KINJARAPU, P.G.V.R NAIDU, MLAs.

Will the Minister for Consumer Affairs, Food and Civil Supplies be pleased to state:

a) The year-wise details of the rice exported through Kakinada and other Ports in the State from 2014;
b) Whether the Government has noticed that the rice meant for distribution through Public Distribution System to the poor is being illegally exported to other countries; and
c) If so, the number of cases registered on illegal transportation of rice of Public Distribution?

HON'BLE MINISTER FOR CONSUMER AFFAIRS, FOOD AND CIVIL SUPPLIES (SRI KARUMURI VENKATA NAGESWARARAO):

a) As per the Report submitted by the Port Officers, Kakinada, Visakhapatnam and Nellore, following are the details of rice exported to foreign countries from the following Ports:

(Cargo in Lakh Metric tons)

KAKINADA:

Sl. No.	Year	Kakinada Anchorage Port	Kakinada Deepwater Port	Total
1.	2014-15	22.77	Nill	22.77
2.	2015-16	20.09	Nill	20.09
3.	2016-17	19.14	Nill	19.14
4.	2017-18	19.55	Nill	19.55
5.	2018-19	13.13	Nill	13.13
6.	2019-20	11.49	Nill	11.49
7.	2020-21	27.85	2.07	29.92
8.	2021-22	29.06	11.28	40.34
9.	2022-23	35.64	Nill	35.64
10.	2023-24 (up to 15.9.23)	13.14	Nill	13.14

VISAKHAPATNAM:

Sl. No.	Year	Visakhapatnam Port	Gangavaram Port	Total
1.	2014-15	0.35	0.58	0.93
2.	2015-16	0.23	0.94	1.17
3.	2016-17	0.16	0.56	0.72
4.	2017-18	0.01	1.05	1.06
5.	2018-19	0.02	Nill	0.02
6.	2019-20	Nill	Nill	Nill
7.	2020-21	1.20	0.05	1.25
8.	2021-22	6.03	1.26	7.29
9.	2022-23	2.38	1.34	3.72
10.	2023-24	Nill	0.47	0.47

NELLORE – ADANI KRISHNAPATNAM PORT:

Sl. No.	Year	Adani Krishnapatnam Port
1.	2014-15	0.04
2.	2015-16	Nill
3.	2016-17	Nill
4.	2017-18	Nill
5.	2018-19	Nill
6.	2019-20	Nill
7.	2020-21	0.07
8.	2021-22	4.05
9.	2022-23	2.17
10.	2023-24	Nill

b) No, Such cases.
c) Does not arise.

PROHIBITION OF LIQUOR IN THE STATE

Q.No.1971

SARAVASRI/SMT./DR.ADIREDDY BHAVANI, NIMMALA RAMANAIDU, ANAGANI SATYAPRASAD, DOLA SREE BALA VEERANJANEYA SWAMY, ATCHANNAIDU KINJARAPU, ASHOK BENDALAM, MLAs.

Will the Hon'ble Deputy Chief Minister (Excise) be pleased to state:

a) whether it is a fact that an assurance to prohibit liquor has been given to the women in 2019;
b) the details of the revenue accrued through liquor sales and Excise Cess from the year 2019 to till now; and
c) the measures to be taken by the Government to prohibit liquor?

HON'BLE DEPUTY CHIEF MINISTER FOR EXCISE (SRI K. NARAYANA SWAMY):

a) The Government by an avowed policy is committed to reduction in the consumption levels of alcohol in the state and the same policy will be continued.
b) The details of Income on Excise through sale of liquor:

Sl. No	Year	Excise Revenue (₹In Crores)
1	2019-20	17,473.25
2	2020-21	17,890.01
3	2021-22	21,432.31
4	2022-23	23,785.32
5	2023-24 up to August, 2023	10,764.69

c) Removal of (43000) Belt Shops, reduction in the number of liquor Retail Outlets from 4380 to 2934, dispensing with permit room, a facility to consume liquor right by the side of liquor shop, reduction in the business hours, removal of private persons from liquor Retailing by shop, grant of exclusive privilege of retailing in liquor by shop to AP State Beverages Corporation Limited, enhancement of punishments of Excise offences.

INDUSTRIAL CORRIDORS

Q.No.2024

SARVASRI KOTHARI ABBAYA CHOWDARY, RAMIREDDY PRATAPKUMAR REDDY, MADDISETTY VENUGOPAL, MLAs
Will the Minister for Industries & Commerce be pleased to state:

a) The number of New Industrial Corridors/Parks developed from 2019 to till date and the area-wise, acre-wise information; and
b) The details of the Investments in Infrastructure for developing facilities in APIIC, during 2014-2019 and 2019-2023?

HON'BLE MINISTER FOR INDUSTRIES & COMMERCE (SRI GUDIVADA AMARNATH):

a) The details of the New Industrial Corridors/Parks developed from 2019 till date **year-wise** are:

Sl. No	Year	No .of Parks Developed	Gross Extent Development (Acres)
1	2019-20	9	586.79
2	2020-21	15	*16,857.79
3	2021-22	7	717.19
4	2022-23	9	1,273.50
	Total	**40**	**19,435.27**

Note: * Includes industrial corridors extent (Industrial corridor Orvakal Node & Industrial Corridor Kopparthy Node)

The number of New Industrial Corridors/Parks have been developed from 2019 to till date and area wise acres information is mentioned at Annexure-I.

b) The details of the Investment in Infrastructure for developing facilities in Industrial Parks and Corridors, during 2014-2019 and 2019-2023 are:

Sl.No	Year	Expenditure Incurred (₹in lakhs)
1	2014-15	7,682.02
2	2015-16	14,169.87
3	2016-17	14,798.83
4	2017-18	30,286.43
5	2018-19	23,957.21
Sub Total(1):		**90,894.36**
6	2019-20	29,386.19
7	2020-21	21,190.44
8	2021-22	18,619.04
9	2022-23	30,817.06
Sub Total (2):		**1,00,012.73**
GRAND TOTAL		**1,90,907.09**

The House is adjourned for tea-break.

(Then the House adjourned at 11.43 A.M.)

మ.12.20

(తేనీటి విరామానంతరం సభ మధ్యాహ్నం గం.12.26ని.లకు పునఃప్రారంభమైనది)

(గౌరవ సభాపతి అధ్యక్షస్థానం వహించారు)

MR.SPEAKER: All papers in the Agenda are deemed to have been laid. Demands for Grants for Further Expenditure and Detailed First Batch of Supplementary Estimates thereof for 2023-24 (Batch-I) are deemed to have been presented.

సభా సమక్షంలో ఉంచబడిన పత్రాలు (PAPERS LAID ON THE TABLE):

1. A copy in each of the following Notifications:

   i. G.O.Ms.No.3, Higher Education (E.C) Department, dated: 12.01.2022, as required under Section 1(2) of Jawaharlal Nehru Technological Universities (Amendment) Act, 2021.

   ii. G.O.Ms.No.32, Higher Education (E.C) Department, dated: 27.08.2022, as required under Sections 3 & 15 of the Andhra Pradesh Educational Institutions (Regulation of Admissions and Prohibition of Capitation Fee) Act, 1983.

   iii. G.O.Ms.No.48, Higher Education (E.C) Department, dated: 14.11.2022, as required under section 1(2) of the Rajiv Gandhi University of Knowledge Technologies Act, 2022.

   iv. G.O.Ms.No.1, Higher Education (E.C) Department, dated: 02.01.2023, as required under sections 3 & 15 of Andhra Pradesh Educational Institutions (Regulation of Admissions and Prohibition of Capitation Fee) Act, 1983.

   v. G.O.Ms.No.45, Higher Education (E.C) Department, dated: 02.11.2022, as required under section 7 of the Andhra Pradesh Educational Institutions (Regulation of Admissions and Prohibition of Capitation Fee) Act, 1983.

   vi. G.O.Ms.No.21, Higher Education (C.E) Department, dated: 07.07.2023, as required under sections 20 & 21 read with Section 99 of the Andhra Pradesh Education Act, 1982.

   vii. G.O.Ms.No.18, Higher Education (R.M.) Department, dated: 13.06.2023, as required under section 23(1) of the Andhra Pradesh Higher Education Regulatory and Monitoring Commission Act, 2019.

   viii. G.O.Ms.No.90, Higher Education (U.E.) Department, dated: 13.09.2023, as required under Section 6 of the Andhra Pradesh State

Higher Educational Institutions (Reservations in Teacher's Cadre) Act, 2021.

2. The copy of 22nd Annual Report of the Andhra Pradesh Power Finance Corporation Limited for the year 2021-22, as required under section 395 of the Companies Act, 2013.
3. The copy of Annual Statement of Accounts of the Transmission Corporation of Andhra Pradesh Limited for the year 2021-22, as required under section 395 of the Companies Act, 2013.

PRESENTATION OF SUPPLEMENTARY ESTIMATES OF EXPENDITURE FOR 2023-2024 (Batch-I):

MR.SPEAKER: Presentation of Supplementary Estimates of Expenditure for 2023-2024 deemed to have been presented.

SRI BUGGANA RAJENDRANATH (MINISTER FOR FINANCE, COMMERCIAL TAXES & LEGISLATIVE AFFAIRS): Sir, I beg to present:

"Demands for Grants for Further Expenditure and Detailed First Batch of Supplementary Estimates thereof for 2023-2024."

MR.SPEAKER: Supplementary Estimates of Expenditure for 2023-2024 have been presented. All the Demands for Grants are deemed to have been moved. I request the Minister for BC Welfare to make the Statement.

"కులగణన ఆవశ్యకత – ప్రభుత్వ సంకల్పం"

గౌరవ బీసీ సంక్షేమ శాఖ మంత్రి శ్రీ చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ ప్రకటన

(STATEMENT MADE BY THE BC WELFARE MINISTER ON CENSUS OF CASTE – GOVERNMENT WILL):

శ్రీ చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ (SRI CHELLUBOYINA SRINIVASA VENUGOPALAKRISHNA): అధ్యక్షా, ధన్యవాదాలు. అనేక సంవత్సరాలుగా అనేక ఉద్యమాలు, ఇతర రూపాల్లో అనేక సంఘాలు కులగణన అంశంపై ప్రభుత్వాన్ని కోరుతూ వచ్చాయి. వారందరి ఆశలు నెరవేరుస్తున్న ముఖ్యమంత్రిగా వై.ఎస్.జగన్మోహన్ రెడ్డిగారు చరిత్రపుటల్లో నిలుస్తారని ఈ స్టేట్‌మెంట్‌ని మీద్వారా రాష్ట్ర ప్రజానీకానికి తెలియజేస్తున్నాను.

- దేశమంటే మట్టికాదోయ్, దేశమంటే మనుషులోయ్ అన్నారు మహాకవి గురజాడ. దీని అర్థం దేశమంటే ప్రజలు.
- ప్రభుత్వాలు ప్రజల సంక్షేమం, అభివృద్ధి కొరకు పనిచేయాలి కాబట్టి దేశంలో ఎంతమంది ప్రజలు ఉన్నారన్న విషయం తెలుసుకొనుటకు జనగణన (సెన్సస్) చేపట్టడం ప్రపంచంలోని అన్ని దేశాలలో లాగే మన దేశంలో కూడా జరుగుతున్నది.

- మన దేశ సామాజిక పరిస్థితులు ప్రపంచంలోనే భిన్నమైనవి. కుల ప్రాతిపదికన సమాజంలో అసమానతలను వ్యవస్థీకృతం చేయడం జరిగింది. కనుక, జనాభా గణనతోపాటు కులగణన కూడా చేపట్టవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.
- భారతదేశంలో 1872లో తొలిసారిగా ప్రారంభమైన జనగణన, ఆ తర్వాత ప్రతి పదేళ్లకు చేపట్టడం జరిగింది. ఇందులో భాగంగానే కులగణన యథావిధిగా జరిగేది.
- చివరిసారిగా పూర్తిస్థాయిలో 1931లో కులగణనతో కూడిన జనగణన జరిగింది. ఆ తర్వాత 1941లో జనగణన చేపట్టినప్పటికీ, ఆ సమయంలో జరిగిన రెండవ ప్రపంచ యుద్ధ పరిస్థితుల నేపథ్యంలో జనగణన పూర్తిస్థాయిలో చేపట్టబడలేదు. అంటే కులగణన జరగలేదు.
- ఆ తర్వాత, స్వాతంత్ర్యానంతరం 1951నుండి జరిగిన ఏ జనగణనలోనూ, పూర్తిస్థాయిలో కులగణన చేయడం లేదు. అనగా ఎస్సీ, ఎస్టీలను మినహాయించి మిగిలిన వారి గణన కులాల వారీగా చేయడం లేదు. మిగిలిన వారందరినీ, జనరల్ కేటగిరీ క్రింద గంపగుత్తగా నమోదు చేయడం జరుగుతున్నది.

మ.12.30

- ప్రస్తుతం 2023 సంవత్సరంలో ఉన్నాం. అంటే పూర్తి స్థాయిలో కులగణన చేపట్టి 92 సంవత్సరాలు నిండాయన్న మాట. ఇది రమారమీ ఒక శతాబ్ది కాలానికి సమానం.
- 1931లో చివరి సారిగా కులగణన జరిగిన నాటికి మన దేశం జనాభా కేవలం 30 కోట్లు మాత్రమే. కానీ ఈనాడు మన దేశ జనాభా140 కోట్లు. అంటే నాలుగు రెట్లు కంటే ఎక్కువగా పెరిగిందన్న మాట. ఈనాటి పాకిస్థాన్, బంగ్లాదేశ్ ఆనాటి మన దేశంలో భాగమే. కానీ నేడు అవి వేరుపడి స్వతంత్ర్య దేశాలయ్యాయి.
- కులగణన చేయని కారణంగా, జనాభా సాధారణ వృద్ధిరేటును ప్రాతిపదికగా తీసుకుని వివిధ కులాల జనాభాను రమారమిగా లెక్కిస్తున్నారు. కానీ, జనాభా వృద్ధిరేటు అన్నీ మతాలలో, అన్ని కులాలలో, అన్ని వర్గాలలో, అన్ని ప్రాంతాలలో ఒకే తీరుగా ఉండదన్నది జగమెరిగిన సత్యం. కనుక, జనాభా సాధారణ వృద్ధిరేటు ప్రకారం చేయబడే లెక్కలు సరియైనవి కావని ప్రత్యేకించి చెప్పనక్కరలేదు.

కులగణన ఎందుకు చేయాలంటే, కులాలవారీ జనాభా వారి ప్రస్తుత సామాజిక, విద్య, ఆర్థిక పురోభివృద్ధి తెలుసుకోవడానికి. సముచిత విధాన నిర్ణయాలు చేపట్టడానికి అత్యంత ఉపయోగకరమైన పథకాలు రూపకల్పన చేయడానికి. నిజమైన అర్హత కలిగి ఉండి సంక్షేమ, అభివృద్ధి ఫలాలు అందని వారిని గుర్తించి, వారికి లబ్ధి చేకూర్చడానికి. సామాజికన్యాయాన్ని సాధించి, సమసమాజాన్ని స్థాపించడానికి.

అధ్యక్షా, 1931 బ్రిటీష్ ప్రభుత్వ కాలంలో కులాల వారీగా జనగణన చేశారు. మళ్లీ ఈనాటి వరకు జరగలేదు. దేశంలో అన్ని వర్గాల వారి వివరాలు ఉన్నట్లైతే చివరకు పులి లాంటి జంతువుల వివరాలు కూడా కేంద్ర ప్రభుత్వం దగ్గర ఉన్నాయి. కానీ అన్ని వర్గాల వారి జనాభా లెక్కలు లేకపోవడం శోచనీయం. జనాభా లెక్కలు సక్రమంగా లేనందున రిజర్వేషన్లు ఎంతవరకు నిర్ణయించాలన్న అంశంపైన మొదటి నుండి అనేక కమిషన్లు చెప్పినప్పటికీ ఇబ్బందులు పడుతున్నారు. మన ప్రభుత్వ సంకల్పం ఈ ప్రభుత్వం సామాజిక న్యాయం కొరకు కట్టుబడి ఉంది. అందుకనే సమాజంలో పేద, అణగారిన వర్గాల కొరకు ఎన్నో వినూత్న పథకాలు ముఖ్యంగా సంక్షేమ పథకాలను అమలుచేస్తూ దేశానికి ఆదర్శంగా నిలిచింది. కులగణన ఆవశ్యకతను మా ప్రభుత్వం గుర్తించి పేద, అణగారినవర్గాల సంక్షేమ, అభివృద్ధి కొరకు ప్రత్యేక దృష్టి పెట్టింది. దాదాపు శతాబ్దకాలం కులగణనను చేయకపోవడంతో అభివృద్ధి ఫలాలను అందుకోవాల్సినంతగా అందుకోలేకపోయామని అభివృద్ధిలో వెనుక పడ్డామని భావిస్తున్న అణగారినవర్గాల వారినుండి కులగణన చేయాలన్న డిమాండ్ చాలా కాలంగా వస్తుంది.

కానీ గత ప్రభుత్వాలు దీనిని పెడచెవిన పెట్టాయి. వారి డిమాండ్ సహేతుకమైనదని భావించి ఈ ప్రభుత్వం కులగణన దిశగా ముందడుగు వేస్తుంది. కులగణన కొరకు మన ప్రభుత్వం ఏర్పాటుచేయబడిన గ్రామ సచివాలయ, గ్రామ వలంటీర్ వ్యవస్థలను వినియోగించి రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని తీసుకోవడమైంది. తద్వారా సమాజంలోని అన్ని కులాల, వర్గాల మరియు అభివృద్ధి ఫలాలు దామాషా పద్ధతిలో అందుతాయన్న నమ్మకం ఏర్పడటానికి అభివృద్ధిలో వారికి ధీటైన భాగస్వామి ఉంటుందన్న భరోసా కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం. తద్వారా ఆయా కులాల వారికి న్యాయం జరుగుతుందన్న ఆత్మవిశ్వాసాన్ని మరింతగా పెంచేందుకు, ప్రతి కుటుంబానికి, ప్రతి మనిషికి సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్య, వైద్య న్యాయాలను అందించేందుకు కులగణన మరింతగా దోహదపడుతుంది. ప్రజాస్వామ్య ప్రక్రియలో కులగణన మరింత బలోపేతం చేస్తుందని భావిస్తూ ఈ విషయంలో అడుగు ముందుకు వేస్తున్నాము. దేశాభివృద్ధి చెందడమంటే అద్దాల మేడలు, రంగుల గోడలు కాదు అధ్యక్షా, పౌరుని నైతిక అభివృద్ధే నిజమైన దేశ అభివృద్ధి అని డా.బీఆర్ అంబేడ్కర్ గారు అన్న మాటలు ఈ సందర్భంగా గుర్తు చేసుకోవాలి.

ప్రతి పౌరుడి అభివృద్ధి పూర్తి స్థాయిలో జరగాలంటే కులగణన జరగాలని మా ప్రభుత్వం విశ్వసిస్తుంది. అందులో భాగంగా మన రాష్ట్రంలో కులగణన చేయడానికి ఆరుమంది సీనియర్ అధికారులను జీవో నం.68 ద్వారా కులగణన అధ్యయన కమిటీని ఏర్పాటుచేసి ఇప్పటికే వారు చర్యలు ప్రారంభించారు. వారి సిఫార్సుల ఆధారంగా కులగణనపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుంది. దేశ చరిత్రలోనే ఒక రాష్ట్రం పూర్తి స్థాయిలో కులగణన చేపట్టడమనేది చారిత్రక ఘట్టం. ఇటువంటి మహోన్నత కార్యానికి దోహదం చేస్తున్న మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిగారికి ఈ సభ సాక్షిగా అణగారిన వర్గాల ప్రతినిధులందరి తరఫున ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.

నేడు మా ప్రభుత్వం తరఫున కులగణన గళాన్ని ఈ సభలో వినిపించే మహోత్తర అవకాశాన్ని కల్పించిన సభాపతి గారైన మీకు, సభానాయకుడైన గౌరవ ముఖ్యమంత్రిగారికి ధన్యవాదాలు

తెలియజేస్తున్నాను. కులగణన ఆవశ్యకత గురించి నేడు దేశంలో అనేక కుల సంఘాలు మా జనాభా ఎంత ఉన్నాము, ప్రభుత్వంలో మాకు రావల్సిన వాటా రావడం లేదు, ఆ వాటా కోసం మా కులగణన చేపట్టాలని ఎన్నో వినతులు ఇచ్చారు. గతంలోనే మన ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేస్తూ ఒక వినతిని కూడా శాసనసభ ద్వారా తీర్మానంచేసి పంపించిన విషయాన్ని కూడా ఈ సందర్భంగా తమ ద్వారా ప్రజల దృష్టికి తీసుకువస్తున్నాను.

మానవీయకోణం ఈనాటి పాలకుడికి అంటే ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి అణగారిన వర్గాల వారి జీవితాల్లో మార్పు తీసుకురావడమే రాజకీయమని, పాలనంటే అధికారం కోసం కాదని, సేవ కోసమని, సేవాభావం, ఎవరి అవసరాలు ఎక్కడున్నాయి, ఎలా ఉన్నాయి వాటిని తీర్చడమే నా లక్ష్యమని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిగారు చేసిన అనేక సంక్షేమాలు. ఈరోజు గ్రామ స్థాయిలో అయ్యో నాకు దిక్కెవరనుకుంటున్న వారు అంటే ఉండటానికి వసతి లేక నిలువ నీడలేక భూమి మీద పుట్టిన నాకంటూ ఒక గజం నేల లేదనే బాధతో జీవించారు. వారందరి జీవితాల్లో వెలుగులు ప్రారంభమయ్యాయి. వారి సుదీర్ఘ కోరిక అంటే ముఖ్యమంత్రి గారి ఆశయం ఇంకా ఏమన్నా మిగిలి ఉన్నారా, వారి ఆర్థికస్థితి విద్యాపరంగా వారికి ఏవిధంగా మరింత దోహదపడాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రిగారు తీసుకున్న నిర్ణయంతో ఈ రాష్ట్రంలో సమసమాజ స్థాపన జరుగుతుంది. అసమానతలన్నీ తొలగాలంటే సామాన్యుడు, సంపన్నుడు అనే బేధాలు తొలగాలంటే వారికి కావల్సిన వాటా ప్రభుత్వం నుంచి అందించాలన్న ఏకైక లక్ష్యమే ముఖ్యమంత్రి గారు తీసుకున్న ఈ చారిత్రక నిర్ణయానికి కారణం. రాష్టంలో ఉన్నటువంటి ఏ వర్గాలైతే కులగణనను కోరుతున్నాయో ఆయా వర్గాలవారి తరఫున ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి గారికి మరొక్కసారి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

ప్రభుత్వ బిల్లు (GOVERNMENT BILL):

ANDHRA PRADESH CIVIL COURTS (AMENDMENT) BILL, 2023

MR.SPEAKER: I request the Minister for Municipal Administration and Urban Development to move the motion on behalf of Chief Minister for leave to introduce the Andhra Pradesh Civil Courts (Amendment) Bill, 2023.

DR.AUDIMULAPU SURESH (MINISTER FOR MUNICIPAL ADMINISTRATION AND URBAN DEVELOPMENT): Honourable Speaker Sir, In obedience to the powers delegated, I beg to move:

“That leave be granted to Introduce the Andhra Pradesh Civil Courts (Amendment) Bill, 2023, on behalf of the Honourable Chief Minister.”

MR.SPEAKER: Motion moved. Now, the question is:

“That leave be granted to Introduce the Andhra Pradesh Civil Courts (Amendment) Bill, 2023, on behalf of the Honourable Chief Minister.”

Those who are for the motion, please say ‘Aye’

Those who are against, please say ‘No’

‘Ayes’ have it, ‘Ayes’ have it

The motion is carried and the Bill is Introduced.

MR.SPEAKER: I request the Minister for Municipal Administration and Urban Development to move the motion on behalf of the Chief Minister for taking into consideration of the Andhra Pradesh Civil Courts (Amendment) Bill, 2023.

DR.AUDIMULAPU SURESH (MINISTER FOR MUNICIPAL ADMINISTRATION AND URBAN DEVELOPMENT): Honourable Speaker Sir, I beg to move:

“That the Andhra Pradesh Civil Courts (Amendment) Bill, 2023 be taken into consideration.”

MR.SPEAKER: Motion moved. Now, the Minister for Municipal Administration and Urban Development shall explain the salient features of the Bill.

మ.12.40

DR.AUDIMULAPU SURESH: Speaker Sir, I will just read out the salient features, a small amendment to Andhra Pradesh Civil Courts Act, 1972 and also Andhra Pradesh State Judicial Services Rules, 2007. భారతదేశ సర్వోన్నత న్యాయస్థానం ఇచ్చిన ఆదేశాల మేరకు, భారతదేశంలో న్యాయవ్యవస్థ ఒకే విధంగా ఉండాలి. అందుచేత దేశవ్యాప్తంగా న్యాయమూర్తుల పదవులు కూడా ఒకే విధంగా ఉండాలని, ఇంతకుముందు జూనియర్ సివిల్ జడ్జ్, సీనియర్ సివిల్ జడ్జ్ అని పిలిచేవారం. అలా కాకుండా Judge is a Judge. So Civil Judge is a Civil Judge. It is only the jurisdiction which will determine the status అనే ఉద్దేశంతో ఇప్పుడు జూనియర్ సివిల్ జడ్జ్‌కు బదులుగా సివిల్ జడ్జ్, జూనియర్ డివిజన్ అని అలాగే సీనియర్ సివిల్ జడ్జ్‌కు బదులుగా సివిల్ జడ్జ్, సీనియర్ డివిజన్ అని చెబుతూ దానితో పాటు District Judge will remain as it is. ఈ విధంగా చిన్న చేంజ్ చేశాము. సీనియర్, జూనియర్ బదులు సివిల్ జడ్జ్, సీనియర్ డివిజన్, సివిల్ జడ్జ్, జూనియర్ డివిజన్. To have the uniformity across the Country, సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు ఈ విధంగా మార్పులు చేస్తున్నాం.

MR.SPEAKER: The question is:

“That the Andhra Pradesh Civil Courts (Amendment) Bill, 2023 be taken into consideration.”

Those who are for the motion, please say ‘Aye’

Those who are against, please say ‘No’

‘Ayes’ have it, ‘Ayes’ have it

The motion is carried and the Bill is Considered.

I shall now put the Clause to vote. There are no amendments to Clause 2, Clause 1, Enacting Formula and Long Title and they are before the house. The question is:

Those who are for Clause 2, Clause 1, Enacting Formula and Long Title

Please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it,

"The motion is carried and Clause 2, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill".

MR.SPEAKER: I shall now request the Minister for Municipal Administration and Urban Development to move the motion on behalf of the Chief Minister for passing the Andhra Pradesh Civil Courts (Amendment) Bill, 2023.

DR.AUDIMULAPU SURESH (MINISTER FOR MUNICIPAL ADMINISTRATION AND URBAN DEVELOPMENT): Honourable Speaker Sir, I beg to move:

"That the Andhra Pradesh Civil Courts (Amendment) Bill, 2023 be passed."

MR.SPEAKER: Motion moved. Now, the question is:

"That the Andhra Pradesh Civil Courts (Amendment) Bill, 2023 be passed."

Those who are for the motion, please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it

The motion is carried and the Bill is Passed.

లఘు చర్చ (రాష్ట్రంలో వ్యవసాయరంగ పురోగతి–ప్రభుత్వం తీసుకున్న చర్యలు)

SHORT DISCUSSION ON PROGRESS OF AGRICULTURE SECTOR IN THE STATE - MEASURES TAKEN BY THE GOVERNMENT:

MR.SPEAKER: Short Discussion on Progress of Agriculture Sector in the State - Measures taken by the Government.Thopudurthi Prakash Reddy.

శ్రీ తోపుదుర్తి ప్రకాశ్‌రెడ్డి (SRI THOPUDURTHI PRAKASHREDDY) (రాప్తాడు): అధ్యక్షా, వ్యవసాయ రంగంపై లఘు చర్చకు అనుమతించినందుకు గౌరవ స్పీకర్‌గారికి ధన్యవాదాలు. వ్యవసాయం అంటే రాష్ట్రంలో ముందుగా గుర్తొచ్చే పేరు డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డిగారు. వారు ఉన్నప్పుడు మా అనంతపురం జిల్లాలోని రైతులు కరవుకు భయపడి సేద్యం చేయలేని పరిస్థితిలో ఉన్నప్పుడు ధైర్యం చెప్పారు. మీరు వేరుశెనగ విత్తనం వేయండి, వేరుశెనగ కట్టెకు కాయలు కాస్తే కాయనివ్వండి, లేకపోతే డబ్బులు కాయిస్తానని ఆ రోజుల్లో పంట బీమాను తీసుకొచ్చి

ఆపద్బాంధవుడయ్యారు. అదే విధంగా గ్రామాన్ని యూనిట్‌గా తీసుకొని అతి ఎక్కువ సంఖ్యలో వరి రైతులకు బీమా సౌకర్యం కల్పించారు. అంతకు ముందున్న చంద్రబాబు ప్రభుత్వం కంటే పంటల బీమా లబ్ధిదారులు రెట్టింపు అయ్యారు. ఆయన రైతుల రుణాలను మాఫీ చేయడమే కాకుండా కేంద్రంపై ఒత్తిడి తెచ్చి దేశవ్యాప్తంగా రైతు రుణాలు మాఫీ చేసే విధంగా కృషి చేశారు. రాజశేఖర రెడ్డిగారు అధికారంలోకి వచ్చిన తర్వాతే రాష్ట్రంలో ఉచితం అనేది చూస్తున్నాం. అంతకు ముందువరకు కరెంటు బిల్లులు చెల్లించలేకపోయినప్పుడు, స్టార్టర్ పెట్టెలు తీసుకువెళ్లి పోలీస్‌స్టేషన్లో పెట్టుకుని, కరెంటు బకాయిలను వసూలు చేసుకునే పరిస్థితిని చూశాం. చంద్రబాబు నాయుడుగారి హయాంలో ఉచిత కరెంటు గురించి ఉద్యమం చేస్తే, ఆ ఉద్యమకారులపై తుపాకీ గుళ్లను కురిపించి ఏడుగురు రైతుల హత్యకు కారణమయ్యారు. రాజశేఖర రెడ్డిగారు ప్రభుత్వంలోకి రాగానే తొలి సంతకాన్ని ఉచిత కరెంటు ఫైలుపైన చేశారు. దరిమిలా ఈరోజు రాష్ట్రంలో దాదాపుగా 20లక్షల రైతులు ఉచిత కరెంటును పొందుతున్నారు. రాజశేఖర రెడ్డిగారు మైక్రో ఇరిగేషన్‌ను తీసుకొచ్చారు. డ్రిప్పులను, స్ప్రింక్లర్లను 90శాతం, 100 శాతం సబ్సిడీతో రైతులకు విరివిగా అందించే కార్యక్రమం చేశారు. దాని వల్ల అనంతపురం జిల్లా Fruit Boul of AP అయింది. చిత్తూరు జిల్లాలోని పూలతోటల వల్ల ఈరోజు రాష్ట్రంలో ఎక్కడ పూలు కావలసివచ్చినా సరఫరా చేసే పరిస్థితిని చూస్తున్నాం.

తరవాత అధికారంలోకి వచ్చిన చంద్రబాబు నాయుడుగారి గురించి మాట్లాడుకోవాలి. 2004కు ముందు రాజశేఖర రెడ్డిగారు ఉచిత కరెంటు గురించి మాట్లాడితే, ఆ తీగలు బట్టలు ఆరేసుకోవడానికి తప్ప, ఉచిత కరెంటు సాధ్యం కాదని, వ్యవసాయం దండగ అన్న వ్యక్తి ఆయన. అటువంటి చంద్రబాబు నాయడుగారు 2014లో అధికారంలోకి రావడానికి సంపూర్ణ రుణమాఫీ అని హామీ ఇచ్చారు. సంపూర్ణ రుణమాఫీ ఎక్కడా జరగలేదు. రైతులు ఇంట్లోని మహిళల పుస్తెలు, బంగారం తాకట్టు పెట్టిన వాటిని విడిపిస్తానని హామీ ఇచ్చారు. కానీ ఆయన అధికారంలోకి వచ్చాక ఆ హామీలన్నీ బుట్టదాఖలయ్యాయి. ₹24వేల కోట్ల రైతు రుణాలను మాఫీ చేస్తానన్న చంద్రబాబు కేవలం ₹14వేల కోట్లు మాత్రమే మాఫీ చేశారు. 2018-19కి సంబంధించిన ఇన్‌పుట్ సబ్సిడీ, బీమా బకాయిలు ఎగరగొట్టాడు. 2013-14 కాంగ్రెస్ ప్రభుత్వానికి సంబంధించిన ఇన్‌పుట్ సబ్సిడీ కూడా చెల్లించలేదు. చంద్రబాబు నాయుడుగారు అధికారంలో ఉన్నంత కాలం కరవే. ప్రతి సంవత్సరం 200 నుండి 300 మండలాలను కరవు మండలాలుగా ప్రకటించడం, ఆ మండలాలకు మాత్రమే ఇన్సూరెన్స్ వర్తించే పరిస్థితి ఉండేది. మా అనంతపురం జిల్లాలో 2014 తర్వాత వర్షాలుపడని కాలంలో, ఏ రిజర్వాయర్లోనూ నీళ్లు లేని సమయంలో కూడా రెయిన్‌గన్స్ అనే ప్రాసెస్‌ని ఆయన నడిపారు. ఆ రెయిన్‌గన్‌ల ద్వారా 4 లక్షల హెక్టార్ల వేరుశెనగ పండించామని ప్రకటించారు. త్రాగడానికి నీళ్లు లేని నాటి పరిస్థితుల్లో దాదాపుగా 10 నుంచి 15టీఎంసీల నీళ్ళను ఆయన ఆకాశం నుంచి తీసుకొచ్చారా, పాతాళం నుంచి తీసుకొచ్చారా అని రైతులు ఆశ్చర్యపోయారు. రైతులను మోసం చేయడంలో ఆయనెప్పుడూ వెనుకాడలేదు. ఎటువంటి సిగ్గు లేకుండా రైతులను మోసం చేయడానికి అనేక హామీలు ఇచ్చారు. ప్రతి హామీని బుట్టదాఖలు

చేశారు. రైతు రుణాలకు సంబంధించి ఇచ్చిన హామీలను కేవలం పేపర్లకు మాత్రమే పరిమితం చేస్తూ, వాటిని వెబ్‌సైట్లో నుంచి కూడా తొలగించారు.

ఆయన ఇచ్చిన హామీలను, మేనిఫెస్టోను తెలుగుదేశం పార్టీ వెబ్‌సైట్‌లో నుంచి తొలగించిన వైనం మనం గమనించాం. చంద్రబాబునాయుడు వస్తే వర్షాలు రావనే నానుడి ఉంది. ఈమధ్య కాలంలో చంద్రబాబు నాయుడు మా జిల్లాకు వచ్చినప్పుడు, అయ్యా మీరు రావద్దు, మీరు వస్తే వర్షాలు రావని ప్రెస్‌మీట్‌లు పెట్టి ఆయనకు విజ్ఞప్తి చేశాం. మీ కుమారుడు లోకేశ్ బాబుగారు పాదయాత్ర చేస్తుంటే, మేఘాలు పారిపోయాయి, వర్షాలు లేకుండా ఇబ్బంది పడుతున్నామని కూడా మాట్లాడాం. ఆయన రాజమండ్రి జైలుకు వెళ్ళిన తరవాత మళ్ళీ ఈమధ్య కొంచెం పదును వానలు పడుతున్నట్లు కనిపిస్తున్నాయి. ఆయన వ్యవసాయానికి నిరంతరాయంగా పగటిపూట తొమ్మిది గంటల ఉచిత కరెంటు ఇస్తానని అది కూడా చేయలేదు. ₹5వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధిని ఏర్పాటు చేస్తానని చేయలేదు. స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను అమలుచేస్తానని చెప్పి అది కూడా చేయలేదు. రాష్ట్రంలో పోలవరం పూర్తి చేసి 2018 నాటికి నీళ్లు ఇస్తానన్నారు, అది కూడా చేయలేదు.

మ.12.50

అధ్యక్షా, గతంలో చంద్రబాబునాయుడు చేపట్టిన ఏ ప్రాజెక్టూ ఈ రాష్ట్రంలో లేదు. దివంగత మహానేత డా. వైఎస్ రాజశేఖర్ రెడ్డిగారి పుణ్యంతో రాష్ట్రంలో మనం సాగునీరు చూస్తున్నాం. ఆయన మొదలుపెట్టిన గాలేరు–నగరి, హంద్రి–నీవా, వెలిగొండ ప్రాజెక్టులు దాదాపుగా పూర్తి చేసుకునే దశలో ఉన్నాయి. మన ప్రభుత్వంలో జగనన్న వచ్చిన తరవాతనే పోలవరంలో కూడా అత్యధికంగా నిధులు ఖర్చు చేసిన విషయాన్ని కూడా గమనించాలి. రాష్ట్ర విభజన తర్వాత చంద్రబాబునాయుడుగారు ₹2.50 లక్షల కోట్లకు పైగా అప్పులు తీసుకొచ్చారు. అప్పటివరకూ ₹40వేల కోట్లు మాత్రమే అప్పులు ఉన్నాయి. అన్ని బ్యాంకులు కేంద్ర ప్రభుత్వ ఫైనాన్స్ సంస్థలు అప్పులు ఇచ్చే పరిస్థితి ఉన్నప్పుడు దాదాపు ₹2,60,000కోట్లు అప్పులు తెచ్చి కూడా ఒక్క ప్రాజెక్టు కూడా పూర్తి చేయలేదు, రైతులకు న్యాయం చేయలేదు. అంటే చంద్రబాబు నాయుడుగారి హయాంలో ఎప్పుడూ రైతు వ్యతిరేక విధానాలనే తీసుకున్నారు. చంద్రబాబునాయుడుగారు వారి ఐదు సంవత్సరాల కాలంలో బడ్జెట్‌లో వ్యవసాయానికి పెట్టిన ఖర్చు 10శాతం మాత్రమే. ఆయన వెళ్లిపోతూ దాదాపుగా ₹40వేల కోట్లు బకాయిలను గుత్తేదారులకు ఇవ్వకుండా వెళ్లడం జరిగింది. ₹20వేల కోట్లు విద్యుత్ డిస్కమ్‌లకు, ₹1,880కోట్లు ఫీజు రీయింబర్స్‌మెంట్, ₹960కోట్లు ధాన్యం సేకరణ బకాయిలు, ₹536కోట్ల విత్తనాల సబ్సిడీ బకాయిలు, ₹680కోట్లు ఆరోగ్యశ్రీ బకాయిలు, ₹8,750కోట్లు ఉచిత విద్యుత్తు సబ్సిడీ బకాయిలు ₹1100కోట్లు ఇన్‌పుట్ సబ్సిడీ బకాయిలు, ₹1,218కోట్ల సున్నా వడ్డీ బకాయిలు, ₹3,480కోట్లు గ్రామపంచాయతీల కరెంటు బిల్లులు లాంటివి దాదాపు ₹1,00,000కోట్లు బకాయిలు వారు చెల్లించకుండా వెళ్లిపోయారు. ₹2,60,000కోట్లు అప్పులు తెచ్చి నిరర్థకమైన అనుత్పాదక రంగంలో పెట్టుబడులు పెట్టి ఆయన దోపిడీకి రాచమార్గాలు వేసుకుని రాష్ట్ర ఖజానాను స్కిల్ డెవలప్‌మెంట్ వంటి స్కామ్‌లకు మాత్రమే

ఉపయోగించారు. దరిమిలా ప్రతి సంవత్సరం ₹40,000కోట్లు ఆయన చేసిన అప్పులకు ఈరోజు వడ్డీలు కట్టుకునే పరిస్థితులలో ఉన్నాం.

అధ్యక్షా, అటువంటి కష్ట పరిస్థితులలో ముఖ్యమంత్రిగా వచ్చిన జగనన్న ఎక్కడా ధైర్యం కోల్పోకుండా ఇచ్చిన మాటకు కట్టుబడి రాష్ట్రంలో ఉన్న రైతులకు న్యాయం చేయాలని వ్యవసాయాన్ని పండుగ చేసి చూపించాలని, రాజన్న రాజ్యాన్ని చేసి చూపించాలని ఇప్పటివరకూ దాదాపు ₹1,08,000కోట్లు నేరుగా రైతులకు ఇచ్చి ప్రయోజనం కల్పించారు. ఇందులో ప్రధానంగా నాలుగు సంవత్సరాలుగా దాదాపుగా 52లక్షల మంది రైతులకు సుమారుగా ఒక్కొక్క రైతుకు ₹59,000 మేరకు ₹31,050కోట్లు రైతు భరోసా కింద చెల్లించారు. తొమ్మిది గంటల ఉచిత విద్యుత్తుకు గత ప్రభుత్వం చెల్లించని బకాయిలు ₹8,845కోట్లతో కలిపి ₹41,266కోట్లు చెల్లించడం జరిగింది. అంటే దాదాపుగా 18,70,000మంది రైతులు ₹2,20,000 చొప్పున ప్రయోజనం పొందారు. అదేవిధంగా ఫీడర్లకు, సబ్‌స్టేషన్ల ఆధునీకరణకు గత ప్రభుత్వం విద్యుత్తు బకాయిలను కలుపుకుని ₹46,625 ప్రతి రైతుకు సహాయం చేయగలిగారు. గత ప్రభుత్వంలో చెల్లించవలసిన బీమాతో కలిపి పంట నష్టపోయిన రైతులకు ₹7,800కోట్లను చెల్లించారు. ప్రతి రైతుకు ₹14,300 సహాయం చేయడం జరిగింది. పెట్టుబడి రాయితీ, సున్నావడ్డీ, ఆక్వా రైతులకు విద్యుత్తుకు సంబంధించిన రాయితీ, యాంత్రీకరణకు దాదాపు 50లక్షల నుండి 60లక్షల మంది రైతులకు ₹18,060కోట్లు సహాయం చేశాం. ధాన్యం సేకరణకు, ఇతర పంటల ఉత్పత్తుల సేకరణకు ₹60,000కోట్లకు పైబడి ఖర్చు పెట్టడం జరిగింది. జగన్మోహన్‌రెడ్డిగారు రైతు భరోసా కేంద్రాలను తీసుకువచ్చారు. వాటిలోనే ఈ-క్రాప్ బుకింగ్ జరుగుతుంది. పంట వేసిన ప్రతి రైతుకీ బీమా ప్రీమియం మనమే చెల్లిస్తున్నాం. ఎక్కడా చరిత్రలో చేయనటువంటి రైతు బీమా మన రాష్ట్ర ప్రభుత్వమే ప్రవేశపెట్టింది. ఈ-క్రాప్ బుకింగ్ చేసుకున్న ప్రతి రైతు ఆయన పంట వేసుకుని నష్టపోతే అదే సీజన్‌లో ఇన్‌పుట్ సబ్సిడీ ఇస్తున్నాం. ప్రతి సంవత్సరం పంటల బీమా ప్రీమియం చెల్లిస్తున్నాం. ఎక్కడా బకాయిలు పెట్టడం లేదు. వ్యవసాయం పెరగడంతో దాదాపు 20లక్షల విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి. దేశంలో స్థూల ఉత్పత్తి కంటే మన రాష్ట్రంలో దాదాపు మూడు శాతం అదనంగా విద్యుదుత్పత్తి పెరిగింది.

అధ్యక్షా, అగ్రికల్చర్ బడ్జెట్ విషయానికి వస్తే చంద్రబాబునాయుడుగారు దిగిపోతూ 2018-19లో ₹19వేలకోట్లు Agriculture and Allied Sectorsకు కేటాయించారు. ఈరోజు మన ప్రభుత్వం వ్యవసాయానికి ₹43వేల కోట్లు కేటాయించింది. అంటే దాదాపుగా ఆయన ఐదు సంవత్సరాలలో వ్యవసాయం కోసం ఖర్చు చేసింది ₹78వేల కోట్లు అయితే మనం ఇప్పటికే దాదాపుగా ₹1,70,000కోట్లు పైగా ఖర్చు చేశాం. వ్యవసాయాన్ని పండుగ చేసే కార్యక్రమం జగన్మోహన్‌రెడ్డిగారి హయాంలో జరుగుతుంది. రైతుల పక్షపాతిగా జగన్మోహన్ రెడ్డిగారు రైతుల కోసం తీసుకువచ్చిన వ్యవస్థలన్నీ పనిచేస్తున్నాయని రాష్ట్రంలోని రైతాంగం గమనించాలి. ఈరోజు సచివాలయ వ్యవస్థలో వలంటీర్ల ద్వారా, అగ్రికల్చర్ అసిస్టెంట్ల ద్వారా, ఎంపీఓల ద్వారా ప్రతి సంవత్సరం పంట సీజన్ మొదలయ్యేటప్పటికే ఈ-క్రాప్ బుకింగ్ చేసుకోవడం, రైతులకు రైతు భరోసా కేంద్రాల ద్వారా

నాణ్యమైన మందులు సరఫరా చేయడం, నాణ్యమైన శుద్ధిచేసిన విత్తనాలు సరఫరా చేయడం లాంటి అనేక కార్యక్రమాల ద్వారా రైతులకు అండగా నిలుస్తున్న ప్రభుత్వం ఇది. ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటుచేసి వాటి ద్వారా ఆయన హామీ ఇచ్చిన ₹12,500కి బదులు ₹13,500 వరకూ పెంచుతూ నాలుగు సంవత్సరాలని చెప్పిన రైతు భరోసా హామీని ఐదు సంవత్సరాలకు పెంచుతూ రైతులకు అండగా ఉన్న జగన్మోహన్‌రెడ్డిగారి రైతు సంక్షేమ ప్రభుత్వాన్ని ప్రజలంతా మరలా ఆశీర్వదించాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కరణం ధర్మశ్రీ (SRI KARANAM DHARMASRI): అధ్యక్షా, వ్యవసాయ రంగంలో పురోగతి, ప్రభుత్వం తీసుకున్న చర్యల గురించి మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు. రైతు క్షేమంగా ఉండాలని, రాష్ట్రంలో రైతులు పచ్చదనంతో ప్రవర్తిల్లే విధంగా బ్రహ్మాండమైన సంస్కరణలు తీసుకువచ్చినందువల్ల ఈరోజు యావత్తు దేశంలోనే ఆంధ్రప్రదేశ్ ఆదర్శవంతమైన రాష్ట్రంగా నిలిచింది. సంస్కరణలలో భాగంగా ఒక్క అగ్రికల్చర్‌లోనే కాకుండా అన్నింటిలో అదే విధమైన సంస్కరణలతో కొత్త ఒరవడిని తీసుకువచ్చారు. అనేక రాష్ట్రాల ప్రతినిధులు మన రాష్ట్రాన్ని సందర్శిస్తున్నారంటే ఎన్ని మార్పులు, ఎన్ని చేర్పులు, ఎన్ని కూర్పులు గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిగారి సారథ్యంలో మన ఆంధ్రదేశానికి తీసుకువచ్చామో తెలుస్తుంది. అగ్రికల్చరల్ రీఫార్మ్స్ తీసుకురావడంలో అప్పటిలో దాదాబాయ్ నౌరోజీ, వినోబా భావేలాంటి వారి గురించి చెప్పుకునేవారు. మహారాష్ట్ర, కేరళ, తమిళనాడు, రాజస్థాన్‌తోబాటు ప్రధానమంత్రిగారి సొంత రాష్ట్రమైన గుజరాత్‌తోబాటు, నీతిఆయోగ్ కూడా మన రాష్ట్రాన్ని సందర్శించి అధ్యయనం చేసి సచివాలయ వ్యవస్థ ద్వారా, రైతు భరోసా కేంద్రాల నుండి వ్యవసాయరంగంలో తీసుకున్న మార్పులను గమనించి ఇవి భావితరాలకు ఎంతో ఉపయోగపడతాయని చెప్పారు. ఈరోజు దేశంలో అనేక రాష్ట్రాలలో మన గౌరవ ముఖ్యమంత్రిగారి పేరు చెప్పుకుంటున్నారు. ఇవి ఓట్ల కోసం, రైతుల మెప్పు కోసం చేసిన కార్యక్రమాలు కాదు. రైతులు క్షేమంగా ఉండాలని రైతులు సమాజంలో చిన్న చూపుకు గురవకుండా, వారికి సమాజంలో గుర్తింపు తీసుకురావాలని చేస్తున్న కార్యక్రమాలు. గతంలో వ్యవసాయంలో పుట్టి వ్యవసాయరంగంలో ఉన్న రైతులు వారి పిల్లల పెళ్లిళ్లు చేయడానికి సంబంధాలకు వెళ్లినప్పుడు సరైన సంబంధాలు రాని పరిస్థితి ఉండేది. రైతు బిడ్డ అని సమాజంలో చిన్న చూపు చూసేవారు.

మ. 01.00

వివాహ సమయంలో ఉద్యోగం చేసేవారికి ఇచ్చి పెళ్ళి చేయడానికి ఇష్టపడేవారు. క్లాస్ 4 ఉద్యోగి అయినా సరే ఇష్టపడేవారు కానీ 10ఎకరాల పొలం ఉన్నా సరే రైతుని ఒప్పుకోలేని పరిస్థితి ఉంది. మన రాష్ట్రంలో ఉన్న దౌర్భాగ్య దుస్థితి ఏమంటే ఎక్కువగా సన్నకారు, చిన్నకారు రైతాంగం ఉన్నారు. ఆ రైతాంగానికి గత ప్రభుత్వం ఎంత మోసం చేసిందో ఎంత ద్వేషం చూపించిందో నేను ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. అలాంటి సంఘటనలు కోకొల్లలుగా ఉన్నాయి. అలాంటి పరిస్థితులలో రైతులకు గుర్తింపు తీసుకురావాలని అగ్రికల్చర్‌లో రిఫార్మ్స్ తీసుకువచ్చిన మహనీయుడు, మంచి మనసున్న

మనిషి గౌరవ జగన్మోహన్‌రెడ్డిగారని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. గత నాలుగున్నర సంవత్సరాలుగా పడిన తపన, వ్యవసాయరంగం చీకటితో అలముకున్నప్పుడు తమస్సును తొలగించి తపస్సుగా చేశారు. మంచి మనసున్న మారాజుగా రైతాంగం పూజిస్తున్నారు. అందుకు కారణం ఆ డీఎన్ఏలోనే ఉన్నది. ఆరోజు రాజశేఖరరెడ్డిగారు రైతుల కొరకు ఉచిత విద్యుత్, జలయజ్ఞం వంటి ఎన్నో కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. గత ప్రభుత్వం రైతులను చిన్న చూపు చూసింది. ₹84వేల కోట్లు రుణమాఫీ చేస్తామని చెప్పి ఓట్లు కొల్లగొట్టి అడ్డదారిలో పదవిలోకి వచ్చిన పరిస్థితిని చూశాము. అంటే రైతులను మోసం చేసి రుణమాఫీ చేస్తామని అబద్ధం చెప్పి టోపీ పెట్టి హ్యాపీగా పదవిలో కూర్చున్నారు. రైతు రుణ మాఫీ అంటే మనకు బీపీ వచ్చేలా వారు చేసిన కార్యక్రమాలలో ఆగ్రహావేశాలు కొట్టొచ్చినట్లు కనిపిస్తాయి.

అంతేకాకుండా మన రాష్ట్రం అక్షరక్రమంలో మొదటి స్థానంలో కాదు, అభివృద్ధిలో మొదటి స్థానంలో ఉండాలంటే ఆంధ్రప్రదేశ్‌లో యాభైశాతం వ్యవసాయరంగంపై, అనుబంధ రంగాలైన ఆక్వాకల్చర్, పాడిపరిశ్రమ మీద ఆధారపడిన పరిస్థితులు ఉన్నాయి. కాబట్టి వ్యవసాయరంగానికి తగిన ప్రయారిటీ ఇవ్వాలి, తగిన పాపులారిటీ రావాలి, ఆ పాపులారిటీ తీసుకువచ్చే విధంగా విత్తనం నుండి విక్రయం వరకు ప్రతి గ్రామంలో చిన్నకారు రైతులకు సర్వీసు అందించాల్సిన అవసరం పాలకులుగా మనపైన ఉందని, ఆ బాధ్యత గుర్తించే 2019 నుండే ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. అందుకే నేను రిఫార్మ్స్ అంటున్నాను. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరవాత రైతాంగానికి సంస్కరణలు తీసుకువచ్చాము. టీడీపీ హయాంలో సంస్మరణలే తప్ప సంస్కరణల పట్ల ఏరోజూ దృష్టిని కేంద్రీకరించలేదు. ఇలాంటి పరిస్థితులలో ప్రతి గ్రామంలో వ్యవసాయదారుల్ని ఎడ్యుకేట్ చేస్తూ ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుంది అనడంలో ఎలాంటి సందేహం లేదు. ప్రకృతి ఆధారంగా భూమి మనకు దిక్కు అని, భూమి పండితేనే మనకు లక్కు అని ఆ రైతుకు ఆర్థిక సహాయం అందిస్తేనే ఆ రైతు సుఖంగా, సుభిక్షంగా ఉంటారనే ఉద్దేశంతో ప్రభుత్వం రైతు భరోసా అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. రైతుల సంక్షేమం కోసం అనేక పథకాలు, విద్యుత్ సరఫరా, సాంకేతిక తోడ్పాటు, ట్రాక్టర్స్ వంటివన్నీ, గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా మెరుగైన సత్ఫలితాలు అందించడం కోసం ప్రభుత్వం ఎన్నో యంత్రపరికరాలను ఇచ్చిన సంగతి మీకు తెలుసు, యావత్ ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న రైతాంగానికి తెలుసు. కారణం ఏమంటే మన నాయకుడికి ఉన్న విజన్, గొప్పకోసమో, మెప్పు కోసమో చేస్తున్న కార్యక్రమాలు కాదు. దేనికైనా రీజన్ ఉంటుంది. కాబట్టి ఈరోజు రైతన్నకు పూజ్యుడిగా, సంస్కరణలకు ఆద్యుడిగా, ఆధునిక వ్యవసాయ రంగానికి వైద్యుడిగా కొలువై ఉన్న ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్‌రెడ్డిగారు అని ఈ సందర్భంగా నొక్కి వక్కాణిస్తున్నాను.

కేరళం, తమిళనాడు, రాజస్థాన్‌తోబాటు, నీతీ ఆయోగ్ అధికారులు మన రాష్ట్రానికి వచ్చి ఈ సంస్కరణలను పరిశీలించారు. విద్యావ్యవస్థలో అమ్మఒడి, ఇండస్ట్రియల్‌లో రిఫార్మ్స్ వ్యవసాయ రంగంలో రిఫార్మ్స్ తీసుకురావడంలో రైతు భరోసా కేంద్రాలను కూడా విజిట్ చేశారు. రైతు భరోసా ద్వారా ప్రతి

రైతుకు ₹13,500 ఇచ్చిన కార్యక్రమాలను పరిశీలించి వారి రాష్ట్రాలలో అమలుపరచాలని చూస్తున్నారని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. జాతీయ వృద్ధిరేటు కంటే మన రాష్ట్ర వృద్ధిరేటు 3.07శాతం పెరిగింది. అంటే మొత్తంగా జాతీయ స్థాయిలో వృద్ధిరేటు 10శాతం ఉంటే మన రాష్ట్రంలో 13శాతం పైగా పెరిగింది. గత మూడు సంవత్సరాలుగా ప్రోగ్రెస్ చూసుకోవచ్చు. కారణం మన ప్రభుత్వం తీసుకున్న చర్యలు. ధాన్యం ఉత్పత్తిలో, కొనుగోలులో, కోళ్ళ పరిశ్రమలో, పట్టు పరిశ్రమలో ఆక్వారంగంలో అనేక చర్యలు చేపట్టారు.

జాతీయ స్థాయిలో మన రాష్ట్ర వృద్ధిరేటు చాలా పెరిగిందనడంలో ఎటువంటి సందేహం లేదు. ఇది ఆన్ రికార్డ్ చెప్పిన అంశము. జార్జ్ వాషింగ్టన్ రైతుల గురించి ఏం చెప్పారంటే Agriculture is most healthful, helpful, more useful and noble employment of man అన్నాడు. సర్వతోముఖాభివృద్ధి జరగాలన్నా, ఒకరి సహాయం పొందాలన్నా, ఒక ఉపకారం చేయాలన్నా, ఇతరులకు అపకారం చేయకుండా ఉంటారు. రైతుల పదివేళ్ళు మట్టిలో పనిచేస్తేనే యావత్ ప్రజలందరి నోట్లోకి ఐదు వేళ్ళు వెళుతున్నాయి. అందుచేత రైతులను విస్మరించిన ప్రభుత్వాలైనా, పాలకులైనా సమాజంలో ఎప్పుడో ఒకప్పుడు కుప్పకూలిపోక తప్పదు. రైతే వెన్నెముక, రైతే రాజు అని గతంలో మాటలకే పరిమితం అయ్యింది, ఈరోజు చేతలలో చూపిస్తున్న విషయాన్ని ఈ సందర్భంగా చెప్పక తప్పదు. ఎందుకంటే వ్యవసాయం, పాడిపరిశ్రమ, గిట్టుబాటు ధర కల్పించడం వంటి చర్యల వల్ల వ్యవసాయం మీద ఆధారపడిన ఎన్నో కుటుంబాల జీవనోపాధి మెరుగుపడడం చాలా గొప్ప విశేషం. అది మన ప్రభుత్వం తీసుకున్న చర్య. అంతేకాదు, వ్యవసాయంలో సాయం ఉంది, అగ్రికల్చర్‌లో కల్చర్ ఉంది. కానీ వ్యవసాయానికి సాయం చేసే అవకాశం కానీ అగ్రికల్చర్ చేస్తున్న కల్టివేటర్‌కు కల్చర్ నేర్పే విధానం మన ప్రభుత్వంలోనే వచ్చింది. ఈరోజు దర్జాగా ఆర్‌బీకే సెంటర్లకు వెళ్లి ఆన్‌లైన్‌లో టీవీలలో వస్తుంటే చూస్తున్నారు. గతంలో అలాంటి విషయాల మీద అవగాహన ఉండేది కాదు. ఆర్‌బీకే సెంటర్లు ఉండడం వలన ప్రతి గ్రామంలో రైతులు క్లియర్‌గా అవగాహన చేసుకుంటున్నారు.

అధ్యక్షా, ఇలాంటి సందర్భంలో ఒకమాట చెప్పాలి. మన దేశంలో స్వతంత్రం రాని వ్యక్తి రైతు. తాను పండించిన పంటకు తను ధర చెప్పుకోలేక పోతున్నాడు. ఆ పరిస్థితి రాకూడదని నాణ్యమైన విత్తనాలు సరఫరా చేయాలని, ఆర్‌బీకే సెంటర్ల ద్వారా గిట్టుబాటు ధర కల్పించాలని ఆ గిట్టుబాటు ధర లేకపోతే ప్రభుత్వమే కొనుగోలు చేసి రైతుకు మేలు చేసే విధంగా విత్తనాలు కూడా ఎమ్ఆర్‌పీ రేటుకే ఇవ్వాలని అవసరమైతే అంతకంటే తక్కువ రేటుకు ఇచ్చి రైతుకు మేలు చేయాలనే సదుద్దేశంతో రైతాంగానికి మేలు చేయాలనే ఒకే ఒక్క సంకల్పంతో ఈ కార్యక్రమాలు చేస్తున్నారు. అందుకే ఈ 52నెలలలో వ్యవసాయరంగానికి ఇచ్చినది ₹1,70,403కోట్లు. అంటే ఇన్ని నిధులు కేటాయించడం రాష్ట్ర చరిత్రలో లిఖించదగిన అంశము. అంటే రైతు భరోసా ద్వారా, ఆర్‌బీకే సెంటర్ల ద్వారా నాణ్యమైన విత్తనాలు, ఉచిత పంట బీమా, సున్నా వడ్డీకే రుణాలు వంటి పథకాల ద్వారా వ్యవసాయ రంగానికి

₹1,70,403కోట్లు ఇచ్చిన ప్రభుత్వం దేశంలో కేవలం మన ఆంధ్రప్రదేశ్‌లోనే ఉందని సగర్వంగా చెప్పవచ్చు.

మ.1.10

అధ్యక్షా, మొత్తం వివరంగా చెబుతాను. కేవలం రైతు భరోసా పథకం ద్వారా రైతాంగానికి వ్యవసాయం చేసుకోమని అవకాశం కల్పించి ₹31,000కోట్ల బడ్జెట్ కేటాయించి, మూడు దఫాలుగా సంవత్సరానికి ₹13,500 చొప్పున రైతులకు ఇవ్వడం జరిగింది.

అధ్యక్షా, మన ప్రభుత్వం పరిపాలనలో కొత్త ఒరవడి తీసుకొచ్చి రైతులకు బ్రహ్మాండమైన సువర్ణావకాశం కల్పించడంతో. గ్రామాలలోని రైతులకు చాలా ధైర్యం వచ్చి తాను సన్నకారు రైతునని గర్వంగా చెప్పుకుంటున్నారు. రైతులకు సంవత్సరానికి ఏదో ఒక రూపంలో లక్ష రూపాయల నుండి రెండు లక్షల రూపాయల వరకు వస్తున్నాయి కాబట్టి మంచిదనుకుంటున్నారు. ఈ రోజు రైతులను చిన్న చూపు చూసే అవకాశం లేదు. రైతులకు గౌరవం ఇచ్చి నష్టం లేకుండా రైతులను ఇష్టంగా చూసుకున్నపుడే పాలకుల పట్ల గౌరవం, విధేయత వినమ్రత, ఆప్యాయత అభిమానం, అనురాగం ఉంటాయి. రైతుల చల్లని దీవెనలు ఉంటే పాలకులందరూ సంతోషంగా ఉంటారనే ఉద్దేశంతో గౌరవ ముఖ్యమంత్రి ఈ కార్యక్రమాలు చేపట్టడం జరిగింది.

అధ్యక్షా, ఈ సమాజంలో అనేక వ్యవస్థలు ఉన్నా దానికి సమగ్ర వ్యవస్థ ఏర్పాటుచేయాలని గ్రామ సచివాలయం పరిధిలో రైతు భరోసా కేంద్రాన్ని ఏర్పాటుచేసి రైతుల పక్షపాతిగా ఎన్నో కార్యక్రమాలు చేపట్టడంతో రైతులకు ఎంతో ఉపకారం, అన్నదాతలకు సహకారం, వ్యవసాయానికి మమకారం అందుకే రైతు భరోసా కేంద్రాలకు శ్రీకారం అని మన రాష్ట్రంలో ఏర్పాటు చేయడం జరిగిందని ఈ సందర్భంగా మీ అందరికీ తెలియజేస్తున్నాను. దేశంలో ఎక్కడా ఆర్‌బీకే సెంటర్లు లేవు, కేవలం మన రాష్ట్రంలోనే ఉన్నాయి. 2020 నుండి జీవోఎంఎస్ నం.37 ద్వారా 10,778 ఆర్‌బీకే సెంటర్లను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ ఆర్‌బీకే సెంటర్ల ద్వారా ఆధునిక వ్యవసాయ విజ్ఞానంతోబాటు కొత్త వ్యవసాయ విధానంలో పంటలను ఏవిధంగా వేయాలి, వివిధ సాధనాలను ఉపయోగించడం, పంటమార్పిడి ఏవిధంగా చేయాలనే అవగాహన గతంలో ఎక్కడ కూడా లేదు. ఈ రోజు పంటల పట్ల అవగాహన వచ్చింది కాబట్టే రైతులు విశ్వాసంతో ధైర్యంగా ముందుకు వెళ్తున్నారు. లేదంటే రైతులు పనికి ఆహార పథకానికి, జాతీయ ఉపాధి పథకం, పనులకు వెళ్లిపోదామని లేదా సరుగుడు తోటలు పెంచుకోవచ్చని అనుకునేవారు. మన ప్రభుత్వం వచ్చిన తరువాత జాతీయవృద్ధి కన్నా మన రాష్ట్ర వృద్ధి రేటు పెరిగింది. దానికి కారణం కేవలం మనం తీసుకువచ్చిన సంస్కరణలు. దీని వలన గ్రామస్థాయి నుండి పండించే పంటలను పారదర్శకంగా అమ్ముకునే విధంగా రేట్లను కూడా రైతు భరోసా కేంద్రాల వద్ద ప్రకటించడం జరిగింది. క్వాలిటీ విత్తనాలను అందిస్తున్నారు. ఇంతకుముందు విత్తనాలు, ఎరువులను కొనుగోలు చేయాలంటే ఏవి కొనాలో తెలియక బోలెడు డబ్బులు వృథా అయ్యేవి. ఇప్పుడు రైతులకు ఆ పరిస్థితి

లేదు. ఆరేబీకే సెంటర్ల ద్వారా విత్తనాలను, ఎరువులను ముందుగానే పరిశీలించి రైతుకు మేలు చేసే కార్యక్రమాల్ని చేపట్టడం జరిగింది. ప్రభుత్వం ₹2,448కోట్లు రైతు భరోసా కేంద్రాలకు ఖర్చు చేయడం జరిగింది.

జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో చూసినట్లయితే బిల్‌గేట్స్ కూడా మన రాష్ట్రానికి వచ్చిన పరిస్థితులు వచ్చాయి. బయటకు మాత్రం రైతే రాజని అందరూ చెప్పుకుంటారు గానీ రైతే రాజు, ఆ పేరు అయితే అందరికీ మోజు, ఆ రైతుకు ఉండదు ఫోజు ఆయన బ్రతుకే బూజు, ఏంటో తెలియదు ఈ రివాజు. అందుకే తెలుసుకోవాలనే ఉద్దేశంతో రైతుల కోసం తీక్షణమైన దృష్టిని కేంద్రీకరించారు. ఈ కార్యక్రమాలన్నీ కూడా మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరవాతే చేశారు. ఈ సంస్కరణల గురించి మనం ఎవరూ ముఖ్యమంత్రిగారికి చెప్పలేదు. గౌరవ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిగారు ప్రతిపక్ష నాయకుడిగా 3,648 కిలోమీటర్లు పాదయాత్ర చేసి సమాజంలోని పరిస్థితులను, స్థితిగతులను చూసి అయ్యో రైతులను చాలా చిన్న చూపు చూస్తున్నారు, వారిలోని ఆక్రందన, ఆవేదన చూసి నివేదికలు తెప్పించుకుని ఎట్టి పరిస్థితులలోనూ రైతులకు శాశ్వత పరిష్కారం చేయకపోతే పాలకులుగా వాళ్లకు ధర్మం చేసినట్లుగా కాదని భావించి అధికార బాధ్యతలను చేపట్టగానే 2020లోనే ఈ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. మన రాష్ట్ర సంరక్షకుడు నిజమైన కర్షకుడు, మనందరికీ అధ్యక్షుడైన వైఎస్ జగన్మోహన్‌రెడ్డిగారికి రైతాంగం తరఫు నుంచి మనం జయహో జగనన్న అని జేజేలు కొట్టవలసిందిగా మీ అందరినీ కోరుతున్నాను.

అధ్యక్షా, గతంలో తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడుగారు సారాయి గురించి ఆలోచించారు తప్ప రైతుల భూములను సారవంతం చేసి మేలు చేయాలని ఒక్క మంచి ఆలోచన కూడా చేయలేని పరిస్థితి కాబట్టే ఆయన బతుకు బజారుపాలై ఈరోజు ఎక్కడ ఉన్నాడో అందరికీ తెలుసు. రైతులకు అన్యాయం చేసినా, అన్నదాతలకు ఎప్పుడైనా అడ్డుతగిలినవాడు బతికి బట్ట కట్టడు అనడానికి ఆయనే ఒక ఉదాహరణ అని చెప్పవచ్చు. ఈ పరిస్థితులన్నీ ఎలా వచ్చాయి అనుకుంటే మొదటి నుంచి ఒక విజన్, రీజన్‌తో సమాజం గురించి తెలుసుకునే పరిస్థితి లేదు. ఎప్పుడూ కుళ్లు రాజకీయాలు, ఓట్ల రాజకీయాలు చేయడం, అబద్ధాలు చెప్పడం, అబద్ధపు రాజకీయాలు చేయడం, అబద్ధాన్ని పదిసార్లు చెప్పితే నిజమే అనుకుని గడిచిపోయిన పరిస్థితులను చూశాం. వ్యవసాయానికి అనుబంధంగా ఎంతో అద్భుతమైన పంట మార్పు, నేర్పు, పంట కూర్పు, మేలు మలుపు వచ్చిందంటే కేవలం మన ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాల వలనే అని తెలియజేస్తున్నాను. మన ప్రభుత్వం రైతులకు సంవత్సరానికి ₹13,500 ఆర్థిక చేయూతను అందించడంలో రైతు భరోసా కేంద్రాల ద్వారా మేలైన కార్యక్రమాలు జరిగాయి కాబట్టే వ్యవసాయరంగంలో పురోగతిని సాధించి రైతుల జీవనప్రమాణాలను మెరుగుపరిచే విధంగా మన ప్రభుత్వం తీసుకున్న చర్యలను సమర్థిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కాకాణి గోవర్ధనరెడ్డి (SRI KAKANI GOVARDHANAREDDY): అధ్యక్షా, ఈ రోజు శాసనసభలో వ్యవసాయరంగం పురోగతి-ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల విషయంపై లఘు చర్చ చేపట్టిన సందర్భంగా రైతుల సంక్షేమం కోసం, వ్యవసాయరంగ అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిగారి ఆధ్వర్యంలో తీసుకున్న అనేక చర్యల గురించి ఈ సభ ద్వారా గౌరవ సభ్యులకు రాష్ట్ర ప్రజానీకానికి, రైతాంగానికి తెలియజేప్పే అవకాశం కల్పించిన తమరికి, గౌరవ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిగారికి నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను.

అధ్యక్షా, సాధారణంగా చాలా మంది చాలా రకాలుగా రైతుల గురించి సంబోధించడం, రకరకాలైన కార్యక్రమాలు చేస్తున్నామని మాట్లాడడం ఆనవాయితీగా ఉంది. ప్రస్తుత ప్రభుత్వాన్ని చూసి ఒక్కసారి ప్రతిఒక్కరూ ఆత్మపరిశీలన చేసుకుంటే ఎంతో చిత్తశుద్ధితో రైతాంగం పట్ల అండగా నిలిచిందని చెప్పడానికి అనేక రకాలైన ఉదాహరణలు ఉన్నాయి. అందులో భాగంగా ఈ రోజు రైతుల సంక్షేమమే రాష్ట్ర సౌభాగ్యమని నమ్మి రైతులు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని ముఖ్యమంత్రిగారు ఆచరించే పరిస్థితులలో ఉన్నాం. దుక్కి దున్నడం నుంచి దిగుబడి వరకు, విత్తనం నుండి విక్రయం వరకు రైతులకు అవసరమైన అన్ని అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను మన ప్రభుత్వం చేపట్టడం జరిగిందని తమరి ద్వారా తెలియజేస్తున్నాను. ఒక మాటలో చెప్పాలంటే ఈరోజు దేశంలోనే మన రాష్ట్రం వ్యవసాయరంగంలో అగ్రపథంలోకి దూసుకువెళ్లడం, వ్యవసాయ అనుబంధ రంగాలలో జాతీయ వృద్ధిరేటు కన్నా గణనీయమైన వృద్ధిరేటును దాటి అధికంగా నమోదు చేయగలిగే పరిస్థితిని తీసుకువచ్చామంటే మన రాష్ట్ర ముఖ్యమంత్రిగారు తీసుకున్న నిర్ణయాలు సత్ఫలితాలను ఇస్తున్నాయని చెప్పడానికి ఉదాహరణ అని మీ అందరికి తెలియజేస్తున్నాను.

మ.1.20

అధ్యక్షా, 2021-22లో జాతీయస్థాయిలో వృద్ధి 10 శాతం ఉంటే రాష్ట్రస్థాయిలో 13.07 శాతం సాధించాం. 2022-23లో 11.20శాతం ఉంటే ఈరోజున్న రేట్ల ప్రకారం వృద్ధి రేటు 13.18శాతం నమోదైంది. 52 నెలల కాలంలో వ్యవసాయ అనుబంధ రంగాల్లో అనేక రకాలైన సంక్షేమ కార్యక్రమాల ద్వారా రైతులకు తోడుగా నిలవడానికి ఈ ప్రభుత్వం ₹1,70,463కోట్లు ఖర్చు చేసిందని గుర్తు చేస్తున్నాను. అనేక సంక్షేమ కార్యక్రమాల గురించి గర్వంగా చెప్పవచ్చు. ముఖ్యమంత్రి గారి ఆధ్వర్యంలో వ్యవసాయరంగంలో ఆచరిస్తున్న అనేక కార్యక్రమాలు ఈ దేశంలోని ఇతర రాష్ట్రాలు అనుసరించే పరిస్థితి, ఈ రాష్ట్రం దేశానికే మార్గదర్శకంగా నిలిచే పరిస్థితిని తీసుకురాగలిగాం. వై.ఎస్.ఆర్. రైతు భరోసా, పి.ఎమ్.కిసాన్ పథకం కింద దాదాపు ₹31,005 కోట్లు ఇచ్చాం. రైతు భరోసాని ముఖ్యమంత్రి గారు ఎన్నికలకు ముందు చెప్పారు కాబట్టి దానికి సంబంధించిన సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామనే కోణంలోనే కాకుండా, పేద రైతులకు వ్యవసాయ సీజన్ ప్రారంభం కాగానే ఏమి చేయాలో దిక్కుతోచని పరిస్థితి ఉంటుంది. ఆర్థిక పరిస్థితి బాగలేని కుటుంబాలు వ్యవసాయానికి దూరంగా ఉండే పరిస్థితి.

లేదంటే అధిక వడ్డీతో రుణం తెచ్చుకోవడం, అది భారంగా మారడం లేకపోతే వారి బంగారు నగలు తాకట్టుపెట్టి నగలు కూడా కోల్పేయే పరిస్థితి ఉంటే ముఖ్యమంత్రిగారు తీసుకున్న రైతు భరోసా కార్యక్రమం ద్వారా ప్రతి రైతు కుటుంబానికి వ్యవసాయ సీజన్‌కన్నా ముందే ముఖ్యమంత్రిగారు బటన్ నొక్కడం, రైతుల ఖాతాల్లో డబ్బులు జమ కావడం వలన రైతులు మనకు జగనన్న ఉన్నాడు కాబట్టి నేరుగా మనం వ్యవసాయ పనులకు వెళ్లవచ్చనే నమ్మకం, భరోసా కల్పించిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిగారికి దక్కుతుంది. అందుకనే ₹31,005 కోట్లు ఇచ్చాం.

అధ్యక్షా, ఎన్నికలకు ముందు ₹12,500 చొప్పున నాలుగు విడతల్లో ₹50వేలు ఒక్కొక్క రైతు కుటుంబానికి ఇస్తామని చెప్పాం. ప్రజలు నమ్మారు, విశ్వసించారు. ₹12,500 చొప్పున నాలుగు విడతల్లో ₹50వేలు వస్తాయని జగన్మోహన్‌రెడ్డిగారికి అనుకూలంగా ఓట్లు వేసి శాసనసభ్యులందర్నీ గెలిపించి ఈ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకువచ్చారు. కానీ ముఖ్యమంత్రి గారు ₹12,500 చొప్పున నాలుగు విడతల్లో ₹50వేలు ఇస్తానని చెప్పాను, నా హామీకి కట్టుబడే కదా వీళ్లందరూ నాకు ఓట్లేసింది కాబట్టి అంతవరకే ఇస్తే సరిపోతుందనే ఆలోచన చేయలేదు. సాధారణంగా ఏ వ్యక్తి అయినా చెప్పిన మాట నిలబెట్టుకోవడానికే కష్టపడతాడు. చెప్పిన మాట నిలబెట్టుకోడానికే అనేకరకాలైన తంటాలు పడతాడు. కానీ రైతులకు ₹12,500 కాకుండా అదనంగా మరో వెయ్యి రూపాయలు ఇస్తే బాగుంటుందని, ₹13,500కి పెంచి నాలుగు విడతలను ఐదు విడతలకు పెంచి ₹67,500 ఒక్కో రైతు కుటుంబానికి ఇస్తున్నారు. సున్నావడ్డీ రుణాల కోసం ₹1,442 కోట్లు సీజన్ అయిపోయిన వెంటనే ముఖ్యమంత్రిగారు బటన్ నొక్కితే డీబీటీ విధానంలో నేరుగా వాళ్ల ఖాతాల్లో డబ్బులు జమ అవుతున్నాయి. గతంలో మాదిరిగా సంవత్సరాల తరబడి బకాయిలు పెండింగ్ పెట్టడం, తరవాత ఇవ్వకుండా వెళ్లిపోవడం చేయలేదు. సున్నావడ్డీ పంట రుణాలకు సంబంధించి గత ప్రభుత్వం దాదాపు ₹785కోట్లు రైతులకు బకాయిలు పెట్టి వెళ్లిపోయిందని గుర్తు చేస్తున్నాను.

అధ్యక్షా, ఉచిత పంటల బీమాకు సంబంధించి ఈ దేశంలో ఎక్కడా లేనివిధంగా ఒక వంతు ప్రీమియం రైతు భరిస్తే, ఒక వంతు ప్రీమియం రాష్ట్ర ప్రభుత్వం భరిస్తే ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన కింద ఒక వంతు కేంద్ర ప్రభుత్వం భరిస్తుంది. కానీ జగన్మోహన్‌రెడ్డిగారు ముఖ్యమంత్రి అయిన వెంటనే రైతులందర్నీ ఇన్సూరెన్స్ కవర్‌లోకి తీసుకుని రావాలి, రైతాంగాన్ని ఆదుకోవాలనే ఆలోచన చేసి రైతులకు ఏదైతే ప్రీమియం కట్టాలనుకున్నామో ఆరోజు మన దగ్గర డేటాబేస్ లేదు, రైతు భరోసా కేంద్రాలు లేవు కాబట్టి ఒక్క రూపాయి ప్రీమియం చెల్లిస్తే రైతులందరూ ఆ డేటాబేస్‌లోకి వస్తే రైతులు చెల్లించాల్సిన ప్రీమియం మొత్తం వాటా రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తుందని చెప్పి రైతుల వాటా, రాష్ట్ర ప్రభుత్వ వాటా భరించింది. రైతు భరోసాలో ఈ-క్రాప్ మొదలుపెట్టిన వెంటనే ఒక్క రూపాయి కూడా రైతుల దగ్గరి నుంచి వసూలు చేయవలసిన అవసరం లేకుండా ఈ-క్రాప్ నమోదు ఆధారంగా రైతులకు సంబంధించిన ప్రీమియం, రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన ప్రీమియం చెల్లిస్తున్న నేపథ్యంలో యూనివర్సలైజేషన్‌కి వెళ్లాలనే ముఖ్యమంత్రి గారి ఆలోచనకు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనలో

కొద్దిపాటి అడ్డంకులు ఏర్పడితే రైతు క్షేమం ముఖ్యం తప్ప కేంద్ర ప్రభుత్వం నుంచి ఇచ్చే నిధులు ముఖ్యం కాదనే ఆలోచన చేసి యూనివర్సలైజేషన్ కవరేజీ కింద రావడం లేదని చెప్పి కేంద్ర ప్రభుత్వ వాటా, రాష్ట్ర ప్రభుత్వ వాటా, రైతుల వాటా నూరు శాతం భరించి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనలో నుంచి బయటకు వచ్చిన ఏకైక రాష్ట్రం మన ఆంధ్ర రాష్ట్రమని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను.

అధ్యక్షా, తర్వాత కేంద్ర ప్రభుత్వం, మిగతా ప్రభుత్వాలన్నీ వచ్చిన తర్వాత యూనివర్సల్ కవరేజీ అవసరమవుతుందని రూపాయి కూడా ప్రీమియం చెల్లించే అవసరం లేకుండా రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత తీసుకున్నది. దానికి సంబంధించిన ప్రతి ఎకరా నోటిఫైడ్ పంటకు బీమా వర్తించే చర్యలు చేపట్టాం. దాని ద్వారా మిగతా రాష్ట్రాలు కూడా ఆంధ్ర రాష్ట్రం అనుసరిస్తున్న విధానాలను మేమూ అవలంబిస్తామని చెప్పిన మీదట కేంద్ర మంత్రి గారు ముఖ్యమంత్రి గారితో మాట్లాడి మీ విధానాలకు అనుగుణంగా మార్పులు తీసుకుని వస్తాం, మీరు మరలా ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనలో చేరండి అని కోరిన మీదట మరలా ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనలో రాష్ట్ర రైతాంగం ప్రయోజనాలను కాపాడుకుంటూ దాంట్లో భాగస్వాములమయ్యామని మీ అందరికీ తెలియచేస్తున్నాను. ఈ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఉచిత పంటల బీమా ద్వారా ₹7,802 కోట్లు రైతాంగానికి ఇచ్చి అనేకరకాలుగా ఆదుకోవడం జరిగిందని గుర్తు చేస్తున్నాను.

అధ్యక్షా, ఇన్‌పుట్ సబ్సిడీకి సంబంధించి ఎప్పుడైనా, ఏదైనా నష్టం జరిగినా గత ప్రభుత్వంలో ఎప్పుడూ సబ్సిడీ సకాలంలో ఇచ్చిన పరిస్థితి లేదు. బకాయిలు పెట్టి వెళ్లిపోయిన పరిస్థితి. రైతులు మాకు ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వండి అని అనేక సందర్భాల్లో రోడ్డెక్కి ధర్నాలు చేసిన పరిస్థితి. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిగారు తీసుకున్న ఒక అసాధారణమైన నిర్ణయంతో ఇన్‌పుట్ సబ్సిడీ కింద ₹1976.44 లక్షలు ఇచ్చామో ఏ సీజన్‌లో నష్టం జరిగితే ఆ సీజన్ ముగిసేలోపే రైతుల ఖాతాల్లో ఇన్‌పుట్ సబ్సిడీ జమచేసే నూతన ఒరవడికి దారితీసిందని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. మద్దతు ధరతో ధాన్యం కొనుగోలుకు ₹58,855కోట్లు ఖర్చు పెట్టాం. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన పంటలే కాకుండా రైతులను ఆదుకోవాలి, కేవలం కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన పంటలకే పరిమితం కాకూడదు, కనీస మద్దతు ధర మిగతా పంటలకు కూడా ఇవ్వాలని ఆలోచించి ఏ పంటలైతే రైతాంగం ఎక్కువగా సాగు చేస్తున్నారో వాటిమీద దృష్టి పెడుతున్నాం. అరటి, పసుపు, ఉల్లిపాయలు, చిల్లీస్, స్వీట్ ఆరెంజ్ లాంటి పంటలన్నింటికీ కనీస మద్దతు ధర తీసుకొని వచ్చిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి గారిదని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. మద్దతు ధరకు సంబంధించి కొనుగోలులో ₹58,855 కోట్లు, ఇతర పంటల కొనుగోలుకు సంబంధించి ₹7,751 కోట్లు ఇచ్చాం. శెనగ రైతులకు బోనస్ కింద ₹300 కోట్లు అందజేశామని తెలియచేస్తున్నాను.

అధ్యక్షా, వై.ఎస్.ఆర్.యంత్రసేవా పథకాన్ని ₹1,052 కోట్లతో ఆర్‌బీకేలకు అనుసంధానం చేసి కొంత మంది వ్యక్తులకు మాత్రమే ఈ కార్యక్రమాన్ని పరిమితం చేద్దామనే ఆలోచన చేయకుండా రైతుల

గ్రూపులను ఏర్పాటు చేసి వై.ఎస్.ఆర్.రైతు భరోసా కేంద్రాలకు అందజేసి, వై.ఎస్.ఆర్.యంత్రసేవలో సభ్యులకు ఒక యాప్ తయారుచేసి ఆ మండలంలో ఎక్కడైనా 15 రోజులు ముందుగా మాకు సంబంధించిన యంత్రసేవా పరికరాలను అందించండి అని అడిగినవారికి అందించే విధంగా చర్యలు తీసుకున్నాం. అధ్యక్షా, నేను ప్రతిపక్షంలో శాసనసభ్యుడిగా ఉన్నప్పుడు ప్రత్యక్ష సాక్షిని. ఆరోజు నా నియోజకవర్గానికి చెందిన వ్యక్తే తెలుగుదేశం ప్రభుత్వంలో వ్యవసాయశాఖ మంత్రిగా పని చేశారు. ఆరోజు ఏమి చేసేవాళ్లంటే ఎవరైతే వై.ఎస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ నుంచి తెలుగుదేశం పార్టీలోకి చేరడానికి వస్తారో వాళ్లకు కండువా వేసి వాళ్లకు ట్రాక్టర్ ఇచ్చేవారు. నిజమైన అర్హత కలిగిన రైతులకు ఇవ్వలేదు. బహిరంగ మార్కెట్‌లో ఆరోజు ట్రాక్టర్ విలువ ₹5 లక్షలకు బేరమాడి రైతు తీసుకునే పరిస్థితి ఉంటే రైతుకు అటువంటి స్వేచ్ఛ, స్వతంత్రం లేకుండా మేము ₹6 లక్షల ధరను నిర్ణయించాం. మీరు ₹6 లక్షల ధరకు తీసుకోవాలని నిర్ణయించి ఏ ట్రాక్టర్, ఏ డీలర్ దగ్గర, ఏ మోడల్, ఎంత ధరకు తీసుకోవాలో ప్రభుత్వం నిర్ణయించింది. ₹5 లక్షలు బహిరంగ మార్కెట్‌లో విలువ చేసే ట్రాక్టర్‌ని ₹6 లక్షలకు రైతులకు అంటగట్టి ₹1,50,000కి సబ్సిడీ అని ₹4.50 లక్షలు రైతుల దగ్గర కట్టించుకుని ₹50వేలు రైతులకు ఇచ్చి ₹1లక్ష రైతుల నుంచి దోచుకున్నది గత తెలుగుదేశం ప్రభుత్వమని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను.

మ.1.30

అధ్యక్షా, మేము ఈ రోజు ముఖ్యమంత్రిగారి ఆధ్వర్యంలో వైఎస్సార్ యంత్రసేవకు సంబంధించి దాదాపు ₹1,052కోట్ల విలువైన పరికరాలు ఇచ్చాము. రైతుల గ్రూపులకే స్వేచ్ఛనిచ్చాము. ఏ మోడల్ సెలక్ట్ చేసుకుంటారో చెప్పమని రైతులను అడిగాము. 175 మోడల్స్‌ను రైతులు సెలక్ట్ చేసుకుని మార్జిన్ మనీ కింద పది శాతం చెల్లించగా, 50శాతం ఆప్కాబ్, ఇతర బ్యాంకులు లోన్ ఇచ్చాయి. మిగిలిన 40 శాతం మధ్యదళారీలు లేకుండా ముఖ్యమంత్రిగారు జెండా ఊపి బటన్ నొక్కారు. వెంటనే ఆ 40 శాతం రైతుల ఖాతాలో జమ అయ్యాయి. ఇంత పారదర్శకమైన విధానాన్ని తీసుకువచ్చాము.

అధ్యక్షా, ఉచిత విద్యుత్‌కు సంబంధించి చాలామంది మాట్లాడారు. చంద్రబాబునాయుడు గారు కూడా మీటర్లు బిగించండి చూస్తాను అన్నారు. ఏ వ్యక్తి ఈ రాష్ట్రంలో ఉచిత విద్యుత్‌ను ఇవ్వలేమన్నారో, ఏ వ్యక్తి అయితే రాష్ట్రంలో కరపత్రాలు పంపిణీ చేశారో, పగటి పూట 9 గంటలు విద్యుత్ ఇస్తామన్నారో, రైతుల మీద కేసులు పెట్టించి, విద్యుత్ ఛార్జీలు పెరిగితే బషీర్‌బాగ్‌లో రైతులపై కాల్పులు జరిపించి చంపారో, ఆ వ్యక్తే మొసలి కన్నీరు కారుస్తూ, తగుదునమ్మా అంటూ రైతు విధానాల గురించి మాట్లాడుతున్నారు. ఒక్కసారి చంద్రబాబునాయుడుగారు ఉచిత విద్యుత్ గురించి మాట్లాడే ముందు ఆలోచించాలి. ఆయన చేసిన ఘనకార్యమేమంటే దాదాపు 9 గంటలు ఉచిత విద్యుత్‌ను అందిస్తామని ఎగనామంపెట్టి ₹20,000 కోట్లు డిస్కంలకు అప్పు పెట్టి ₹9,000కోట్లు రైతులకు సంబంధించిన సొమ్ము ఇవ్వని ఆ వ్యక్తి ఈనాడు రైతు సంక్షేమం, రైతులకు ఉచిత విద్యుత్తు గురించి మాట్లాడుతున్నారంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉంది. పగటిపూట ఉచిత విద్యుత్ కోసం

₹42,966కోట్లు ఖర్చుచేయడమే కాకుండా ఆక్వా రైతులకు విద్యుత్ సబ్సిడీ కోసం ఈనాడు ₹3,093కోట్లు ఖర్చుచేయడమైంది. బిందుసేద్యం కొరకు స్ప్రింక్లర్లు, డ్రిప్స్‌కు ₹2,639కోట్లు ఇచ్చాము. ఆయిల్‌పాం సబ్సిడీకి ₹172కోట్లు, విత్తన సబ్సిడీ కింద ₹1219.62కోట్లు మాత్రమే కాకుండా గత ప్రభుత్వం ఇవ్వవలసిన విత్తన బకాయిలు, కరెంటు బకాయిలు, ధాన్యం సేకరణకు సంబంధించిన బకాయిలు, ₹10,189కోట్లు జగన్మోహన్‌రెడ్డి గారు గత ప్రభుత్వ పాపప్రక్షాళన కోసం నిధులు కేటాయించారు.

అధ్యక్షా, అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకే పరిమితం కాకూడదని, వ్యవస్థలో మార్పు తీసుకురావాలనే ఉద్దేశంతో, రైతాంగానికి చేరువగా సేవలనందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం 10,770 రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటుచేసింది. ఆర్‌బీకేలు ఈ రాష్ట్రానికో, దేశానికో పరిమితం కాకుండా అంతర్జాతీయస్థాయిలో కీర్తిప్రతిష్టలను ఆర్జిస్తున్నాయంటే ముఖ్యమంత్రిగారు తీసుకుంటున్న నిర్ణయాలను ప్రపంచదేశాలు కూడా ప్రశంసించే పరిస్థితి ఉన్నదని మనం అర్థం చేసుకోవచ్చు. కేరళం, తమిళనాడు, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, గుజరాత్ రాష్ట్రాల ప్రతినిధులు నీతి ఆయోగ్ ఛైర్మన్, సభ్యులు, జర్మనీ, ఇథియోపియా దేశాల ప్రతినిధులు జాతీయ, అంతర్జాతీయ స్థాయి ప్రతినిధులు వచ్చి ఆర్‌బీకేలను పరిశీలించి ప్రశంసించి వెడుతున్నారు. విత్తనాలు, నాణ్యమైన ఉత్పాదకాలు ఇవ్వాలనే ఆలోచనతో, రైతుల సామర్థ్యం పెంచాలని, విజ్ఞాన ప్రచారానికి, పంట ఉత్పత్తుల కొనుగోలుకు సంబంధించి అన్ని సేవలను ఒకే గొడుగు కిందకు తీసుకురావాలనే ఉద్దేశంతో అవసరమైన పంట సీజన్‌కంటే ముందుగానే గ్రామాలలోని రైతులకు నేరుగా అవసరమైన వ్యవసాయ ఉత్పాదకాలతోబాటు ఎరువులు కూడా ఆర్‌బీకేలలో ఏర్పాటు చేశాము. రైతులు మైళ్ల దూరం వెళ్లి కొనుగోలు చేయాల్సిన అవసరం రాకుండా రవాణా ఖర్చు లేకుండా నాణ్యతా పరీక్షలు నిర్వహించి రైతు ఉత్పాదకాలను ఆర్‌బీకేల ద్వారా అందిస్తున్నాము. రైతులు ఇష్టపడే బ్రాండ్స్ ఇస్తున్నాము. గతంలో ఎరువులు కొనాలంటే, దానితోబాటు మరో ఫెర్టిలైజర్ కొనాలనేది లేకుండా రైతు ఏ ఎరువు కావాలంటే దానిని బుక్ చేస్తున్నాం, ఎంఆర్‌పీ కన్నా తక్కువ రేటుకి పంపిణీ చేస్తున్నాం. మార్కెట్ ధరల స్థిరీకరణ నిధి రైతులకు ఎంతో మేలు చేకూరుస్తున్నది. అనధికార నిల్వలు ఉన్నా, ఎరువులు దొరకవు అనే భయాందోళనలు లేకుండా ఎక్కడంటే అక్కడ నిల్వ చేసుకుని రైతులు ప్యానిక్‌గా మారే పరిస్థితి లేకుండా రైతుల ఇంటివద్దకే సరసమైన ధరలకు రైతులు కోరుకున్న బ్రాండ్స్ సరఫరా చేసే పరిస్థితిని రాష్ట్రంలో తీసుకువచ్చామని సభ్యులకు తమద్వారా తెలియచేస్తున్నాను.

అధ్యక్షా, ఏపి మార్క్‌ఫెడ్‌ను నోడల్ వ్యవస్థగా పెట్టాం. దాదాపు 1.50లక్షల టన్నుల ఎరువులు బఫర్‌లో ఉంచాం. గతంలో ఎరువుల కొరత చూశాం. వాటి కోసం రైతులు కొట్లాట, గందరగోళ పరిస్థితులు ఉండేవి. ఇప్పుడు అటువంటి పరిస్థితులు లేకుండా వాటిని ఆర్‌బీకేలకు తరలించి వాటి ద్వారా రైతులకు సజావుగా, సాఫీగా ఎరువులనందిస్తున్నాము. ఈ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు, చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల కారణంగా రాష్ట్రంలో ఆహారోత్పత్తిలో ఎన్నడూ లేనంత

ప్రగతిని సాధించాము. 2019-20లో జగన్మోహన్‌రెడ్డిగారు ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన సంవత్సరంలోనే 175లక్షల మెట్రిక్ టన్నుల ఆహార ధాన్యాల ఉత్పత్తిని సాధించి దశాబ్ద కాలంలోనే అత్యధిక ఉత్పత్తిని నమోదుచేసిన రాష్ట్రంగా ఉన్నాము. 2022-23లో ప్రకృతి సహకరించడం, రైతు అనుకూల విధానాల కారణంగా 168.49లక్షల మెట్రిక్ టన్నుల ఆహారధాన్యాల ఉత్పత్తిని సాధించాము. 2020-21లో, 2021-22 పంట కాలాలలో తుపానులు, పంట నష్టం ఉన్నా కొంతమేర పంట దెబ్బతిన్నప్పటికీ 156లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తిని నమోదు చేయడమైంది. పాలకుడు మంచివాడైతే ప్రకృతి కరుణిస్తుంది. అందుకే విస్తారంగా వర్షాలు పడ్డాయి. అందుకే 15 రోజులు ముందుగానే సాగునీరు అందించాం. రైతాంగం ఎక్కడా ఏ ఇబ్బందులు లేకుండా పంటలు పండించుకోగలిగారు. రాష్ట్రంలో రికార్డు స్థాయిలో సగటున 14లక్షల టన్నుల ఉత్పత్తి పెరిగింది.

అధ్యక్షా, ఆర్‌బీకేల ద్వారా ₹13,500లను ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ కౌలు రైతులు, దేవదాయ భూములు, అటవీ భూములు సాగుచేసుకునేవారికి పి.ఎం.కిసాన్ పథకంతో సంబంధం లేకుండానే పూర్తిగా రాష్ట్రప్రభుత్వమే భరించి రైతులకు అందిస్తోంది. 2014-19 మధ్యకాలంలో ₹2,440కోట్ల ఆర్థిక సహాయాన్ని ఆనాటి ప్రభుత్వం లబ్ధిదారులకు అందించింది. అన్నదాతా సుఖీభవ, పి.ఎం.కిసాన్ పేరుతో ఐదు సంవత్సరాల కాలంలో ఆ ప్రభుత్వం ఇచ్చింది కేవలం ₹2,440కోట్లు కాగా, ఈ ప్రభుత్వం 2019 నుండి ఇప్పటివరకు ₹31,005కోట్లు ఇచ్చిందని మనవిచేస్తున్నాను. గత ప్రభుత్వం అన్నదాతా సుఖీభవ అని పెట్టిన స్కీము కాస్తా చంద్రబాబు సుఖీభవ స్కాము అయిందని రైతులందరూ అనుకునే పరిస్థితి వచ్చింది.

అధ్యక్షా, వైఎస్సార్ ఉచిత పంటల బీమా పథకం విషయమై ఈ-క్రాప్‌లో నమోదు చేస్తే చాలు, నేరుగా వారు ప్రీమియం కూడా కట్టవలసిన అవసరం లేకుండా పారదర్శకంగా వారి ఖాతాలలో జమ చేయడమవుతుంది. రైతుల రుణాల విషయంలో కూడా అండగా నిలిచాము. అందుకొరకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక ద్వారా కౌలురైతులకు పంట రుణాలపై గతంలో ఎన్నడూ లేని విధంగా మేము చర్యలు చేపట్టాము.

అధ్యక్షా, ఈ మధ్య పచ్చ మీడియా ఏవేవో చెబుతున్నది. అది చూస్తే నాకు ఒకటి అనిపించింది. ముఖ్యమంత్రిగా జగన్మోహన్‌రెడ్డిగారు వచ్చారు. వర్షాలు విస్తారంగా పడుతున్నాయి. చంద్రబాబునాయుడు ఉంటే వర్షాలు పడవు. రాజశేఖర్ రెడ్డి గారు, జగన్మోహన్‌రెడ్డిగారు ఉంటేనే రాష్ట్రంలో వర్షాలు పడతాయని మనం మాట్లాడుకోవడం కాదు, రైతులు నిర్ధారణకు వచ్చారు. ఏదో ఒక విధంగా లేనిదానిని సృష్టించి రాయాలని పచ్చ మీడియా అనుకుంటే భగవంతుడు మావైపే ఉన్నాడు. సగటున 17శాతం తక్కువ వర్షపాతం ఉన్నా ఈరోజు తక్కువగా ఉన్న కొన్ని ప్రాంతాలలో కూడా వర్షాలు పడినందువల్ల ఆ సమస్య కూడా లేకుండా పోయింది. 2014-19వరకు చాలా మండలాలను కరవు

మండలాలుగా ప్రకటించారు. ఈ ప్రభుత్వం వచ్చిన తరవాత ఒక్క కరవు మండలం కూడా ప్రకటించాల్సిన అవసరం రాలేదు. దీనిని రైతులు గమనిస్తున్నారు.

మ.1.40

అధ్యక్షా, 2014-15కు సంబంధించి గత ప్రభుత్వ హయాంలో 238కరవు మండలాలు, 2015-16లో 359కరవు మండలాలు, 2016-17లో 301కరవు మండలాలు, 2017-18లో 121కరవు మండలాలు, 2018-19లో 604కరవు మండలాలుగా ఆనాటి ప్రభుత్వం ప్రకటించింది. గత ప్రభుత్వ హయాంలో మొత్తంగా 1,643కరవు మండలాలుగా ప్రకటించిన ఘనత చంద్రబాబు నాయుడుగారికే దక్కిందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. కానీ జగన్మోహన్ రెడ్డిగారి హయాంలో గత నాలుగేళ్లుగా కరవు మండలాలుగా ప్రకటించాల్సిన అవసరం లేనందున ప్రజలందరూ అనుకుంటున్న మాట ఇటువంటి ముఖ్యమంత్రి, పరిపాలన మున్ముందు కూడా కొనసాగితే ప్రభుత్వం నిర్వహిస్తోన్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతో పాటు ప్రకృతి, వరుణదేవుడు కూడా కరుణిస్తున్నాడు కాబట్టి రైతులకు సకాలంలో వర్షాలుపడి పంటలు పండించుకునే అవకాశం ఉంటుందనే భావన, నమ్మకం, విశ్వాసంతో రైతులు ఉన్నారనే విషయాన్ని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. అందుకే సదుద్దేశంతో ప్రజాపరిపాలన సాగించే జగన్మోహన్ రెడ్డిగారి ప్రభుత్వంలో రాష్ట్రంలో ఎక్కడా కరవుఛాయలు లేవనే విషయాన్ని అందరం ప్రత్యేకంగా గుర్తించాల్సిన అవసరముంది.

అదే విధంగా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు కూడా రైతాంగానికి దోహదపడుతున్నాయి. వైఎస్సార్ రైతు యంత్ర సేవ క్రింద రాష్ట్రంలో 6,362ట్రాక్టర్లు రైతులకిచ్చాం, 492 హార్వెస్టర్లు ఇచ్చాం, 31,356ఇతర యంత్ర పనిముట్లను కూడా రైతులకు అందించాం. అదే విధంగా కిసాన్ డ్రోన్లు తీసుకురావాలని కూడా ముఖ్యమంత్రిగారు భావిస్తున్నారు. ఆధునిక సాంకేతికతతో కూడిన కిసాన్ డ్రోన్లను రైతాంగానికి కిసాన్ డ్రోన్ సేవా కేంద్రాల ద్వారా ప్రభుత్వం ఏర్పాటుచేయబోతోంది. అందుకు అర్హత కల్గిన రైతులకు, గ్రామీణ నిరుద్యోగ యువతకు డ్రోన్ పైలెటింగ్ మీద ప్రభుత్వం ఉచితంగా శిక్షణ ఇచ్చే పరిస్థితి ఏర్పడిందని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను.

అధ్యక్షా, ఈ-క్రాప్ బుకింగ్ విధానం కూడా రైతులకు ఎంతగానో ఉపయోగపడుతోంది. ఈరోజు ఈ-క్రాప్ డిజిటల్ పద్ధతిలో నమోదు చేస్తున్నాం. ఈ-క్రాప్ ద్వారా వివరాలన్నీ సామాజిక తనిఖీ కోసం రైతు భరోసా కేంద్రాల్లో ఉంచడం, గ్రామసభ నిర్వహించి అత్యంత పారదర్శకంగా ఈ-క్రాప్ బుకింగ్ జరుగుతోంది. ఈ-క్రాప్ బుకింగ్ ఆధారంగానే ఉచిత పంటల బీమా, ఇన్‌పుట్ సబ్సిడీ, సున్నా వడ్డీ పంట రుణాలతో బాటు పౌరసరఫరాల శాఖకు ఏపీ మార్క్‌ఫెడ్ ద్వారా కనీస మద్దతు ధరకు వ్యవసాయ ఉత్పత్తుల సేకరణ జరుగుతోంది. ఈ-క్రాప్ డేటా బేస్‌ద్వారా ప్రభుత్వం పారదర్శకంగా రైతాంగానికి ఉచిత సేవలనందిస్తోంది. ఈ-క్రాప్‌కు సంబంధించి ఎక్కడా అవకతవకలకు తావు ఉండకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం జియో ఫెన్సింగ్‌ద్వారా కార్యక్రమం చేపట్టాం.

అధ్యక్షా, జాతీయ స్థాయిలో వ్యవసాయరంగానికి సంబంధించి ఒక సమావేశం కర్ణాటక రాష్ట్ర రాజధాని బెంగళూరులో ఇటీవలే జరిగింది. కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి నరేంద్రసింగ్ తోమర్ గారు ఆ సదస్సులో ప్రధానంగా నాలుగు అంశాలు ప్రస్తావించారు. ఆ సదస్సుకు రాష్ట్రం తరవున నేను హాజరైనాను. ఈ-క్రాప్ బుకింగ్, ఆర్బీకే వ్యవస్థ, క్రాప్ ఇన్సూరెన్స్ వంటి కార్యక్రమాల నిర్వహణలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలిచిందనే విషయాన్ని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రిగారు ప్రశంసించారని ఈ సందర్భంగా గుర్తుచేస్తున్నాను.

(సభ్యులు బల్లలు చరిచారు)

అదే విధంగా ప్రభుత్వం రైతులకు నాణ్యమైన ఉత్పాదకాలు అందిస్తోంది. రైతులకు అందించే ఉత్పాదకాలు నాసిరకంగా ఉండకూడదనే ఉద్దేశంతో, రైతులకు సంబంధించిన ఉత్పాదకాల మీద నాణ్యత నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలని ప్రభుత్వం సదుద్దేశంతో రాష్ట్రంలో వైఎస్సార్ అగ్రి-టెస్టింగ్ ల్యాబ్‌లను ఏర్పాటుచేసింది. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో వాటిని ఏర్పాటుచేశాం. రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాలకు సంబంధించిన 147 నియోజకవర్గాల్లో ప్రతి నియోజకవర్గంలో ఒక ల్యాబ్ ఏర్పాటుకు శ్రీకారం చుట్టాం. జిల్లా స్థాయిలో గతంలో ఉన్న 13జిల్లాలకు సంబంధించి 13జిల్లా స్థాయి ల్యాబ్‌లతోపాటు నాలుగు రీజినల్ కోడింగ్ సెంటర్స్‌ను ఏర్పాటుచేయాలనే ఆలోచనతో ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అందులో భాగంగా ఇప్పటికే దాదాపు 127నియోజకవర్గాల్లో ₹116 కోట్ల ఖర్చుతో ఏర్పాటైన ప్రయోగశాలలు నూతన భవనాలతో నిర్మాణం పూర్తి అయినాయి. తద్వారా ఉత్పాదకాల నాణ్యతకు సంబంధించిన పరీక్షలను చేపట్టడం జరుగుతోందనే విషయాన్ని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, గత ప్రభుత్వ హయాంలో కేవలం ఏడాదికి 15వేల నుంచి 20వేల నమూనాలు మాత్రమే పరీక్షచేసే పరిస్థితి ఉండేది. జగన్మోహన్ రెడ్డిగారి ప్రభుత్వం ఏర్పడిన తరవాత డా.వైఎస్సార్ అగ్రిటెస్టింగ్ ల్యాబ్‌లను ఏర్పాటుచేసిన కారణంగా దాదాపు సగటున ఏడాదికి 50వేల నుంచి 60వేలవరకు నమూనాలను పరీక్ష చేసే స్థాయికి చేరుకున్నాం. అదే విధంగా రాష్ట్రంలో చిరుధాన్యాలను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టింది. 2022-23ను అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరంగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో దాదాపు 1లక్ష 50వేల హెక్టార్లలో 3లక్షల 99టన్నుల చిరుధాన్యాల ఉత్పత్తికి ప్రభుత్వం సమగ్ర ప్రణాళిక రూపొందించి చిరుధాన్యాల సాగును ప్రోత్సహించడం జరిగింది. అందుకోసం దాదాపు 660చిరుధాన్యాలకు సంబంధించి Millet Processing Unitsను ప్రభుత్వం ఏర్పాటుచేసింది. కేవలం జొన్న, సజ్జ, రాగి పంటలే కాకుండా మైనర్ మిలిట్స్‌గా ఉన్న కొర్ర, పరిగ, సామ, అరిక వంటి పంటలను ప్రోత్సహించడం జరుగుతోంది. దేశంలోనే మొదటిసారిగా క్వింటాలుకు ₹2,500 కనీస మద్దతు ధర అమలుచేస్తోన్న జగన్మోహన్ రెడ్డిగారి నాయకత్వంలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

అదే విధంగా ఉద్యానవనానికి సంబంధించి దాదాపు 44.875లక్షల ఎకరాల్లో 314.78లక్షల మెట్రిక్ టన్నుల పండ్ల ఉత్పత్తి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరుగుతోంది. దేశంలోనే పండ్లు ఉత్పత్తి చేసే

రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ అగ్రగామిగా నిలిచింది. దేశంలో పండ్ల ఉత్పత్తిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వాటా 15.50శాతంగా ఉంది. అదే విధంగా ఆయిల్‌పామ్, బొప్పాయి, లెమన్, టమాటా, కోకోనట్, చిల్లీస్ ఉత్పత్తిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దేశంలోనే ప్రథమస్థానంలో ఉన్నామనే విషయాన్ని సగౌరవంగా గుర్తుచేస్తున్నాను. అందుకు సంబంధించి Village Horticulture Assistants పోస్ట్‌లను ప్రభుత్వం భర్తీచేసింది. తద్వారా ప్రతి గ్రామానికి Village Agriculture Assistant/Village Horticulture Assistant/Village Sericulture Assistant/Animal Husbandry Assistant/Village Fisheries Assistantలను రైతులకు సేవలందించేందుకు ప్రభుత్వం ఏర్పాటుచేసింది. అంటే మండల స్థాయిలో ఉండాల్సిన వ్యవసాయ శాస్త్రవేత్త గ్రామస్థాయికి తరలివచ్చే పరిస్థితి మనకు నేడు కనబడుతోంది. గ్రామంలోనే వారందరూ రైతులకు సలహాలు, సూచనలివ్వడం జరుగుతోందనే విషయాన్ని తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టుకు సంబంధించి 2022-23కు సంబంధించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దేశంలోనే నాలుగవ స్థానాన్ని సాధించింది. దేశంలో పదిహేను జిల్లాలు ప్రథమ స్థానంలో ఉంటే, అందులో ఐదు జిల్లాలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి ఎంపిక కావడం జరిగిందనే విషయాన్ని గుర్తు చేస్తున్నాను. కానీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మొదటి స్థానం రావల్సి ఉంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జిల్లాల పునర్విభజన జరిగింది. విస్తీర్ణాన్ని ప్రామాణికంగా తీసుకుంటే జిల్లా ప్రథమ స్థానంలో ఉండే అవకాశం ఉంటుంది కాబట్టి జిల్లాల పునర్విభజన వల్ల విస్తీర్ణం తగ్గినందువల్ల ప్రథమ స్థానంలో నిలిచే అవకాశాన్ని కోల్పోయాం. అయినప్పటికీ దేశంలో ఎంపికైన పదిహేను జిల్లాల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ఐదు జిల్లాలు ఉండటం సంతోషదాయకం. జిల్లాల పునర్విభజన జరగకపోయినట్లైతే దేశంలోనే బిందు సేద్యానికి సంబంధించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మొదటి స్థానంలో నిలిచేది. బిందుసేద్యానికి సంబంధించిన పరికరాలు, విస్తీర్ణంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రగతి సాధించిందని తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, ఆయిల్‌పాంకు సంబంధించి జగన్మోహన్‌రెడ్డిగారు తన సుదీర్ఘ పాదయాత్ర సందర్భంగా రైతులు కలిసి వారి కష్టాలను చెప్పుకుంటూ పొరుగున ఉన్న తెలంగాణ రాష్ట్రంలో అమలులో ఉండే Oil extraction రేటు ప్రకారం ఇవ్వాలని కోరారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఆయిల్‌పాం రైతుల ఇబ్బందులను తొలగించే దిశగా ప్రభుత్వం అడుగులువేసి oil extraction rate ప్రకారం రేటును ప్రకటించడమే కాకుండా ₹80కోట్లు ఆయిల్‌పాం రైతులకు ఇవ్వడం జరిగింది. తద్వారా రాష్ట్రంలోని 32వేల ఆయిల్‌పాం రైతులు లబ్ధిపొందారు. ఇప్పటికీ వాళ్లను ఎక్కడ కలిసినా ఒకటే చెబుతారు. ముఖ్యమంత్రిగారి దయ వల్ల తెలంగాణలోని ఆయిల్‌పాం రైతులతో సమానంగా oil extraction rate పొందుతున్నట్లుగా వాళ్లు పదే పదే చెబుతున్నారు.

కాబట్టి ప్రభుత్వం తీసుకున్న అనేక విధానపరమైన నిర్ణయాలు, మార్కెటింగ్ శాఖ తీసుకున్న నిర్ణయాలు రైతులకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి. ముఖ్యమంత్రిగారు చెబుతున్నట్టుగా రైతులు పంట ఉత్పత్తి వచ్చే ముందే కనీస మద్దతు ధరల వివరాలను ఆర్బీకేలో ఉంచేట్టుగా ప్రణాళికను రూపొందించాం. ప్రతి ఆర్బీకేలో వివరాలను ప్రదర్శించిన కారణంగా Price Stabilization Fund క్రింద

₹3వేల కోట్లను ప్రభుత్వం జమ చేసింది. ప్రతి నిత్యం ఎప్పటికప్పుడు CMAPP (Continuous Monitoring of Agriculture Prices and Procurement) ద్వారా పరిశీలించడం జరుగుతోంది. పరిశీలించిన వెంటనే ఎక్కడైనా పంటకు సంబంధించిన ధర తగ్గుతుందంటే జోక్యం చేసుకుని ఉత్పత్తులను సేకరించడం జరుగుతోంది. తద్వారా మార్కెట్ స్టెబిలైజ్ అయ్యే పరిస్థితికి వచ్చింది.

అధ్యక్షా, సూక్ష్మమైన విషయాన్ని సభ దృష్టికి తీసుకువస్తున్నాను. ఈమధ్యే టమాటా పంటకు సంబంధించి కిలో ధర దాదాపు ₹132లు పలికింది. దాన్ని ముఖ్యమంత్రిగారు గ్రహించి వినియోగదారుడి మీద భారం పడకూడదనే ఉద్దేశంతో వారి ఆదేశాల ప్రకారం పంటను కొనుగోలుచేసి వినియోగదారుడికి ₹50లకే కిలో టమాటాను రైతు బజార్ల ద్వారా విక్రయించాం. ఆ సమయంలో నేను మదనపల్లి శాసనసభ్యులు నవాజ్ బాషాతో కలిసి మదనపల్లిలోని మార్కెట్‌కు వెళ్లాం. అక్కడున్న రైతులు ఒక విషయం చెప్పారు. "ఎప్పుడైనా, ఏ ప్రభుత్వమైనా దాదాపుగా రేట్లు పెరిగితే మార్కెట్లో మా మీద వత్తిడి తెచ్చి మేం సంపాదించుకుంటున్న రోజుల్లో మీరు ధర తగ్గించి అమ్మాల్సిందే అనే నియమ నిబంధనలు తీసుకువచ్చారని అక్కడి రైతులు చెబుతూ, మొట్టమొదటిసారి జగన్మోహన్ రెడ్డిగారి ప్రభుత్వంలో బయట మేం ఎంతకు అమ్ముకుంటామో అదే రేటుకు ప్రభుత్వం కొనుగోలు చేసింది, ఆ నష్టాన్ని ప్రభుత్వమే భరించింది, మా లాభంలో మాత్రం ప్రభుత్వం చెయ్యి పెట్టలేదు" అనే విషయాన్ని కూడా వాళ్లు చెప్పడం జరిగింది. అందువల్లే ఈరోజు టమాటా రేటు తగ్గింది. రేటు ఎప్పుడు తగ్గినా సరే వెంటనే ప్రభుత్వం రైతుబజార్ల ద్వారా పంటను కొనుగోలుచేసి ఒకవైపు రైతులకు అండగా నిలబడటమే కాకుండా వినియోగదారులకు కూడా అండగా నిలుస్తున్నాం. మార్కెటింగ్ కార్యకలాపాల్లో ఎక్కడా ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాలుగా రైతులను ఆదుకుంటున్నాం. ముఖ్యంగా ధాన్యం నిల్వలకు సంబంధించి మొదటి విడతగా 1,165 మల్టీపర్పస్ ఫెసిలిటేషన్ సెంటర్స్‌ను ప్రభుత్వం ఏర్పాటుచేసింది. తద్వారా రైతులకు పెట్టుబడి, నీళ్లు అందించడం, అవసరమైన ఉత్పాదకాలివ్వడంతో పాటు రైతులు పండించిన ధాన్యాన్ని సేకరించడం, పంటను నిల్వ ఉంచుకోలేని రైతులకు అవసరమైన గోడౌన్లను ఆర్బీకేల ద్వారా ఏర్పాటుచేయడం జరిగింది. పంట నిల్వ చేసుకునేందుకు అనుగుణంగా గోడౌన్ల నిర్మాణం చేపట్టాం. అందుకు సంబంధించి మొదటి విడతలో 1,165, రెండవ విడతలో 904 గోడౌన్ల నిర్మాణం కొరకు ప్రతిపాదించడం జరిగింది. దాదాపు 1,001గోడౌన్ల నిర్మాణం పురోగతిలో ఉన్నాయనే విషయాన్ని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, ఈరోజున ప్రభుత్వం తీసుకుంటున్న అన్ని నిర్ణయాలు కూడా సత్ఫలితాలనిస్తున్నాయి. తద్వారా అన్ని విధాల రైతాంగానికి ప్రభుత్వం అండగా నిలవబడగల్గింది. 2014-2019నాటి చంద్రబాబు నాయుడుగారి కాలంలో కేవలం 153లక్షల మెట్రిక్ టన్నుల ఆహార ఉత్పత్తులు ఉండగా, జగన్మోహన్ రెడ్డిగారి ప్రభుత్వం ఏర్పడిన తరవాత 2019నుంచి ఇప్పటి వరకు దాదాపు 166లక్షల మెట్రిక్ టన్నులకు ఆహార ఉత్పత్తులు పెరిగాయి.

మ.1.50

దాదాపు 13లక్షల నుంచి 14లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని అదనంగా మన రాష్ట్రంలో నేడు ఉత్పత్తి చేస్తున్నాము. గతంలో 1,663 కరవు మండలాలుంటే, రాష్ట్రంలో ఒక్క కరవు మండలాన్ని కూడా ప్రకటించే ఆవశ్యకత లేకుండా వరుణదేవుడు కరుణించాడు. వ్యవసాయ రుణాలు గత ప్రభుత్వం ₹3,64,624కోట్లు ఇస్తే ఈ ప్రభుత్వంలో ₹7,62,863కోట్లు అంటే రెట్టింపు వ్యవసాయ రుణాలను మంజూరుచేశాము. గత ప్రభుత్వంలో 397లక్షల మంది రైతులకు వ్యవసాయ రుణాలు మంజూరుచేస్తే, మన ప్రభుత్వం 473లక్షల మంది రైతులకు వ్యవసాయ రుణాలు ఇవ్వగలిగాము.

అధ్యక్షా, వైఎస్సార్ రైతుభరోసా, పీఎం కిసాన్ పథకం క్రింద గతంలో ₹2,440కోట్లు ఇస్తే, ఈ ప్రభుత్వం ₹31,005కోట్లు ఇచ్చింది. వైఎస్సార్ సున్నా వడ్డీ పథకంలో గత ప్రభుత్వం ₹685కోట్లు ఇస్తే, మన ప్రభుత్వం ₹1,443కోట్లు ఇచ్చింది. పంటల బీమా క్రింద 2014-2019 మధ్య చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వం కేవలం ₹3,411కోట్లు 30.85లక్షల మంది రైతులకు ఇస్తే, మన ప్రభుత్వం ₹7,802కోట్లు 54.50లక్షల మంది రైతులకు ఇచ్చింది. ఈ-క్రాప్ విధానం, ఈ ప్రభుత్వం అమలుచేస్తున్న రైతు భరోసా, అగ్రి-టెస్టింగ్, పొలం బడి, farm mechanization మొదలైన అన్ని పథకాలు నేడు సత్ఫలితాలనిస్తున్నాయి. మన రాష్ట్రంలో రైతులంతా నేడు చాలా సంతోషంగా ఉన్నారు. ఈ ప్రభుత్వం రైతాంగంపై దృష్టి పెట్టి వ్యవసాయానికి పెద్ద పీట వేసి ఏదో ఒక రకంగా రైతాంగానికి అండగా నిలుస్తుందనే భావం రైతులకు కలిగిందని, ఏదిఏమైనా రైతాంగానికి అండగా నిలవాలనే నిర్ణయం తీసుకుని ముఖ్యమంత్రి గారు మొండిగా ముందుకు వెళుతున్నారని ఏదో ఒక రకంగా మనపై బురదజల్లవలసిన పరిస్థితి ఉందని, లేకపోతే జన్మలో జగన్మోహన్ రెడ్డిగారిని తప్ప వేరే వారి ముఖం చూడరనే ఉద్దేశంతో పచ్చ మీడియాలో ప్రతిరోజూ ఒక ఆర్టికల్ వస్తోంది. అటువంటి ఆర్టికల్ రాలేదంటే ఆరోజు రామోజీరావుగారు అనారోగ్యంతో ఆసుపత్రికి వెళ్లినట్లు లెక్క. ప్రతిరోజూ వ్యవసాయానికి సంబంధించి మనపై బురదజల్లుతూ ఒక ఆర్టికల్ ఎల్లోమీడియాలో రావడం బట్టి ప్రతిపక్షానికి ఎంత కడుపు మంట ఉన్నదో అర్థమవుతోంది.

అధ్యక్షా, ఏ ప్రభుత్వమైనా సమాజానికి పట్టెడన్నం పెట్టే రైతు బాగుండాలని కోరుకుంటుంది. ఆవిధంగా కాక రైతు బాగుపడకూడదు, రైతుకు ఇబ్బంది కలిగి ఈ ప్రభుత్వంపై వ్యతిరేకత రావాలనే ఆలోచన చేసే నీచ సంస్కృతి కలిగిన ప్రతిపక్షం, పచ్చమీడియా ఉన్న రోజుల్లో కూడా రైతాంగానికి అనుకూలంగా, మద్దతుగా, రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేసే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిగారు దొరకడం రాష్ట్ర రైతాంగం పాలిట వరమని ఈ సందర్భంగా నేను మనవిచేస్తున్నాను. తప్పనిసరిగా రాబోయే రోజుల్లో కూడా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిగారి నాయకత్వంలో వ్యవసాయరంగం అభివృద్ధి కోసం ఇదేవిధంగా సంపూర్ణంగా సమగ్రమైన సేవలందించడం జరుగుతుందని తెలియజేస్తున్నాను. మన రాష్ట్రంలోని రైతులకోసం గతంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా, కనీవినీ ఎరుగని రీతిలో ఇన్ని కార్యక్రమాలు అమలుచేస్తోన్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిగారికి రాష్ట్ర రైతాంగం సంపూర్ణమైన ఆశీస్సులు అందించాలని మీద్వారా నేను కోరుకుంటున్నాను. నాకీ అవకాశమిచ్చిన

తమరికి, గౌరవ ముఖ్యమంత్రిగారికి, సభ్యులందరికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

లఘు చర్చ (రాష్ట్ర ఫైబర్‌నెట్ లిమిటెడ్‌లో అవినీతి)

Short Discussion on Corruption in State Fibernet Limited

MR.DEPUTY SPEAKER: Now, another Short Discussion on “Corruption in State Fibernet Limited”. Sri Kothari Abbayya Chowdary garu.

శ్రీ కొఠారి అబ్బయ్య చౌదరి (SRI KOTHARI ABBAYA CHOWDARY) (దెందులూరు): అధ్యక్షా, స్టేట్ ఫైబర్‌గ్రిడ్‌పై మాట్లాడే అవకాశమిచ్చినందుకు తమరికి, గౌరవ ముఖ్యమంత్రి గారికి ప్రత్యేకమైన ధన్యవాదాలు. ఒకపక్క చంద్రయాన్-3, ఆదిత్య ఎల్-1 గగనతలం దాటి పైకి పంపిన దేశంగా అంతర్జాతీయ ఖ్యాతిని గడిస్తున్నాము. భారతదేశం అభివృద్ధి చెందిన దేశంగా ముందుకు వెళుతున్న తరుణంలో రోజుకొక స్కాం బయటకు వస్తుంటే ప్రజలంతా చాలా ఆశ్చర్యపోతున్నారు. గత ప్రభుత్వం చంద్రబాబు నాయుడుగారి హయాంలో ఏ స్కీం గురించి మనం మాట్లాడినా అది స్కాంగా కనపడుతోంది. వారి మేనిఫెస్టోను కూడా వారు ఆన్‌లైన్‌లో నుంచి తొలగించారని నాకు అనిపిస్తోంది.

అధ్యక్షా, 40 ఇయర్స్ ఇండస్ట్రీ, 14 సంవత్సరాల అనుభవం అని వారు ఎప్పుడూ చెబుతారు. ఆయన అనుభవం అంతా కూడా ఇటువంటి స్కాంలు చేయడానికా అని అనిపించే విధంగా ఈరోజు పరిస్థితి మారిందని తెలియజేస్తున్నాను. Corruption is a cancer, a cancer that eats away at a citizen’s faith in democracy, diminishes the instinct for innovation and creativity అని జో బైడెన్ గారు చెప్పినట్లుగా ఈ కరప్షన్ ఎంత గ్రీడ్‌గా ఉంటుందో కూడా మనం తెలుసుకోవాలి. పదవులపై వ్యామోహంతో, పదవులతో వచ్చిన అహంకారంతో ఎలాంటి తప్పులైనా చేయిస్తాయనే దానికి బాబు గారి జీవితమే ఒక గొప్ప ఉదాహరణగా మారుతోంది. ఆనాడు స్వర్గీయ నందమూరి తారక రామారావు గారు చెప్పినట్లు కొందరు కొంతకాలం పాటే మోసం చేయగలరు, అందరినీ అన్ని కాలాలపాటు మోసం చేయలేరని చంద్రబాబు నాయుడు గారినే ఒక ఉదాహరణగా చెప్పుకోవచ్చు.

అధ్యక్షా, ఫైబర్‌గ్రిడ్ గురించి, ఆ టెండర్ల ప్రక్రియలో ఎటువంటి అవకతవకలు జరిగాయో, ఏవిధంగా నిధుల దుర్వినియోగం జరిగిందో, money trial గురించి నాలుగు భాగాలుగా నేను క్లుప్తంగా వివరిస్తాను. ఫైబర్‌గ్రిడ్ అంటే భూగర్భంలో నుంచి వేల మైళ్లపాటు ఆప్టికల్ ఫైబర్ కేబుళ్లను పరుచుకుంటూ వెళ్లాలి. ఆ కేబుళ్లను ప్రతి పేదవారి ఇంటివరకూ చేర్చి, అత్యాధునిక సాంకేతికత సహాయంతో అమర్చడం జరుగుతుంది. టీవీ, ఇంటర్నెట్, టెలిఫోన్ సౌకర్యాన్ని ప్రతి ఇంటికీ ప్రొవైడ్ చేయడాన్ని ట్రిపుల్ ప్లే అని చెబుతాము. ఇది ఫైబర్‌గ్రిడ్ అని మన రాష్ట్రమంతా భావిస్తుంటే, చంద్రబాబు నాయుడుగారు, వారి పుత్రరత్నం దీనిని ఒక కరప్షన్ గ్రిడ్‌గా మార్చడం జరిగిందని, ఆ విధంగా నేను ఎందుకు చెబుతున్నానో మీకు సాక్ష్యాధారాలతో సహా తెలియజేస్తాను.

అధ్యక్షా, మాట మాట్లాడితే రాష్ట్రంలో నేడు మేము political vendetta మాదిరిగా వ్యవహరిస్తున్నామని వారు చెబుతూ ఉన్నారు. తప్పు చేసినవారికి నేడు శిక్ష ఎవరు వేశారు? చంద్రబాబు నాయుడుగారిని కోర్టు రిమాండుకు పంపిస్తే దానికి కూడా ప్రభుత్వంపై బురదజల్లిన తెలుగుదేశం పార్టీకే అటువంటి సిద్ధాంతాలు ఉంటాయి. లోకేశ్ గారు ఎక్కడ మాట్లాడినా నేను Stanford Universityలో చదువుకుని వచ్చానని చెబుతున్నాడు. అటువంటి ప్రతిష్ఠాత్మక విశ్వవిద్యాలయాల్లో చదువుకున్న వారు ఒక బిలియన్ డాలర్ల కంపెనీని ఎలా స్థాపించాలనే గొప్ప విషయాలను తెలుసుకుంటారు. కానీ, అక్కడ ఆయన కేస్ స్టడీస్ ప్రెజెంట్ చేసినపుడు ఎంతసేపూ ఏవిధంగా ఒక ఫేక్ ఎంఓయూను తయారుచేయవచ్చు, నిధులను ఎలా స్వాహా చేయవచ్చు, షెల్ కంపెనీలను ఎలా క్రియేట్ చేయవచ్చనే చేసి ఉంటాడు. ఆయన కార్నెగీ మెలన్ విశ్వవిద్యాలయంలో స్పెషలైజేషన్ కూడా చేశాడు. ఆ స్పెషలైజేషన్ స్కాంల గురించి చేశాడేమోనని నాకు అనిపిస్తోంది. ఎందుకంటే, ఆయన శాఖకు సంబంధించని వాటిమీద సంతకాలు పెట్టాడు. ఒక కంపెనీని ఎలా బ్లాక్ లిస్టులో పెట్టాలో, ఎలా తొలగించాలో కూడా నేర్చుకున్న వ్యక్తి ఆయన. ప్రొక్యూర్‌మెంట్ ప్రాసెస్‌ను కూడా ఎలా మేనేజ్ చేయాలో తెలిసిన వ్యక్తిగా ఆ జ్ఞానాన్ని లోకేశ్ గారు ఉపయోగించడం వల్ల "అయ్యో, నాకు శత్రువైన రాజశేఖర రెడ్డిగారి కొడుకు 151సీట్లు గెలిచి నేడు ముఖ్యమంత్రి హోదాలో కూర్చుని ఉంటే, నా కొడుకును స్టాన్‌ఫోర్డ్ విశ్వవిద్యాలయంలో చదివించినా స్కాంలు, కరప్షన్ ఎలా చేయాలో నేర్చుకుని నన్ను కూడా నేడు జైలు జీవితాన్ని అనుభవించేలా చేశాడని" 40ఏళ్ల అనుభవం కలిగిన చంద్రబాబు నాయుడుగారు నేడు జైల్లో కూర్చుని బాధపడుతున్న పరిస్థితిని మనమంతా చూస్తున్నామని తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, ఫైబర్‌గ్రిడ్ ద్వారా ప్రతి ఇంటికీ ఇంటర్నెట్, టెలిఫోన్, టీవీ సౌకరాన్ని అందించాలనే లక్ష్యాన్ని పెట్టుకుని ఆ సౌకర్యాన్ని పేద కుటుంబాలకు అందించాలనే ఆశయం లేకుండా ఎంతసేపూ వారి సొంత జేబులు ఏవిధంగా నింపుకోవాలనే ఆలోచన మాత్రమే వారికి ఉన్నట్లుగా ఫైబర్‌గ్రిడ్ స్కామ్ వివరాలను పరిశీలిస్తే మనకు తెలుస్తుంది. ఏవిధంగా వారు స్కిల్ స్కాం ద్వారా ప్రభుత్వ నిధులను స్వాహా చేశారో మొన్ననే మంత్రిగారు స్పష్టంగా చెప్పారు. గతంలో 2జి స్కాం, దాణా స్కాం, కామన్‌వెల్త్ స్కాం, హర్షద్ మెహతా స్కాం వంటి అనేక స్కాంల గురించి మనం విన్నాము. కానీ, చంద్రబాబు నాయుడుగారి పరిపాలనలో జరిగిన స్కాంలను చూస్తే హర్షద్ మెహతా స్కాంను మించిపోయి mother of all scams మాదిరిగా ఫైబర్‌గ్రిడ్ స్కాం, స్కిల్ స్కాంను భావించవచ్చని మీద్వారా తెలియజేస్తున్నాను. ప్రతి ఇంటికీ ఆప్టికల్ ఫైబర్ కేబుల్‌ను ఏర్పాటు చేస్తామని ఇన్‌క్యాప్ ద్వారా టెండర్లను ఆహ్వానిస్తే ఆ టెండర్ల ప్రక్రియలో ఐదు కంపెనీలు పాల్గొన్నాయి.

మ.2.00

L&T, Sterilite, Tera Software, Tej Power Systems, EMC కంపెనీలు పాల్గొన్నాయి అవన్నీ అర్హతలేని కంపెనీలే. ఎటువంటి అర్హతలులేని టెరా సాఫ్ట్‌వేర్ కంపెనీని ఫైనలైజ్ చేయడమైంది. మరింత లోతుగా విషయాలను ఎందుకు చెబుతున్నానంటే టెరా సాఫ్ట్‌వేర్‌ను ఫైనలైజ్ చేయడమంటే నిజంగా షాకింగ్. టెరాసాఫ్ట్ కంపెనీ ఏపీటీఎస్ ద్వారా సివిల్ సప్లైస్‌కు పాయింట్ ఆఫ్ సేల్ (ఈ–పోస్) మెషీన్స్ ప్రొవైడ్ చేస్తామని చెప్పి నాసిరకం మెటీరియల్ సప్లై చేసిన కారణంగా టెరాసాఫ్ట్ కంపెనీని ఏపీటీఎస్ బ్లాక్‌లిస్ట్‌లో ఉంచడం జరిగింది. బ్లాక్‌లిస్ట్‌లో ఉంచడం అంటే వారు ఎటువంటి టెండరు ప్రాసెసింగ్ చేయకూడదు, టెండర్‌లో పాల్గొనే అవకాశం లేదు. అటువంటి టెరాసాఫ్ట్ సంస్థను టెండరు ప్రాసెస్‌లో ఎలిజిబిలిటీ కల్పించి వాళ్లకు ఆ టెండరు వచ్చేటట్లు చేశారంటే ఎంత కథ, స్క్రీన్‌ప్లే, డైరెక్షన్ చంద్రబాబునాయుడు గారు, లోకేశ్‌గారు చేశారో అర్థం చేసుకోవచ్చు.

ఎందుకంటే sequence of events తెలియజేస్తాను. ఆన్‌లైన్‌లో బిడ్ సబ్మిట్ చేసుకోవాల్సిన తేదీ. 07–07–2015, టెరాసాఫ్ట్ బ్లాక్‌లిస్ట్‌లో ఉంచిన తేదీ.11–05–2015 అంటే రెండు నెలల క్రితమే టెరా సాఫ్ట్‌వేర్ కంపెనీని ఏపీటీఎస్ బ్లాక్‌లిస్ట్‌లో చేర్చింది. సహజంగా ఒక సంవత్సరంపాటు కంపెనీ బ్లాక్‌లిస్ట్‌లో ఉండాలి. కానీ 7వ తేదీన ఫైబర్‌గ్రిడ్ బిడ్డింగ్ ఫైనల్ చేయాల్సి ఉండగా 6వ తేదీన అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేసుకున్నారు. ఏపీటీఎస్ టెక్నికల్ కమిటీ సమావేశం పేరుతో ఒక సమావేశం ఏర్పాటుచేసుకుని బ్లాక్‌లిస్ట్‌లో ఉంచబడిన టెరాసాఫ్ట్ కంపెనీని ఒక్కరోజు ముందు అంటే తేదీ.06–08–2015న బ్లాక్‌లిస్ట్ నుండి తొలిగించారు. అంటే బిడ్ ఓపెనింగ్ 7వ తేది అయితే 6తేదీన తొలగించారు.

ఇంకొక వింత ఏమంటే టెరా సాఫ్ట్‌వేర్ కంపెనీ తన టెండర్ అప్‌లోడ్ చేసిన సమయాన్ని మనం గమనించినట్లైతే తేదీ.23–07–2015 నుండి తేదీ 06–08–2015 వరకు వాళ్లు టెండర్ డాక్యుమెంట్స్ అప్‌లోడ్ చేస్తూనే ఉన్నారంటే తప్పకుండా బ్లాక్‌లిస్ట్‌నుండి తొలగిస్తారని వాళ్లకు ముందే తెలుసు. తగిన యంత్రాంగం మాకుంది, కాబట్టి ఎట్టి పరిస్థితుల్లోనూ మాకు ఈ టెండరు రాబోతుందని ప్రాసెస్ ప్రిపేర్ అవుతూ చేసిన పన్నాగం.

బిడ్‌లో పాల్గొనేటట్లు చేయడం, బ్లాక్‌లిస్ట్‌నుండి తొలగించడమే కాకుండా ప్రతిఒక్క విషయంలోనూ మోసమే జరిగింది. టెండర్‌లో పాల్గొనదలచిన సంస్థలు వాళ్ల డాక్యుమెంట్స్ మాత్రమే సబ్మిట్ చేయాలి. టెరాసాఫ్ట్‌వేర్ కంపెనీ సబ్మిట్ చేసిన ప్రతి డాక్యుమెంట్ కూడా నకిలీదే. వేరే కంపెనీలు సబ్మిట్ చేసిన డీపీఆర్‌ను వీళ్లు కాపీ చేసి, వాళ్ల experience certificateను వీళ్ల experience certificatesగా Headers మార్చి ఆ డాక్యుమెంట్స్ సబ్మిట్‌చేస్తే వాళ్లను అనుమతించారు. అటువంటి పరిస్థితి గతంలో జరిగిందని మీకు తెలియజేస్తున్నాను.

గతంలో ఏపీటీఎస్‌లో మేనేజింగ్ డైరెక్టర్‌గా పనిచేసిన ఐఎఫ్ఎస్ అధికారి బి.సుందర్ ఈ విషయాన్ని గమనించి ఈ టెండరు ప్రాసెస్‌లో అవకతవకలు జరుగుతున్నాయి, ఇలా జరగడం కరెక్ట్ కాదని స్పష్టంగా లేఖ రాశారు. అందులో ఏముందంటే I have some reservations in according the ₹330 crore bid to L1 Tera Software. This firm had been blacklisted by APTS recently, for the failure to deliver goods and services to the Civil Supplies Department, Government of Andhra Pradesh. వీళ్లకు టెండర్ ఫైనల్ చేయడం వలన నాకు అభ్యంతరం ఉందని స్పష్టంగా మెయిల్ పంపించారు. The blacklisting of Tera Software was again revoked by the Techno Finance Committee on the initiative of Civil Supplies Department. ఒక్కరోజు ముందు బ్లాక్‌లిస్ట్‌లోనుండి ఎలా తొలగిస్తారు, అది తప్పు అని ఆయన చాలా స్పష్టంగా చెప్పారు. The fact remains that Tera Software is a bad performer, కాబట్టి Bad performerకు ఇవ్వకూడదని very clear-cut గా ఆయన మెయిల్ కూడా పంపించారు. We must not let firms like this Tera Software to participate in bids అని clear cut గా మెయిల్ పెట్టిన వారం రోజులకు ఏపీటీఎస్ మేనేజింగ్ డైరెక్టర్ బి.సుందర్‌ను అక్కడ నుంచి బదిలీ చేశారు. ఎందుకంటే ఈ ప్రాసెస్ జరుగుతుంది, ఇందులో తప్పులను ఎత్తి చూపుతున్నారని ఐఎఫ్ఎస్ అధికారి బి.సుందర్‌ను అక్కడనుండి బదిలీ చేసి మరొక అధికారిని అక్కడ నియమించుకున్నారు.

అంటే దీనంతటికీ కథ, స్క్రీన్‌ప్లే, డైరెక్షన్ ఎవరనేది ఇక్కడే మనకు అర్థమైపోతుంది. ఒక్కరోజు ముందేమో బ్లాక్‌లిస్ట్‌లో ఉన్న కంపెనీని తొలగిస్తారు, ఇంకొకసారి ఎవరైతే ఈ కంపెనీకి టెండర్ ఫైనల్ చేయకూడదని అభ్యంతరం లేవనెత్తుతారో వారిని వెంటనే అక్కడనుండి బదిలీ చేసేస్తుంటారు. దీనంతటికీ కథ, స్క్రీన్‌ప్లే, డైరెక్షన్ ఎవరంటే చంద్రబాబునాయుడుగారే. ఆయనగారు పర్సనల్‌గా అపాయింట్ చేసుకున్న వ్యక్తి ఒకాయన ఉన్నారు. ఆయన పేరు వేమూరి హరికృష్ణప్రసాద్. వీరిని చంద్రబాబునాయుడు గారు ఆరోజు పర్సనల్‌గా రికమండ్ చేసి E-Governance Authorityకి appoint చేసుకున్నారు.

అధ్యక్షా, ఎందుకు ఈ వ్యక్తి గురించి చెబుతున్నానంటే వేమూరి హరికృష్ణప్రసాద్ ఈవీఎమ్స్‌లో తప్పు జరుగుతోందంటూ ఒక ఈవీఎంను దొంగిలించిన వ్యక్తి. ఓటు ఎవరికి వేశారో నేను చెప్పగలుగుతానని అప్పట్లో ఆయన చెబుతుండేవారు. వేసిన ఓటును ఒక పార్టీ నుండి మరొక పార్టీకి మార్చగలుగుతానని కూడా ఎలక్షన్ కమిషన్ చెప్పిన వ్యక్తి. ఈవీఎంను దొంగిలించినందుకు ఎలక్షన్ కమిషన్ కూడా ఇతనిపై కేసు నమోదు చేసింది. ఎలక్షన్ కమిషన్ అభ్యంతరం చెప్పిన వ్యక్తి, ఈవీఎంను దొంగిలించిన వ్యక్తిని తీసుకువచ్చి, ప్రపంచంలో ఎవరూ దొరకనట్లు ఆయననే తీసుకువచ్చి E-Governance Authorityకి సభ్యునిగా నియమించుకుంటారు. ఎందుకు ఈయనతో లింక్ అంటే టెక్నికల్ కమిటీలో కూడా వేమూరి హరికృష్ణ ప్రసాద్ సభ్యునిగా ఉంటాడు, మరో వ్యక్తి సాంబశివరావు Tender Evaluation Committeeలో కూడా సభ్యులుగా చేర్చుతారు, వారినే టెక్నికల్ కమిటీలోనూ

చేర్చుకుంటారు. వారు చెప్పినట్లుగా చేయాలని అక్కడున్నటువంటి అధికారులకు ఆఫీసర్స్‌కు డైరెక్షన్స్ ఇవ్వడం జరిగిందని ఈ సందర్భంగా నేను తెలియజేసుకుంటున్నాను.

ఆనాడు చంద్రబాబు నాయడుగారు వెనుక ఉండి కథ, స్క్రీన్‌ప్లే, డైరెక్షన్ నడిపించారు. వేమూరి హరికృష్ణ ప్రసాద్ హైదరాబాద్‌లో గల చంద్రబాబు నాయుడుగారి ఇంటికి దగ్గరలోనే ఉండి అనేక కంపెనీలను float చేస్తుంటాడు. చంద్రబాబు నాయుడు గారి ఇంటి చుట్టుప్రక్కల ఒక కిలోమీటరు పరిధిలో, చంద్రబాబు నాయుడుగారి ఇంటి ఎదురు సందులోనే ఈయన ఆఫీసు ఉంటుంది. ఈ ఒక్క ఆఫీసే కాకుండా అనేక కంపెనీలు అదే అడ్రస్‌లో ఉంటాయి. కాఫీ మీడియా ప్రైవేట్ లిమిటెడ్, నెట్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, ఫ్యూచర్స్ స్పేస్ ప్రైవేట్ లిమిటెడ్ ఇవన్నీ అదే అడ్రస్ నుండి రిజిస్టర్‌చేసి ఆపరేషన్స్ రన్ చేసుకుంటున్నారు. తన ఇంటికి ఒక కిలోమీటర్ పరిధిలో ఉండే వ్యక్తినే తీసుకువచ్చి కమిటీలో నియమించుకోవడం అంటే ప్రజలకు వాస్తవాలు తెలుస్తుంటాయి.

అధ్యక్షా, టెండర్ ప్రాసెస్ ఈ విధంగా జరిగితే ప్రాసెస్ పూర్తయ్యి వీరికి అవార్డ్ పాస్ చేసిన తరవాత టెరా సాఫ్ట్ కంపెనీ తాను చేయాల్సిన పనిని సరిగా చేస్తుందా అంటే అదీ లేదు. ఇంత కథ, స్క్రీన్‌ప్లే, డైరెక్షన్ ఎందుకు చేశారంటే, ఏవిధంగా సజెషన్స్ చేయాలి, ఏవిధంగా దోచుకోవాలనే ఆలోచనతో చేయడం జరిగింది. ఇంప్లిమెంటేషన్ ఏవిధంగా ఉందో తెలుసుకునేందుకు Information Technology Agencyతో వెరిఫై చేసి, ఇన్వెస్టిగేట్ చేస్తే దాదాపు ₹114కోట్లు స్కామ్ జరిగినట్లు తెలుస్తోంది. ఒక స్కామ్‌లోనే misappropriation of funds ₹114కోట్లు కనిపించింది. ఏవిధంగా చేశారో టెక్నికాలిటీలోకి వెళితే ఎక్కువగా చెప్పను, కేవలం రెండు, మూడు పాయింట్స్ చెబుతాను. ఫైబర్‌గ్రిడ్‌లో మనం వాడాల్సింది LIU, FDMS అని ఉంటుంది, కానీ వీరు క్లెయిమ్ చేసుకున్నది చూస్తే, ఉదాహరణకు టెరా సాఫ్ట్‌వేర్ మా పశ్చిమ గోదావరి జిల్లాలో చూస్తే 141 FDVలు పెట్టామని చెప్పారు అబ్జర్వేషన్‌లో చూసినట్లైతే ఎఫ్‌డీవీలు కాకుండా LIU లు పెట్టారు.

మ.02.10

ఎందుకలా మార్చారంటే ప్రైస్ వేరియేషన్. చీప్ క్వాలిటీ ప్రాడక్ట్స్‌ని అక్కడ పెట్టి సింపుల్‌గా పని అయిపోయే విధానంతో, పశ్చిమగోదావరి జిల్లాలో మాత్రమే 141 ఎఫ్.డి.బీలు పెట్టామని క్లెయిమ్ చేసుకున్నారు, కానీ ఫీల్డ్ అబ్జర్వేషన్‌లో చూస్తే 144 ఎల్.ఐ.యులు, ఎఫ్.డి.ఎం.ఎస్‌లు పెట్టారు. ఈ ఒక్క దాంట్లోనే దాదాపు ₹కోటీ 60లక్షల మిస్ అప్రొప్రియేషన్ జరిగింది. ఇది ఒక సినారియోగా చెపుతున్నాను. ఇంకొక సినారియోలో the span length between the poles అంటారు. ఫైబర్‌గ్రిడ్ అంటే రాష్ట్ర వ్యాప్తంగా పోల్స్‌ని పెట్టి, ఆ పోల్స్ ద్వారా ఫైబర్‌గ్రిడ్‌ని సప్లై చేయవలసి ఉంటుంది. ముఖ్యంగా టెరా సాఫ్ట్‌వేర్ వాళ్ళు 3,83,696 పోల్స్‌ని, యాక్సెసరస్‌ని పెట్టామని క్లెయిమ్ చేసుకుంటున్నారు. కానీ ఐపీఐ వారు వెరిఫై చేస్తే టోటల్ పోల్స్, యాక్సెసరీస్ 2,92,317 మాత్రమే ఉన్నాయి. అంటే దాదాపు 91లక్షల 379పోల్స్ పెట్టకుండానే వాళ్ళు క్లెయిమ్ చేస్తున్నారు.

91,379x900 per pole వేసుకుంటే దాదాపుగా ₹8కోట్ల 22లక్షలు. ఇలా ఉదాహరణలు చెప్పుకుంటూ పోతే, టెక్నికాలిటీలోకి మరింతగా వెళితే ఆప్టికల్ ఫైబర్‌కి 24ఓ.ఎఫ్.సీని వాడాలి. దాన్ని కూడా వాడకుండా మిస్ అప్రాప్రియేషన్‌ను కంటిన్యూ చేశారు. ఆప్టికల్ లైన్ యాంప్లిఫైయర్స్ ఉంటాయి. 27 యాంప్లిఫైయర్స్ దాదాపు 20 కోట్లు ఉంటే అసలు ఒక్కటి కూడా పెట్టకుండా నిర్వాకం చేశారు. ఇలా ప్రతి దాంట్లో మిస్ అప్రాప్రియేషన్ చేసి దాదాపు ₹114కోట్లు వచ్చిందని మంత్రిగారు డిస్‌ప్లే చేస్తారు. ఎందుకంటే LIUs in place of FDMSగానీ, పోల్ యాక్సెసరీస్‌లోగానీ 24ఎఫ్ ఆప్టికల్ ఫైబర్ కేబుల్ వాడాలి. ఈ రెండు కనెక్ట్ చేయాలంటే 24 ఎఫ్ ఫైబర్ ఆప్టిక్ కేబుల్ కావాలి.

వాళ్ళు చేసిన స్కాంని ఏవిధంగా ఉదహరించవచ్చంటే నేను సిక్స్‌వే నేషనల్ హైవే అటు ఇటు వేస్తున్నానని చెప్పి అసలు నేషనల్ హైవేనే వేయకుండా, అటు ఒక రోడ్డు ఇటు ఒక రోడ్డు వేసేసి ఇదే అయిపోయిందని చెప్పి, ప్రజలకు సర్వీస్ ప్రొవైడ్ చేస్తున్నారని అంటున్నారు. అంటే వాళ్ళు సిక్స్ లేన్ వేస్తానని ప్రొక్యూర్‌మెంట్‌లో, ఆర్.ఎఫ్.బిలో చెప్తారు. ఎందుకంటే ఫైబర్‌గ్రిడ్ భూమి లోపల నుంచి వేస్తారు కాబట్టి ఎవరికీ కనపడదు. ఈ స్కాంని ఎవరూ బయటకు తీయరు కాబట్టి నేను చాలా సేఫ్‌గా ఉన్నాననే అభిప్రాయంలో వాళ్ళున్నారు. దీని గురించి థర్డ్ పార్టీ కంపారిజన్ చేసినప్పుడు, భారత్ బ్రాడ్‌బ్యాండ్ నెట్‌వర్క్ లిమిటెడ్ (బీ.బీ.ఎన్.ఎల్) వాళ్ళతో కంపారిజన్ చేస్తే, వాళ్ళు భారతదేశమంతా ఫైబర్‌గ్రిడ్ ప్రొవైడ్ చేస్తుంటారు. వాళ్ళతో కంపేర్ చేసి చూస్తే, ₹8,000లకు అయిపోయేదాన్ని దాదాపుగా ₹లక్షకు కోట్ చేసిన వైనం కనపడుతుంది. ఈ విధంగా చెప్పుకుంటూ పోతే ప్రతి దాంట్లో వాళ్ళు స్కాం చేసుకుంటూ ముందుకు వెళ్ళారని మీకు తెలియజేస్తున్నాను.

ముఖ్యంగా మనీ ట్రైల్ ఎలా వచ్చిందని క్లుప్తంగా మీకు వివరిస్తాను. దాదాపు ₹284 కోట్లు ఏ.పి.ఎస్.ఎఫ్.ఎల్ నుంచి టెరాసాఫ్ట్ కంపెనీకి చెల్లించగా అక్కడ నుంచి ₹117 కోట్లు ఫాస్ట్‌లేన్ కంపెనీకి వెళతాయి. అంటే టెరాసాఫ్ట్ కంపెనీ ఫైబర్ గ్రిడ్ బిడ్ ప్రాసెస్ ఆగస్టు 2015లో జరిగింది. ఇది చాలా ఇంపార్టెంట్ పాయింట్. ఆగస్టు 2015న బిడ్ ప్రాసెస్ స్టార్ట్ చేస్తే, వాళ్ళకు ₹284కోట్లు వస్తే, ఆగస్టులో ఆ బిడ్ ప్రాసెస్ అయితే, సెప్టంబర్‌లో ఫాస్ట్‌లేన్ అని ఒక కొత్త కంపెనీ పెడతారు. అసలు ఆ ఎంటిటీ ఇదివరకు ఎగ్జిస్ట్ అయిలేదు. ఆ ఎంటిటీ కొత్తగా రిజిస్టరు చేసి, ఆగస్టు 2015లో బిడ్‌లో పాల్గొంటారు, సెప్టెంబరు 2015న ఒక కొత్త కంపెనీ పెడతారు, ఆ కంపెనీకి ₹117కోట్లు వేయించుకుంటారు. అంటే మళ్ళీ ఆ కంపెనీ నుంచి మనీ ట్రైల్ చూస్తే డైరెక్ట్‌గా చంద్రబాబు నాయుడుగారు అపాయింట్ చేసుకున్నారని చెబుతున్న వేమూరి హరికృష్ణగారు డైరక్ట్‌గా వారి కుమార్తె వేమూరి అభిజ్ఞకే ₹కోటి 49లక్షలు, వేమూరి హరికృష్ణగారి భార్యకి ₹39లక్షలు వెళ్లాయి. అదే విధంగా ఇంతకుముందు చెప్పిన విధంగా వేమూరి హరికృష్ణగారు కాఫీ మీడియాకి ఎక్స్ డైరెక్టర్‌గా చేశారు, వారికి కూడా డబ్బులు రూట్ అయ్యాయి. వింతేమిటంటే, ఈ లిస్ట్ ఆఫ్ షెల్ కంపెనీస్‌లో ఉన్న ఒక కొత్త కంపెనీనే వాళ్ళు మళ్లీ ఫీల్డ్‌లెవల్‌లో వెరిఫై చేయడానికి కూడా వాడుకుంటారు. అంటే ఈ వర్క్ బాగా జరుగుతుందా లేదా అని చూడటానికి కూడా షెల్ కంపెనీనే వాడుకుంటారు. అదే లిస్ట్ ఆఫ్ షెల్ కంపెనీస్‌ని వాడుకుంటూ వాళ్లు

స్కాం చేయడమే కాకుండా, డబ్బుల్ని సైడ్‌లైన్ చేస్తూ మళ్ళీ వాళ్ళని సర్ఫేసై చేసేది కూడా అదే గ్రూప్ ఆఫ్ షెల్ కంపెనీస్. Vemuri Hari Krishna Prasad is the Director for Future Space India Pvt. Ltd. and past Director in Koffee Media Pvt. Ltd. అదే విధంగా విప్లవకుమార్ వెల్లూరి అనే వ్యక్తి కూడా ఉన్నాడు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ (MR.DEPUTY SPEAKER): మీలాగే అనేక ఆరోపణలను సభకు తెలియజేయడానికి ఇంకొక సభ్యులు కూడా సిద్ధంగా ఉన్నారు.

శ్రీ కొఠారి అబ్బయ్య చౌదరి (SRI KOTHARI ABBAYA CHOWDARY): అధ్యక్షా, ఒక్క నిమిషంలో వైండ్ అప్ చేసేస్తాను. ప్రతి ఒక్క విషయంలోనూ ఈ స్కాం చాలా స్పష్టంగా కనబడుతోందని బయట ఉన్న ప్రజలకు కుడా తెలియజేస్తున్నాను. చట్టం ముందు ఎవరైనా సమానమనే విషయం గ్రహించాలి. ప్రధానమంత్రి అయినా ఇంకెవరైనా తప్పు చేస్తే, తప్పకుండా చట్టం ముందు ప్రూవ్ చేసుకోవాల్సిన అవసరం ఉంది. చంద్రబాబు నాయుడుగారు జుడీషియల్ రిమాండ్‌కు వెళితే, ఏదో ప్రభుత్వం రిమాండ్ చేసిందనే భావనను వారు కలిగించడం తప్పు. ఇది ఫేజ్–I ఆఫ్ ఫైబర్ గ్రిడ్ మాత్రమే అని క్లోజింగ్ కామెంట్స్‌లో చెబుతున్నాను. ఫేజ్–II ఆఫ్ ఫైబర్ గ్రిడ్ కూడా ఉంది. దాంట్లో ఇంకా అతి పెద్ద స్కాంలు ఉన్నాయి. ఎందుకంటే ఫేజ్–IIలో ఆరోజు ఆ శాఖ చంద్రబాబు నాయుడు గారిది, కానీ సంతకమేమో చినబాబుగారు చేశారు. ఇవి స్టాన్‌ఫోర్డ్ తెలివితేటలు అనుకుంటా. ఎందుకంటే ఏ.పి.ఎస్.ఎఫ్.ఎల్ చంద్రబాబు నాయుడుగారి పోర్ట్‌పోలియోలో ఆయన దగ్గర పెట్టుకుంటారు. కానీ ఆయన ఎక్కడికో ఊరు వెళ్లారట, ఈ చినబాబుగారు సంతకం చేశారట. ఫైబర్ గ్రిడ్ పార్ట్–II కూడా ఉంది. పార్ట్–I గురించి మాత్రమే ఈరోజు ప్రజలకు తెలుస్తోంది. పార్ట్–IIలో ఏవిధంగా వాళ్ళు మోసం చేశారు, ఏవిధంగా అక్కడ నుంచి 12లక్షల సెట్‌టాప్ బాక్సులను తక్కువ ధరకు తెచ్చుకున్నారో గతంలోనే అప్పటి మంత్రి గౌతమ్‌గారు చాలా స్పష్టంగా చెప్పారు. ఇంకా చాలా సినిమా వెయిటింగ్‌లో ఉందని ప్రజలకు తెలియజేస్తూ, కేవలం పార్ట్–I స్టోరీ, స్క్రీన్‌ప్లే మాత్రమే చూస్తున్నాం. పార్ట్–IIలో మరింత మంది వ్యక్తులు దీంట్లో ఇన్‌వాల్వ్ అయి ఉన్నారు. వాళ్లు కూడా బయటికి వస్తారని తెలియజేస్తూ నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ మద్దిశెట్టి వేణుగోపాల్ (SRI MADDISETTY VENUGOPAL) (దర్శి): అధ్యక్షా, ఈరోజు ఫైబర్‌గ్రిడ్‌లో జరిగిన అవినీతి మీద మాట్లాడేందుకు అవకాశం ఇచ్చినందుకు మీకు, గౌరవ ముఖ్యమంత్రి గారి ధన్యవాదాలు చెబుతున్నాను. ఈ ఫైబర్‌గ్రిడ్ ప్రాజెక్ట్‌ను పబ్లిక్ వెల్ఫేర్ ప్రాజెక్ట్ క్రింద డిజైన్ చేసి, రాష్ట్ర ప్రభుత్వ నిధులని వాడి, రాష్ట్రంలోని ప్రతి ఇంటికి ట్రిపుల్ ప్లే అని ఇంటర్‌నెట్, టెలివిజన్, టెలిఫోన్ సౌకర్యం కల్పించేందుకు పెట్టిన ప్రాజెక్ట్. ప్రజాధనాన్ని వాడుతున్నప్పుడు టెండర్ ప్రొసీజర్స్ స్ట్రింజెంట్‌గా ఉంటాయి. వాటిని ఫాలో కావాల్సిన అవసరం ఉంది. సాధారణంగా టెండర్స్ పిలిచినప్పుడు ఆ నిర్దిష్ట టెండరుకు టెర్మ్స్ అండ్ కండిషన్స్ ఉంటాయి. ఇది ప్రభుత్వం టెండరు కాబట్టి

సి.వి.సి. గైడ్‌లైన్స్ ఉంటాయి. దీనితో పాటు జనరల్ ఫైనాన్స్ రెగ్యులేషన్స్, ఈ–ప్రొక్యూర్‌మెంట్ నార్మ్స్ అన్నింటినీ అనుసరించివలసిన అవసరం ఎంతైనా ఉంది. అబ్బయ్య చౌదరిగారు దీని గురించి చాలా వివరంగా చెప్పారు. ఈ స్కాంలో జరిగిన టెక్నికల్ ఇష్యూస్, ఎంత తెలివిగా ఎలా చేశారన్నది 10 నిమిషాలలో వివరిస్తాను. ఫైబర్‌గ్రిడ్ పెట్టడానికి అప్పుడున్న ప్రభుత్వం నిర్ణయించి జీఓఎంఎస్ నం.10 రిలీజ్ చేసింది. దాంట్లో ప్రాజెక్ట్ టెండర్‌కి సంబంధించిన ₹329కోట్లు ఎస్టిమేషన్‌ను డిసైడ్ చేసి దానిని 3వ ప్రొక్యూర్‌మెంట్‌లో ఈ–ప్రొక్యూర్‌మెంట్ ఫ్లాట్‌ఫాంలో చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ–ప్రొక్యూర్‌మెంట్ ఫ్లాట్‌ఫాంలో చేయాలంటే దానికి సంబంధించిన గైడ్‌లైన్స్ ఉంటాయి.

మ.2.20

అధ్యక్షా, టెండర్లలో ఈ–ప్రొక్యూర్‌మెంట్‌కు సంబంధించిన గైడ్‌లెన్స్ ఫాలో కావలసిన అవసరం ఉంది. ఈ–ప్రొక్యూర్‌మెంట్‌లో బిడ్ సబ్మిట్ చేసినప్పుడు, డాక్యుమెంట్స్ అన్నీ ఆన్‌లైన్‌లో పెట్టాలి. బిడ్ క్లోజ్ అయిన తరవాత ఆన్‌లైన్‌లో పెట్టిన డాక్యుమెంట్స్ ఆధారంగా చేసుకుని టెండర్స్‌ను నిర్ణయిస్తారు. ఈ–ప్రొక్యూర్‌మెంట్‌లో టెండర్లు ఓపెన్ అయిన తరవాత డాక్యుమెంట్లను మార్చడం మొదటి ఉల్లంఘన. ఈ–ప్రొక్యూర్‌మెంట్‌లో ఉన్న ప్రొసీజర్లను ఉల్లంఘించారు. రెండవది, 07.07.2015న టెండర్ వచ్చింది డాక్యుమెంట్ అప్‌లోడ్ చేసిన తరవాత ఒరిజనల్‌గా టెండర్ 31.07.2015న నిర్ణయించారు. ఆనాటికి టెరా సాఫ్ట్‌వేర్ కంపెనీకి టెండర్ ఇవ్వడం జరిగింది. వారు బ్లాక్‌లిస్ట్‌లో ఉన్నారు. ఎందుకంటే సివిల్ సప్లస్ డిపార్ట్‌మెంట్‌కి సంబంధించిన పాయింట్ ఆఫ్ సేల్స్ ఎక్విప్‌మెంట్స్ పనిచేయకపోవడంవలన 11.05.2015లో ఒక సంవత్సరానికి బ్లాక్‌లిస్ట్‌లో ఉంచారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బ్లాక్‌లిస్ట్‌కి గైడ్‌లైన్స్ నిర్ణయించింది. రెండు కండిషన్స్‌ను పాటించాలి. బ్లాక్‌లిస్ట్ సంవత్సరం ఉంది కాబట్టి తరవాత మాత్రమే వారికి అర్హత కలుగుతుంది. లేకపోతే వారు కోర్టుకి వెళ్లి, స్టే తెచ్చుకుని సహాయం కోరవచ్చు. ఈ కేసులో ఏపీటీఎస్ బ్లాక్‌లిస్ట్ చేస్తే కేవలం మూడు నెలలలోగా ఇన్‌వోక్ చేసి టెండర్ నిర్ణయించిన తేదీ తరవాత దానిని ఏడు రోజులు పొడిగించి ఏడవ తేదీన టెండర్ పిలుస్తారు. ఆరవ తేదీ సాయంత్రానికి వారికి ఇన్‌వోక్ రాగా వారు ఏడవ తేదీన టెండర్ వేస్తారు. బ్లాక్‌లిస్ట్ చేసినప్పుడు ఏ అధికారి అయితే బ్లాక్‌లిస్ట్ చేశారో ఆయన కంటే తక్కువ అధికారి దానిని తీయడానికి కుదరదు. ఈ బ్లాక్‌లిస్ట్ చేసిన డాక్యుమెంట్ చూస్తే ఏపీటీఎస్ ఎండీ సంతకం చేశారు. ఈ బ్లాక్‌లిస్ట్ తీసేసినప్పుడు లెటర్ చూస్తే ఫర్ ఎండీ అని లోయర్ లెవల్ అధికారి సంతకం చేశారు. ఇది రూల్‌కి విరుద్ధం. ఎందుకంటే బ్లాక్‌లిస్ట్‌లో పెట్టడం ఆషామాషీ కాదు. ప్రభుత్వ ఖజానాకి దెబ్బతగిలినప్పుడు ఇలాంటి కంపెనీలను బ్లాక్‌లిస్ట్‌లో పెట్టడం జరుగుతుంది. అలాంటి బ్లాక్‌లిస్ట్‌ని రద్దు చేయాలంటే బలమైన కారణాలు ఉండాలి. ఇక్కడ అదేమీ లేకుండా కేవలం ఈ కాంట్రాక్టు వారికే కట్టబెట్టాలని ముందే అనుకున్నట్లుగా చేశారు.

అధ్యక్షా, ఈ టెండర్ క్లోజైన తరవాత టెండర్ వేసినప్పుడు టెక్నికల్, ఫైనాన్షియల్ కండిషన్లు ఉంటాయి. ఎవరైతే బిడ్ వేస్తారో వారికి కావలసిన అర్హతలు లేకపోతే వేరే కంపెనీలతో కన్సార్టియంలా

తయారై బిడ్ వేస్తారు. ఈ కేసులో టెరా సాఫ్ట్‌వేర్ కంపెనీకి క్వాలిఫికేషన్ లేని కారణంగా మూడు కంపెనీలతో కలసి టెరా సాఫ్ట్‌వేర్, Himachal Futuristic Communications Ltd., Horizon బ్రాడ్ కాస్ట్ అనే మూడు కంపెనీలతో కలిపి అగ్రిమెంట్ చేసుకుని, ఆ అగ్రిమెంట్ మూడు సంవత్సరాలు ఉంటుందని టెండర్ వేశారు. టెండర్ క్లోజ్ అయిన తరవాత బిడ్ వేసిన ఐదుగురికి ఇస్తారు. వారందరికీ వేరే వాళ్ల బిడ్స్ ఓపెన్ చేసుకుని చూసే అవకాశం ఉంటుంది. ఏవైనా ఇష్యూలు ఉంటే అభ్యంతరాలు వ్యక్తం చేయవచ్చు కాబట్టి ఈ డాక్యుమెంట్స్ అందరికీ అందుబాటులో ఉంటాయి. కన్సార్టియం అయిన మూడు కంపెనీలలో ఒక కంపెనీకి డాక్యుమెంట్ వేయడానికి కూడా అర్హత లేదు. దానికి కారణమేమంటే Horizon బ్రాడ్‌కాస్ట్‌ను limited liability partnership అంటారు. అది కంపెనీ కాదు సంస్థ. కానీ టెండర్ డాక్యుమెంట్‌లో చూస్తే The Companies అని ఉంటుంది. The bidder should be registered under Companies Act, 1956 or 2013 అని అంటారు. Partnership firm అనేది 2008 Act ప్రకారం రిజిస్టర్ చేయబడి ఉంటుంది. అది మొదటి ఉల్లంఘన కనుక రిజెక్టు కావాలి. రెండవది మూడు కంపెనీలు కలుపుకుంటే అర్హత వస్తుంది. Horizon బ్రాడ్‌కాస్ట్ కంపెనీని టెండరుకి ఆరునెలల క్రితం మాత్రమే ఇండియాలో పెట్టి దుబాయిలో వారి గ్రూప్ చేసిన టెక్నికల్ క్వాలిఫికేషన్‌ను దానిలో జతచేశారు. ఈ స్కామ్‌కి ప్రత్యక్ష సాక్షి, బాధితుడ్ని నేనే కాబట్టి ఇంత వివరంగా చెప్పగలుగుతున్నాను.

అధ్యక్షా, ఈ టెండరులో నేను కూడా ఒక బిడ్ వేశాను కాబట్టి టెండర్ ఓపెన్ చేసిన తరవాత అక్కడ ఉన్న ఎండీగారికి, చైర్మన్‌గారికి Horizon బ్రాడ్‌కాస్ట్ కంపెనీ కాదు అది ఒక సంస్థ అని లెటర్ రాశాము. రెండవది వారు ఇచ్చిన experience ఇండియాలోది కాదు. బయట చేసింది. మూడవది టర్నోవర్ ₹300కోట్లు, లీడ్ బిడ్డర్‌కి ₹100కోట్లు, కన్సార్టియం పార్ట్‌నర్‌కి ₹50కోట్లు ఉండాలని చెప్పారు. ఈ కంపెనీ పెట్టి ఆరు నెలలు మాత్రమే అయ్యింది. వారికి టర్నోవర్ అసలు లేదని ఈ మూడు కారణాలవలన వారిని అనర్హులుగా ప్రకటించాలని చెప్పాము. అభ్యంతరం వ్యక్తం చేసిన తరవాత కన్సార్టియం అగ్రిమెంట్ మార్చేశారు. ముగ్గురూ కలిసి వేసిన అగ్రిమెంట్‌ను మార్చేసి మిగిలిన ఇద్దరూ అంటే టెరా సాఫ్ట్‌వేర్, Himachal Futuristic Communications Ltd., రెండూ ఇంకొక అగ్రిమెంట్ రాసుకున్నారు. Horizon బ్రాడ్‌కాస్ట్ కంపెనీ అగ్రిమెంట్‌లో experience ఉందని రాశారో వారిని తీసేశారు కాబట్టి పాయింట్ నం.6లో "ఎఫ్" అనేది టెరా సాఫ్ట్‌వేర్‌కి ఉందని రాసుకున్నారు. టెండర్ వేసే ముందు వారికి అనుభవం ఉంటే వారిద్దరూ వేసుకుని ఉండవచ్చు. కానీ వారికి అనుభవం లేదు కాబట్టి మూడవ వ్యక్తిని చేర్చుకుని వారు కన్సార్టియం ఏర్పాటుచేశారు. దీనిలో ఒక పార్టనర్ రిజెక్ట్ అయ్యారు కాబట్టి మిగిలిన కండిషన్స్ మూలంగా ఇద్దరూ కలసి చేసుకుంటే టెరా సాఫ్ట్‌వేర్‌కి ఎలా వచ్చిందనేది మనకు స్పష్టంగా తెలుస్తుంది. వారిని కలుపుకుని డాక్యుమెంట్ ఇచ్చారు. దీనికి కూడా మేము అభ్యంతరం వ్యక్తం చేసిన తరవాత ఆన్‌లైన్‌లో ఈ రేటు కూడా మార్చుకోవడం జరిగింది. సాధారణంగా టెండర్ వేసిన తరవాత దానిని నార్మ్స్ ప్రకారం నో కమ్యూనికేషన్ నో కరస్పాండెన్స్ అలౌడ్ అంటారు. ఆన్‌లైన్ ఈ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫామ్‌లో ఆన్‌లైన్‌లో పెట్టిన డాక్యుమెంట్స్ ఆధారంగానే ఎవల్యూషన్

జరుగుతుంది. దాని ప్రకారమే అవార్డ్ అవుతుంది. అలా కాకుండా దానిని పక్కకు పెట్టేసి వారికి ఉన్న పొజిషన్‌ను, అధికారాన్ని వాడుకుని అథారిటీను బైపాస్ చేసి వారికే ఇవ్వాలని ముందే నిర్ణయించుకున్న మాట వాస్తవం. మేము మూడు సార్లు అభ్యంతరాలు వ్యక్తం చేసినా వారు లెక్క చేయకుండా ఆ కంపెనీ పనితీరు బాగుండదని వారు అప్పటికే బ్లాక్‌లిస్ట్‌లో ఉన్నా, కేవలం ఆ టెండర్‌కి ఒక రోజు ముందు మాత్రమే బ్లాక్‌లిస్ట్ నుండి రద్దు చేసుకుని వచ్చారని, వారి నేపథ్యం బాగాలేదని అలాంటి కంపెనీకు ఇంత పెద్ద ప్రాజెక్టు ఇవ్వడం మంచిది కాదని వారిని పక్కన పెట్టి తరవాత L2గా ఉన్న మమ్మల్ని పిలిచి టెండర్ ఇవ్వాలని Technical Evolution Committeeలో మెంబర్‌గా ఉన్న ఏపీటీఎస్ అధికారి లెటర్ రాశారు. వారు దానిని పక్కకు పెట్టి ఆయనను ట్రాన్స్‌ఫర్ చేసి వారు యథేచ్ఛగా అవార్డు చేశారు. ఉల్లంఘన అనేది ప్రతి స్టేజ్‌లో జరిగిందని దీనిని బట్టి మనకు అర్థమవుతుంది. టెండర్ ముందు తరవాత ఎగ్జిక్యూషన్‌లో కూడా అవినీతి జరిగి ప్రభుత్వానికి దాదాపు ₹110కోట్లు నష్టం వచ్చిందనే మాట అక్షరాలా వాస్తవం.

మ.02.30

అధ్యక్షా, అందుకు మా దగ్గర ఆధారాలు ఉన్నాయి. వందశాతం స్కాం జరిగింది కాబట్టి వాళ్ళమీద చర్యలు తీసుకోవాలి. ఎవరు చేయించారు, ఎవరు చేశారు, ఎందుకు చేశారు అనేది విచారణ చేయాలి. ఎవరికైనా బెనిఫిట్ లేకపోతే ఇన్నిసార్లు ఉల్లంఘన జరగదు. టెండర్లలో పాల్గొన్నప్పుడు ఒక చిన్న పాయింట్ సరిగ్గా లేకపోయినా రెజెక్ట్ అయ్యే అవకాశం ఉంటుంది. అలాంటిది ఈ కేస్‌లో పది వయలేషన్స్ ఉన్నాసరే అవన్నీ పక్కన పెట్టి వారు ముందుగానే డిసైడ్ అయిన కంపెనీకే టెండరు ఇచ్చి స్కాంకు తెరతీశారు. ఆ స్కాంలో ఉన్న అందర్ని శిక్షించాలని మేము కోరుతున్నాము. అలాగే మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరవాత ఇలాంటి అవకతవకలు జరగకూడదని ముఖ్యమంత్రిగారు జుడీషియల్ రెవ్యూ పెట్టి ప్రతి టెండరు డాక్యుమెంట్‌పై ఆన్‌లైన్‌లో అబ్జెక్షన్స్ రెయిజ్ చేయడానికి రెండు రోజులపాటు ఉంచి తరవాత రివర్స్ టెండరింగ్ జరిపి పారదర్శకంగా నిజాయతీగా ఎవరైతే అర్హత కలిగి ఉంటారో వారికే ఇస్తున్నారు. ప్రభుత్వ టెండర్లలో సరైన బిడ్డర్‌ని సెలెక్ట్ చేసి, ప్రభుత్వ ఖజానాకు నష్టం జరగకుండా టెండరు సరైన ధరకు కేటాయించేలా మన ప్రభుత్వం చర్యలు చేపడుతున్నది. ఇంతపెద్ద స్కాం జరిగిందని ప్రజలకు అర్థమవుతోంది కాబట్టి దోషులను శిక్షించాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ గుడివాడ అమర్‌నాథ్(SRI GUDIVADA AMARNATH): అధ్యక్షా, చంద్రబాబునాయుడు గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రజల సంపదను రాష్ట్ర ప్రభుత్వ ఖజానా నుండి ఆంధ్రప్రదేశ్ ఫైబర్‌నెట్‌కు సంబంధించి స్కాంలో దాదాపు ₹114కోట్లు ఎలా కొట్టేశారు అనేదానికి ఇదొక కేస్ స్టడీ. మొన్న స్కిల్ డెవలప్‌మెంట్‌కు సంబంధించిన స్కాంలో గౌరవ ఆర్థికమంత్రిగారు అనేక వివరాలు చెప్పడం జరిగింది. చంద్రబాబు నాయుడుగారికి సంబంధించిన మీడియాలో, పత్రికలలో స్కిల్ డెవలప్‌మెంట్ స్కాంకు సంబంధించిన రెండు మూడు ప్రధానమైన అంశాలను మరలా మరలా

ప్రస్తావిస్తున్నారు. Central Institute of Tool Design (CITD) నుండి అంగీకారం తీసుకున్న తరవాతే ప్రొసీజర్ ప్రకారం చేశామని వారి పత్రికలు, చానల్స్ చెప్పే ప్రయత్నం చేస్తున్నాయి. అంటే ఒకట్రెండు అంశాల మీద క్లారిటీ ఇచ్చిన తరవాత ఫైబర్‌నెట్‌కు సంబంధించిన అంశాన్ని మీద్వారా ప్రజల దృష్టికి తీసుకువస్తాను.

అధ్యక్షా, సీఐటీడీ గురించి వారు మరీ మరీ ప్రస్తావిస్తున్నారు, సీఐటీడీ డైరెక్టర్ సుజయ్ ఖాన్ ఇచ్చిన స్టేట్‌మెంట్‌లో క్లియర్‌గా వారు మెన్షన్ చేసింది ఏమంటే CITD does not have the expertise to evaluate the software items. They could evaluate the tools and other mechanical equipment అని మాత్రమే వారు చెప్పారు. ₹249కోట్లు విలువైన సాఫ్ట్‌వేర్‌ను తీసుకుంటున్నామని చెబుతున్నారు, అది evaluate చేసేందుకు expertise లేదని వారు స్టేట్‌మెంట్ ఇచ్చారు. 05.12.2015న ఎమ్‌డీ, సీఈఓ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్‌కు సంబంధించిన సుజయ్ ఖాన్ డైరెక్టర్‌కు ఒక లెటర్ రాశారు. Evaluation of Siemens APSSD project by inspecting and auditing centres అంటే ఫిజికల్‌గా వెళ్లి ఇన్‌స్పెక్ట్ చేసి ఆడిట్ చేసి రిపోర్ట్ ఇవ్వమని రాశారు. అసలు 05.12.2015కి ఏ సెంటరూ ఎస్టాబ్లిష్ కాలేదు, ఎక్కడా ఏదీ ఏర్పాటు కాలేదనేది మనందరికీ తెలిసిన అంశం. 05.12.2015న ఎమ్‌డీ లెటర్ రాస్తే 08.12.2015న డిజైన్‌టెక్ సంస్థకు సంబంధించిన భాస్కర్ అనే వ్యక్తి అలాగే సీమెన్స్ పేరు చెప్పి ఇందులో ఇన్‌వాల్వ్ అయిన సుమన్ బోస్ అనే వ్యక్తికి సంబంధించిన భావనగుప్తా అనే వ్యకి ఇద్దరు వెళ్ళి డైరెక్టర్ సుజయ్ ఖాన్ అనే వ్యక్తిని ప్రభావితం చేసి తప్పుదారి పట్టించే కార్యక్రమం చేశారు. Final evaluation reports సుజయ్‌ఖాన్‌గారు 22.03.2016న రిపోర్ట్ ఇచ్చారు. Without verifying the cost of the project and only based on the cost estimation, shared by Bhavana Gupta అంటే భావనాగుప్తా అనే వ్యక్తి సుమన్‌బోస్‌కు సంబంధించిన వ్యక్తి షేర్ చేసిన ఎస్టిమేషన్‌ను బేస్ చేసుకుని రిపోర్ట్ ఇస్తున్నామనే మాట వారు చెప్పారు. ఇందులో క్లియర్‌గా వారు ఎక్కడా కూడా ఫిజికల్ వెరిఫికేషన్‌గానీ, ఇండిపెండెంట్ అసెస్‌మెంట్‌గానీ చేసినట్లుగా చెప్పలేదు, చేయలేదు. 22.03.2016నాటికే డిజైన్‌టెక్ కంపెనీకి స్కిల్ డెవలప్‌మెంట్ ద్వారా రాష్ట్ర ఖజానా నుండి ₹337కోట్లు ట్రాన్స్‌ఫర్ అయ్యాయి. సీఐటీడీ నుండి రిపోర్ట్ రాకముందే దాదాపు 90శాతం నిధులు సంబంధిత సంస్థకు, తద్వారా చంద్రబాబునాయుడుగారికి వెళ్లిందనే మాట అందరికీ క్లియర్‌గా తెలుసు. కానీ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారు.

రెండవది, సీమెన్స్‌కు సంబంధించి లక్షలాది మంది పిల్లలకు ట్రైనింగ్‌లు ఇచ్చామని పదే పదే చెప్పడం, ట్రైనింగ్ తీసుకున్నామని పిల్లలతో చెప్పించే ప్రయత్నం చేస్తున్నారు. సీమెన్స్ వెబ్‌సైట్‌లో ఎక్కడా కూడా there is no information about any project in Andhra Pradesh ఆ రాష్ట్రాలు గుజరాత్, మధ్యప్రదేశ్, కర్ణాటకకు సంబంధించిన ప్రాజెక్ట్స్ వివరాలు సీమెన్స్ వెబ్‌సైట్‌లో ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించిన స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టులో ఒకవేళ ₹3వేల కోట్లు రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన grant-in-aid, grant-in-kindగా మరే విధంగానైనా ఇచ్చి ఉంటే వారి వెబ్‌సైట్‌లో

ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించిన ప్రాజెక్ట్స్ కూడా చూపించాలి కదా! కానీ గుజరాత్, మధ్యప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాలకు సంబంధించిన ప్రాజెక్టులు తప్ప ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించిన ప్రాజెక్టు వివరాలు ఎక్కడా మెన్షన్ చేయలేదు. వారు ఇచ్చిన రిటెన్ స్టేట్‌మెంట్‌లో కూడా అసలు సీమెన్స్ సంస్థకు సంబంధించిన ఎటువంటి ప్రాజెక్టులు గానీ, ఎటువంటి grant-in-aid, grant-in-kindగానీ లేవని క్లియర్‌గా మెన్షన్ చేశారు. లక్షలమంది విద్యార్థులకు ట్రైనింగ్ ఇస్తున్నారన్నప్పుడు వారు సమాధానం చెప్పాలి కదా! మీరు అనుమతి ఇస్తే 2014 నుండి 2019 మధ్యలో స్కిల్ డెవలప్‌మెంట్ నుండి విడుదల చేసిన బడ్జెట్‌ను మీద్వారా ప్రజలకు చూపించాలనుకుంటున్నాము. (సభలో పవర్ పాయింట్ ప్రెజెంటేషన్‌లో చూపిస్తూ)

సంవత్సరం	₹కోట్లలో
2014-15	3.44
2015-16	383.20
2016-17	110.81
2017-18	93.97
2018-19	154.24
మొత్తం	745.66

ఐదు సంవత్సరాలలో మొత్తం ₹745.66కోట్లు ఖర్చు పెట్టినట్లు ఉంది, అందులో ₹371కోట్లు కొట్టేశారు. ఒకవేళ సీమెన్స్ సంస్థ ఈ రాష్ట్రంలో లక్షలాదిమంది పిల్లలకు ట్రైనింగ్ ఇచ్చి ఉన్నట్లయితే ఈ చూపించిన ₹745.66కోట్లలో సీమెన్స్ నుండి ఇచ్చిన వాటా ఎంతో చెప్పి ఉంటే ఆ వాటాతో సీమెన్స్ సంస్థ ట్రైనింగ్ ఇచ్చిందని మనం జస్టిఫై చేయడానికి ఉంటుంది.

మ.02.40

అధ్యక్షా, ఈ డబ్బంతా రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకు సంబంధించినది. ₹745.66కోట్లు రాష్ట్ర ఖజానా నుండి ఖర్చు పెట్టి అందులో సగం ఆయన కొట్టేసి సీమెన్స్ సంస్థ ద్వారా మేము లక్షలాది మందికి ట్రైనింగ్ ఇస్తున్నాం, సర్టిఫికేట్స్ ఇస్తున్నామని చెప్పే ప్రయత్నం చేశారు. సీమెన్స్ సంస్థ ఒక్కరూపాయి ఖర్చు చేసినట్లు లేదు.

(సభలో స్క్రీన్‌పై పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్ చూపిస్తూ ...)

అధ్యక్షా, వారు కొనుగోలు చేసిన సాఫ్ట్‌వేర్ గురించి తెలుసుకోవడానికి సీమెన్స్ సంస్థ వారి వెబ్‌సైట్‌లో అకడమిక్‌కు సంబంధించి క్లియర్‌గా పెట్టారు. We provide a robust selection of Software for students, completely free. ఈ సాఫ్ట్‌వేర్ కేవలం ఆంధ్రప్రదేశ్‌లోనే కాదు ప్రపంచంలో ఎక్కడకు వెళ్లినా ఉచితంగా నేర్పిస్తారు. చంద్రబాబునాయుడుగారు చెబితే తప్ప ఇవ్వలేదని, వాళ్లను

ఒప్పించి ఆ స్కీమ్‌ను తీసుకురావడం అప్పుడు వారు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ₹300కోట్లు పెడితే సీమెన్స్ ₹3,000కోట్లు పెడతారని, ₹3,300కోట్లు ఖర్చుపెట్టి లక్షలాది మందికి ట్రైనింగ్ ఇచ్చామని, ఆరు సెంటర్లను క్రియేట్ చేశామని చెప్పారు. నిధులు కొట్టేయడానికి ఇలాంటివి క్రియేట్ చేశారు. వారి వెబ్‌సైట్‌లో చూస్తే ఫ్రీగా డైరెక్ట్‌గా డౌన్‌లోడ్ చేసుకునే అవకాశం ఉంది. అందులో CAD, CAM లాంటి సాఫ్ట్‌వేర్‌లను సీమెన్స్ సంస్థ ప్రపంచవ్యాప్తంగా ఫ్రీగా ఇస్తున్నట్లు గమనించాలి. అనవసరంగా సీమెన్స్ సంస్థ ద్వారా లక్షలాది మంది ట్రైనింగ్ పొందారని ఎక్కడా లేదు. సీమెన్స్ అని బోర్డు పెట్టుకున్నారు తప్ప సీమెన్స్ నుండి రూపాయి స్కిల్ డెవలప్‌మెంట్‌లో ఈ రాష్ట్రానికి ఏ రూపంలోనూ రాలేదు. కేవలం సీమెన్స్ సంస్థ పేరు చెప్పుకుని ₹371కోట్లు చంద్రబాబునాయుడుగారు కొట్టేశారనేది వ్యవస్థలన్నీ నమ్మాయి కాబట్టి ఈరోజు వారిని శ్రీకృష్ణ జన్మస్థానంలో ఉన్నారు.

అధ్యక్షా, సీమెన్స్ సంస్థ ఇటువంటి ప్రాజెక్టులు ఎక్కడా లేవని క్లియర్‌గా వారి స్టేట్‌మెంట్‌లో చూపించింది. ఈ రకమైన గ్రాంట్-ఇన్-ఎయిడ్ తమ దగ్గర లేదని రాతపూర్వకంగా తెలియజేశారు. వారు అంత క్లియర్‌గా చెప్పినా సీమెన్స్ ద్వారా ట్రైనింగ్ ఇచ్చామని, స్కిల్స్ నేర్పించామని చెబుతున్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ స్కాం గురించి రెండు రోజుల కస్టడీకి తీసుకుంటే మీడియాలో సీఐడీని నారా చంద్రబాబునాయుడు ప్రశ్నిస్తున్నారని చెబుతున్నారు. వారు ఇచ్చిన ఎలివేషన్‌లో చంద్రబాబునాయుడుగారే సీఐడీని ప్రశ్నిస్తున్నారని చెప్పుకుంటున్నారు. వారు ప్రశ్నలు వేస్తుంటే సీఐడీ వారు సమాధానం చెప్పలేకపోతున్నారని వాళ్లు చెప్పుకున్నారు. ఎలివేషన్ సంగతి మనం చెప్పవలసిన పని లేదు. ఈ రెండు ప్రధానమైన అంశాల గురించి క్లారిఫికేషన్ ప్రజలకు ఇవ్వాలని తమరి ద్వారా తెలియజేయడం జరిగింది.

అధ్యక్షా, ఫైబర్‌నెట్‌లో ₹114కోట్లు చంద్రబాబునాయుడుగారు కొట్టేశారనే స్కాంలో 2021లో Managing Director, APSFL కంప్లైంట్ ఇచ్చారు. దానిని పరిగణనలోకి తీసుకొని Prevention of Corruption Actలోని వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. Period of Offence 2015, అ సంఘటన సెప్టెంబర్ నుండి 2018 వరకు ఇచ్చిన వాటి గురించి గౌరవ ముఖ్యమంత్రిగారు గత శాసనసభలో ప్రతిపక్షనాయకుడిగా ఉన్నప్పుడు ఇదే అంశంపై 2016లో మాట్లాడిన మాటలను తమరి ద్వారా ప్రజలకు తెలియజేస్తున్నాను. వారు మాట్లాడిన అంశాలను ఐదు నిమిషాలు క్లిప్ చూస్తే వాటి గురించి ఇప్పుడు చెప్పవలసిన అవసరంలేదు. తమరి ద్వారా క్లిప్ ప్లే చేయవలసినదిగా కోరుతున్నాను.

(పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా గతంలో ప్రతిపక్షనేతగా ఉన్న శ్రీ వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రసంగం సభలో ప్రదర్శించారు)

అధ్యక్షా, నిజంగా చంద్రబాబునాయుడుగారి మాటలు వింటే core dashboard అని తన హయాంలో పెట్టినట్లుగా, ఇంతకుముందు లేదన్నట్లుగా core dashboardని పేరు మార్చారు. ఇంతకు ముందు పాలకులు వేరే పేరు పెట్టేవారు. చంద్రబాబునాయుడుగారు పేరు మార్చి core dashboard అని పేరు పెట్టారు. అది పెట్టారు కాబట్టి తనే core dashboard, టెక్నాలజీ మొత్తం తీసుకొచ్చినట్లు

మాట్లాడుతున్నారు. సెల్‌ఫోన్ ఏ మాదిరిగా పని చేస్తుంది, దానిలో యాప్‌లు ఏ విధంగా వాడాలి, దానిలో ఏది నొక్కితే ఏమి జరుగుతుంది అనేది చంద్రబాబునాయుడుగారు చెప్పడం చూస్తుంటే ఆ సెల్‌ఫోన్, ఆ యాప్‌లు కనిపెట్టినవారు గొప్పవారా? లేక చంద్రబాబునాయుడుగారు ఇలా ఇలా చేయవచ్చు అని చెప్పడం గొప్పా అనేది నాకైతే అర్థంకాలేదు. చివరకు చంద్రబాబునాయుడుగారు చెబుతున్న ఫైబర్ ఆప్టిక్ కేబుల్‌ను ఎందుకు తెచ్చారంటే టీవీ ఛానల్స్‌లో చంద్రబాబునాయుడు గారికి వ్యతిరేకంగా ఎవరు ఏది చూపించినా వెంటనే వాటిని పూర్తిగా కట్ చేసే కార్యక్రమాన్ని తీసుకొచ్చారు. చివరకు ఫైబర్ ఆప్టిక్ కేబుల్ వ్యవస్థను టీవీ ఛానల్స్‌ను నియంత్రించేందుకు తీసుకొచ్చారు. ₹333కోట్లు ఏ కంపెనీకి ఎంత దారుణంగా ఇచ్చారు, ఎన్ని వందల కోట్ల రూపాయలు స్కామ్ జరిగిందనేది నేను ఐదు నిమిషాలలో వివరిస్తాను.

అధ్యక్షా, చౌక దుకాణాలలో ఈ–పోస్ యంత్రాలను ఈ మధ్యకాలంలో మనం చూశాం. ఈ–పోస్ యంత్రాన్ని అమర్చడంలో వైఫల్యం చెందిన టెరా సాఫ్ట్‌వేర్ లిమిటెడ్ సంస్థకు చంద్రబాబునాయుడుగారి హయాంలో మే11, 2015న బ్లాక్‌లిస్ట్‌లో పెట్టారు. ఈ–పోస్ యంత్రాలను అమర్చడంలో విఫలం అయిన టెరా సాఫ్ట్‌వేర్ సంస్థకి ఫైబర్ గ్రిడ్ ₹333కోట్ల పనులు ఏవిధంగా అప్పగించారో చంద్రబాబునాయుడుగారికే తెలియాలి. హెరిటేజ్ ఫుడ్స్ సంస్థతో సంబంధాలున్న వేమూరి హరికృష్ణ ప్రసాద్‌కి, టెరా సాఫ్ట్‌వేర్ సంస్థకు ఉన్న అనుబంధాన్ని కూడా తమరికి తెలియజేస్తాను. ఇదే హరికృష్ణ ప్రసాద్ ముంబైలో ఈవీఎమ్ మెషీన్స్ దొంగతనం చేస్తే ముంబై పోలీస్ స్టేషన్‌లో కేసులు కూడా నమోదయ్యాయి. అయినా అదే హరికృష్ణప్రసాద్‌కి సంబంధించిన సంస్థకి ఎందుకు ఇచ్చారనేది రాష్ట్ర ప్రజలందరికీ తెలియజేయాలని చెబుతున్నాను. ప్రభుత్వం ఫైబర్‌గ్రిడ్ ప్రాజెక్టును చేపట్టి తొలిదశ పనులలో భాగంగా ₹333కోట్లు టెండర్ నోటిఫికేషన్ ఇవ్వాలని ఆదేశించారు. మంచిదే, కానీ దానిని పర్యవేక్షించేందుకు ఒక ఉన్నతస్థాయి కమిటీని నియమిస్తూ ఆగస్టు 26, 2015న ఉత్తర్వులు జారీచేశారు. ఉన్నతస్థాయి కమిటీలో వేమూరి హరికృష్ణ ప్రసాద్‌ని సభ్యునిగా ప్రభుత్వం నియమించింది. ఆయన టెరా మీడియా క్లౌడ్ సొల్యూషన్ సంస్థ డైరక్టర్‌గా వ్యవహరిస్తున్నారు. సిస్టర్ కన్సర్డ్ అయిన టెరా సాఫ్ట్‌వేర్‌కి పనులు అప్పగించేశారు. ఆయన పర్యవేక్షణ కమిటీలోని సభ్యునికి సంబంధించిన సిస్టర్ కన్సర్డ్ కంపెనీ టెరా సాఫ్ట్‌వేర్‌కి పనులు ఇచ్చారు. హెరిటేజ్ ఫుడ్స్‌లో డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్న దేవినేని సీతారామయ్య 2014, సెప్టెంబర్ 30వతేది వరకూ టెరా సాఫ్ట్‌వేర్‌కి కూడా డైరక్టర్‌గా వ్యవహరించారు. ఆయనకు సంబంధించిన హెరిటేజ్ ఫుడ్స్‌లో పనిచేస్తున్నవారు టెరా సాఫ్ట్‌వేర్‌లో డైరక్టర్‌గా సెప్టెంబర్ 30, 2014 వరకూ పనిచేస్తే అదే సంస్థకు చంద్రబాబునాయుడుగారు ₹333కోట్ల విలువైన ఫైబర్ ఆప్టిక్ కేబుల్స్ పనులు ఏకంగా అప్పగించేశారు. ఈరకంగా వేమూరి హరికృష్ణ ప్రసాద్, చంద్రబాబునాయుడు కుటుంబంతో ఉన్న సన్నిహిత సంబంధాలు తేటతెల్లమవుతుంటే ఏరకంగా పారదర్శకంగా జరిగింది, వారికి ఏవిధంగా పనులు అప్పగించారో, అది ఏరకంగా సబబుగా ఉందని అడుగుతున్నాను. ఇంతకన్నా దారుణం ఏమీ ఉండదు. వారు మాట్లాడే మాటలు చూస్తుంటే ఎవరైనా ఇల్లు కట్టుకుంటే అవినీతి జరిగిందని అవినీతిని కట్ చేయాలంటున్నారు.

అధ్యక్షులు మైకు కట్ చేయకపోయినా ఏబీఎన్ ఆంధ్రజ్యోతి ఛానల్ మైక్ కట్‌చేస్తుంటే వ్యవస్థ ఎంత బాగా పనిచేస్తుందో అర్థం అవుతుంది. పింఛన్ ఎవరైనా ఒకరు ఎక్కువ తీసుకుంటే అవినీతి జరగకుండా కట్ చేయాలంటారు. ఇళ్ల విషయంలో ఎవరైనా ఒకరు తీసుకుంటే అవినీతి జరగకుండా కట్ చేయాలంటారు. బీద వారెవరైనా కాస్తో కూస్తో తీసుకుంటే అవినీతి జరగకుండా కట్ చేయాలని అంత ఆరాటపడుతుంటే చంద్రబాబునాయుడు చేస్తున్న ఈ అవినీతిని ముఖ్యంగా ఆయనే దగ్గర ఉండి చేస్తుంటే ఆ అవినీతిని ఎవరు కట్ చేస్తారు?

మ.2.50

(పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా గతంలో ప్రతిపక్షనేతగా ఉన్న శ్రీ వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రసంగం సభలో ప్రదర్శించారు)

అధ్యక్షా, ఇది చూసిన తరవాత మన ముఖ్యమంత్రిగారు విషయాన్ని అప్పుడే గ్రహించారని అర్థమవుతోంది. గతంలో జగన్మోహన్‌రెడ్డిగారు మాట్లాడినవి ప్రజలంతా విన్నారు. మరి అప్పటి తప్పులను ముఖ్యమంత్రి అధికారం చేపట్టాక బయటపెట్టాల్సిన అవసరమున్నందున ఈ స్కామ్‌ని బయటపెట్టే వర్క్‌ని టేకప్ చేశాము. వేమూరి హరికృష్ణ ప్రసాద్, మెంబర్ ఆఫ్ ద గవర్నింగ్ కౌన్సిల్. చంద్రబాబునాయుడు గారి కార్యాలయంలో ఓఎస్‌డీ అభీష్ట ఉండేవారు. Honourable Chief Minister desires to include Mr. Harikrishna Prasad Vemuru as a Member of the Governing Council of the E-Governance Authority established for the monitoring of Missions for the development of ICT industry in the State of Andhra Pradesh. Bio-data of the Member proposed is enclosed herewith. ముఖ్యమంత్రి స్థానంలో చంద్రబాబునాయుడు గారు ఉన్నప్పుడు ఐటి అండ్ సి శాఖ సెక్రటరీకి ముఖ్యమంత్రిగారి ఓఎస్‌డీ ద్వారా పంపిన లేఖ ఇది. ఈయన ప్రస్తుత ఇష్యూలో ప్రధాన ముద్దాయి. దేవినేని సీతారామయ్య గారు కూడా హెరిటేజ్ సంస్థలో డైరెక్టర్‌గా పనిచేశారు. టెరాసాఫ్ట్ సంస్థకి సెప్టెంబరు 30, 2000 నుండి సెప్టెంబరు, 2014 వరకూ దాదాపు 14 సంవత్సరాల పాటు డైరెక్టర్‌గా పనిచేశారు.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): ఆయన ఆడిటర్.

శ్రీ గుడివాడ అమర్‌నాథ్ (SRI GUDIVADA AMARNATH): అధ్యక్షా, మీకు తెలిసినంత వివరంగా నాకు తెలియదు అధ్యక్షా. ఆయన డెరెక్టర్‌గా ఏయే సంస్థల్లో ఉన్నారో కొన్ని స్లైడ్స్ చూద్దాము. హెరిటేజ్ ఫుడ్స్ 1992 నుండి 2020 వరకూ, టెరాసాఫ్ట్ లో 2000 నుండి 2014వరకూ పనిచేశారు. హెరిటేజ్ సంస్థలు చాలా ఉన్నాయి. Heritage Nutrivet, Heritage Finlease Limited, Heritage International Limited చాలా ఉన్నాయి. ఈ సంస్థలన్నింటిలో వారు డైరెక్టర్‌గా పనిచేశారు. వేమూరి హరికృష్ణ ప్రసాద్ పెద్దమనిషి, దేశాన్ని ఉద్ధరించే నాయకుడు, బ్యాక్‌గ్రౌండ్ ఏం ఉందా అని చూస్తే కొంత సమాచారం బయటపడింది. Hacked EVM, but theft case booked: Chandrababu Naidu's Tech Advisor వీరి తాలూకు అడ్వైజర్లందరూ మేధావులు. ఈవీఎంలు ఎలా ట్యాంపర్ చెయ్యాలో

తెలిసినవారు. ఎలక్షన్ కమీషన్ ఈయన మీద కేసు బుక్ చేసింది. ఈవీయం దొంగని తీసుకువచ్చి టెక్ అడ్వైజర్‌గా పెట్టుకుని ఈ స్కాముని నడిపించారు. ప్రముఖ ఆంగ్ల దినపత్రిక టైమ్స్ ఆఫ్ ఇండియాలో వచ్చిన ఆర్టికల్ ఇది. (సభలో ఉన్న స్క్రీన్‌పైన క్లిప్పింగ్స్ చూపించారు.) ఆయన ఏయే కమిటీలలో ఉన్నారో కూడా మనం తెలుసుకుందాము. సైబర్‌నెట్‌కి సంబంధించి 24 వేల కి.మీ. ఆప్టికల్ ఫైబర్ కేబుల్ చెందిన టెండర్ ప్రాసెస్‌లో టెక్నికల్ కమిటీలో కె.సాంబశివరావు, వీసీ అండ్ ఎండీగా ఉన్నారు. అందులో వేమూరి హరికృష్ణ ప్రసాద్ Member, Governing Council Authority. టెక్నికల్ కమిటీతోపాటు, టెండర్ ఎవాల్యుయేషన్ కమిటీలో కూడా కె. సాంబశివరావు, ఎండీ, ఏపీటీఎస్, మిగిలిన సభ్యులతోపాటు వేమూరి హరికృష్ణ ప్రసాద్ ఒక మెంబరుగా ఉన్నారు. ప్రముఖ పాత్రలో ఉన్న వీరు ఏ ఘనకార్యం చేశారో ఒక ఫ్లోఛార్ట్ ఉన్నది. ఇంతకుముందు గౌరవ సభ్యులు కూడా మాట్లాడారు. టెరా సాఫ్ట్‌వేర్‌కు దీనిని అప్పజెప్పాలంటే అదే సంవత్సరంలో తేదీ.11.5.2016న ఈ సంస్థని బ్లాక్‌లిస్టులో పెట్టారు. సివిల్ సప్లైస్ సంస్థలో ఈ–పోస్ మిషన్లు point of sale విషయంలో వారిని బ్లాక్‌లిస్టులో పెట్టారు. రొటీన్‌గా ఫైబర్‌నెట్‌కి సంబంధించిన ఫేజ్–I ప్రాజెక్టులో ₹331కోట్ల ప్రాజెక్టులో లాస్ట్ డేట్ ఆఫ్ బిడ్డింగ్ జూలై 30వ తేదీ అయితే, అప్పటికే వారు బ్లాక్ లిస్టులో ఉన్నారు, తియ్యడానికి అవదు అని మరల corrigendum issue చేసి వారం రోజులపాటు దానిని పొడిగించి తేది7.8.2015 వరకూ పెంచారు. వేణుగోపాల్ గారి సంస్థ ఎల్.2 కూడా పోనీలే వారం రోజులు పెంచారని అనుకున్నారు. కానీ, బ్యాక్‌గ్రౌండ్ ఇది. అగస్టు 7వ తేదీ వరకూ పెంచి, ఆరో తేదీన బిడ్డింగ్‌కు ఒక రోజు ముందు బ్లాక్ లిస్టులోంచి తీస్తారు. పోనీ, బ్లాక్ లిస్టులో పెట్టిందెవరు? మే నెలలో కమిషనర్, సివిల్ సప్లైస్ నుండి వచ్చిన ఫిర్యాదు ఆధారంగా ఏపీటీఎస్ ఎం.డి. బ్లాక్‌లిస్టులో పెడతారు. పోనీ ఏపీటీఎస్ ఎండీ revoke చేస్తారా? పోనీ కమిషనర్, సివిల్ సప్లైస్ ఇచ్చారా అంటే అదేమీ లేదు. చంద్రబాబునాయుడు గారు చెప్పారని, అప్పుడు ఉన్న జి.ఎం. స్థాయి వ్యక్తి బ్లాక్ లిస్టునుండి ఆ కంపెనీని తొలగించి మరుసటి రోజు జరిగే బిడ్డింగ్ ప్రాసెస్‌లో క్వాలిఫై అయ్యేందుకు సహకరించారు. టెరాసాఫ్ట్‌కే ఎందుకు ఇవ్వాలి? టెరాసాఫ్ట్‌కి, వేమూరి హరికృష్ణప్రసాద్‌కి ఏమిటి సంబంధం అని చూశాము. తుమ్మల గోపీచంద్ అనే వ్యక్తి టెరాసాఫ్ట్‌కి ఓనర్. ఆయన భార్య తుమ్మల పావనీదేవి. వీరికి ఒక Tera media cloud అనే sister concerned company ఉన్నది. దానికి one of the director Vemuri Harikrishna Prasad.

మ.3.00

టెరాసాఫ్ట్ సంస్థకు దానికి సంబంధించిన సిస్టర్ కన్సర్న్‌గా ఉన్న టెరా మీడియా క్లౌడ్ సంస్థలో వారు one of the Directorగా ఉన్నారు. అందుకే టెండర్ అంతా వాళ్ల అనుయాయులకు ఇప్పించుకుని తద్వారా డబ్బునంతా వారి గురువైన చంద్రబాబు నాయుడుగారికి అప్పజెప్పడానికి చేపట్టిన కార్యక్రమం. 07.08.2015వ తేదీన టెండర్ ప్రాసెస్ జరిగింది. ఆ కాలంలో ఏపీటీఎస్ వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్‌గా సుందర్‌గారు ఉండేవారు. వారు ఒక లేఖను వీసీ అండ్ ఎండీ, ఇన్‌క్యాప్‌కు రాశారు. లేఖలో క్లియర్‌గా వాళ్లు ఒక విషయం మెన్షన్ చేశారు. ''The fact remains that Tera Software is a bad performer with reference to e-government contracts, if one

looks at the overall performance record of this firm in the last six months, we must not let firms like Tera Soft hoodwink us into compliance and since L2 has slightly better technical performance. L2 is Pace Software. Pace Software సంస్థ టెక్నికల్ పెర్‌ఫార్మెన్స్ 95/100గా ఉంది. Tera Software టెక్నికల్ పెర్‌ఫార్మెన్స్ 90/100 ఉంది కాబట్టి and in view of the dubious nature of the Tera Software as explained above, I am of the opinion that we may have enough grounds to request L2 to match the price of Tera Software and award the Fiber Net Project to L2 of course after similar due diligence of L2 అని చాలా క్లియర్‌గా వారు మెన్షన్ చేశారు. సుందర్‌గారు వ్రాసిన లెటర్ ప్రకారం గవర్నమెంట్ యాక్టివిటీస్‌లో, గవర్నమెంట్ కాంట్రాక్ట్స్‌లో ఎక్కడా టెరా సాఫ్ట్‌వేర్ సంస్థ ఫెర్ఫార్మెన్స్ బాగోలేదని చెబుతూ, టెక్నికల్ ఫెర్ఫార్మెన్స్‌లో కూడా నూటికి 95పాయింట్స్ పేస్ సాఫ్ట్‌వేర్ సంస్థకు వచ్చింది కానీ టెరా సాఫ్ట్‌వేర్ సంస్థకు 90పాయింట్లు మాత్రమే వచ్చాయనే విషయాన్ని కూడా లేఖలో పేర్కొన్నారు. వాళ్లిచ్చిన ఫైనాన్షియల్ బిడ్‌తో మ్యాచ్‌చేసి టెండర్ ఎల్2కు అప్పగిస్తే బాగుంటుందనే విషయాన్ని సుందర్‌గారు రిక్వెస్ట్ చేసి ఇచ్చిన లేఖ. జగన్మోహన్ రెడ్డిగారి ప్రభుత్వం అధికారంలోకి వ చ్చిన తరవాత లేఖలోని సారాంశాన్ని బట్టి మరొకసారి evaluate చేయించారు. ఆ సందర్భంగా గతంలో టెరా సాఫ్ట్‌వేర్ సంస్థకు ఇచ్చిన 90పాయింట్ల స్కోర్ కూడా రాలేదు. కేవలం వందకు 75పాయింట్లు మాత్రమే technical evaluationలో వచ్చాయి. క్లియర్‌గా ఒక అధికారి ఆరోజు సంస్థకు టెండర్ అప్పగించడం కరెక్టు కాదని చెప్పినప్పటికీ గత ప్రభుత్వం పట్టించుకోలేదు. అలా చెప్పినందుకుగాను అధికారికి ఇచ్చిన బహుమతి కూడా ఉంది. 19.08.2015వ తేదీన అధికారి లేఖ రాశారు. 24.08.2015వతేదీన వాస్తవం చెప్పిన అధికారి బదిలీ అయ్యారు. చంద్రబాబు నాయుడుగారి ఆదేశాల మేరకు అధికారిని ట్రాన్స్‌ఫర్ చేసి, వాళ్లకు అవసరమైన పని చేయించుకుని టెరా సాఫ్ట్‌వేర్ సంస్థకు కాంట్రాక్ట్ దక్కే కార్యక్రమాన్ని చేశారు.

టెరా మీడియా, క్లౌడ్ సొల్యూషన్స్ విషయంలో టెరా సాఫ్ట్‌వేర్ సంస్థకు అలాగే వేమూరి హరికృష్ణ ప్రసాద్‌కు ఉన్న లింక్ గురించి ఇందాక ప్రస్తావించాను. దానికి సంబంధించిన ప్రూఫ్ కూడా మనం చెప్పుకోవాలి. అందుకు సంబంధించిన టెండర్ ప్రాసెస్ కంప్లీట్ అయ్యాక ఎవాల్యుయేషన్ అయిన తదుపరి టెండర్ సంస్థకు దక్కిన తరవాత, కాంట్రాక్ట్ అవార్డ్ అయ్యాక బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ మీటింగ్‌లో ఎవరికీ ఎటువంటి అనుమానం రాకుండా హరికృష్ణ ప్రసాద్ గారు సెప్టెంబర్ 8వ తేదీన టెరా మీడియా క్లౌడ్ సొల్యూషన్స్ నుంచి ఆయన డైరెక్టర్‌గా తొలగించబడతారు. ఆయనే స్వయంగా రిజైన్ చేసినట్టుగా ప్రకటించుకుంటారు. దానికి సంబంధించిన డాక్యుమెంట్ పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా మనం చూస్తున్నాం.

అధ్యక్షా, అంత క్లియర్ ఎప్పుడెప్పుడేమి చేయాలి, ఎలా ముందుకుపోవాలి అనే అన్ని విషయాలన్నీ చంద్రబాబు నాయుడుగారి కనుసన్నల్లో పూర్తిస్థాయిలో ₹330కోట్ల కాంట్రాక్ట్‌ను సంస్థ చేజిక్కించుకుని అందులో దాదాపు ₹284పైచిలుకు కోట్లకు కాంట్రాక్ట్ వాల్యూ రావడం జరిగింది. అందులోనూ ₹114కోట్లు అప్పనంగా వాళ్లు కొట్టేసే కార్యక్రమం చేశారు. అందుకు సంబంధించి misappropriation of funds వివరాలు అన్నీ ఉన్నాయి. ముఖ్యంగా ఏయే అంశాల్లో ఎలా డబ్బు

కొట్టేశారనే వివరాలను టేబుల్ ఫార్మ్‌లో నివేదికలో ఇచ్చాం. లైట్ ఇంటర్‌ఫేస్ యూనిట్స్ ఉన్నాయి. లైట్ ఇంటర్‌ఫేస్ యూనిట్స్‌కు సంబంధించిన ప్రతి యాభై మీటర్ల పొడవున ఉండే కరెంటు పోలు ఏదైతే ఉంటుందో, దాంట్లో సాఫ్ట్‌వేర్ ప్లేస్ చేయాలనేది వివరంగా ఉంటుంది. 2,459పోల్స్ మొత్తంగా ఉండాలి. ముఖ్యంగా Fiber Distribution Boxes ఉండాలి. కానీ వాటి స్థానంలో తక్కువ ఖరీదైన light interface unitsను ఏర్పాటుచేశారు. తద్వారా దాదాపు ₹1కోటి 60లక్షల మేర misappropriation జరిగింది. అదే విధంగా pole accessoriesలో కూడా అవినీతి జరిగింది. చాలా ఇంట్రెస్టింగ్ అంశంగా మనం చెప్పుకోవాలి.

వాస్తవంగా Pole Accessories విషయంలో రాష్ట్రంలో దాదాపు 3లక్షల 83వేల 696పోల్స్ మీదుగా వెళ్లాల్సిన ఫైబర్‌నెట్ లైన్ తరవాత జగన్మోహన్ రెడ్డిగారి ప్రభుత్వం evaluate చేయగా 2లక్షల 92వేల 317పోల్స్ మాత్రమే గత ప్రభుత్వం ఏర్పాటుచేసిందనే విషయం తేటతెల్లమైంది. అందులో కూడా 91 పోల్స్ దగ్గర ఉంచాల్సిన accessories, ఒక్కొక్కటి ₹900ల విలువైనవి ఉంచలేదు. వాటి విలువ ₹8కోట్ల 22లక్షలు ఉంటుంది. ఆ సొమ్మును కూడా గత ప్రభుత్వం కొట్టేసింది. Accessories వేయకుండానే వేసినట్టుగా కాగితాల్లో చూపించి సొమ్ము కొట్టేశారు. వేసిన పోల్స్ చంద్రబాబు నాయుడుగారికి మాత్రమే కనిపిస్తాయి కానీ మరెవ్వరికీ ఆ పోల్స్ కనిపించవు. అదే విధంగా technical specifications 24F Optical Fiber cableతో వేయాల్సిన కేబుల్‌ను 2F, 4F, 6Fగా పిలువబడే తక్కువ గ్రేడ్‌తో లోయర్ మార్కెట్లలో కొనుగోలు చేసిన కేబుల్‌వైర్‌ను గత ప్రభుత్వం ఏర్పాటుచేసింది. అందులో కూడా ₹10కోట్లు దుర్వినియోగం అయ్యాయి. అదే విధంగా లైట్ ఫోల్స్ పవర్ మీటర్స్ ఏర్పాటులో ముఖ్యంగా operation losses లో దాదాపు ₹46కోట్లు కాజేశారు. తరవాత ఆప్టికల్ లైన్ యాంప్లిఫైర్స్‌లో ₹20కోట్లు కాజేశారు. అంతేగాకుండా గ్యాప్ ఎనాలసిస్ రిపోర్ట్, నెట్‌వర్క్ ఆపరేషన్స్ అండ్ మెయింటెనెన్స్‌లో మరో ₹37కోట్లు వెరసి దాదాపు ₹114కోట్ల 53లక్షల 30వేలు ఫైబర్‌నెట్ స్కాంలో చంద్రబాబు నాయుడుగారు డబ్బు కొట్టేశారనే విషయం పూర్తిగా ఎస్టాబ్లిష్ అయ్యింది. అందులో ఏ విధంగా money trail జరిగిందనే విషయాన్ని తెలియజేస్తాను.

అధ్యక్షా, APSFL (Andhra Pradesh State FiberNet Limited) నుంచి ₹254కోట్లు టెరా సాఫ్ట్‌వేర్ లిమిటెడ్‌కు టెండర్ అవార్డ్ చేయడం జరిగింది. అందులో ₹117కోట్లు ఫాస్ట్‌లైన్ సంస్థకు ఇచ్చారు. FIPPL సంస్థకు ఎటువంటి బ్యాక్‌గ్రౌండ్ హిస్టరీ లేదు. పూర్వపు అనుభవం ఏమీ లేదు. బిడ్డింగ్ ప్రాసెస్ ఆగస్టు మాసంలో జరిగితే, ఫాస్ట్‌లైన్ సంస్థ మాత్రం సెప్టెంబర్ మాసంలో ఎస్టాబ్లిష్ అయ్యింది. 2015, సెప్టెంబర్‌లో ఫాస్ట్‌లైన్ సంస్థ ఎస్టాబ్లిష్ జరుగుతుంది. అంతకు ముందున్న టెరా సాఫ్ట్‌వేర్ అవార్డ్ ఆగస్టు, సెప్టెంబర్ 2015లో జరుగుతుంది. అందుకు సంబంధించిన కొన్ని షెల్ కంపెనీలను ఏర్పాటు చేసుకున్నారు. అందులో నెటాఫ్స్, ఇన్‌గ్రామ్, ఆల్టాయిస్, ఎక్స్‌వైజెడ్ ఇన్నోవేషన్స్‌తో ఒప్పందాలు కుదుర్చుకున్నారు. చివరకు ఏ పేరు పెట్టాలో కూడా ఆలోచించని పరిస్థితి ఆనాటిది. ఏ పేరు పెట్టాలో తెలియక ఎక్స్‌వైజెడ్ ఇన్నోవేషన్స్ పేరు పెట్టుకున్నారు. కొత్తగా వెతుకునే సమయంలేక ఆ సమయానికి అందుబాటులో ఉన్న పేర్లను పెట్టుకున్నారు. ఎక్స్‌వైజెడ్ ఇన్నోవేషన్స్ పేరుతో ఉన్న సంస్థతో

పాటు కాఫీ మీడియా అనే సంస్థ ఏర్పాటు చేసుకుని వివిధ రకాల షెల్ కంపెనీల ద్వారా కొట్టేసిన డబ్బును వారు ట్రాన్స్‌ఫర్ చేసుకున్నారు. ఆ విధంగా సైఫోన్ చేసిన డబ్బుతో మనీ ట్రెయిల్ జరిగింది. అందులో వేమూరి అభిజ్ఞ, వేమూరి నీలిమ ఉన్నారు. వారంతా వేమూరి హరికృష్ణ ప్రసాద్‌గారి కుటుంబ సభ్యులే. వాళ్లకు కూడా కాజేసిన డబ్బులు వెళ్లినట్లుగా క్లియర్‌గా ఎస్టాబ్లిష్ అయింది. రకరకాల పేర్లతో కంపెనీలను సృష్టించారు.

ఇందాక ప్రస్తావించిన XYZ Innovations, Spoorthy Innovations, Koffee Media Pvt. Ltd., Net India, Future Face India Pvt. Limited కంపెనీలకు సంబంధించిన corporate address మాత్రం ఒకటే ఉంటుంది. అది కూడా టెరా సాఫ్ట్‌వేర్‌కు సంబంధించిన అడ్రెస్‌తో నేను ప్రస్తావించిన షెల్ కంపెనీల కార్పొరేట్ ఆఫీస్ అడ్రెస్ మ్యాచ్ అయ్యింది. అవన్నీ వారికి వారు అప్పటికప్పుడు సృష్టించుకున్న కంపెనీల ద్వారా డబ్బు కాజేసి, తద్వారా సైఫోన్ అయిన డబ్బంతా చంద్రబాబు నాయుడుగారికి చేరిందనేది అందరికీ అర్థమైంది. ఆనాటి చంద్రబాబు నాయుడుగారి పీఎస్ పెండ్యాల శ్రీనివాస్ గారికి ఐటీ ఇచ్చిన నోటీస్‌ల ద్వారా ఇక్కడ emerge అవుతాయి. Overallగా ఫైబర్‌నెట్ స్కాంలో ₹114కోట్లు రాష్ట్ర ఖజానా నుంచి చంద్రబాబు నాయుడుగారు ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో modus operandiలో మొత్తం సొమ్ము కొట్టేశారు.

మ.3.10

స్కిల్ డెవలప్‌మెంటు స్కాంలో ₹370 కోట్లు, ఫైబర్‌నెట్ స్కాంలో ₹114 కోట్లు, ఇన్నర్ రింగురోడ్డుకి సంబంధించి, ఇవన్నీ పెద్ద ఎత్తున కొట్టేస్తే వారి కుటుంబ సభ్యులు, మిగిలిన వాళ్లు ఎంత బాగా మాట్లాడుతున్నారంటే అసలు ఏమీ తెలియనట్లు, ఈయన అమాయకుడైనట్లు, అసలు అవినీతి అంటే స్పెల్లింగ్ తెలియనట్లు మాట్లాడుతున్నారు. అవినీతికి ప్యాంటు, షర్టు వేస్తే చంద్రబాబు నాయుడు. ఇదేమైనా కొత్తగా నేర్చుకున్నాడా అంటే ఆయన చదువుకున్న రోజుల నుంచి ఉంది. గతంలో కూడా సందర్భం వచ్చినప్పుడు చెప్పాను. అధ్యక్షా, మీకు కూడా తెలుసు. ఆయన ఫ్రెండ్ శివప్రసాద్‌గారు ఇప్పుడు మన మధ్యలో లేరు. ఆయన మరణించారు. ఆయన, చంద్రబాబునాయుడు గారు క్లాస్‌మేట్స్. వాళ్లు చదువుకుంటున్న రోజుల్లో వాళ్ల మాస్టారు ఒక స్కిట్ ఇచ్చారు. అందులో చంద్రబాబునాయుడు గారిని విలన్‌రోల్‌లో పెడతారు, శివప్రసాద్‌గారిని హీరో రోల్‌లో పెడతారు. చంద్రబాబునాయుడు గారికి బయట తప్ప సినిమాల్లోనో, డ్రామాల్లోనో విలన్‌గా యాక్ట్ చేయడం ఇష్టముండదు. అందుకని మాస్టారు దగ్గరికి వెళ్లి నాకు విలన్ రోల్ వద్దు నాకు హీరో రోల్ కావాలి, విలన్ రోల్ శివప్రసాద్ గారికి ఇవ్వండి అని ఒక బస్తా శెనక్కాయలు వాళ్ల మాస్టారు ఇంటికి వెళ్లి ఇచ్చారు. ఆ శెనక్కాయలు ఈయన పండించినవో, లేదా ఖర్జూరనాయుడు గారు పండించిన శెనక్కాయలో ఇచ్చి ఉంటే గౌరవంగా ఉండేది. సొమ్ము ఒకడిది, సోకొకడిది. పక్క పొలంలో కొట్టేసిన శెనక్కాయల బస్తా తీసుకుని వెళ్లి వాళ్ల మాస్టారుకు ఇచ్చి విలన్ రోల్‌ని హీరో రోల్ చేసుకుని, విలన్‌రోల్‌ని వాళ్ల స్నేహితుడికి ఇచ్చాడు. అందుకే మంచివాళ్లంతా ముందు వెళ్లపోతారు. వాళ్ల స్నేహితుడు ముందు వెళ్లిపోయాడు. మోడస్ ఆపరేండి అక్కడ మొదలైంది.

అధ్యక్షా, చదువుకున్న రోజుల్లో రాజకీయాల్లోకి రావాలని తపనపడి రాజకీయాల్లోకి వచ్చిన తరువాత ఈ మధ్యనే ఎక్కడో చూశాను. చంద్రబాబునాయుడుగారు ఒక ఎంఎల్ఏ అభ్యర్థి ప్రచారంలో భాగంగా వారికి ప్రచారం చేస్తాను, నాకు డీజిల్‌కి డబ్బులిస్తే సరిపోతుంది, నేను ప్రచారం చేసి మీకు ఓట్లు వేయిస్తాను అని చెప్పి ఆ అభ్యర్థి నుంచి డీజిల్ కూపన్లు తీసుకున్నాడు. ఆయన తిరగకుండా డీజిల్ కూపన్లు తీసుకుని వెళ్లి మళ్లీ ఒక పెట్రోల్ బంకులో ఇచ్చేసి డబ్బులు తీసుకున్నాడు. పెద్ద రాజకీయ ప్రచారం జరుగుతుంటే ఈ చిన్న విషయం ఎలా బయట పడిందని తర్వాత ఎంక్వైరీ చేస్తే ఎవరైతే అభ్యర్థి ఉన్నారో ఆ అభ్యర్థికున్న పెట్రోల్ బంకుకే తీసుకుని వెళ్లి కూపన్లు ఇచ్చారు. ఈ కూపన్లు మన అభ్యర్థి ప్రచారం కోసం ఇచ్చిన కూపన్లు ఎవరిచ్చారని అడిగితే చంద్రబాబు నాయుడుగారు ఇచ్చారని చెప్పారు. ఆ విధంగా చాలా స్టోరీలు, రైల్వే స్టేషన్ గురించి చాలా చెబుతుంటారు. అవన్నీ నా వయసుకి అవగాహన లేదు. ఆయన మోడస్ ఆపరేండీ అప్పటి నుంచి.....

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): మీకంటే ఈ కథ కరుణాకర్ రెడ్డిగారు బాగా చెబుతారు.

శ్రీ గుడివాడ అమర్నాథ్ (SRI GUDIVADA AMARNATH): అధ్యక్షా, ఆయన స్నేహితుడు కాబట్టి ఆయన చెబుతారు. అధ్యక్షా, 45 సంవత్సరాల నుంచి చంద్రబాబు నాయుడుగారు దొరక్కపోవచ్చు గానీ దొరికిన తరువాత కూడా నాది 45 సంవత్సరాల ఇండస్ట్రీ నా చరిత్ర తెలియదు, నా బ్యాక్‌గ్రౌండ్ తెలియదు, నన్ను దోమలు కుట్టడానికి వీలు లేదంటే ఎలా? మొన్న కేసీఆర్‌గారు ఒక మాట చెప్పారు. దోమ సోషలిస్ట్. దోమ సర్పంచ్‌నైనా కుడుతుంది. ముఖ్యమంత్రినైనా కుడుతుంది. కేంద్ర మంత్రినైనా, ప్రధానమంత్రినైనా కుడుతుంది. దోమకేమి తెలుస్తుంది? దోమలు కుట్టడానికి లేదంటే ఎలా? అందుకనే మొన్న కేసీఆర్ గారు చెప్పిన వీడియో ఈ మధ్య బాగా సర్క్యులేట్ అయింది. ఆయన చెప్పిన మాట ఏమిటంటే చెత్త ఎక్కడ ఉంటుందో దోమ అక్కడ ఉంటుందన్నారు. ఇంత క్లియర్‌గా చెత్త ఎక్కడుంటుందో దోమ అక్కడుంటుందన్నప్పుడు చంద్రబాబు నాయుడు ఉన్నప్పుడు దోమ ఉండకపోతే ఏముంటుంది?

అధ్యక్షా, నిన్న వారి సతీమణి మాట్లాడుతూ అసలు మాకేమి అవసరం అన్నీ చిన్న చిన్నవి చెబుతున్నారు. ₹110 కోట్లంటున్నారు. ₹350 కోట్లు అంటున్నారు. అవి మాకు సంబంధం లేదు ఇవన్నీ చిన్నవి మాకు కనబడటం లేదు. మాకుండే వ్యాపారంలో 2శాతం అమ్మేస్తే ₹400 కోట్లు వస్తాయని అన్నారు. వారికి వ్యాపారాలు ఉండవచ్చు, తప్పులేదు గానీ వ్యాపారాలు ఉండటానికి ఆయన గారి బ్యాక్‌గ్రౌండ్ ఏమిటి? చంద్రబాబు నాయుడు గారు భువనేశ్వరి గారిని పెళ్లి చేసుకునే సమయానికి చంద్రబాబు నాయుడుగారి కుటుంబం ఆస్తి విలువ రెండెకరాలు. ఇప్పుడు 2శాతం అమ్మితేనే రూ.400 కోట్లు వస్తాయంటే 100 శాతం అమ్మితే ₹20,000కోట్లు ఎక్కడి నుంచి వచ్చాయి? అది కూడా ఒక వ్యాపారం చేస్తే... List of heritage companies లో ఎన్ని హెరిటేజ్ సంస్థలున్నాయో ఇందాక చూశాం.

పక్క రాష్ట్రంలో ఒక మంత్రి గారు పాలమ్మినా, పూలమ్మినా అని చెబుతుంటారు. అలాంటివేమైనా అమ్మారా అంటే అది కూడా లేదు. మొన్ననే ముఖ్యమంత్రి గారు చిత్తూరులో డెయిరీకి మరలా జీవం పోశారు. ప్రజల రక్తాన్ని పిండి, ప్రజల రాష్ట్ర ఖజానాను, రాష్ట్ర సంపదను దోచేస్తే జైల్లో కాకపోతే ఎక్కడుంటారు? నాకు తెలియక అడుగుతాను. ఇంత పెద్దఎత్తున అనేక రకాలుగా ఈ రాష్ట్రంలో రాష్ట్ర ఖజానా నుంచి కొన్ని వందల, వేల కోట్ల రూపాయలను కొట్టేసిన ఇటువంటి దొంగ ఉండాల్సిన స్థానంలో ఉన్నారు. ఎవరైనా దీని గురించి ప్రభుత్వ కక్షసాధింపు చర్యో, ఇంకొకటో అని ఎవరైనా బయట ఉన్న చంద్రబాబునాయుడు గారి మీడియాలోనో, పత్రికల్లోనో మాట్లాడవచ్చు గానీ ఇవన్నీ వాస్తవాలు. ఇవన్నీ రికార్డెడ్ ఎవిడెన్స్‌లు. దీనిమీద విచారణ జరుగుతున్నది. ఏజెన్సీలు చేయవలసినవి చేస్తాయి. ఏదేమైనప్పటికీ ప్రభుత్వపరంగా వాళ్లు చేసిన తప్పులను ఎత్తి చూపించాల్సిన బాధ్యత ఈ ప్రభుత్వం మీద ఉంది. అందుకనే మీద్వారా మరొక్కసారి ఈ ఫైబర్‌నెట్ స్కాములో చంద్రబాబు నాయుడు ₹114 కోట్లు ప్రభుత్వ సంపదని దోచేశారన్న విషయాన్ని మరొక్కసారి మీద్వారా ఈ రాష్ట్ర ప్రజలకు తెలియచేస్తున్నాను. థ్యాంక్యూ.

గౌరవ సభాపతిచే ప్రకటన (ANNOUNCEMENT BY THE HON'BLE SPEAKER):

MR. SPEAKER: "I am to announce to the House that I have received the following message from the Legislative Council. In accordance with Rule 147 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Council, I return here with a copy of the following Bills as passed in the Andhra Pradesh Legislative Assembly at its sitting held on 22nd and 25th September, 2023 and transmitted to the Andhra Pradesh Legislative Council for its consideration. I also state that the Andhra Pradesh Legislative Council has passed the said Bills on 26th September, 2023 without any Amendments."

1) The Andhra Pradesh Vaidya Vidhana Parishad (Repeal) Bill, 2023 (L.A.Bill. No.29 of 2023).

2) The Andhra Pradesh State Road Transport Corporation (Absorption of Employees into Government Service) (Amendment) Bill, 2023 (L.A.Bill No.31 of 2023).

3) The Andhra Pradesh Motor Vehicles Taxation (Amendment) Bill, 2023 (L.A.Bill No.32 of 2023)

4) The Andhra Pradesh Motor Vehicles Taxation (Second Amendment) Bill, 2023 (L.A.Bill No.33 of 2023)

5) The Andhra Pradesh Private Universities (Establishment and Regulation) (Amendment) Bill, 2023 (L.A.Bill No.34 of 2023)

6) The Andhra Pradesh Public Service Commission (Entrustment of Additional Functions with Respect to the Services of Universities) (Amendment) Bill, 2023 (L.A.Bill No.35 of 2023)

7) The Andhra Pradesh Goods and Services, Tax (Amendment) Bill, 2023 (L.A.Bill No.36 of 2023)

8) The Andhra Pradesh (Regulation of Appointments to Public Service and Rationalisation of Staff Pattern and Pay Structure (Amendment) Bill, 2023 (L.A.Bill No.37 of 2023)

9) The Andhra Pradesh Assigned Lands (Prohibition of Transfers) (Amendment) Bill, 2023 (L.A.Bill No.38 of 2023)

10) The Andhra Pradesh Bhoodan and Gramdan (Amendment) Bill, 2023 (L.A.Bill No.39 of 2023)

11) The Andhra Pradesh Charitable and Hindu Religious Institutions and Endowments (Amendment) Bill, 2023 (L.A.Bill No.40 of 2023)

These Bills are passed in the Andhra Pradesh Legislative Council.

Now, the House is adjourned to meet again at 09.00AM on Wednesday, 27th September, 2023.

(The House then adjourned at 3.19PM to meet again on Wednesday,

27th September, 2023)

****

“Published under Rule 347 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly and printed at the AP Legislative Assembly Press, Velagapudi, Amaravati.”